ప్రచురణార్హమైనది

భారత సర్వోన్నత న్యాయస్థానములో

సివిల్/క్రిమినల్ అప్పీలేట్/ఒరిజినల్ పరిధి

రిట్ పిటిషన్ (సివిల్) నం.906 ఆఫ్ 2016

వివేక్ నారాయణ్ శర్మ

...పిటిషనరు(లు)

వర్సెస్

యూనియన్ ఆఫ్ ఇండియా ...ప్రతివాది(లు)

తో పాటు

TP(C) నం. 1958-1967/2016, WP(C) నం. 1011/2016, SLP(C) నం. 36757/2016, WP(C) నం. 40/2017, WP(C) నం. 47/2017, WP(C)నం. 41/2017, WP(C) నం. 260/2017, TP(C) నం. 607/2017,TP(C) నం. 588/2017, TP(C) నం.

626/2017, TP(C) నం.585/2017, TP(C) నం. 582/2017, TP(C) నం. 638/2017, WP(C)నం. 568/2018, WP(C) నం. 1018/2019, WP(C) నం. 683/2020, TC(C) నం. 9/2017, WP(C) నం. 908/2016, WP(C) నం. 913/2016, WP(C) నం. 916/2016, WP(C) నం. 1026/2016,WP(C) నం. 943/2016, WP(Crl.) నం. 162/2016, WP(C) నం.951/2016, WP(C) నం. 929/2016, WP(C) నం. 930/2016, WP(C) నం. 944/2016, TP(C) నం. 1982-1996/2016, WP(C) నం.952/2016, WP(C) నం. 953/2016, WP(C) నం. 958/2016, WP(C)నం. 957/2016, SLP(C) నం. 35356/2016, TP(C) నం. 2030-2038/2016, WP(C) నం. 978/2016, WP(C) నం. 1025/2016,SLP(C) నం. 35805/2016, WP(C) నం. 997/2016, WP(C) నం.1008/2016, WP(C) నం. 1010/2016, WP(C) నం. 1009/2016,(C) నం. 996/2016, WP(C) నం. 1006/2016, TP(C) నం. 47-67/2017, TP(C) నం. 659/2017, WP(C) నం. 223/2017, SLP(C)నం. 14272/2017, SLP(C) నం. 14131/2017, SLP(C) నం.14216/2017,

WP(C) నం. 341/2018, WP(C) నం. 193/2018, WP(C) నం. 316/2018, MA 1552/2018 WP(C) నం. 626/2017,WP(C) నం. 971/2016, TP(C) నం. 2018-2022/2016, WP(C) నం. 972/2016 , W. P. (C) నం. 389/2018.

విషయ సూచిక

I	పరిచయం	1 నుండి 4 పేరాలు
II	నేపథ్యం	5 నుండి 15 పేరాలు
III	పిటిషనర్ల సమర్పణలు	16 నుండి 51 పేరాలు
IV	భారత ప్రభుత్వం (యూనియన్ ఆఫ్ ఇండియా) సమర్పణలు	52 నుండి 78 పేరాలు
V	ఆర్‌బిఐ(RBI)సమర్పణలు	79 నుండి 86 పేరాలు
VI	సమర్పణలు పునఃసమీక్షలో	87 నుండి 94 పేరాలు
VII	పునర్నిర్మించిన ప్రశ్నలు	పేరా 95
VIII	చట్టబద్ధమైన పథకం	96 నుండి 109 పేరాలు
IX	సమస్య నం. (i)	110 నుండి 158 పేరాలు
	"ఏదైనా" అనే పదాన్ని అర్థం చేసుకునే పూర్వాపరాలు.	*112 నుండి 127 పేరాలు*
	ఉద్దేశ్య వివరణ	*128 నుండి 143 పేరాలు*
	ఆర్బిఐ చట్టంయొక్క సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) నిర్మాణం	*144 నుండి 157 పేరాలు*
X	సమస్య నం. (ii)	159 నుండి 211 పేరాలు
	ప్రాతినిధ్య చట్టాన్ని పరిశీలించడానికి ముందటి పూర్వాపరాలు	*162 నుండి 193*

		పేరాలు
	ఆర్బిఐ యొక్క స్థాయి	*194 నుండి 202*
		పేరాలు
	ప్రస్తుత కేసులో పైన పేర్కొన్న సూత్రాల అన్వయం	*203 నుండి 211*
		పేరాలు
XI	సమస్య నం. (iii)	212 నుండి 262
		పేరాలు
	న్యాయ సమీక్ష పరిధి	*215 నుండి 218*
		పేరాలు
	ఆర్థిక విధానంపై న్యాయ జోక్యం యొక్క పరిధి	*218 నుండి 225*
		పేరాలు
	ప్రస్తుత కేసులో పైన పేర్కొన్న సూత్రాల అన్వయం	*226 నుండి 237*
		పేరాలు
	ఆర్బిఐ యొక్క సిఫార్సు	*238 నుండి 245*
		పేరాలు
	లక్ష్యాల సాధన యొక్క ఔచిత్యం	*246 నుండి 262*
		పేరాలు
XII	సమస్య నం. (iv)	263 నుండి 281
		పేరాలు
	అనుపాతత యొక్క నాలుగు కోణాల పరీక్ష	*266 నుండి పేరాలు 280*

XIII	సమస్య నం. (v)	282 నుండి 288 పేరాలు
XIV	సమస్య నం. (vi)	289 నుండి 303 పేరాలు
	2017 చట్టంలోని నిబంధనల యొక్క సందర్భోచిత మరియు సామరస్య నిర్మాణం	*290 నుండి 299* పేరాలు
XV	ప్రశ్నల సమాధానాలు	304 నుండి 305 పేరాలు

తీర్పు

న్యాయమూర్తి, బి.ఆర్. గవాయి.

I. పరిచయము

1.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 1934 చట్టము (ఇకపై ఇది "ఆర్బీఐ చట్టం"గా సూచించబడును) లోని సెక్షన్ 26 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద కేంద్ర ప్రభుత్వానికి

అందజేయబడిన అధికారాలను వినియోగిస్తూ అప్పటికి చెల్లుబాటులో ఉన్న ఐదు వందలు మరియు వెయ్యి రూపాయల బ్యాంకు నోట్లు 9 నవంబర్, 2016 నుంచి చట్టబద్ధ కరెన్సీగా చెల్లవని ప్రకటిస్తూ 8 నవంబర్, 2016 నాడు జారీ చేసిన నోటిఫికేషన్ నం. 3407 (E) (ఇకపై దీనిని "ఆక్షేపిత నోటిఫికేషన్" గా సూచించబడును) ను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పీటీషన్ల విచారణ కొరకు ఈ ఐదుగురు న్యాయమూర్తుల పెద్ద ధర్మాసనం ఏర్పాటు చేయబడింది. ఈ అమలు/చట్టం "విముద్రీకరణం" (డీమానిటైజేషన్) గా పేరు పొందింది.

2.ఆక్షేపిత నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే,విముద్రీకరణ విధానాన్ని సవాలు చేస్తూ అనేక రిట్ పిటిషన్లుఈ న్యాయస్థానం ముందు మరియు వివిధ హైకోర్టుల ముందు కూడా దాఖలు చేయబడ్డాయి.హైకోర్టుల ముందు పెండింగులో ఉన్న అలాంటి అన్ని కేసులను ఈ కోర్టుకి బదిలీ చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం బదిలీ పిటిషన్లను దాఖలు చేసింది.

3. రిట్ పిటిషన్ (సివిల్) నం. 906/2016 కేసులో 16 డిసెంబర్, 2016 నాడు జారీ చేసిన ఉత్తర్వులో ఈ న్యాయస్థానం యొక్క ముగ్గురు న్యాయమూర్తులు ధర్మాసనం, వారి అభిప్రాయం ప్రకారం, క్రింది ముఖ్యమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతాయని గమనించింది:

“(i) 8 నవంబర్ నాటి నోటిఫికేషన్ సెక్షన్ 26(2) మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 లోని 7,17, 23, 24, 29 మరియు 42 క్రింద కలిపించిన అధికార పరిధిని మీరుతుందా;

(ii) నోటిఫికేషన్ రాజ్యాంగములోని 300 A అధికరణలోని నిబంధనలను అతిక్రమిస్తుందా;

(iii) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 ప్రకారమే నోటిఫికేషన్ జారీ చేసినట్లు భావిస్తే, రాజ్యాంగములోని అధికరణలు 14 మరియు 19 లను ఇది అతిక్రమిస్తుందా;

(iv) బ్యాంకులో జమ చేసిన నిధుల నుంచి నగదు ఉపసంహరణ మీద పరిమితికి చట్ట పరమైన ఆధారం లేదా మరియు అధికరణలు 14, 19 మరియు 21 లను ఉల్లంఘిస్తోందా;

(v) ఆక్షేపిత నోటిఫికేషన్ విధానపరమైన మరియు/లేదా భారీ అసమంజసల చేత బాధింపబడుతుందా మరియు తద్వారా అధికరణలు 14

మరియు 19 లను అతిక్రమిస్తోందా, అలా అయితే, ఎలాంటి ప్రభావం?

(vi) ఒక వేళ సెక్షన్ 26(2) డీమానిటైజేషన్ (విముద్రికరణ)ను అనుమతించినట్లైతే, అది అధిక శాసనాధికారం చేత బాధింపబడి రాజ్యాంగాన్ని అతిక్రమించేలా చేయబడిందా;

(vii) ప్రభుత్వం యొక్క ద్రవ్య మరియు ఆర్థిక వ్యవహారాలలో న్యాయ సమీక్ష యొక్క పరిధి ఎంత;

(viii) లేవనెత్తిన అంశాలపై ఒక రాజకీయ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ అధికరణ 32 ప్రకారం చెల్లుతుందా; మరియు

(ix) నగదు డిపాజిట్లు మరియు విముద్రీకరణ (డీమానిటైజేషన్) నగదు మార్పిడి నుంచి జిల్లా సహకార బ్యాంకులను మినహాయించడం ద్వారా వాటి పట్ల వివక్ష జరిగిందా."

4. పైన పేర్కొన్న 16 డిసెంబర్, 2016 నాటి ఉత్తర్వుల ద్వారా ఈ న్యాయస్థానం ఏదైనా రిట్ పిటిషన్/ప్రాసీడింగులు ఏదైనా హైకోర్టు ముందు పెండింగులో ఉంటే, వాటి విచారణ కూడా నిలిపివేయబడాలి. ఈ పూర్తి అంశం ఈ న్యాయస్థానం ముందు పెండింగులో ఉన్నందున, రూ. 500/- మరియు రూ. 1000/- విముద్రీకరణ (డీమానిటైజేషన్)కి సంబంధించి ప్రభుత్వ నిర్ణయం విషయంలో కానీ దాని నుంచి ఉద్భవించేవి కానీ ఎటువంటి పిటిషన్/ప్రాసీడింగులను అనుమతించడం, వినడం మరియు నిర్ణయం తీసుకోవడం చేయకూడదని హైకోర్టులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

II. నేపథ్యం

5. విషయాన్ని పరిశీలించే ముందు,కొన్ని వాస్తవాలను మేము ప్రస్తావించడం అవసరం.

6.8 నవంబర్ 2016 నాడు జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా, కేంద్ర ప్రభుత్వము ఆర్బీఐ చట్టం, 1934 లోని సెక్షన్ 26 నందలి సబ్-సెక్షన్ (2) తనకు కల్పించిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొనబడిన బ్యాంకు నోట్లు (ఇకపై “ఎస్బీఎన్” గా సూచించబడును)9 నవంబర్ 2016 నుంచి చలామణిలో ఉండవని ప్రకటించింది. ఈ ఎస్బీఎన్ లు రూ. 500/- మరియు రూ. 1000

విలువగల ప్రస్తుత సిరీస్ బ్యాంక్ నోట్లు. పైన పేర్కొన్న నోటిఫికేషన్ లోని క్లాజ్ 1 ప్రకారం, ప్రతి బ్యాంకింగ్ కంపెనీ మరియు ప్రతి ప్రభుత్వ ట్రెజరీ 8 నవంబర్ 2016 నాటికి కార్యకలాపాలు ముగిసే సమయానికి తన వద్ద ఉన్న ఎస్బీఎన్ల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నియమించబడిన ప్రాంతీయ కార్యాలయానికి (ఇకపై "ఆర్బిఐ"గా సూచించబడును) 10 నవంబర్ 2016 న 13:00 కంటే ముందుగానే రిటర్న్ను పూర్తి చేసి ఫార్వార్డ్ చేయాలి. ఇక వ్యక్తుల విషయానికి వస్తే, ఆక్షేపిత నోటిఫికేషన్ లోని క్లాజ్ 2 ప్రకారం ప్రకటించిన బ్యాంకులవద్ద కొన్ని షరతులకు లోబడి 30 డిసెంబర్ 2016 లోపు ఎస్బీఎన్లను మార్చుకోవచ్చు.ప్రారంభంలో రూ. 4000/-ల పరిమితి తో అలాంటి మార్పిడి చేసుకోవచ్చు. నోటిఫికేషన్ జారీ చేసిన 15 రోజుల తర్వాత రూ. 4,000/- పరిమితిని పునఃపరిశీలిస్తామని నోటిఫికేషన్ పేర్కొంది. మీ ఖాతాదారులని తెలుసుకోండి (KYC) సహిత ఖాతాను నిర్వహించే వ్యక్తి విషయంలో ఎస్బీఎన్ల పరిమాణం లేదా విలువపై ఎలాంటి పరిమితి లేదు. కానీ, KYC లేని ఖాతాదారుల విషయంలో, గరిష్ట పరిమితి రూ. 50,000/- గా నిర్ణయించబడింది. ఆక్షేపిత నోటిఫికేషన్ లో మరి కొన్ని నిబంధనలు ఇమిడి ఉన్నాయి.

7. సరి తేదీలో విడుదల చేయబడ్డ మరొక నోటిఫికేషన్ ద్వారా మరి కొన్ని సడలింపులు ఇవ్వబడ్డాయి, వీటి ద్వారా ఎస్బీఎన్ లనుపయోగించి ప్రభుత్వ ఆసుపత్రులు, మందుల దుకాణాలు, రైల్వే బుకింగ్ కౌంటర్లు, వినియోగదారుల సహకార దుకాణాలు, పాల కేంద్రాలు, పెట్రోల్ కొనుగోలు వంటి నగదు చెల్లింపులు చేయవచ్చు. ఈ సడలింపులు 11 నవంబర్ 2016 వరకు అందుబాటులో ఉంటాయి. ఆ తర్వాత, మరి కొన్ని సడలింపులు ఇస్తూ ఎప్పటికప్పుడు మరి కొన్ని నోటిఫికేషన్లు జారీ చేయబడ్డాయి.

8.30 డిసెంబరు 2016 న, గౌరవనీయులైన భారత రాష్ట్రపతిచే నిర్దేశిత బ్యాంక్ నోట్లు (బాధ్యతల రద్దు) ఆర్డినెన్స్, 2016 (ఇకపై "2016 ఆర్డినెన్స్"గా సూచించబడును) ప్రకటించారు. ఆ తర్వాత పార్లమెంటు నిర్దేశిత బ్యాంకు నోట్ల (బాధ్యతల రద్దు) చట్టం, 2017 (ఇకపై దీనిని “2017 చట్టంగా సూచించబడును) భారత రాష్ట్రపతి చేత తేదీ 27 ఫిబ్రవరి 2017 నాడు ఆమోదం పొందింది.

9.2017 చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం, నియమిత తేదీ నుండి, ఆర్బీఐ చట్టం మరియు ఏ ఇతర చట్టములోనైనా ఎటువంటి నిబంధనలు ఉన్నా సరే, ఆక్షేపిత కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్

కింద నిర్దేశిత చెల్లనివిగా ప్రకటించిన బ్యాంక్ నోట్లు, ఆర్‌బిఐచట్టములోని సెక్షన్ 34 ప్రకారం ఆర్‌బిఐయొక్క బాధ్యతల నుండి మినహాయించబడతాయి మరియు ఆర్‌బిఐచట్టములోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వీటిపై కేంద్ర ప్రభుత్వ హామీ నిలిచిపోతుంది.

10. ప్రకటన లేదా వాంగ్మూలముల ద్వారా నిర్దేశిత ఆర్‌బిఐశాఖలలో కానీ లేదా ఇతర నిర్దేశిత పద్ధతులలో మార్పిడికి 8 నవంబరు, 2016 కంటే ముందు అటువంటి ఎస్బీఎన్ లను కలిగి ఉన్న కొన్ని వ్యక్తుల సమూహాలకు 2017 చట్టములోని సెక్షన్ 4 గ్రేస్ పీరియడ్ ని అందిస్తుంది. 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (i) ప్రకారం అటువంటి గ్రేస్ పీరియడ్ ఇచ్చిన సమూహాలలో 9 నవంబర్, 2016 నుంచి 30 డిసెంబర్ 2016 మధ్యలో తాను భారత దేశం ఆవల ఉన్నానని వాంగ్మూలం ఇచ్చిన భారత పౌరుడు ఉన్నాడు. 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (ii) కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ద్వారా అటువంటి కారణాలు కల అటువంటి వ్యక్తుల సమూహాలకు కూడా గ్రేస్ పీరియడ్ అందిస్తుంది.

11. 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (2) ప్రకారం, సెక్షన్ 3 లో సూచిత నోటిఫికేషన్ లో నిర్దేశించిన గడువులోపు జమ చేయలేక పోవడానికి కారణాలు సముచితమైనవని

ఆర్‌బిఐధృవీకరణ చేసుకున్నాక సంతృప్తి చెందినట్లైతే, తాను నిర్దేశించిన పద్ధతిలో అటువంటి వ్యక్తుల 'కేవైసి సహిత బ్యాంక్ ఖాతా'లో నోట్లని జమ చేయవచ్చు. సబ్ సెక్షన్ (2) ప్రకారం నోట్ల విలువ జమ చేయడానికి ఆర్‌బిఐనిరాకరించినట్లైతే అట్టి బాధితుడు నిరాకరణ సమాచారం అందుకున్న 14 రోజుల లోపు ఆర్‌బిఐయొక్క కేంద్రీయ బోర్డుకి (ఇకపై ఇది "కేంద్రీయ బోర్డు" గా సూచించబడును) దరఖాస్తు చేసుకోవడానికి 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (3) అవకాశం కలిపిస్తుంది.

12. 2016 ఆర్డినెన్సు జారీ చేసిన తేదీ నాడే అంటే 30 డిసెంబర్ 2016 తేదీన, కేంద్ర ప్రభుత్వం 2016 ఆర్డినెన్సు యొక్క సెక్షన్ 2 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (b) మరియు (రెడ్ విత్) సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (i) లలో పొందుపరచిన అధికారాలను వినియోగిస్తూ నోటిఫికేషన్ నం. 4251 (E) జారీ చేసింది. 31 మార్చి 2017 వరకు భారత పౌరులకు ఇది గ్రేస్ పీరియడ్ అందిస్తుంది. భారత దేశంలో నివసించని పౌరులకి ఈ గ్రేస్ పీరియడ్ 30 జూన్ 2017 వరకు ఉండింది. ఈ నియమం విదేశీ మారకపు నిర్వహణ చట్టం, 1999 (1999 లో 42 వ చట్టం) నందలి విదేశీ మారకపు నిర్వహణ (కరెన్సీ ఎగుమతి మరియు దిగుమతి) నిబంధనలు, 2015 [నోటిఫికేషన్ నం. FEMA 6 (R)/RB-2015, తేదీ 29.12.2015]

లోని నిబంధనలు 3 లేదా 8 ప్రకారం విధించిన పరిమితులకు లోబడి మరియు షరతులకి లోబడిన ఎస్బీఎన్ల జమాకి పరిధులు విధించింది.

13. కొన్ని రిట్ పిటిషన్లు ఈ న్యాయస్థానం ముందు 21 మార్చి 2017 న ప్రవేశపెట్టబడ్డాయి, అప్పుడు ఈ న్యాయస్థానం క్రింది విధంగా ఉత్తర్వులు ఇచ్చింది:

> “1. నోటీసులు జారీ చేయండి.
>
> 2. మేము అడిగిన మీదట, మిస్టర్ ఆర్. బాలసుబ్రమణ్యం, భారత ప్రభుత్వం తరపున మరియు మిస్టర్. హెచ్. ఎస్. పరిహార్ భారత రిజర్వ్ బ్యాంక్ తరపున నోటీసులు స్వీకరించారు.
>
> 3. అసమగ్రంగా ఉన్న సమర్పణలు విన్నాక, ఈ విషయంలో ముందుకు వెళ్ళే ముందు, భారత ప్రభుత్వం (a) 2016 యొక్క ఆర్డినెన్సు 10 నందలి క్లాజ్ (4)(1)(ii)కల్పించిన అధికారాలను వినియోగిస్తుందా; మరియు (b) ఒకవేళ (a)కి సమాధానం కాదు అయితే, తన అధికారాలను వినియోగించకపోవడానికి కారణాలు ఏమిటి అనేవి కేంద్ర ప్రభుత్వం తెలపాలని

మేము భావించాం. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని ఈ కోర్టుకి వెళ్లడిస్తూ ఒక అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తున్నాము.

4. ఈ రోజు నుంచి పద్నాలుగు రోజుల లోపు అవసరమైన చర్యలు చేపట్టాలి.

5. 11.04.2017 నాడు విచారణ కొరకు పోస్ట్ చేయాలి."

14. ఈ న్యాయస్థానం ఆదేశానుసారం, కేంద్ర ప్రభుత్వం 7.04.2017 నాడు ఒక చిన్న అఫిడవిటును దాఖలు చేసింది. ఆ అఫిడవిట్ క్రింది విధంగా ఉండింది:

"26. పై వాటిననుసరించి మరియు విచారణ సమయంలో నొక్కి వక్కాణించిన ప్రకారం, ఏ వ్యక్తికయినా గ్రేస్ పీరియడ్ లోపు నిర్దేశిత బ్యాంక్ నోట్లని జమ చేయడానికి హక్కు ఇవ్వడానికి ఆర్డినెన్సు లోని సెక్షన్ (4)(1)(ii) లో పొందుపరచిన అధికారాలను వినియోగించడానికి చట్టంలో కానీ లేదా వాస్తవాధారంగా కానీ ఎలాంటి అవసరం లేదా సహేతుక కారణం లేదని కేంద్ర ప్రభుత్వం చేతనాపూర్వక నిర్ణయం తీసుకుందని సవినియంగా మనవి చేస్తున్నాము."

15. ప్రారంభంలో 12.10.2022 నాడు ఈ విషయం మా ముందుకు వచ్చింది, మరియు తదనంతరం ఇతర తేదీలలో వచ్చింది. మేము శ్రీ పి. చిదంబరం, శ్రీ శ్యామ్ దివాన్, సీనియర్ న్యాయవాది, శ్రీ ప్రశాంత్ భూషణ్, న్యాయవాది, శ్రీ విప్లవ్ శర్మ, పిటీషన్లకి మద్దతుగా వ్యక్తిగతంగా హాజరయ్యే పిటీషినర్ మరియు శ్రీ ఆర్. వెంకటరమణి, భారత ప్రభుత్వం తరపున హాజరైన అటార్నీ జనరల్ మరియు జైదీప్ గుప్తా, ఆర్‌బిఐతరపున హాజరైన సీనియర్ న్యాయవాది ల వాదనలు విన్నాము. అనుసంధిత పిటిషన్లలో న్యాయవాదులను కూడా మేము విన్నాం.

III. పిటీషినర్ల సమర్పణలు

16. శ్రీ పి. చిదంబరం, సీనియర్ న్యాయవాది పిటీషినర్ల తరపున వాదనలకు నేతృత్వం వహించారు.

17. సరయిన వివరణల ప్రకారం, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) చదివినపుడు ఒక నిర్ణీత డినామినేషన్ లోని “అన్ని సిరీస్”ల నోట్ల విషయంలో అధికార వినియోగానికి సెక్షన్ 26 యొక్క సబ్ సెక్షన్ (2) అనుమతించదు. ఆయన సమర్పణ ప్రకారం,

“ఏదైనా” అనే పదం ఒక డినామినేషన్ లోని కొన్ని ప్రత్యేక సిరీస్ ల నోట్ల విషయంలో మాత్రమే అధికార వినియోగం కల్పిస్తుందని శ్రీ పి. చిదంబరం విన్నవించారు.

18.ఇంతకు ముందు సందర్భాలలో అంటే అధిక డినామినేషన్ల బ్యాంక్ నోట్ల (విముద్రీకరణ (డిమానిటైజేషన్)) ఆర్డినెన్సు, 1946 (ఇకపై ఇది “1946 ఆర్డినెన్సు”గా సూచించబడును) మరియు అధిక డినామినేషన్ల బ్యాంక్ నోట్ల (డిమానిటైజేషన్) చట్టం, 1978(ఇకపై ఇది “1978 చట్టం”గా సూచించబడును) నందు “అన్నీ సిరీస్”ల అధిక డినామినేషన్ల బ్యాంక్ నోట్లు విముద్రీకరణం (డిమానిటైజేషన్) చెందినవని శ్రీ పి. చిదంబరం సమర్పించారు. 1946 ఆర్డినెన్సు చేత అధిక డినామినేషన్ల బ్యాంక్ నోట్లు అంటే “అన్ని సిరీస్”ల రూ. 500/-, రూ. 1,000/- మరియు రూ. 10,000/- విలువ గల బ్యాంక్ నోట్లని ఆయన సమర్పించారు. అలాగే 1978 చట్టం ప్రకారం అధిక డినామినేషన్ల బ్యాంక్ నోట్లు అంటే “అన్ని సిరీస్”ల రూ. 1,000/-, రూ. 5,000/- మరియు రూ. 10,000/- విలువ గల బ్యాంక్ నోట్లు. ఎప్పుడైనా ఒక డినామినేషన్ లోని “అన్ని సిరీస్”ల విముద్రీకరణ చేయడానికి పార్లమెంటులో ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం అవసరం అని ఆయనవిన్నవించారు.

19. బ్యాంక్ నోట్లు వివిధ సిరీస్ లలో వెలువడతాయి కాబట్టి, "ఏ డినామినేషన్ కలిగిన బ్యాంక్ నోట్ల"కి ముందు "ఏదైనా సిరీస్" అనే పదం ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) లో ఉన్నందున ఏదైనా ఒక ప్రత్యేక సిరీస్ కలిగిన నోట్లు మాత్రమే చెల్లుబాటు కావని ప్రభుత్వం ప్రకటించడానికి అధికారాలను ఇది పరిమితం చేస్తోందని శ్రీ పి. చిదంబరం తెలిపారు. "ఏదైనా సిరీస్" అంటే "ఏదైనా ఒక నిర్దేశిత సిరీస్" అని "అన్ని సిరీస్"లు కావని ఆయన విన్నవించారు.

20. ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) కనుక "అన్ని సిరీస్"ల బ్యాంక్ విముద్రీకరణకి కేంద్ర ప్రభుత్వానికి అధికారాన్ని ఇస్తుందని నిర్ణయిస్తే, ముందు రోజు విడుదల చేసిన నోట్లన మరుసటి రోజు రద్దు చేసే పరిస్థితులు రావచ్చని శ్రీ పి. చిదంబరం విన్నవించారు. 8.11.2016 నాడు జరిపిన విముద్రీకరణ వలన రూ. 500, రూ. 1,000/- విలువ కలిగి ముందు రోజు జారీ చేసిన నోట్లు కూడా చట్ట బద్ధ కరెన్సీ కాకుండా పోయాయని ఆయన విన్నవించారు.

21.ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) ని పైన చెప్పిన విధంగా కాకుండా చదివితే అది కార్యనిర్వాహక ప్రభుత్వానికి మార్గక నిర్దేశకత్వం లేని, అనాలోచిత మరియు ఏక పక్ష

అధికారాన్ని కట్టబెడుతుందనే వాదన ఆధారంగా పేర్కొనబడిన సెక్షన్ సవాలుకి గురవుతుందని శ్రీ పి. చిదంబరం విన్నవించారు. అలాంటి పరిస్థితుల్లో ఆ నియమం అధికరణలు 14, 19, 21 మరియు 300 A లను ఉల్లంఘిస్తున్నందున కొట్టివేయ బడడానికి అర్హమైనదని ఆయన విన్నవించారు. 1946 మరియు 1978 లలో జరిగిన "అన్ని సిరీస్"ల అధిక డినామినేషన్ల విముద్రీకరణ పార్లమెంటులో ప్రత్యేక చట్టాల ద్వారా జరిగిందనేది తన వాదనకు బలం చేకూరుస్తుందని ఆయన విన్నవించారు.

22. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)ని సాధారణంగా చదివినప్పుడు ఇందులో ఎలాంటి నియమం మరియు మార్గదర్శకాలు పొందుపరచబడలేదని స్పష్టమవుతుందని శ్రీ పి. చిదంబరం విన్నవించారు. ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి ఏ అంశాలను వదిలివేయాలి అనేది ఆర్‌బిఐలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) స్పష్టపరచలేదు. ఒక డినామినేషన్ లోని "అన్ని సిరీస్"ల కరెన్సీ నోట్లను విముద్రీకరణ లాంటి తీవ్రమైన అధికారాన్ని కార్యనిర్వాహక ప్రభుత్వానికి అప్పగించేముందు పార్లమెంటు అలాంటి అధికారాన్ని వినియోగించడానికి తగిన మార్గదర్శకాలు రూపొందించాల్సింది. అలాంటి మార్గదర్శకాలు లేకపోవడం చేత, కార్యనిర్వాహక ప్రభుత్వానికి అధికారాల అప్పగింత మితిమీరినది, ఏకపక్షమైనది

మరియు అధికరణలు 14, 19 , 21 మరియు 300 A లను అతిక్రమిస్తుందని ఆయన విన్నవించారు. తన వాదనకు మద్దతుగా ***హందర్ దవాఖాన (వక్ఫ్) లాల్ కుఆన్, ఢిల్లీ మరియు మరొకరు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు[1] మరియు హోరకచంద్ రతన్ చంద్ బంతియా మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు[2]*** కేసులలో ఈ న్యాయస్థానం వెలువరించిన తీర్పులపై ఆధారపడ్డారు.

23. ఏదేమైనా ప్రస్తుత విషయంలో నిర్ణయం తీసుకునే ప్రక్రియ చాలా లోపభూయిష్టంగా ఉంది మరియు ఈ న్యాయస్థాన న్యాయ సమీక్షకు తగినదని శ్రీ పి. చిందంబరం విన్నవించారు.

24.ఆర్బిఐచట్టం లోని సెక్షన్ 26 సబ్-సెక్షన్ (2) ని సాధారణ పఠనం గావించినప్పుడు కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సుపై మాత్రమే కేంద్ర ప్రభుత్వం తన అధికారాలను వినియోగించగలదని తెలుస్తుందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. అందువలన పైన పేర్కొన్న సబ్ సెక్షన్ ననుసరించి విముద్రీకరణ (డీమానిటైజేషన్) ప్రతిపాదన ఆర్బిఐవద్దనే ఉద్భవించాలని విన్నవించారు. ఆర్బిఐచట్టములోని పథకాన్ని అనుసరించి, సెక్షన్ 8 లో పేర్కొన్న కేంద్రీయ బోర్డు సభ్యులు సిఫార్సు చేయడానికి ముందు సంబంధిత అన్ని విషయాలు పరిగణించి,

లాభ నష్టాలు బేరీజు వేసి, దేశంలోని ప్రజలపై ప్రతిపాదిత చర్య యొక్క ప్రభావం మరియు ఆర్థిక వ్యవస్థపై దాని పరిణామాలు పరిగణిస్తారని విన్నవించారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) సాధారణ పఠనం గావించినపుడు కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాల్సిన అవసరం లేదని స్పష్టమవుతుందని విన్నవించారు. ఇక్కడ ఉపయోగించిన 'మే' (may, 'చేయవచ్చు') అనే పదం విచక్షణ వాడకాన్ని సూచిస్తుంది, ఆర్‌బిఐయొక్క సిఫార్సును ఆమోదించాలా వద్దా అనే నిర్ణయం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తను వాడాల్సిన విచక్షణను తప్పనిసరిగా వాడి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి.

25. అందుచేత, సిఫార్సు చేయడానికి ముందు, మరీ ముఖ్యంగా విముద్రీకరణ (డీమానిటైజేషన్) లాంటి పెద్ద అడుగు వేసేముందు ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 అనుసరించి ఏర్పాటు చేసిన కేంద్రీయ బోర్డు తగినంత సమయం తీసుకొని తమ మేధస్సుని వాడాలని ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) స్పష్టపరుస్తుందని సీనియర్ న్యాయవాది విన్నవించారు.

26. కానీ, ప్రస్తుత కేసులో నిర్ణయం తీసుకునే ప్రక్రియ చాలా లోపభూయిష్టంగా ఉందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 ప్రకారం, ప్రభుత్వేతర డైరెక్టర్లు కేంద్రీయ బోర్డు లోకి రావడానికి ఏకైక మార్గం ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (c) మాత్రమేనని ఆయన సమర్పించారు. సాధారణంగా వర్తక, వాణిజ్య, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో నిపుణులు మాత్రమే ఈ విభాగంలో నియమించబడతారని ఆయన విన్నవించారు. కానీ, విముద్రీకరణ (డీమానిటైజేషన్) జరిపిన తేదీ అంటే 08.11.2016 నాడు, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (c) ననుసరించి నియమితులైన స్వతంత్ర డైరెక్టర్లు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఆర్‌బిఐచట్టములోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (c) ననుసరించి 7 డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండగా, సంబంధిత సమయంలో మెజారిటీ డైరెక్టర్లు కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించేవారేనని స్పష్టమవుతుందని ఆయన విన్నవించారు.

27. ఇంకా ప్రస్తుత కేసులో విరుద్ధ యంత్రాంగం (reversemechanism) అవలంభించబడిందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. కేంద్ర ప్రభుత్వమే విముద్రీకరణ (డీమానిటైజేషన్) ప్రతిపాదన తీసుకువచ్చిందని మరియు కేంద్రీయ బోర్డు యొక్క అభిప్రాయాన్ని

07.11.2016 నాటి కమ్యూనికేషన్ ద్వారా కోరిందని ఆయన విన్నవించారు. ఆ వెంటనే కేంద్రీయ బోర్డు 08.11.2016 నాడు సాయంత్రం 05.00 గంటలకు సమావేశం ఏర్పాటు చేసింది, కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సు కేంద్ర ప్రభుత్వానికి పంపబడింది, మరియు అదే రోజు అంటే 8 నవంబరు 2016 నాడు, గౌరవనీయ ప్రధాన మంత్రి విముద్రీకరణ సంబంధిత మంత్రి మండలి (కేబినెట్) నిర్ణయాన్ని జాతీయ టెలివిజన్ లో రాత్రి 8.00 గంటలకు ప్రకటించారు.

28. ప్రతివాదులు ఈ క్రింది పత్రాలను సమర్పించకపోతే, కేంద్రీయ బోర్డువిముద్రీకరణ (డీమానిటైజేషన్)ను సిఫార్సు చేస్తున్నప్పుడు లేదా కేంద్ర ప్రభుత్వం విముద్రీకరణ (డీమానిటైజేషన్) నోటిపై చేయాలని నిర్ణయించుకున్నప్పుడు సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుందా లేదా అసంబద్ధ కారకాల నుంచి తప్పించుకుందా లేదా అనేది ధృవీకరించబడదు:

a) కేంద్ర ప్రభుత్వం యొక్క 7 నవంబర్, 2016 నాటి లేఖ;

b) నవంబర్ 8, 2016 నాటి ఆర్‌బిఐకేంద్రీయ బోర్డు ముందు ఉంచబడిన ఎజెండా నోట్, ఏదైనా ఉండి ఉంటేమరియు సంబంధిత పరిశోధన పత్రాలు, నేపథ్య నోట్లు, సమాచారం, డేటా, నివేదిక మొదలైనవి;

c) 8 నవంబర్, 2016 నాటి కేంద్ర ప్రభుత్వానికి కేంద్రీయ బోర్డు చేసిన సిఫార్సులు;

d) 8 నవంబర్, 2016 నాడు మంత్రి మండలి ముందు ఉంచబడిన, మంత్రి మండలి కొరకు ఉద్దేశించబడిన నోట్, ఉండి ఉంటే;

e) 8 నవంబర్, 2016 నాడు జరిగిన మంత్రి మండలి సమావేశం యొక్క మినట్స్ ఆఫ్ ది మీటింగ్లో నమోదైన మంత్రి మండలి అసలు చర్చలు.

29. 8 నవంబరు, 2016 నాటి కేంద్రీయ బోర్డు సమావేశం యొక్క మినట్స్ ఆఫ్ ది మీటింగ్ చూసినప్పుడు మాత్రమే కనీస కోరం ఉండిందా లేదా మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (జనరల్) రెగ్యులేషన్స్, 1949 (ఇకపై ఇది “1949 నిబంధనలు”గా సూచించబడును) నిర్దేశించినట్లుగా ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 8(1)(c) లోని కేటగిరి కింద కనీసం ఒక డైరెక్టర్ హాజరయ్యారా లేదా అనే విషయాలు తెలుస్తాయని ఆయన విన్నవించారు.

30. సంబంధిత కారకాలపై కేంద్రీయ బోర్డు మరియు కేంద్ర ప్రభుత్వం తమ మేధస్సును వాడినట్లు చూపే ఎలాంటి రికార్డు లేదని శ్రీ చిదంబరం విన్నవించారు. కేంద్రీయ బోర్డు సిఫార్సులకి అనుగుణంగా మంత్రి మండలి పరిశీలన కొరకు మంత్రి మండలి ముందు కేబినెట్ నోట్

ఉంచబడినట్లుగా ఎక్కడ స్పష్టమవడం లేదని ఆయన విన్నవించారు. 8 నవంబరు, 2016 నాడు రాత్రి 8.00 గంటలకు గౌరవనీయ ప్రధాన మంత్రి జాతీయ టెలివిజన్ ముందకు వచ్చారు, రాత్రి 8.00 గంటల స్లాట్ ను ప్రభుత్వం ముందుగానే బుక్ చేసుకుంది ఎందుకంటే అన్నీ ఛానెల్స్ ఆ ఉపన్యాసాన్ని రాత్రి 8.00 గంటలకు ప్రసారం చేశాయి, మరియు విముద్రీకరణ నిర్ణయాన్ని ప్రకటించారు. నిర్ణయం తీసుకునే ప్రక్రియ ముందస్తుగా అనుకున్నది మరియు హడావిడిగా జరిగినది, ఇది మేధస్సును అన్వయించనిది మరియు లోతుగా మరియు ఘోరంగా లోపభూయిష్టమైనదిగా చూపెడుతుందని ఆయన విన్నవించారు. అందువలన, ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో సూచించిన ప్రక్రియను ఇక్కడ అవలంభించిన ప్రక్రియ పూర్తిగా అతిక్రమిస్తుందని విన్నవించారు.

31. ఇటు ఆర్బిఐకానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ తీవ్రమైన పరిణామాలు ఉండగల ఇలాంటి సిఫార్సు మరియు నిర్ణయం తీసుకోవడంలో సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని సంబంధం లేని అంశాలను వదిలివేసినట్లుగా శ్రీ చిదంబరం ఇంకనూ విన్నవించారు. విముద్రీకరణ ఫలితంగా 86.4% కరెన్సీ (విలువ గల) చట్టబద్ధ టెండర్ కాదని ప్రకటించి ఉపసంహరించుకున్నారని ఆయన విన్నవించారు. విలువ పరంగా చూసుకుంటే అది రూ.

15,44,000 కోట్లని ఆయన విన్నవించారు. రాత్రికి రాత్రే 2,300 కోట్ల విభిన్న నోట్లు చట్టవిరుద్ధమైనవయ్యాయని విన్నవించారు. ఆ సమయంలో రూ. 500/- మరియు రూ.1,000/- తరచుగా వాడబడుతున్న నోట్లని, రాత్రికి రాత్రే వాటిని విముద్రీకరణ చేయడం వలన పదుల లక్షల సంఖ్యలో ప్రజలు నిత్యావసర సరుకులైన ఆహారం, పాలు ఇంకా ఔషధాలు మొ. కూడా కొనలేకపోయారని విన్నవించారు. వేల కుటుంబాలు ఆహారం లేకుండా ఉండిపోయాయి. నిజానికి ఈ సమయంలో వివిధ సేవా సంస్థలు వేల కుటుంబాలకి ఉచిత ఆహారాన్ని పంపిణీ చేశాయి.

32. విముద్రీకరణ యొక్క ఫలితాలు వినాశకరంగా ఉండెనని శ్రీ చిదంబరం విన్నవించారు. తక్కువ సమయంలో ఇది అసాధారణ నిరుద్యోగనికి హేతువైంది. కొన్ని వారాల పాటు వేతనాలు చెల్లించబడలేదు. పదుల లక్షల సంఖ్యలో రైతులు నగదు జమ కానీ ఉపసంహరణ కానీ చేసుకోలేక పోయారు. విత్తనాలు, ఎరువులు కొనడానికి గాని, కూలీలను పనికి కుదుర్చుకోవడానికి గాని వారి వద్ద డబ్బులు లేకుండా పోయాయి. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గాయని, అందువలన రైతులు నష్టపోయారని విన్నవించారు.

33. 2 లక్షలకు పైచిలుకు ATM లు కొత్తగా జారీ చేసిన నోట్లను పంపిణీ చేయడానికి వీలుగా మార్చాలనే వాస్తవాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని శ్రీ చిదంబరం విన్నవించారు. మొత్తం 1,38,636 బ్యాంక్ శాఖలలో మూడొంతులలో రెండొంతులు నగర, పట్టణ మరియు సెమీ పట్టణ ప్రాంతాలలో, కేవలం ఒక వంతు మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయనీ, 90 శాతం ATM లు కేవలం 16 రాష్ట్రాలలో ఉన్నాయనే విషయాలను ప్రభుత్వంతో పాటు ఆర్‌బిఐకూడా పరిగణనలోకి తీసుకోలేదని విన్నవించారు. ఈశాన్య భారతంలోని ఏడు రాష్ట్రాలలో కేవలం 5199 ATM లు ఉన్నాయని, వాటిలో కూడా 3645 ఒక్క అస్సాంలోనే ఉన్నాయని విన్నవించారు. దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే మరియు ఈశాన్య రాష్ట్ర ప్రజలు అసామాన్యంగా మరియు ప్రతికూలంగా ప్రభావితమయ్యారు. తమ జీవికలను వదిలివేసి గణనీయ ఖర్చు చేసి వారు సుదూరం ప్రయాణించి క్యూ లలో నిలబడి నోట్లు మార్చుకోవాల్సి వచ్చింది.

34. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోకుండానే కేంద్రీయ బోర్డు సిఫార్సు చేసింది మరియు కేంద్ర ప్రభుత్వం విముద్రీకరణ నిర్ణయం తీసుకుందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. తత్ఫలితంగా విముద్రీకరణ స్థూల దేశీయ ఉత్పత్తికి 1%, అంటే దాదాపు రూ. 1,50,000 కోట్లమేర నష్టకారకమైందని విన్నవించారు.

35.ఆక్షేపిత నోటిఫికేషన్లో పేర్కొన్న లక్ష్యాలు సత్యదూరమనీ, భ్రాంతికరమైనవనీ అవి సాధించలేనివనీ, నిజానికి సాధించబడలేదని శ్రీ చిదంబరం ఇంకనూ విన్నవించారు. ఒక లక్ష్యం ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్న నకిలీ నోట్ల ఏరివేత అని ఆయన విన్నవించారు. మరొక లక్ష్యం లెక్కకు చూపని సంపదను దాచి పెట్టడానికి పెద్ద నోట్ల వాడకాన్ని నిరోధించడం. ఒక నకిలీ నోటు ఒక బ్యాంక్ అధికారి చేత గుర్తింపబడితే దానిని స్వాధీనం చేసుకొని, నివేదించి ఆర్బిఐకి అందచేయడం ఆ అధికారి బాధ్యత. ఆర్బిఐఅట్టి నోటుని నాశనం చేయాలి, తద్వారా చెలమణి నుంచి నకిలీ నోటుని తీసివేయాలి. ఆర్బిఐయొక్క 2016-2017 సంవత్సరపు వార్షిక నివేదిక ప్రకారం బ్యాంకింగ్ ద్వారా జరిగిన దాదాపు రూ. 15.31 లక్షల కోట్ల ద్రవ్య మారకంలో కేవలం రూ. 43.3 కోట్ల విలువైన నకిలీ నోట్లు మాత్రమే గుర్తించబడ్డాయి.ఇది బ్యాంకింగ్ వ్యవస్థ/ఆర్బిఐద్వారా తిరిగి వచ్చిన/మార్పిడి జరిగిన మొత్తం కరెన్సీ నోట్లలో 0.0028%కి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని విన్నవించారు.

36. నిజానికి, విముద్రీకరణకి ముందు జప్తు చేసుకున్న నకిలీ కరెన్సీ తక్కువ నాణ్యత కలిగినదని కంటితో సులభంగా గుర్తించబడేదనీ, విముద్రీకరణ తర్వాత నకిలీ నోట్ల నాణ్యత పెరిగిందని ఫలితంగా గుర్తించడం కష్టతరమనే ఒక సీనియర్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజన్స్ యొక్క

వ్యాఖ్యను ఇండియన్ ఎక్స్ప్రెస్ ఉటంకించింది. అందుచేత, ఈ లక్ష్యం అసత్యమనీ, విముద్రీకరణ ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఘోరంగా విఫలమైందని స్పష్టంగా కనపడుతుందని విన్నవించారు.

37.మూడవ లక్ష్యం దేశ ఆర్థిక వ్యవస్థకు దేశ భద్రతకు నష్టం కలిగించే విధ్వంసకర కార్యకలాపాలు అంటే మాదక ద్రవ్యాల రవాణా మరియు తీవ్రవాదానికి ఆర్థిక దన్నునిచ్చే నికిలీ కరెన్సీని అరికట్టడమని సీనియర్ న్యాయవాది ఇంకనూ విన్నవించారు. ఈ విషయంలో, 22 నవంబర్, 2016 నాడు జరిగిన బందిపోరా ఎనకౌంటర్లో చనిపోయిన ఇద్దరు తీవ్రవాదుల శరీరాల వద్ద రూ. 2,000 /- విలువ కల కొత్త నోట్లు లభ్యమయ్యాయని సీనియర్ న్యాయవాది విన్నవించారు. లెక్కకు చూపిన సంపదకు చెందినవైనా, లెక్కకు చూపని సంపదకు చెందినవైనా, విముద్రీకరణ చేసిన నోట్లలో దాదాపు 99.3% విముద్రీకరణ గావించిన నోట్లు వెనక్కి వచ్చాయని సీనియర్ న్యాయవాది విన్నవించారు. మారకాన్ని సులభతరం చేయడానికి చాలామంది దళారులు పుట్టుకొచ్చారు, వీరు 'విముద్రీకరణ' చేసిన నోట్లని ఒక ధర తీసుకొని మార్పిడి చేయడానికి ముందుకొచ్చారని విన్నవించారు. అందువల్ల, నిజాయతీపరులైన ప్రజలు కూడా కొంత డబ్బు వెనకేసుకోవడానికి అవినీతిపరులయ్యారు.

38. విముద్రీకరణ చేసిన కొంత సమయంలోపే ఆదాయ పన్ను శాఖ మరియు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ సోదాలు మరియు దాడులు నిర్వహించి లెక్కకు చూపని సంపాదనను రూ. 2,000/- నోట్ల రూపంలో స్వాధీనం చేసుకున్నాయని సీనియర్ న్యాయవాది విన్నవించారు. అందుచేత, పేర్కొన్న అన్ని లక్ష్యాలు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విన్నవించారు.

39. ఆక్షేపిత నోటిఫికేషన్ని పక్కకు పెట్టడానికి ఇంకొక కారణం కూడా ఉందని శ్రీ పి. చిదంబరం ఇంకనూ విన్నవించారు. దామాషా సిద్ధాంతం భారత న్యాయశాస్త్రంలో ఇప్పుడు గుర్తించబడినదని విన్నవించారు. ఆక్షేపిత విముద్రీకరణ చర్యకు అనులోమానుపాత పరీక్ష పెట్టినప్పుడు, ఆర్థిక వ్యవస్థకు అపారమైన నష్టాన్ని కలిగించే మరియు ప్రజలపై మరీ ముఖ్యంగా పేదవారిపై మోయలేని మరియు దారుణమైన భారాన్ని వేసే, చలామణిలో ఉన్న రూ. 15,44,000 కోట్ల విలువకు ప్రాతినిధ్యం వహించే 86.4% కరెన్సీని విముద్రీకరణ చేయడానికి ఎలాంటి సమర్థన లేదు. ఇలాంటి తీవ్రమైన చర్యకు ఉపక్రమించేముందు, కేంద్రీయ బోర్డు కానీ కేంద్ర ప్రభుత్వం కానీ విముద్రీకరణ ద్వారా సాధించాలనుకున్న లక్ష్యాల సాధనకు ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంభించవచ్చా అని పరిశీలించాల్సిందని విన్నవించారు. ఈ విషయంలో, సీనియర్ న్యాయవాది ***కె. యస్. పుట్టస్వామి (రిట్టైర్డ్) మరియు మరొకరు (ఆధార్) వర్సెస్ భారత ప్రభుత్వం***

మరియు మరొకరు[3] మరియు ***ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా***[4] కేసులలో ఈ న్యాయస్థానం తీర్పులపై ఆధారపడ్డారు

40. న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించేటపుడు నిర్ణయంలోని ఔచిత్యాన్ని ఈ న్యాయస్థానం పరీక్షించడానికి అనుమతిలేకపోవచ్చు, కానీ, నిర్ణయం తీసుకొనే ప్రక్రియ ఔచిత్యాన్ని పరీక్షించడానికి ఈ న్యాయస్థానం తన అధికార పరిధిని ఖచ్చితంగా వాడవచ్చునని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ప్రస్తుత కేసులో నిర్ణయం తీసుకొనే ప్రక్రియ పూర్తిగా లోపభూయిష్టమైనదని ఆయన విన్నవించారు. కేంద్రీయ బోర్డు సిఫార్సు చేసేటపుడు కానీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొనేటపుడు కానీ ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో పొందుపరచిన ప్రక్రియను అవలంభించలేదని ఆయన విన్నవించారు. ఏదేమైనా, పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలను పరిగణించడంలో విఫలమయ్యారని, ఆరంభం నుంచి అసత్యాలై తదనంతరం అసత్యాలని నిరూపించబడిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని ఆయన విన్నవించారు. అందువలన, ఈ న్యాయస్థానం తన న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించుకోవడానికి మరియు నిర్ణయం తీసుకున్న ప్రక్రియ చట్టపరంగా నిలవదని తీర్పునివ్వడానికి హక్కు కలిగినదని ఆయన విన్నవించారు. ఈ విషయంలో సీనియర్ న్యాయవాది ***టాటా సెల్యులార్ వర్సెస్ భారత***

ప్రభుత్వం[5], ఉత్తమరావ్ శివదాస్ జంకర్ వర్సెస్ రంజిత్ సిన్హ్ విజయ్సిన్హ్ మొహితే పాటిల్, సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు[7], లెఫ్టెనెంట్ జనరల్ మనోమోయ్ గంగూలీ Vsm వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు[8], మరియు ***కె. యస్. పుట్టస్వామి (రిటైర్డ్) మరియు మరొకరు (ఆధార్)*** (పైన పేర్కొనబడినది) కేసులలో ఈ న్యాయస్థానం తీర్పులపై ఆధార పడ్డారు.

41. సమయం గడిచినా కూడా, ఆర్బిఐచట్టంలోని వివిధ నియమాల అసలు అర్థం మరియు వివరణ మరియు తదనుగుణంగా ఉపశమనం ప్రకటించడానికి ఈ న్యాయస్థానానికి ప్రకటనా అధికారం ఉన్నదని సీనియర్ న్యాయవాది ఇంకనూ విన్నవించారు. సీనియర్ న్యాయవాది తన సమర్పణలకు మద్దతుగా ***సోమయ్య ఆర్గానిక్స్ (ఇండియా) లి. మరియు మరొకరు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తర ప్రదేశ్ మరియు మరొకరు[9], ఒరిస్సా సిమెంట్స్ లి. వర్సెస్ స్టేట్ ఆఫ్ ఒరిస్సా మరియు ఇతరులు[10],*** మరియు***ఐ. సి. గోలక్ నాథ్ & ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ & మరొకరు[11]*** కేసులలో ఈ న్యాయస్థాన తీర్పులపై ఆధారపడ్డారు.

42. ఆక్షేపిత నోటిఫికేషన్ అధికరణ 19(1)(g) ని కూడా అతిక్రమిస్తుందని సీనియర్ న్యాయవాది ఇంకనూ విన్నవించారు. ప్రభుత్వం విధించిన ఆంక్షలు సమంజసమైనవి, సామాన్య ప్రజల ప్రయోజనార్ధం అని ప్రభుత్వం వాదిస్తే, అలా అని రుజువు చేయాల్సిన భారం ప్రతివాదుల పైనే ఉంది. కానీ ప్రస్తుత కేసులో ప్రతివాదులు అలా చేయడంలో విఫలమయ్యారు. ఈ న్యాయస్థానం ***జయంతిలాల్ రతనచంద్ షా వర్సెస్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు***[12] కేసులో కరెన్సీ నోట్లని ఆస్తిగా ప్రకటిస్తూ తీర్పునిచ్చిందని ఆయన విన్నవించారు. అందువలన, విముద్రీకరణ చేసి ఒక వ్యక్తి ఆస్తిని అతడికి దూరం చేయడం భారత రాజ్యాంగంలోని అధికరణ 300A ని అతిక్రమించినట్టేనని ఆయన విన్నవించారు.

43. ధరకాస్తుదారుడు-మాలవిందర్ సింగ్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ శ్యామ్ దివాన్, కేంద్ర ప్రభుత్వం ప్రతి బ్యాంక్ నోటు భారత దేశంలోని ఏ చోటనైనా చట్టబద్ధ మారకంగా మార్పిడి కాబడుతుందని ఇచ్చిన హామీతో పాటు, భారత ప్రభుత్వ కరెన్సీ నోట్లు మరియు ప్రస్తుతానికి చలామణిలో ఉన్న బ్యాంకు నోట్ల మొత్తానికి సమానమైన మొత్తానికి ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 34 ప్రకారం ఇష్యూ డిపార్ట్‌మెంట్ యొక్క బాధ్యతలు కూడా అని విన్నవించారు.

44. గౌరవనీయ ప్రధాన మంత్రి 8 నవంబరు 2016 నాటి తన ప్రసంగంలో, నిజాయితీపరులైన, కష్టజీవులైన ప్రజల హక్కులు మరియు ప్రయోజనాలు పూర్తిగా కాపాడబడతాయని వర్గాలవారీగా హామీ ఇచ్చారని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ఎవరైనా, ఏదైనా కారణం చేత 30 డిసెంబర్ 2016 వరకు తమ ఐదువందల మరియు వెయ్యి రూపాయల నోట్లు జమ చేసుకోలేకపోతే, ఆర్‌బిఐనిర్దేశిత శాఖలలో ప్రమాణ పత్రాన్ని (డిక్లరేషన్ ఫారం) సమర్పించి 31 మార్చ్, 2017 వరకు అట్టి నోట్లను జమ చేసుకోవచ్చని నిర్దిష్ట హామీ కూడా ఇవ్వబడింది. ప్రధాన మంత్రి స్థాయిలో ఉన్న ఒక వ్యక్తి అటువంటి వ్యక్తులుఆర్‌బిఐయొక్క నిర్దేశిత శాకాహాలలో ప్రమాణ పత్రాన్ని సమర్పించి 31 మార్చ్, 2017 వరకు తమ నోట్లని జమ చేసుకోవచ్చని హామీ ఇచ్చారని ఆయన విన్నవించారు. అదే రోజున అంటే 8 నవంబర్ 2016 న ప్రచురించబడిన పత్రికా ప్రకటన క్రింది విధంగా ఉందని ఆయన విన్నవించారు:

> “(x) 30 డిసెంబర్ 2016 వరకు తమ అధిక డినామినేషన్ ఉన్న నోట్లను మార్పిడి లేదా తమ బ్యాంక్ ఖాతాలలో జమ చేసుకోలేని వారికి ఆ తరువాతి తేదీలలో రిజర్వ్ బ్యాంక్

నిర్దేశించిన దస్తావేజులతో ఆర్‌బిఐయొక్క నిర్దిష్ట శాఖల వద్ద అలా

చేసుకోవడానికి అవకాశం కల్పించబడుతుంది."

45. 8 నవంబర్ 2016 నాటి ఆర్‌బిఐప్రకటనలో కూడా ఇదే హామీ పునరుద్ఘాటించబడిందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. అందువలన, దరఖాస్తుదారుడి/పిటీషినర్ యొక్క కేసు (రిట్ పిటిషన్ (సివిల్) నం. 149/2017 లో పిటిషనర్) విచిత్ర వాస్తవాల ఆధారంగా నిలబడిందని సీనియర్ న్యాయవాది విన్నవించారు. దరఖాస్తుదారుడు/పిటిషనర్ 3 డిసెంబర్ 2015 నాడు సంగ్రూర్, పంజాబ్ నందలి సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (బ్రాంచ్-ఫేలాన్) లో నిర్వహించబడుతున్న తన బ్యాంక్ ఖాతా నుంచి రూ. 1,20,000/- నగదు ఉపసంహరించుకొని తన దగ్గర అంతకు మునుపే ఉన్న రూ. 40,000/- పాదుపు మొత్తానికి జత చేశాడని, మొత్తం రాశి రూ 1,62,000/- (అంటే రూ.500 నోట్లు 60 మరియు రూ.1000/- నోట్లు 132) అని శ్రీ దివాన్ విన్నవించారు. 11 ఏప్రిల్ 2016 నాడు అతడు తన కుమారుడిని కలవడానికి యు. ఎస్. ఏ. వెళుతూ భవిష్యత్తులో తన మోకాలి శస్త్రచికిత్స కొరకు ఈ రూ.1,62,000/- పాదుపు మొత్తాన్ని భారత దేశంలోని తన ఇంటిలో వదిలి వెళ్ళాడు. దరఖాస్తుదారుడు తన భార్యతో కలిసి ప్రయాణం చేశాడు. వారి గైర్హాజరీలో అతడి ఇల్లు

తాళం వేసి ఉంది మరియు ఆ డబ్బు జమ చేయడం కుదరలేదు. అతడు తిరిగి వచ్చాక 3 ఫిబ్రవరి 2017 నాడు భారత దేశ ప్రధాన మంత్రి ఇచ్చిన హామీని నమ్మి, అతడు తన వద్దనున్న కరెన్సీ మార్పిడి కొరకు ఆర్‌బిఐకి దరఖాస్తు చేసుకున్నాడు. కానీ, ఆ దరఖాస్తు పరిగణించబడలేదు, అందుచేత ఒక రిట్ పిటిషన్ (అంటే రిట్ పిటిషన్ (సివిల్) నం. 149/2017) దాఖలు చేయవలసి వచ్చింది. 3 నవంబర్ 2017 నాడు ఈ న్యాయస్థానం రిట్ పిటిషన్ (సివిల్) నం. 906/2016 (వివేక్ నారాయణ శర్మ వర్సెస్ భారత ప్రభుత్వం) కేసులో చేరడానికి దరఖాస్తు చేసుకోవడానికి స్వేచ్ఛనిస్తూ పైన పేర్కొన్న రిట్ పిటిషన్ను కొట్టి వేసింది, తదనుగుణంగా అతడు రిట్ పిటిషన్ నం. 906/2016 లో ఐ. ఏ. నం. 26757/2016 దాఖలు చేశాడు.

46. 30 డిసెంబర్ 2016 నాడు ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తుదారుడి లాంటి వ్యక్తులను మినహాయించిందని శ్రీ దివాన్ విన్నవించారు. కేవలం విదేశాలలో నివసించిన రోజుల ఆధారంగా దరఖాస్తుదారుడిని ప్రవాస భారతీయుడిగా వర్గీకరించారు, అందుచేత, 30 డిసెంబర్ 2016 నాడు జారీ చేసిన నోటిఫికేషన్లోని నిబంధనలలో పేర్కొన్న పరిమితులకు లోబడి మాత్రమే అతడు కరెన్సీ నోట్లని

మార్పిడి చేసుకోవడానికి అర్హుడయ్యాడని ఆయన విన్నవించారు. కానీ, దరఖాస్తుదారుడు నగదుని విదేశాలకి వెళ్లేటప్పుడు తనతో పాటు తీసుకెళ్లలేదు, అందుచేత 2016 నోటిఫికేషన్లోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (i) క్రింద ప్రమాణ పత్రం దాఖలు చేసే ప్రశ్న తలెత్తదని సీనియర్ న్యాయవాది విన్నవించారు.

47. 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (ii) ప్రకారం కేంద్ర ప్రభుత్వం అటువంటి వర్గంలోని వ్యక్తులకు అటువంటి నిర్దేశిత కారణాల చేత, ఒక నోటిఫికేషన్ ద్వారా అదనపు సమయం (గ్రేస్ పీరియడ్) కల్పించడానికి అధికారాలు కలిగి ఉందని సీనియార్ న్యాయవాది విన్నవించారు. అలాంటి అధికారం విధితో కూడినదని ఆయన విన్నవించారు. అందువలన, నిజమైన కేసులలో 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) నందలి క్లాజ్ (ii) అందించిన అధికారాన్ని వినియోగించి దరఖాస్తుదారుడు మరియు అటువంటి వ్యక్తులకు అదనపు సమయం (గ్రేస్ పీరియడ్) అందించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడాలని విన్నవించారు.

48. 31 డిసెంబర్ 2016 నాటి ఆర్బిఐయొక్క సర్క్యులర్ వివక్షాపురితమని, ఎస్బియన్ల జమలో భారతదేశ నివాసులకు ఎలాంటి ద్రవ్య పరిమితి లేదని శ్రీ దివాన్ విన్నవించారు. కానీ,

ప్రవాస భారతీయుల విషయంలో, సంబంధిత FEMA నిబంధనలనుసరించి నోట్లు భారతదేశం వెలుపలికి తీసుకెల్లబడినవా అనే విషయం ఆధారంగా మార్పిడిని ప్రతి వ్యక్తికి రూ. 25,000 /-కి పరిమితం చేశారు.భారత కస్టమ్స్ శాఖ జారే చేసే,దిగుమతి చేసుకున్న ఎస్బియన్లు, వాటి విలువ తదితర వివరాలతో కూడిన ధృవీకరణను చూపెట్టాల్సిన అదనపు భాద్యతను రెడ్ చానెల్ ద్వారా 30 డిసెంబర్ 2016 తర్వాత వచ్చిన ప్రవాస భారతీయులపై మోపారని న్యాయవాది విన్నవించారు.

49. విముద్రీకరణ వలన ఉపాధి లో గణనీయమైన తగ్గుదల సంభవించిందని, విముద్రీకరణకి 2 నెలల ముందుతో పోలిస్తే విముద్రీకరణ తర్వాత దాదాపు 1.2 కోట్ల ఉపాధి తగ్గిందనే తన వాదనకు మద్దతుగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (2018)కి చెందిన మిస్టర్ మహేష్ వ్యాస్ రచించిన “యూసింగ్ ఫాస్ట్ ఫ్రీక్వెన్సీ హౌస్ హోల్డ్ సర్వే డాటా టు ఎస్టిమేట్ ద ఇంపాక్ట్ ఆఫ్ డీమానిటైజేషన్ ఆన్ ఎంప్లాయ్మెంట్” అనే కథనంపై శ్రీ దివాన్ ఆధారపడ్డారు. మరియు పూర్తి నమూనా జనాభాను సర్వే చేసిన 4 నెలల కాలంలో విముద్రీకరణ ప్రభావం తగ్గి దాదాపు 30 లక్షల ఉద్యోగాల నష్టం సంభవించింది. ఆల్ ఇండియా మాన్యుఫ్యాక్చరర్స్ ఆర్గనైజేషన్ (ఏ. ఐ. ఏం. ఓ) జరిపిన ఒక అధ్యయనాన్ని ఆధారం చేసుకొని 17 జనవరి 2017

నాడు ఇండియన్ ఎక్స్ప్రెస్ లో ప్రచురితమైన కథనం విముద్రీకరణ తర్వాత ఉత్పాదక రంగం గణనీయ ఉపాధి నష్టానికి గురైందని పేర్కొన్నదని ఆయన విన్నవించారు.

50. భారత ఆర్థిక వ్యవస్థ మీద విముద్రీకరణ ప్రభావంపై ఒక నిర్ధిష్ట అధ్యయనం లేనందువల్ల, పంపిణీలో ఉన్న మొత్తం కరెన్సీలో 86.4% కరెన్సీ విముద్రీకరణ చేయాలన్న నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్నందున కొట్టివేయడానికి తగినదని సీనియర్ న్యాయవాది విన్నవించారు. అనుపాత పరీక్ష పెట్టినపుడు కూడా ఆక్షేపిత నోటిఫికేషన్ కొట్టివేయడానికి తగినదని విన్నవించారు. సాంప్రదాయ సమానత్వ పరీక్ష అన్వయించినపుడు, విముద్రీకరణ నిర్ణయంతో సాధించాలనుకున్న లక్ష్యాలకు ఎలాంటి అనుబంధం లేదని చెప్పవచ్చని ఆయన విన్నవించారు. సీనియర్ న్యాయవాది ఈ విషయంలో ***కె. యస్.పుట్ట స్వామి (రిటైర్డ్) మరియు మరొకరు (ఆధార్)*** (పైన పేర్కొన్న) కేసులో ఈ న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం యొక్క తీర్పుపై ఆధారపడ్డారు.

51. జీవించే హక్కులో గౌరవంగా జీవించే హక్కు కూడా ఇమిడి ఉందని శ్రీ దివాన్ చివరగా విన్నవించారు. ***మేనక గాంధీ వర్సెస్ భారత ప్రభుత్వం***[13] కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తీర్పుని ఉటంకిస్తూ, గౌరవంగా జీవించే హక్కులో విదేశాలకు వెళ్ళే హక్కు,

ప్రత్యేకంగా యు. ఎస్. ఏ. లో ఉన్న తన కుమారిడిని సందర్శించే హక్కు కూడా పీటీషినర్/దరఖాస్తుదారుడికి ఉందని ఆయన విన్నవించారు. కరెన్సీ నోట్ల మార్పిడికి అవకాశం ఉన్న సమయంలో తన కుమారుడిని సందర్శించేటందుకు యు. ఎస్. ఏ. వెళ్ళిన అతడు, విముద్రీకరణ జరిగిన నోట్లతో కొత్త నోట్ల మార్పిడికి అతడికి ఇప్పుడు అవకాశం ఇవ్వకుంటే, భారత రాజ్యాంగం అధికరణం 21 కింద అందించిన హక్కుని అతడు కోల్పోతాడు.

IV. భారత ప్రభుత్వం (యూనియన్ ఆఫ్ ఇండియా) సమర్పణలు

52. శ్రీ ఆర్. వెంకటరమణి, అటార్నీ జనరల్ (క్లుప్తంగా "ఏ. జి.") ముందుగా,ఆక్షేపిత నోటిఫికేషన్ ద్వారా తీసుకున్న చర్యలు 2017 చట్టం ద్వారా ఆమోదించబడినవని విన్నవించారు. అందుచేత, కార్యనిర్వాహక చర్య పార్లమెంటు ద్వారా ఆమోదించబడినందున, దానిని సవాలు చేయడం నిలవజాలదని విన్నవించారు.

53. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో "బ్యాంక్ నోట్ల సిరీసులు" కి ముందు వచ్చే "ఏదైనా" అనే పదాన్ని "అన్నీ" అనే అర్థంలో తీసుకోవాలని ఏ. జి. విన్నవించారు. "ఏదైనా" అనే

పదనికి "అన్నీ" అనే అర్థం తీసుకోవచ్చనే తన సమర్పణకి మద్దతుగా ఏ. జి. ఈ న్యాయస్థానం యొక్క క్రింది తీర్పులపై ఆధారపడ్డారు.

(i) గనుల చీఫ్ ఇన్స్పెక్టర్ మరియు మరొకరు వర్సెస్ లాలా కరమ్ చంద్ థాపర్ మొ.[14]

(ii) బన్వరలాల్ అగర్వాల్ వర్సెస్ బీహార్ రాష్ట్రం మరియు ఇతరులు[15]

(iii) తేజ్ కిరణ్ జైన్ మరియు ఇతరులు వర్సెస్ ఎన్. సంజీవ రెడ్డి మరియు ఇతరులు [16]

(*iv*) *లక్నో డెవలప్మెంట్ అథారిటీ వర్సెస్ ఎమ్. కె. గుప్తా* [17]

(v) కె. పి. మహమ్మద్ సలీం వర్సెస్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్, కొచ్చిన్[18]

(vi)రాజ్ కుమార్ శివహరే వర్సెస్ అసిస్టెంట్ డైరెక్టర్,డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు మరొకరు [19]

54. ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) అనుసరించి తీసుకున్న ఈ చర్యను ఇరుకైన దృక్కోణంలో చూడలేమని ఏ.జి. విన్నవించారు. ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ననుసరించి తీసుకున్న ఈ చర్య యొక్క చెల్లుబాటును పరిశీలించేముందు దేశం యొక్క ఆర్థిక

వ్యవస్థ మరియు దాని స్థిరత్వాన్ని సవాలు మరియు ప్రభావితం చేసే అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఏ. జి. విన్నవించారు.

55. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ననుసరించి తీసుకున్న చర్యను 1946 మరియు 1978 చట్టాలతో పోల్చడం పూర్తిగా దురభిప్రాయమని ఏ.జి. విన్నవించారు. ఏదైమైనా, 2017 చట్టము,ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) అనుసరించి చట్టబద్ద నోట్ల విరమణ జరపడంతో పాటు భారత్ రాజ్యాంగంలోని అధికరణ 300 A కి అనుగుణంగా వాటి మార్పిడికి అవకాశం కల్పిస్తూ, ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 34 క్రింద ఆర్‌బిఐఇష్యూ డిపార్ట్మెంట్ యొక్క బాధ్యతను నెరవేర్చింది.

56. పీటీషినర్లు ముందుకు తెచ్చిన వాద నిర్మాణాన్ని అంగీకరించినట్లైతే, ఈ నిబంధన రూపొందించిన అసలు ఉద్దేశ్యమే నిరాశించబడుతుందని ఏ. జి. విన్నవించారు.***సి. ఐ. టి. వర్సెస్ తేజ సింగ్***[20] కేసులో ఈ న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై ఆధారపడుతూ, ఒక నిబంధనను నిరర్థకం చేసే అర్ధ నిర్మాణానికి న్యాయస్థానాలు వ్యతిరేకమనేది చట్టం యొక్క స్థిర సూత్రమని

విన్నవించారు. సమర్థవంతమైన ఫలితాన్ని తీసుకురావడానికి మాత్రమే పార్లమెంట్ చట్టం చేస్తుందనే ధృఢ నిర్మాణాన్ని అంగీకరించాల్సిన అవసరం ఉందని విన్నవించారు.

57 . "ఏదైనా" అనే పదానికి "అన్నీ" అని అర్థం కాదనే వాదన స్వాభికంగా నమ్మరానిదని (మిధ్య అని) ఏ. జి. విన్నవించారు. ఈ వాదన అంగీకరించినట్లైతే, ప్రభుత్వానికి ప్రతి సిరీస్ కి విడి నోటిఫికేషన్ వెలువరించడానికి అనుమతి ఉంటుంది కానీ అన్ని సిరీస్ లకు ఉమ్మడి నోటిఫికేషన్ ఇవ్వడం నుంచి నిషేధించబడుతుంది. ఇలాంటి ప్రక్రియను కనుక అనుమతించినట్లుగా తీర్పునిచ్చినట్లైతే, అది గందరగోళానికి మరియు అనిశ్చితికి దారితీస్తుంది.

58.ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో "ఏదైనా" అనే పదం రెండు స్థానాల్లో వాడబడిందని ఏ. జి. విన్నవించారు. "సిరీస్ ల బ్యాంక్ నోట్లు" అనే పదాలకు ముందు వచ్చే "ఏదైనా" అనే పదానికి "అన్నీ" అనే అర్థంలో తీసుకోవాలని, అదే సందర్భంలో "డినామినేషన్" కి ముందు వచ్చే "ఏదైనా" అనే పదాన్ని ఏకవచనంగా లేదా మరో విధంగా తీసుకోవాలని విన్నవించారు. ఒకే నిబంధనలో రెండు సార్లు వచ్చే ఒకే పదానికి వేర్వేరు అర్థాలు ఉండడానికి అనుమతించవచ్చని ఆయన విన్నవించారు. తన సమర్పణకి మద్దతుగా ఆయన ***మహారాజ్ సింగ్***

వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మరియు ఇతరులు[21] కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆధారపడ్డారు.

59. "ఏదైనా" అనే పదానికి పరిమిత వివరణ (అర్ధం) ఇవ్వకపోతే, అపరిమిత అధికారం ఇవ్వబడిన కారణంగా ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) చెల్లదనే ప్రత్యామ్నాయ సమర్పణ కూడా విషయం లేనిదని ఏ. జి. విన్నవించారు. ఆర్బిఐ, చట్టసభల ద్వారా సృష్టించబడిన ఏ ఇతర చట్టబద్ధ సంస్థ వంటిది కాదని ఏ. జి. విన్నవించారు. తన సృష్టికర్త నుంచి కూడా స్వేచ్ఛను పొందే అధికారాన్ని అందించబడిన సృష్టి అదని విన్నవించారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) పొందుపరచిన అధికారాల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలు సెక్షన్ 3 మరియు దాని పీఠిక లో కనుగొనవచ్చని విన్నవించారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణలను కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకోవడానికి ఆర్‌బిఐచట్టం చేయబడినదని విన్నవించారు. ఆర్‌బిఐచట్టం యొక్క పీఠిక కూడా ఆర్‌బిఐ"బ్యాంక్ నోట్ల నియంత్రణ" కొరకు ఏర్పాటుచేయబడినదని చెప్తుంది.ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 3 లోని "కరెన్సీ నిర్వహణను చేపట్టడం" అనే పదాలు మరియు పీఠికలోని "నియంత్రణ" కు వీలైనంత ప్రాముఖ్యతనివ్వాలని విన్నవించారు. ఇరుకైన దృక్కోణం

ఆర్‌బిఐచట్టం యొక్క అసలు ఉద్దేశ్యాన్ని ఓడిస్తుందని విన్నవించారు. "నియంత్రణ" అనే పదంలో "నిషేధించుట" కూడా ఇమిడి ఉందని విన్నవించారు.

60. ఏ. జి. ***మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ వర్సెస్ బిర్లా కాటన్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్, ఢిల్లీ***[22] మరియు ఇతరులు కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై ఆధారపడుతూ, తనకందించిన అధికారాల వినియోగాయానికి చట్టము మార్గదర్శకాలను పొందుపరచిందా అనేది కనుగొనడానికి, తాను పరిశీలిస్తున్న చట్టాన్ని దానిలోని నియమాలను, పీఠికతో సహా న్యాయస్థానము పరిగణనలోకి తీసుకోవాలని విన్నవించారు. ఆర్‌బిఐచట్టం యొక్క పీఠికను సెక్షన్ 3 తో కలిపి చదివినప్పుడు తన ప్రతినిధి అయిన కేంద్ర ప్రభుత్వానికి అధికార వినియోగ నిమిత్తం తగినన్ని మార్గదర్శకాలను అందించిందని విన్నవించారు. ఈ అధికారాల అప్పగింత మితిమీరినదా కాదా అనే ప్రశ్నను పరిగణించేటప్పుడు, ఈ అధికారాలను ఎవరికి (ఏ సంస్థకు) అప్పగించారు అనేది కూడా పరిగణించాల్సిన వాస్తవమవుతుందని విన్నవించారు. ప్రస్తుత కేసులో, ఈ అధికారాల అప్పగింత కేంద్ర ప్రభుత్వానికనీ, ఏదో ఆధీన కార్యాలయం లేదా విభాగానికి కాదని విన్నవించారు.

61. **హరకచంద్ రతన్ చంద్ బంతియా మరియు ఇతరులు** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ న్యాయస్థానం తీర్పు ప్రస్తుత కేసులో వాస్తవాలకు అన్వయించబడదని, ఆ కేసులో అధికారాలు నిర్వాహకుడికి (అడ్మినిస్ట్రేటర్)కి అందించిన అధికారాలు విస్తృతమైనవని, అందుచేత మితిమీరిన అధికార అప్పగింత చేత బాధింపబడిందని ఏ. జి. విన్నవించారు. అలాగే, ప్రస్తుత కేసులోని వాస్తవాల దృష్ట్యా, ***హమ్దర్డ్ దవాఖాన (వక్ఫ్) లాల్ కువా, ఢిల్లీ మరియు మరొకరు***(పైన పేర్కొనబడినది) కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పు కూడా వర్తించదని విన్నవించారు.

62. ***బిర్లా కాటన్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ ఢిల్లీ***(పైన పేర్కొనబడినది) లోని ఈ న్యాయస్థానం తీర్పుతో పాటు ఈ న్యాయస్థానం వెలువరించిన క్రింది తీర్పులపై ఆధారపడ్డారు:

(i) ***ఢిల్లీ లాస్ చట్టం, InRe***[23]

(ii) ***మధ్య ప్రదేశ్ బార్ అసోసియేషన్ వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు*** [24]

(iii) ***కేరళ రాష్ట్ర విద్యుత్ బోర్డు వర్సెస్ ఇండియన్ అల్యుమినియం కం. లి.***[25]

(iv) ***అజోయ్ కుమార్ బనర్జీ మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు***[26]

(v) *గ్వాలియర్ రేయాన్ సిల్క్ మా.(వీవింగ్) కం. లి. వర్సెస్ ది అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సేల్స్ టాక్స్ మరియు ఇతరులు*[27]

(vi) *రమేష్ బిర్చ్ మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు*[28]

(vii) *మెస్సర్స్ గామన్ ఇండియన్ లి. మొ. వర్సెస్ భారత ప్రభుత్వం & ఇతరులు*[29]

(viii) *ప్రభుదాస్ స్వామి మరియు మరొకరు వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రం మరియు ఇతరులు*[30]

(ix) *రోజర్ మాథ్యు వర్సెస్ సౌత్ ఇండియన్ బ్యాంక్ లి. రెప్రెసెంటెడ్ బై చీఫ్ మేనేజర్ మరియు ఇతరులు*[31]

(x) *ది రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్, త్రివేండ్రం మరియు మరొకరు వర్సెస్ కె. కుంజబ్ము మరియు ఇతరులు*[32]

(xi) *దర్శన్ లాల్ మెహ్రా మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు*[33]

63. ఏ. జి. తన సమర్పణకు మద్దతుగా ***యూకుస్ వర్సెస్ యు. ఎస్.***[34] మరియు ***ఫెడరల్ ఎనర్జీ అడ్మినిస్ట్రేషన్ వర్సెస్ అలగవంక్విన్ ఎస్. ఎన్. జి. ఇంకార్పోరేషన్***[35] కేసులలో యు. ఎస్. సుప్రీం కోర్టు యొక్క తీర్పులపై కూడా ఆధారపడ్డారు.

64. అనుపాతత ఆధారంగా ఆక్షేపిత నోటిఫికేషన్ యోగ్యతకి సంబంధించి, ***ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా*** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ న్యాయస్థాన తీర్పుని తప్పుగా అర్థం చేసుకున్నారని ఏ. జి. విన్నవించారు. పేర్కొన్న తీర్పులోని వివిధ పారాగ్రాఫులు చదువుతూ, ఈ న్యాయస్థానం యొక్క పరిగణనలోకి వచ్చిన విషయం యొక్క సందర్భానుసారం 224 వ పారాగ్రాఫ్ లో చేయబడిన పరిశీలనలను చదవ వలసి ఉంటుందని ఏ. జి. విన్నవించారు. ఆ కేసులో ఈ కోర్టు, ఆర్బిఐతన నియంత్రణలోని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు క్రిప్టో కరెన్సీ లావాదేవిలలో నిమగ్నమైన వారికి బ్యాంకింగ్ సేవలను అందించడంపై ఆంక్షలు విధించడాన్ని పరిశీలించిందని విన్నవించారు. ఆర్బిఐచట్టం, బ్యాంకింగ్ రెగులేషన్ చట్టం, 1949 మరియు పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ చట్టం, 2007 లలోని నియామాలు, మరియు ఈ దేశ ఆర్థిక వ్యవస్థలో ఆర్బిఐకి ఉన్న ప్రత్యేక స్థానం మరియు పాత్ర దృష్ట్యా, ఆర్బిఐకి నివారణ మరియు నష్టాల భర్తీ చర్యలు తీసుకొనే విస్తృత అధికారముందని న్యాయస్థానం

తీర్పునిచ్చిందని విన్నవించారు. అయితే, అనుపాత పరీక్ష అన్వయించినప్పుడు, తన నియంత్రణ సంస్థలకు నష్టం వాటిల్లినట్లుగా ఆర్‌బిఐకొద్ది మేర కూడా ఎట్టి చూపలేనందున, ఈ చర్య నిలవజాలదని ఈ న్యాయస్థానం తీర్పునిచ్చింది. సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకున్నాక, తీవ్రవాదానికి ఆర్థిక ఊతం, నల్ల డబ్బు మరియు నకిలీ కరెన్సీ వంటి తీవ్రమైన ఆందోళనల నేపథ్యంలో ప్రస్తుత కేసులోని చర్యను చేపట్టినట్లుగా ఏ. జి. విన్నవించారు. అందువలన, ***ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా*** (పైన పేర్కొనబడినది) కేసులోని తీర్పు ఈ కేసులోని వాస్తవాలకు వర్తించదని విన్నవించారు.

65. ఏ. జీ. ***తమిళ నాడు ప్రభుత్వం మరియు మరొకరు వర్సెస్ నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్లింకింగ్ అగ్రికల్చరిస్ట్ అసోసియేషన్***[36] కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆధారపడుతూ, వర్గీకరణ లేని ఏకపక్ష కేసులలో అనుపాత పరీక్ష వర్తిస్తుందని విన్నవించారు. అయితే, వర్గీకరణ ఉన్న ఏకపక్ష కేసులలో, సంతృప్తి పరచాల్సిన ఏకైక పరీక్ష హేతుబద్ధత అనుబంధ పరీక్ష, అంటే, సాధించాల్సిన లక్ష్యాలకు, తీసుకున్న చర్యకు సహేతుక సంబంధం ఉందా అనేది మాత్రమే. అలాంటి కేసులో, అనుపాత పరీక్ష వర్తించదు. ప్రస్తుత కేసు రెండవ వర్గానికి చెందిందని మొదటి వర్గానికి కాదని విన్నవించారు.

66.ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2)లో పొందుపరచిన విధంగా అధికార వినియోగం జరగలేదని, ఏకపక్షంగా జరిగినందున నిర్ణయం తీసుకునే ప్రక్రియ లోపభూయిష్టమైనదని పిటీషినర్ల తరపున జరిగిన వాదనలకు ప్రతివాదన చేస్తూ స్థిరమై ఉన్న చట్ట ప్రకారం ఈ వాదనలు కూడా నిలవవని ఏ. జి. విన్నవించారు. ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో పొందుపరచబడినది ఏమిటంటే, కేంద్రీయ బోర్డు సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. ప్రస్తుత కేసులో, వాస్తవాంగా, విముద్రీకరణ జరపాలని కేంద్రీయ బోర్డు ఒక సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును పరిగణనలోకి తీసుకున్నాకే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుచేత, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) అందించిన ప్రక్రియ సక్రమంగా పాటించబడింది. ఆర్‌బిఐకేవలం నిపుణాత్మక సంస్థ మాత్రమే కాదు, ఆర్థిక మరియు ద్రవ్య విధానాల వివిధ పార్శ్వాలను సృష్టించి వాటిని అమలు చేసే విధులు అందించబడిన చాలా ప్రత్యేక సంస్థ అని ఏ. జి. విన్నవించారు. తన విధుల నిర్వహణలో పరిమిత ఫార్ములా (స్ట్రయిట్ జాకెట్ ఫార్ములా) ఏది ఉండజాలదని విన్నవించారు. ఏదేమైనా, నిపుణుల అభిప్రాయంలో ఈ న్యాయస్థానం తలదూర్చదనేది మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యను ఎరిగిన వారికే వదిలేస్తుందనేది స్థిర చట్టమేనని ఏ. జి. విన్నవించారు. ఈ విషయంలో ***రాజ్ బీర్ సింగ్ దళాల***

(డా.) వర్సెస్ చౌదరి దేవి లాల్ యూనివర్సిటీ, సిర్సా మరియు మరొకరు[37] మరియు ***సెక్రెటరీ అండ్ క్యూరేటర్, విక్టోరియా మెమోరియల్ హాల్ వర్సెస్ హౌరా గణతాంత్రిక నాగరిక సమితి మరియు ఇతరులు***[38] కేసులలో ఈ న్యాయస్థాన తీర్పులపై ఆధారపడ్డారు.

67.***బజాజ్ హిందుస్తాన్ లిమిటెడ్ వర్సెస్ సర్ షాదీ లాల్ ఎంటర్ప్రైసెస్ లిమిటెడ్ మరియు మరొకరు***[39] కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై ఆధారపడుతూ, ఆర్థిక మరియు ద్రవ్య విధానాల నియంత్రణ చర్యల విషయంలో న్యాయమూర్తులు నిపుణులు కానందున ఈ రంగాల విషయంలో న్యాయమూర్తులు చాలా జాగ్రత్తతో వ్యవహరించాలని ఏ. జీ. విన్నవించారు.

68. ఎస్బీఎన్ల నకిలీ నోట్లు విస్తృతంగా చలామణిలోకి వచ్చి అసలు నోట్లను, నకిలీ నోట్లను గుర్తుపట్టడం కష్టతరంగా మారిందని మరియు మూడు తీవ్రమైన సమస్యలు అంటే, నకిలీ కరెన్సీ, లెక్కకు చూపని సంపద దాచిపెట్టడం మరియు తీవ్రవాదానికి ఆర్థిక ఊతం వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని ఆర్బిఐసిఫార్సు చేసిందని మరియు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏ. జి. విన్నవించారు. ఇలాంటి అంశాలకు చెందిన విషయాలు రాత్రికి రాత్రే పరిశీలించబడవని విన్నవించారు. నల్ల ధనం మీద 2012 శ్వేత పత్రం ఇందులో ఇమిడి ఉన్న సమస్యసంక్లిష్టతను

వెలుగులోకి తెస్తుందని విన్నవించారు. భారత ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాల నుంచి పోగు చేసిన సమాచారాన్ని మరియు డేటాని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్‌బిఐమరియు కేంద్ర ప్రభుత్వం రెండు పరస్పర సమన్వయంతో పని చేస్తాయని విన్నవించారు. ఈ విషయంపై సుదీర్ఘ చర్చలు జరిగాయని, అన్నీ అంశాలు పరిగణనలోకి తీసుకున్నాకే, ఆర్‌బిఐవిముద్రీకరణ సిఫార్సు చేసిందని మరియు కేంద్ర ప్రభుత్వం విముద్రీకరణ నిర్ణయం తీసుకుందని ఏ. జి. విన్నవించారు.

69. ఆక్షేపిత నోటిఫికేషన్లో పొందుపరచిన తన లక్ష్యాలను అందుకోవడంలో విముద్రీకరణ పూర్తిగా విఫలమైనదనే పీటీషినర్ల వాదన కూడా నిరాధారమైనదని ఏ. జి. విన్నవించారు. పరిశీలించబడుతున్న చర్య వంటి చర్యల యొక్క పర్యవసానం అర్థం చేసుకోవడానికి, చట్టబద్ధ నోట్ల విరమణను ఒంటరిగా కాకుండా అటువంటి చర్య వలన ఉత్పన్నమయ్యే బహుళ ప్రయోజనాలను పరిశీలించాలని ఏ. జి. విన్నవించారు. ఇలాంటి చర్యల ప్రయోజనాలు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా కూడా ఉంటాయని ఏ. జి. విన్నవించారు. ఆక్షేపిత చర్య ఫలితంగా ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి, అవి:

(i) నకిలీ కరెన్సీ లో గణనీయ తగ్గుదల;

(ii) పన్ను చెల్లింపుదారులలో గణనీయ పెరుగుదల;

(iii) ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో 25% పెరుగుదల;

(iv) కార్పొరేట్ పన్ను చెల్లింపుదారుల రిటర్న్ దాఖలు చేయడంలో గణనీయ పెరుగుదల;

(v) కొత్త పాన్ నంబర్లలో గణనీయ పెరుగుదల.

70. స్వీయ అంచనా (సెల్ఫ్ అస్సెస్స్మెంట్) పన్ను 2015-16 లో రూ. 55,000 కోట్లు, 2016-2017 లో రూ. 68,000 కోట్లు కాగా 2017-18 కి అది రూ. 1,00,000 కోట్లకి ఎగబాకిందని ఏ. జి. విన్నవించారు. విముద్రీకరణవలన ప్రత్యక్షంగా ఏకీకృత చెల్లింపుల ఇంటర్ఫేస్ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (యూ. పి. ఐ.) చెల్లింపులు 2016-17 లో 1.06 కోట్ల నుంచి 2017-18 లో 90.5 కోట్లకు మరియు 2021-22 లో 5000 కోట్లకు పెరిగాయని ఏ. జి. విన్నవించారు. 2016-17 తో పోల్చితే యూ. పి. ఐ. చెల్లింపుల విలువ కూడా 2021-22 లో 1210 రేట్లు పెరిగింది. దశాబ్ద కాలం (2010-11 నుంచి 2019-2020) యొక్క

జీడీపీ పెరుగుదల అయిన 6.6%తో పోలిస్తే 2017-18 లో నిజ జీడీపీ పెరుగుదల ఎక్కువగా ఉండిందని విన్నవించారు.

71. ఎన్నో పరోక్ష ప్రయోజనాలు కూడా ఉన్నాయని ఏ.జీ. విన్నవించారు. నల్లధనంపై చర్యల మూలంగా రూ. 82,168 కోట్ల అప్రకటిత ధనం వచ్చింది. 63,693 కేసులలో నిర్వహించిన సర్వేల వలన రూ. 84,396 కోట్ల అప్రకటిత ఆర్జన కోతకు గురైంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈ.పి.ఎఫ్.ఓ.) నమోదు డేటా 1.1 కోట్ల కొత్త ఎన్‌రోల్‌మెంట్‌ల పెరుగుదలను నమోదు చేసింది. ఉద్యోగుల రాజ్య భీమా సంస్థ (ఈ. ఎస్. ఐ. సి.) కూడా 55% రిజిస్ట్రేషన్ల పెరుగుదలను నమోదు చేసింది. అందుచేత, సవాలుచేయబడ్డ చర్య యొక్క ప్రభావాన్ని విస్తృత దృష్టితో చూసినట్లయితే, విముద్రీకరణ వలన బహుళ ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాలు ఉన్నాయని స్పష్టమవుతుందని విన్నవించారు.

72. కేవలం 1946 మరియు 1978 లలో విముద్రీకరణ పార్లమెంటు ద్వారా అమలు చేయబడినందున, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) క్రింద కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు లేవనడం సరైన ఆధారం కాదని ఏ. జి. ఇంకనూ విన్నవించారు. ఏదేమైనా, ఆక్షేపిత

నోటిఫికేషన్ ద్వారా అమలు చేయబడిన చర్య 2017 చట్టం ద్వారా పూర్తిగా ఆమోదింపబడింది కాబట్టి, ఈ వాదన నిలువజలదని విన్నవించారు. కార్యనిర్వాహక చర్యను పార్లమెంటు చట్టం ద్వారా ఆమోదించిన తర్వాత, 1946 మరియు 1978 లలో పార్లమెంట్ అలా చేయాలని నిర్ణయించినందున, కేంద్ర ప్రభుత్వం అదే చర్యను ఆక్షేపిత నోటిఫికేషన్ ద్వారా చేయజాలదని వాదించడం వితండమైనది.

73. 1978 చట్టం చేసేటప్పుడు పార్లమెంటులో జరిగిన చర్చలను పరిశీలిస్తే, ఆ చట్టం ద్వారా కేవలం రూ. 1,000/-, రూ. 5,000/- మరియు రూ.10,000/- వంటి ఎక్కువ విలువ (డీనామినేషన్) కలిగిన నోట్లను మాత్రమే విముద్రీకరణ గావించినా, పార్లమెంటు సభ్యులు రూ. 100/- విలువ కలిగిన నోట్ల విముద్రీకరణకి కూడా అనుకూలంగా మాట్లాడారని స్పష్టమవుతుందని ఏ. జి. విన్నవించారు.

74. ***జయంతిలాల్ రతన్ చంద్ షా*** (పైన పేర్కొనబడినది)కేసులో 1978 చట్టంలోని నిబంధనలు రాజ్యాంగబద్ధమైనవేనని ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చిందని ఏ. జి. విన్నవించారు. ఇక్కడ పేర్కొనబడిన కేసులో రాజ్యాంగ ధర్మాసనం

అన్వయించిన కారణాల చేత, 2017 చట్టం ద్వారా ఆమోదింపబడిన ఆక్షేపిత నోటిఫికేషన్ కూడా సమర్థించబడటానికి అర్హమైనదని విన్నవించారు.

75. విముద్రీకరణ జరిగిన బ్యాంక్ నోట్లని నిర్దేశిత సమయంలోజమ చేయలేకపోయిన వివిధ ప్రజల నిజమైన ఇబ్బందులను పరిష్కరించడానికి, పరిమిత సమయం వరకు విండో తెరవాలని పిటిషనర్ల తరపున విన్నపం విషయంలో; అలాంటి వినతి కనుక అనుమతించబడితే, ఈ చట్టం తీసుకురావడంలోని మూల స్వభావం మార్పునకు గురావుతుందని ఏ. జి. విన్నవించారు. ముందుగా ఆ డబ్బు యొక్క వాస్తవికతను నిర్ధారించడం కష్టమని విన్నవించారు. అలాంటి విన్నపం దరఖాస్తుదారుడు చేసిన ప్రమాణాలపై ఆధారపడుతుంది, వీటిని ధృవీకరించలేము. అక్రమ బ్యాంక్ నోట్లు కలిగిన వారు తమ లెక్కకు చూపని డబ్బుని ఈ విండో ద్వారా దారి మళ్లించడానికి ఒక లొసుగు వలె పనిచేస్తుందని విన్నవించారు. యాదృచ్ఛికంగా, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు ఇప్పటికీ వ్యక్తుల నుండి గణనీయమైన మొత్తంలో ఎస్బీఎన్లను రికవరీ చేస్తున్నాయని విన్నవించారు.

76.ప్రస్తుతానికి, రూ. 10,719 కోట్ల ఎస్బీఎన్లు ఇంకా చాలమాణిలోనే ఉన్నాయని ఏ.జి. విన్నవించారు. ఏదైమైనా, 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) లోని క్లాజ్ (i) అనుసరించి గ్రేస్ పీరియడ్లో రూ.284.25 కోట్లకు సంబంధించిన 77,748 దరఖాస్తులు భారత పౌరులు మరియు ప్రవాస భారతీయుల నుంచి ఐదు నిర్దేశిత ఆర్బిఐకార్యాలయాలలో అందుకున్నారని విన్నవించారు. వీటిలో రూ.221.95 కోట్లకు సంబంధించిన (మొత్తం డబ్బులో 78%) 57,405 కేసులు (మొత్తం అందుకున్న దరఖాస్తులలో 74%) స్వీకరించారని, వారి కెవైసీ అనుబంధిత బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయబడినది. మొత్తం కేసులలో 20,343 కేసులు వివిధ కారణాల చేత తిరస్కరించబడినవని విన్నవించారు. చట్టం యొక్క మూల స్వభావాన్ని మార్చే నియమావళిని రూపొందించడానికి న్యాయస్థానము అనుమతించబడదని ఏ. జి. విన్నవించారు. తన సమర్పణకు మద్దతుగా, ***మెట్రోపోలీస్ థియేటర్ కంపెనీ మరియు ఇతరులు వర్సెస్ సిటీ ఆఫ్ చికాగో అండ్ ఎర్నెస్ట్ జె. మగర్స్టాట్***[10] కేసులో అమెరికా సంయుక్త రాష్ట్రాల సర్వోన్నత న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆయన ఆధారపడ్డారు.

77. ప్రభావమంతమైన ఉపశమనాన్ని అందించలేనప్పుడు న్యాయస్థానం అధికారిక తీర్పుపై న్యాయస్థానం ముందుకు వెళ్లారాదని ఏ. జి. చివరగా విన్నవించారు. ఈ విషయంలో ఆయన

నార్త్ కరోలినా వర్సెస్ వేన్ క్లాడ్ రైస్[41] మరియు ***మిల్స్ వర్సెస్ గ్రీన్***[42] కేసులలో అమెరికా సంయుక్త రాష్ట్రాల సర్వోన్నత న్యాయస్థానము యొక్క తీర్పులు మరియు ***పీపుల్ ఎక్స్. రెల్. కింగ్స్ లాండ్ వర్సెస్ క్లార్క్***[43] కేసులో కోర్టు ఆఫ్ అప్పీల్ ఆఫ్ న్యూ యార్క్ తీర్పులపై ఆధారపడ్డారు.

78. విషయాన్ని ముందుకు తీసుకెళ్తూ, విద్యా సంబంధిత ప్రశ్నలలో న్యాయస్థానం తీర్పు ఇవ్వకూడదనేది స్థిర చట్ట నియమమని ఏ. జి. విన్నవించారు. ఈ విషయంలో ఆయన ***శ్రీమంత్ బాలసాహెబ్ పాటిల్ వర్సెస్ స్పీకర్, కర్ణాటక లేజిస్లేటివ్ అసెంబ్లీ మరియు ఇతరులు***[44], ***సెంట్రల్ ఆరేక నూట & కోకో మార్కెటింగ్ & ప్రాసెసింగ్ కొ ఆపరేటివ్ లి. వర్సెస్ కర్ణాటక రాష్ట్రం మరియు ఇతరులు***[45] మరియు ***ఆర్. ఎస్. నాయక్ వర్సెస్ ఏ. ఆర్. అంతులే***[46] కేసులలో ఈ న్యాయస్థానం యొక్క తీర్పులపై ఆధారపడ్డారు.

V. ఆర్‌బిఐసమర్పణలు

79. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) కింద ఉన్న అధికారం అనాలోచితంగా, మార్గనిర్దేశం చేయనిదని మరియు ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్ల వాదనకు ఎటువంటి ఆధారం లేదని ఆర్‌బిఐతరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ జైదీప్ గుప్తా విన్నవించారు. కేంద్రీయ

బోర్డు యొక్క సిఫారసుపై కేంద్ర ప్రభుత్వానికి చర్యలు తీసుకొనే అధికారం ఆపాదించబడిందని ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ 26 తనకు తానే వెల్లడిస్తుందని ఆయన విన్నవించారు. అందువలన, నియమంలోనే స్వీయరక్షణ ఉందని విన్నవించారు.

80. ***పీర్లెస్స్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కం. లి. మరియు మరొకరు వర్సెస్ భారతీయ రిజర్వ్ బ్యాంక్***[47] కేసులో తీర్పుపై ఆధారపడుతూ,మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే విషయాలపై సలహాల ఇవ్వడం కొరకు, బ్యాంకర్ల యొక్క బ్యాంకర్ అయిన ఆర్‌బిఐవద్ద చాలా మంది నిపుణులు ఉన్నారని విన్నవించారు. దేశ ఆర్థిక మరియు ద్రవ్య వ్యవహారాలలో ఆర్‌బిఐచాలా ముఖ్యమైన భూమిక పోషిస్తుందని, బ్యాంకింగ్ వ్యవస్థ నియంత్రణ దాని ముఖ్యమైన విధులలో ఒకటని విన్నవించారు. ఆర్‌బిఐవద్దనున్న నిపుణుల సలహాని అనుసరించే కేంద్రీయ బోర్డు సిఫార్సు చేసిందని విన్నవించారు. శ్రీ గుప్తా తన సమర్పణకు మద్దతుగా ***జోసెఫ్ కురువిల్లా వెలుకున్నెల్ వర్సెస్ భారతీయ రిజర్వ్ బ్యాంక్ మరియు ఇతరులు***[48] కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసన తీర్పుపై ఆధారపడ్డారు.

81. నిర్ణయం తీసుకున్న ప్రక్రియ, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) అనుసరించి జరగలేదు కాబట్టి లోపభూయిష్టమైనదన్న వాదన కూడా ఆధారం లేనిదని శ్రీ గుప్తా ఇంకనూ విన్నవించారు. సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో ఆర్‌బిఐచట్టం రెండు విషయాలను సూచించిందని, అంటే కేంద్రీయ బోర్డు సిఫార్సు మరియు కేంద్ర ప్రభుత్వం నిర్ణయమని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ప్రస్తుత కేసులో ఈ రెండు విషయాలు పూర్తిగా సంతృప్తి పరచబడ్డాయని విన్నవించారు. ప్రక్రియ లోపభూయిష్టం అనేది పిటీషినర్ల వాదన అయినప్పటికీ పిటిషన్ అటువంటివాటిని కలిగి లేదని ఆయన విన్నవించారు. నిర్దేశిత ప్రక్రియ అనుసరించబడలేదనే ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే దానిని నిరూపించాల్సిన ప్రాథమిక బాధ్యత ఉంటుందని ***రామ్ కిశోర్ సేన్ మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు***[49] కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చిందని శ్రీ గుప్తా విన్నవించారు. ఏదేమైనా, ఆర్‌బిఐతరపున దాఖలైన రెండు అఫిడవిట్లు అంటే 19.12.2018 నాడు హఓఖోలాల్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దాఖలు చేసిన మరియు 15.11.2022 నాడు శ్రీ కుంతల్ కైమ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ని 1949 నిబంధనల లోని 8 వ నిబంధన లలో పొందుపరచిన ప్రక్రియను సక్రమంగా

అనుసరించారని అవి తెలుపుతున్నాయని ఆయన విన్నవించారు. 1949 నిబంధనల ప్రకారం నిర్దేశించిన కోరమ్ 08.11.2016 నాడు కేంద్రీయ బోర్డు సమావేశం జరిగిన సమయంలో దాదాపు ఉన్నదని ఆయన విన్నవించారు. ఏదేమైనా, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (5)ని దృష్టిలో ఉంచుకుంటే, కేవలం బోర్డు ఏర్పాటులో ఖాళీ ఉన్నందున లేదా లోపం ఉందన్న కారణం చేత బోర్డు నిర్ణయాన్ని ప్రశ్నించలేమని విన్నవించారు. ముందు పేర్కొన్న 19.12.2018 మరియు 15.11.2022 నాటి అఫిడవిట్లలో ప్రకటనలను పునరుద్ఘాటిస్తూ 6.12.2022 నాడు అదనపు అఫిడవిట్ రికార్డుకి సమర్పించారు.

82. శ్రీ గుప్తా ***ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా*** (పైన పేర్కొనబడినది) కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆధారపడుతూ, అనుపాతత యొక్క ప్రశ్నను పరిశీలించడానికి ***మాడ్రన్ డెంటల్ కాలేజీ అండ్ రిసెర్చ్ సెంటర్ మరియు ఇతరులు వర్సెస్ మధ్య ప్రదేశ్ రాష్ట్రం మరియు ఇతరులు***[50] కేసులో నిర్దేశించిన విధంగా నాలుగంచెల పరీక్ష అనువర్తింపచేయాలని విన్నవించారు. నకిలీ కరెన్సీ, నల్లధనం మరియు తీవ్రవాదానికి ఆర్థిక ఊతం వాటిని ఎదుర్కోవడానికి ఈ చర్య ఉద్దేశించబడింది కాబట్టి మొదటి పరీక్షకు నిలిచింది. ఈ చర్య, అంటే విముద్రీకరణం, పైన పేర్కొన్న మూడు లక్ష్యాల సాధనతో సహేతుకమైన అనుబంధాన్ని కలిగి

ఉంది, అందుచేత రెండవ పరీక్ష కూడా సంతృప్తి చెందింది. మూడవ ప్రశ్న విషయానికి వస్తే, పైన పేర్కొన్న మూడు చెడులను ఎదుర్కొనే లక్ష్యం సాధించడానికి ఏది సరైన మార్గం అని కనపెట్టే విషయం ఆర్థిక విధానానికి సంబంధించినది. ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది ఆర్థిక మరియు ద్రవ్య రంగాలలో నిపుణులని, అందుచేత తక్కువ నష్టం కలిగించే ప్రత్యామ్నాయ మార్గం లేదా అనే మూడవ పరీక్ష, ఆర్థిక విధాన నిర్ణయంలో తలెత్తదని విన్నవించారు. నాలగవ ప్రశ్నకు వస్తే, వాస్తవానికి ప్రజల హక్కులకి భంగం వాటిల్లలేదని విన్నవించారు. వాస్తవానికి ఎటువంటి కరెన్సీ లాక్కోబడటం లేదని విన్నవించారు. కరెన్సీ యొక్క పూర్తి చట్టబద్ధ విలువ మార్పిడి చేయబడింది. 08.11.2016 మరియు 31.12.2016 మధ్య కాలంలో కూడా నగదురహిత లావాదేవీలైన క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, ఆన్లైన్ లావాదేవీలు అనుమతించబడినవని విన్నవించారు. ఏదేమైనా, అపార కార్యకలాపాలు ఉన్నప్పటికీ, విముద్రీకరణ గావించిన వెంటనే ప్రజల సంక్షేమం కోసం మరియు నగదు సరఫరా కోసం తక్షణ చర్యలు తీసుకోబడినవని విన్నవించారు. ప్రజల నిజమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం 19.12.2018 నాడు ఆర్బిఐతరపున దాఖలు చేయబడిన అఫిడవిట్లోని 11 నుంచి 17 వరకు పారాగ్రాఫులలో పేర్కొన్న వివిధ చర్యలు చేపట్టబడినవని విన్నవించారు. అందుచేత, అనుపాత పరీక్ష ప్రస్తుత కేసుకు వర్తించదని విన్నవించారు.

83. శ్రీ గుప్తా ***స్మాల్ స్కేలు ఇండస్ట్రియల్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (రెజిస్టర్డ్) వర్సెస్ భారత్ ప్రభుత్వం మరియు ఇతరులు***[51] కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై ఆధాపడుతూ, సాధారణంగా, రాజ్యాంగము లేదా ఏదైనా చట్టం యొక్క నిబంధనను అతిక్రమించనంతవరకు ఒక విధాన నిర్ణయం యొక్క మంచి చెడులను ఎంచడం మరియు దానిని నిశితంగా పరిశీలించడం ఏ కోర్టుకైనా పరిధిలో లేని అంశానలని విన్నవించారు.

84. నోట్ల మార్పిడికి నిర్దేశిత గడువుని విధించే నిబంధన చెల్లుబాటు అవుతుందని ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తన ***జయంతిలాల్ రతన్ చంద్ షా*** (పైన పేర్కొనబడినది) కేసులో వెల్లడించిందని శ్రీ గుప్తా ఇంకనూ విన్నవించారు. ఈ కేసు విషయంలో అందించబడిన సమయం 1978 చట్టంలో అందించబడిన సమయానికి దాదాపు సమానమని ఆయన విన్నవించారు. అట్టి చట్టం ద్వారా సాధించాలనుకున్న లక్ష్యాల ప్రయోజనం కోసం తత్సమయం సమంజసమని కనిగొనబడింది. అందువలన, అందించబడిన సమయం సరిపోదనే వాదన ఎలాంటి ఆధారం లేనిదని విన్నవించారు. అందరికీ తమ నోట్లని బ్యాంకులో జమచేసుకోవడానికి గాని లేదా మార్పిడి చేసుకోవడానికి గాని సరిపడా అవకాశాలు ఉండెనని విన్నవించారు. వ్యక్తులు నోట్ల మార్పిడి కొరకు సొంతంగా బ్యాంక్ కి వెళ్ళనవసరం లేదని, నిర్ధేశిత

ప్రక్రియననుసరించి వారి ప్రతినిధులు కూడా వారి తరపున నోట్ల మార్పిడి చేసుకోవచ్చని ఆయన ఇంకనూ విన్నవించారు.

85. 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (2) ను విడిగా చదవలేమని శ్రీ గుప్తా ఇంకనూ విన్నవించారు. దానిని విడిగా చదివితే, 2017 చట్టంలోని సెక్షన్ 3 మరియు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (1) నిబంధనలను ఉల్లంఘించేలా వ్యవహరించే స్వతంత్ర అధికారాన్ని ఆర్బీఐ కలిగి ఉండే అసాధారణ పరిస్థితికి దారి తీస్తుందని ఆయన విన్నవించారు. 2017 చట్టంలోని సెక్షన్ 3 మరియు సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (1) మరియు (2) లని కలిపి చదివితే, 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (2)లో ఆర్బిఐకి అందించిన అధికారాలు, 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (1)లో పొందుపరచిన గ్రేస్ పీరియడ్ కి సంబంధించినవని నిర్ధారించవచ్చని ఆయన విన్నవించారు. 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (1) లోని క్లాజ్ (ii), అట్టి కారణాల చేత మరియు అట్టి వ్యక్తులకు ఒక నోటిఫికేషన్ ద్వారా గ్రేస్ పీరియడ్ ఇచ్చే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిందని విన్నవించారు. కానీ, అట్టి అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోలేదని, అందుచేత, ఆర్బిఐకి ఈ విషయంలో స్వాతంత్ర్య అధికారం ఉందనలేము.

86. ఈ పిటీషన్లలో అడిగిన ఉపశమనాన్ని మంజూరు చేయలేనందున, ఈ న్యాయస్థానము, వాదులు కోరినవిధంగా ఎలాంటి ప్రకటన జారీ చేయరాదనే ఏ. జి. వాదనను శ్రీ గుప్తా పునరుద్ఘాటించారు.ఈ విషయంలో ***భోలానాథ్ ముఖర్జీ మరియు ఇతరులు వర్సెస్ రామకృష్ణ మిషన్ వివేకానంద సెంటెనరీ కాలేజీ మరియు ఇతరులు***[52] కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై ఆయన ఆధారపడ్డారు.

VI . సమర్పణలు పునఃసమీక్షలో

87. శ్రీ పి. చిదంబరం, సీనియర్ న్యాయవాది, పునఃసమీక్షలో దాదాపుగా తన మునుపటి సమర్పణలను పునరుద్ఘాటించారు. విముద్రీకరణకి రెండు పద్ధతులు ఉన్నాయని ఆయన విన్నవించారు, ఒకటి చట్టసభ ద్వారా కాగా మరొకటి ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) ద్వారా. "ఏదైనా" అనే పదాన్ని సదా నిబంధనలలోని సందర్భానికి అనుగుణంగా చదవాలని, అలా చదివినప్పుడు "ఏదైనా" అనే పదానికి అర్థం ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ప్రకారం "కొన్ని" అని మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో, ***భారత ప్రభుత్వం వర్సెస్ ఏ. బి. షా మరియు ఇతరులు***[53] కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆయన ఆధారపడ్డారు.

88.కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్‌బిఐతరపున దాఖలు చేసిన అఫిడవిట్లని పరిశీలించినప్పుడు, 07 నవంబర్ 2016 నాటి కమ్యూనికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆర్బిఐకి ఇచ్చిన సలహా మేరకు, ఈ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం నుంచి ఉద్భవించినదని స్పష్టమవుతుందని శ్రీ చిదంబరం ఇంకనూ విన్నవించారు. ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వ సలహా మేరకే పని చేసిందని, తన సిఫార్సును యాంత్రికంగా ఇచ్చిందని అఫిడవిట్ స్పష్టంగా చూపుతుంది. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ప్రకారం ఈ ప్రతిపాదన ఆర్‌బిఐనుంచి ఉద్భవించాలి కేంద్ర ప్రభుత్వం నుంచి కాదని ఆయన పునరుద్ఘాటించారు.ఈ ప్రక్రియ ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2)ను పూర్తిగా ఉల్లంఘించిందని పునరుద్ఘాటించారు.

89. తాను కేసు తెరిచినప్పుడు చేసిన వాదనలలో ఇంతకు ముందే సూచించిన దస్తావేజులని ఈ న్యాయస్థానం ముందుకు తెస్తే తప్ప, నిర్ణయం తీసుకున్న ప్రక్రియ యొక్క ప్రామాణికత తెలియదని శ్రీ చిదంబరం విన్నవించారు. ***ఆర్. కె. జైన వర్సెస్ భారత్ ప్రభుత్వం***[54] కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుపై ఆధారపడుతూ, ప్రతివాదులు విశేష హక్కులున్నాయని వాదించి మరియు విషయంపై నిర్ణయం తీసుకుంటే తప్ప, కనీసం ఈ న్యాయస్థానం నుంచి ఆ దస్తావేజులను దాచిపెట్టలేరని ఆయన విన్నవించారు.

90. ఆర్‌బిఐపూర్వ గవర్నర్ సి. రంగరాజన్ రచించిన "ఫోర్క్స్ ఇన్ ద రోడ్: మై డేస్ ఎట్ ఆర్‌బిఐఅండ్ బియాండ్" అనే పుస్తకం యొక్క సారాంశంపై ఆధారపడుతూ, విముద్రీకరణ కి ద్రవ్య విధానానికి సంబంధం లేదని శ్రీ చిదంబరం విన్నవించారు. ***ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పైన పేర్కొనబడినది)***కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పుని నొక్కిచెప్తూ, ప్రస్తుత కేసులో అనుపాత పరీక్ష సంతృప్తి చెందాలని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ఆక్షేపిత నోటిఫికేషన్ను 2017 చట్టం ధృవీకరించదని విన్నవించారు. అది కేవలం ఆర్‌బిఐయొక్క ఇష్యూ విభాగం యొక్క భాద్యతలను మాత్రమే తప్పిస్తుంది. అందువలన ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) యొక్క పరిధిని నిర్ణయించడానికి మరియు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అధికార వినియోగ చర్య ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ప్రకారం చట్ట ప్రకారం చెల్లదని తీర్పునివ్వడానికి ఇది సరైన కేసని సీనియర్ న్యాయవాది విన్నవించారు. ఈ విషయంలో ***ఎస్. ఆర్. బొమ్మాయి మరియు ఇతరులు వర్సెస్ భారత ప్రభుత్వం మరియు ఇతరులు***[55] కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై ఆయన ఆధారపడ్డారు.

91.ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 26 సబ్ సెక్షన్ (1) చదివినప్పుడు, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ప్రకారం ఒక డినామినేషన్లోని ఏదేని సిరీసుల బ్యాంక్ నోట్లు చట్టబద్ధం

కాకుండా పోయినా, వాటి మీద కేంద్ర ప్రభుత్వ హామీ ఉనికిలోనే ఉంటుందని తెలుస్తుందని సీనియర్ న్యాయవాది శ్రీ శ్యామ్ దివాన్ పునఃసమీక్షలో విన్నవించారు. 2016 ఆర్డినెన్స్ లోని నిబంధనలు, ఏవైతే 2017 చట్టంగా మలచబడినవో, వాటిని పరిశీలిస్తే 2017 చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం సవాలుచేయబడ్డ నోటిఫికేషన్ ద్వారా చట్టబద్ధ టెండర్ కాకుండా పోయిన ఎస్బీఎన్లు, ఆర్బిఐచట్టం లోని సెక్షన్ 34 ప్రకారం ఆర్బిఐయొక్క బాధ్యత నుంచి తప్పించబడతాయి మరియు ఆ చట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (1) ప్రకారం కేంద్ర ప్రభుత్వ హామీ లేకుండా పోతాయని విన్నవించారు. 16 నవంబర్ 2022 నాడు కేంద్ర ప్రభుత్వం తరపున దాఖలు చేసిన అఫిడవిట్ కూడా దీన్ని స్పష్టపరుస్తుందని విన్నవించారు.

92. 2017 చట్టాన్ని ఆక్షేపిత ఉన్న నోటిఫికేషన్‌ను చెల్లుబాటయ్యేలా అర్థం చేసుకోలేమని లేదా ఇది సూచనల ద్వారా పొందుపరచబడిన భాగం అని భావించలేమని శ్రీ దివాన్ ఇంకా విన్నవించారు. ఆక్షేపిత నోటిఫికేషన్ 2017 చట్టంలో మిళితం చేయబడిందన్న వాదన కూడా అర్థం లేనిదని విన్నవించారు. ఇది కేవలం ఒక ప్లీనరీ పార్లమెంటు ప్రకటన అని సీనియర్ న్యాయవాది విన్నవించారు.

93. శ్రీ దివాన్ తన వాదనను ముందుకు తీసుకెళ్తూ, 2017 చట్టంలోని సెక్షన్ 4 నందలి సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (i) విధితో కూడిన అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుందని విన్నవించారు. ఐ. ఏ. నం. 152009/2022 కేసులో అర్జీదారులు/కక్షిదారులైనటువంటి మాళవిందర్ సింగ్ మరియు సరళ శ్రీవాత్సవ్ వంటి నిఖార్సైన వ్యక్తుల కేసులలో వారికి ఎస్బీఎన్ల మార్పిడికి అవకాశం ఇవ్వాలని విన్నవించారు. 8 నవంబర్ 2016 మరియు 30 డిసెంబర్ 2016 మధ్యకాలంలో భారత్ దేశంలో లేనటువంటి ప్రవాస భారతీయులు చాలా మంది ఉన్నారని విన్నవించారు. టికెట్లు అందుబాటులో లేనందున లేదంటే వాటి ధర కొనలేనంత ఎక్కువగా ఉండి వారు భారత దేశానికి రాలేక పోయి ఉంటారని విన్నవించారు.

94. శ్రీ దివాన్, ప్రత్యామ్నాయంగా, డిసెంబర్ 30, 2016 నాటి నోటిఫికేషన్‌లోని నిబంధనను భారతదేశంలో తమ డబ్బును ఉంచిన ఎన్ఆర్ఐల గురించి మౌనంగా ఉండే విధంగా చదవాలని విన్నవించారు. భారత దేశంలో తమ డబ్బుని వదిలి వెళ్ళిన ప్రవాస భారతీయుల తొలగింపు అసలుకే ఏకపక్షమని, ఈ నిబంధనని నిలిపి ఉంచడానికి, గడువు కాలంలో భారత దేశంలో నివసించని ప్రవాస భారతీయులకు ఇది వర్తించదని చదవ వలసి ఉంటుందని విన్నవించారు.

VII. పునర్నిర్మించిన ప్రశ్నలు

95.రిట్ పిటిషన్ (సివిల్) నం. 906/2016 లో 16 డిసెంబర్ 2016 నాడు ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం తొమ్మిది ముఖ్యమైన ప్రశ్నలు రూపొందించినప్పటికీ, పిటిషనర్ల మరియు ప్రతివాదుల తరపున సమర్పణలు విన్నాక, కేవలం క్రింది ప్రశ్నలు మాత్రమే పరిశీలన కొరకు ఉద్భవించాయని మేము కనుగొన్నాము. అందుచేత, ప్రశ్నలు క్రింది విధంగా పునర్నిర్మించ బడినవి:

(i) ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో కేంద్ర ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న అధికారం, ఈ సబ్ సెక్షన్ లో "సిరీస్" అనే పదానికి ముందు "ఏదైనా" అనే పదం వచ్చినందున, కేవలం "ఒక" లేదా "కొన్ని" సిరీసుల బ్యాంక్ నోట్లకి మాత్రమే అధికారం వినియోగించగలదని పరిమితం చేయగలమా, అలా అయిన పక్షంలో, ఇంతకు ముందు జరిగిన రెండు విముద్రీకరణ ప్రక్రియలు ప్లీనరీ చట్టాల ద్వారా జరిగినవా?

(ii) ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో ఇచ్చిన అధికారం "అన్ని" సిరీసుల బ్యాంక్ నోట్ల విషయంలో వినియోగించవచ్చనే అర్థంలో తీసుకోవచ్చా, ఈ సబ్ సెక్షన్ లో కేంద్ర ప్రభుత్వానికి అందించబడిన అధికారం అపరిమితమైనదా, అలా అయితే కొట్టివేయ తగినదా?

(iii) నిర్ణయం తీసుకున్న ప్రక్రియ చట్టప్రకారం లోపభూయిష్టమైనదన్న కారణంగా 8 నవంబర్ 2016 నాటి ఆక్షేపిత నోటిఫికేషన్ కొట్టివేయతగినదా?

(iv) అనుపాత పరీక్షను అన్వయించి 8 నవంబర్ 2016 నాటి ఆక్షేపిత నోటిఫికేషన్ కొట్టివేయ తగినదా?

(v) 8 నవంబరు 2016 నాటి ఆక్షేపిత నోటిఫికేషన్ లో నోట్ల మార్పిడి కొరకు అందించిన గడువు అసమంజసమైనదని అనవచ్చా?

(vi) సెక్షన్ 3 మరియు 4(1)ల నుంచి విడిగా, సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) ప్రకారం జారీ చేసిన నోటిఫికేషన్లో నిర్దేశిత గడువు సమయం దాటాక కూడా విముద్రిత నోట్లను స్వీకరించే స్వాతంత్ర్య అధికారం సెక్షన్ 4 సబ్ సెక్షన్ (2) అనుసరించి ఆర్బిఐకి ఉందా?

VIII. చట్టబద్ధమైన పథకం

96. మేము పునర్నిర్మించిన వివిధ సమస్యలను పరిగణలోకి తీసుకునే ముందు, ఆర్బిఐచట్టం యొక్క పథకాన్ని సూచించడం సముచితమని మేము భావిస్తున్నాము.

97. ఆర్బిఐచట్టం యొక్క పీఠికను పరిశీలించినట్లైతే, భారతదేశంలో ద్రవ్య స్థిరత్వాన్ని కాపాడటం మరియు సాధారణంగా దేశంలోని కరెన్సీ మరియు క్రెడిట్ వ్యవస్థను దేశ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్వహించడం కోసం బ్యాంక్ నోట్ల జారీని నియంత్రించడానికి మరియు నిల్వలను

ఉంచడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమని భావించినందున ఆర్‌బిఐఏర్పాటు జరిగిందని తెలుస్తుంది. ఆర్‌బిఐచట్టం యొక్క పీఠికను పరిశీలిస్తే 27 జూన్ 2016 నాడు 2016 యొక్క 28 వ చట్టం ద్వారా దానిని సవరించారని తెలియజేస్తుంది. సవరణ తర్వాత, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థ విసురుతున్న సవాళ్ళను అందుకోవడానికి ఆధునిక ద్రవ్య విధాన చట్రం అవసరమని, మరియు ద్రవ్య విధానం యొక్క ప్రాథమిక లక్ష్యం వృద్ధి సాధనను దృష్టిలో పెట్టుకొని ధరల స్థిరీకరణ గావించడం, అలాగే ద్రవ్య విధాన చట్రం ఆర్‌బిఐచేత నిర్వహించబడాలనే ఉద్దేశ్యంతో ఆర్‌బిఐచట్టం తేబడినదని పీఠిక తెలుపుతుంది.

98. ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 3, ఆర్బిఐ, కరెన్సీ నిర్వహణను కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాధీనం చేసుకోవడానికి మరియు ఆర్‌బిఐచట్టంలోని నిబంధనలను అనుసరించి బ్యాంకింగ్ వ్యవహారాలను చేపట్టడానికి ఏర్పాటు చేయబడినదని తెలుపుతుంది.

99. ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 8 కేంద్రీయ బోర్డు యొక్క కూర్పు మరియు డైరెక్టర్ల పదవీ కాలానికి సంబంధించినది. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 8 సబ్ సెక్షన్లు (1) మరియు (5) లను సూచించడం సముచితం, క్రింది విధంగా ఉంది:

"**8. కేంద్రీయ బోర్డు కూర్పు , డైరెక్టర్ల పదవీ కాలం.** –(1) కేంద్రీయ బోర్డు ఈ క్రింది డైరెక్టర్లని కలిగి ఉండాలి:-

(a)కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడే ఒక గవర్నర్ మరియు నలుగురికి ఎక్కువ కాకుండా డిప్యూటీ గవర్నర్లు;

(b) సెక్షన్ 9 ననుసరించి నాలుగు ప్రాంతీయ బోర్డుల నుంచి ఒక్కొక్కరుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నలుగురు డైరెక్టర్లు;

(c) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పది మంది డైరెక్టర్లు; మరియు

(d) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఇద్దరు ప్రభుత్వాధికారులు.

xxxxxxxxx
xxxxxxxxx

(5) బోర్డు యొక్క ఏదేని చర్య లేదా ప్రొసీడింగ్, కేవలం బోర్డులో ఖాళీ ఉందన్న కారణం చేత లేదా బోర్డు కూర్పులో లోపం ఉందన్న కారణం చేత, ప్రశ్నింప బడరాదు."

100. RBI చట్టంలోని సెక్షన్, 17 దానిలో పేర్కొన్న అనేక రకాల వ్యాపారాలను కొనసాగించడానికి మరియు లావాదేవీలు చేయడానికి RBI కి అధికారం ఉందని వెల్లడిస్తుంది.

101. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 22, భారత దేశంలో కరెన్సీ నోట్లు జారీ చేసే హక్కు కేవలం ఆర్బిఐకి మాత్రమే ఉంది మరియు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి కేంద్రీయ బోర్డు సిఫార్సు మేరకు, కేంద్ర ప్రభుత్వం ఆర్బిఐకి అందించిన భారత ప్రభుత్వం యొక్క కరెన్సీ నోట్లను జారీ చేయగలదు. కరెన్సీ నోట్లకి వర్తించే ఆర్‌బిఐచట్టంలోని నిబంధనలు, విలోమ ఉద్దేశ్యం లేనంతవరకు, కేంద్ర ప్రభుత్వం కానీ ఆర్‌బిఐకానీ, బ్యాంక్ నోట్ల వలెనే జారీ చేసిన భారత ప్రభుత్వం యొక్క అన్ని కరెన్సీ నోట్లకి వర్తిస్తాయి. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 22 సబ్ సెక్షన్ (2)

ప్రకారం, ఆర్‌బిఐచట్టం యొక్క చాప్టర్ III అమలులోకి వచ్చిన రోజు తదనంతరం, కేంద్ర ప్రభుత్వం కరెన్సీ నోట్లని జారీ చెయ్యరాదు.

102. బ్యాంక్ నోట్ల జారీ ఆర్‌బిఐయొక్క ఇష్యూ విభాగం నుంచి జరగాలని, ఈ విభాగం బ్యాంకింగ్ విభాగం నుంచి విడిగా ఉంచబడాలని, మరియు ఇష్యూ డిపార్ట్‌మెంట్ యొక్క ఆస్తులు సెక్షన్ 34 లో నిర్వచించిన విధంగా ఇష్యూ డిపార్ట్‌మెంట్ యొక్క బాధ్యతలకు తప్ప మరే ఇతర బాధ్యతలకు లోబడి ఉండవని ఆర్‌బిఐచట్టం లోని సెక్షన్ 23 తెలుపుతుంది. ఇతర బ్యాంక్ నోట్ల లేదా అట్టి నాణేల, బులియన్ (బంగారం మరియు/లేదా వెండి నిలవలు)తో లేదా ఆర్బిఐలో భాగం కావడానికి ఆర్‌బిఐచట్టం అనుమతించిన సెక్యూరిటీల మార్పిడికి తప్ప ఇష్యూ విభాగం బ్యాంకింగ్ విభాగానికి కానీ ఏ ఇతర విభాగానికి గానీ బ్యాంక్ నోట్లను జారీ చేయదని సెక్షన్ 23 లోని సబ్ సెక్షన్ (2)లో పొందుపరచబడింది.

103. సెక్షన్ 24 లోని సబ్ సెక్షన్ (1), సబ్ సెక్షన్ (2)లోని నిబంధనలకు లోబడి, బ్యాంక్ నోట్ల డినామినేషన్లు రెండు రూపాయలు, ఐదు రూపాయలు, పది రూపాయలు, ఇరవై రూపాయలు, యాభై రూపాయలు, ఒక వంద రూపాయలు, ఐదు వందల రూపాయలు, ఒక వెయ్యి రూపాయలు, ఐదు వందల రూపాయలు మరియు పది వేల రూపాయలుగా ఉండాలి లేదా పది వేల రూపాయలకు మించకుండా కేంద్రీయ బోర్డు సిఫార్సుపై కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు పేర్కొనవచ్చు. కేంద్రీయ బోర్డు సిఫార్సు మీద, తను నిర్దేశించిన డినామినేషన్లు కలిగిన బ్యాంక్

నోట్లని జారీ చేయడానికి లేదా నిలిపివేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంలో ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 24 నందలి సబ్ సెక్షన్ (2) వెసులుబాటునిస్తుంది.

104. కేంద్రీయ బోర్డు సిఫార్సులని పరిశీలించి కేంద్ర ప్రభుత్వం ఆడమోదించిన విధంగా బ్యాంక్ నోట్ల రూపు రేఖలు, స్వరూపం మరియు తయారీ మెటీరీయల్ ఉండాలని ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 25 తెలియజేస్తుంది.

105. ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 26 నేరుగా పరిశీలనకు వచ్చే నిబంధన. అది ఇలా ఉంది:

"**26.నోట్ల యొక్క చట్టబద్ధ టెండర్ లక్షణం.-**

(1) సబ్ సెక్షన్ (2) లోని నిబంధనలకు లోబడి, ప్రతి బ్యాంక్ నోటు భారత దేశంలోని ఏ ప్రదేశంలోనైనా చెల్లింపులకు, లేదా అందులో వ్యక్తపరచిన మొత్తానికి, చట్టబద్ధ టెండర్ అవ్వాలి, మరియు అది కేంద్ర ప్రభుత్వం చేత హామీ పొంది ఉండాలి.

(2) కేంద్రీయ బోర్డు సిఫార్సులపై, భారత్ గజిట్లో నోటిఫికేషన్ ద్వారా, నోటిఫికేషన్లో సూచిత కార్యాలయం లేదా బ్యాంక్ ఏజెన్సీ వద్ద సూచిత సమయంలో తప్ప, నోటిఫికేషన్లో సూచిత తేదీ నుండి ఏదైనా డినామినేషన్ కలిగిన ఏదేని సిరీసుల బ్యాంక్ నోట్లు చట్టబద్ధ టెండర్గా చెల్లవని ప్రకటించవచ్చు. "

106. అందువలన ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (1) చూసినప్పుడు, సబ్ సెక్షన్ (2)లోని నిబంధనలకు అనుగుణంగా, ప్రతి బ్యాంక్ నోట్ భారత దేశంలో ఎక్కడైనా చెల్లింపుల కొరకు చట్టబద్ధ టెండర్ అవుతుంది, లేదా అందులో చెప్పబడిన మొత్తానికి ఆధారం, మరియు కేంద్ర ప్రభుత్వం చేత హామీనివ్వబడాలి అని పొందుపరచబడి ఉంది. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) ప్రకారం, కేంద్రీయ బోర్డు సిఫార్సులపై, కేంద్ర ప్రభుత్వము భారత గజిట్ లో నోటిఫికేషన్ ద్వారా, నోటిఫికేషన్లో సూచిత కార్యాలయము లేదా బ్యాంక్ యొక్క ఏజెన్సీ వద్ద మరియు సూచిత గడువులోపు కాకుండా, ఏదేని డినామినేషన్ కలిగిన ఏదేని సిరీసులోని బ్యాంక్ నోట్లు నోటిఫికేషన్లో సూచిత తేదీ నుండి చట్టబద్ధ టెండర్గా చెల్లవని ప్రకటించవచ్చు.

107.ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 34 ప్రకారం, ఆర్‌బిఐయొక్క ఇష్యూ విభాగం యొక్క బాధ్యతలు, భారత ప్రభుత్వం యొక్క కరెన్సీ నోట్ల మొత్తం విలువకి మరియు ఆ సమయానికి చలామణిలో ఉన్న బ్యాంక్ నోట్లకి సమానం.

108. ఆర్‌బిఐచట్టంలోని పైన పేర్కొన్న నిబంధనలను పరిశీలిస్తే, ద్రవ్య విధానం మరియు ముఖ్యంగా కరెన్సీ యొక్క నిర్వహణ మరియు నియంత్రణ విషయానికి వస్తే, ఆర్‌బిఐకీలక పాత్ర పోషిస్తుంది. వాస్తవానికి, ఇరు వర్గాలు ఈ విషయంలో అంగీకారంలోనే ఉన్నాయి.

109. ఈ న్యాయస్థానం జారీ చేసిన వివిధ తీర్పులు ఆర్‌బిఐకి అందించిన పాత్ర యొక్క ప్రాముఖ్యతను ప్రస్ఫుటం చేస్తున్నాయి, ఈ తీర్పులను మేము ముందు పారాగ్రాఫ్లలో సూచిస్తాము. ఈ నేపథ్యంలో మా పరిశీలనకు వచ్చిన సమస్యలను మేము పరిశీలిస్తాము.

సమస్య నం. (i): ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) లో "సిరీస్" అనే పదానికి ముందు "ఏదైనా" అని వచ్చినందున, ఈ సబ్ సెక్షన్ ననుసరించి కేంద్ర ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న అధికారాలను "అన్ని" సిరీసుల బ్యాంక్ నోట్లకి కాకుండా "ఒక" లేదా "కొన్ని" సిరీసుల బ్యాంక్ నోట్లకి మాత్రమే అనే అర్థం వచ్చేలాగా పరిమితం చేయగలమా. ముఖ్యంగా, ఇంతకు ముందు జరిగిన రెండు విముద్రీకరణలు ప్లీనరీ లేజీసలేషన్ల ద్వారా జరిగినప్పుడు?

110.ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) లో ఉపయోగించిన "ఏదైనా" అనే పదానికి "కొన్ని" అనే పరిమిత అర్థం ఇవ్వాలని పిటిషనర్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది నొక్కి వక్కాణించారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)ని అలా చదవకపోతే, అందులో పొందుపరచిన అధికారమే అపరిమితమైనందున చెల్లదని చెప్పవలసి ఉంటుందని విన్నవించారు.చట్టసభ, మొత్తం కరెన్సీని విముద్రీకరణ చేయడానికి అనాలోచిత, మార్గదర్శకత్వం లేని మరియు ఏకపక్ష అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టాలని అనుకున్నాదని భావించలేమని విన్నవించారు. అందువలన, ఈ సెక్షన్ చెల్లాదని ప్రకటించకుండా ఉండటానికి "ఏదైనా" అనే పదాన్ని "కొన్ని" అనే అర్థంలో తీసుకోవాలని విన్నవించారు.

111. దీనికి విరుద్ధంగా , ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో ఉన్న "ఏదైనా" అనే పదాన్ని ఇరుకైన అర్థంలో తీసుకోలేమని మరియు "అన్ని" గా భావించాలని ప్రతివాదుల తరపున విన్నవించబడినది.

"ఏదైనా" అనే పదాన్ని అర్థం చేసుకోవడానికి పూర్వాపరాలు

112. ***ద చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ మైన్స్ మరియు ఇంకొకరు వర్సెస్ లాలా కరమ్ చంద్ థాపర్ మొ.*** (పైన పేర్కొనబడినది)కేసులో ఈ న్యాయస్థానము యొక్క రాజ్యాంగ ధర్మాసనం, గనుల చట్టం, 1952 లోని సెక్షన్ 76 లో కనపడే "డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అనే వాక్యం "డైరెక్టర్లలో ఒకరు మాత్రమే" అనే అర్థంలో వస్తుందా లేదా "అందరు డైరెక్టర్లు" అనే భావంలో తీసుకోవాలా అనే ప్రశ్నను పరిశీలించింది. ఈ కేసులో అందరు డైరెక్టర్లు, గనుల చట్టం, 1952 నందలి సెక్షన్లు 73 మరియు 74 ల ప్రకారం శిక్షామైన నేరాలకు విచారింపబడ్డారు. హైకోర్టు ఎవరైనా "ఒక" డైరెక్టర్ మాత్రమే విచారింపబడగలరని తీర్పునిచ్చింది. ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం క్రింది విధంగా పరిశీలన గావించింది:

> "కొన్ని సందర్భాలలో "ఎవరైనా ఒకరు" అంటే "సంబంధిత ఒకరు మాత్రమే ఎవరో ఒకరు కాదు" అనేది స్పష్టం మరియు నిర్వివాదం "డైరెక్టర్లలో ఒకరు" అంటే "డైరెక్టర్లలో కేవలం ఒకరు, ఎవరనేది అప్రస్తుతం". కానీ, ఈ వాక్యానికి ఇంకా ఇతర అర్థాలు వచ్చే అవకాశాలు లేవా? లేకుంటే, న్యాయస్థానాలు ముందుకు చూడజాలవు, చట్టం చేసినవారి ఉద్దేశ్యం ఏదైనా సరే ఈ పదాలను ఆ అర్థంలో మాత్రమే అర్థం చేసుకోవాలి. కానీ ఒకవేళ సూచించిన విధంగా వేరే అర్థాలకు అవకాశం ఉంటే, అంటే, "ప్రతి ఒక డైరెక్టర్" అనే

అర్థంలో, అప్పుడు చట్టం చేసినవారు ఏ అర్థాన్ని ఉద్దేశించారో నిర్ణయించాలి.

*సామాన్య వాడకంలోకానీ, సాహిత్యంలో కానీ "ఎవరైనా ఒకరు" వాడకాన్ని పరీక్షిస్తే, "ప్రతి ఒక్కరూ" అనే అర్థంలో తరచుగా వాడబడున్నవి – ఒకరు కాదు, అందరు. అందుచేత, "ఇది తప్పని అందరు చూడగలరు" అనే అర్థంలో ఇది తప్పని ఎవరైనా చూడగలరని మనం అంటాము. "ఎవరైనా (ఒకరు) ప్రవేశించవచ్చు" అంటే "ఒకరు మాత్రమే ప్రవేశించవచ్చు" అని అర్థం కాదు, అందరు ప్రవేశించవచ్చని అర్థం. ఈ విషయంలో ఆక్స్ఫర్డ్ ఆంగ్ల నిఘంటువును చూడడం అనుమతించదగినదే కాదు లాభదాయకమైనది కూడా, పేజీ నం. **378** లో "ఏదైనా **(any)**" అనే పదానికి అర్థం "నిశ్చయాత్మక వాక్యాలలో, ఇది పేరు పెట్టబడిన ఒక జీవి లేదా వస్తువు గురించి పరిమితి లేకుండా, మరియు సమిష్టిగా వాటిలో ప్రతి ఒక్కటి గురించి నొక్కి చెబుతుంది." అని కనపడుతుంది. ఇవ్వబడిన ఉదాహరణల్లో ఒకటి – "నా వాదనలకు విరుద్ధంగా ఎవరైనా సవాలు చేయండి". ఖచ్చితంగా దీని అర్థం ఒకరు మాత్రమే సవాలు చేయబడ్డారు అని కాదు; కానీ అందరు సవాలు చేయబడ్డారు.*

"ఎవరైనా" అనే పదాన్ని "అందరు" అనే అర్థంలో తరచుగా వాడతారు అనేది సుస్పష్టం.

కానీ, మిస్టర్. పాఠక్ వాదన ప్రకారం, ఇలా అని అనుమతిస్తే, "ఎవరైనా" అనే పదానికి ముందు "యొక్క" అనే విభక్త పర్యాయాన్ని వాడి, అనంతరం వ్యక్తుల సంఖ్యను సూచిస్తే, అది "అందరు"కి ఎప్పటికీ సమానం కాదు. "పేరు కలిగిన ఒక మనిషికి, వస్తువుకి సంబంధించిన" అనే ఆక్స్ఫర్డ్ నిఘంటువు యొక్క సారం, గమనించడానికి ఆసక్తికరంగా ఉంది; "యొక్క" అనే పదం అనంతరం వ్యక్తులు లేదా వస్తువుల సంఖ్యను సూచించే పదం వస్తే అక్కడ తెలిపిన విధంగా "ఒకరకమైన నామకరణం" మాత్రమే. "నా వాదనలకు విరుద్ధంగా ఎవరైనా సవాలు చేయండి" ని "నా వాదనలకు విరుద్ధంగా నా ప్రత్యర్థులలో ఎవరైనా ఒకరు" గా మార్చబడినది అనుకుందాం. ఇక్కడ "నా ప్రత్యర్థులలో ఒకరు" అంటే "నా ప్రత్యర్థులు అందరు" అని అర్థం వస్తుంది – ప్రత్యర్థులలో ఒకరు కాదు.

"ఎవరైనా ఒకరు" అనే పదం కలిగిన "వారిలో ఎవరైనా ఒకరు" అనే లేదా ఇంకేదైనా పద బంధం, "యొక్క" చేత అనుసరించబడితే అది తిరిగి మనుషులు లేదా వస్తువుల సంఖ్యను సూచించే పదం చేత

అనుసరించబడితే అది మన న్యాయస్థానాలలో కానీ ఇంగ్లాండు లోని న్యాయస్థానాలలో కానీ న్యాయ సమీక్షకు వచ్చినట్టు అగుపడటం లేదు - ఒక పాత ఇంగ్లీషు కేసు, *ఐల్ ఆఫ్ వైట్ రైల్వే కం. వర్సెస్ వి. తయహురదీన్* [25 ఛాన్సరీ డివిజన్ 320] లో చేయబడినట్లుగా "ఎవరైనా ఒక ప్రస్తుత డైరెక్టర్" అనే పదబంధాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. రెండు లక్ష్యాల కొరకు కొందరు వాటాదారులు (షేర్ హోల్డర్లు) సమావేశం ఏర్పాటు చేయవలసినదిగా డైరెక్టర్లని కోరారు. వీటిలో ఒక లక్ష్యం "అవసరమైన లేదా ప్రయోజనకరమైన పక్షంలో ప్రస్తుత డైరెక్టర్లలో ఎవరినైనా తొలగించడం, మరియు బోర్డు లో ఖాళీలను పూరించడం". డైరెక్టర్లు వేరే లక్ష్య సాధనకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు మరియు సమావేశాన్ని నిర్వహించారు. అప్పుడు షేర్ హోల్డర్లు అసలు అభ్యర్థనలను చేపట్టడానికి కంపనీస్ క్లాజెస్ చట్టం, 1845 ప్రకారం తాము సొంతంగా సమావేశ ఏర్పాటుకు నోటిసులు జారీ చేశారు. అభ్యర్థన చేసిన వారు సమావేశాన్ని ఏర్పాటు చేయకుండా ఉండటానికి డైరెక్టర్లు తీసుకున్న చర్యల విషయములో, ప్రస్తుతం ఉన్న అందరు డైరెక్టర్లని తీసివేసే నిర్ణయాన్ని సమర్థించడానికి "ప్రస్తుత డైరెక్టర్లలో ఎవరినైనా" అనే వాక్యాన్ని తీసివేయడానికి నోటిస్

జారీ చేయడం సరిపోతుంది. "ఎవరైనా" అనే పదం "అందరి"ని ఇముడ్చుకుటుందని లార్డ్ కాటన్, ఎల్. జె. సూచించారు.

అక్కడ వాడిన భాషలో "ప్రస్తుత డైరెక్టర్లలో ఎవరైనా" అనే వాక్యం ఉంది, "ప్రస్తుత డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అని కాదు మరియు రెండవ వాక్యములోని "ఒకరు" అనేపదం మొత్తం వ్యత్యాసాన్ని కలిగిస్తుందని విన్నవించారు. "ఒకరు" అనే పదానికి అంత ప్రాధాన్యతనివ్వడం తప్పని మేము భావిస్తున్నాము. పదాలు మరియు పదబంధాల యొక్క శాశ్వత ఎడిషన్, ఒక అమెరికన్ కేసు ఫ్రంట్ &హింటింగ్‌డన్ బిల్డింగ్ &లోన్ అసోసియేషన్ వర్సెస్ బెర్జిన్స్కిని ప్రస్తావిస్తుంది, ఇక్కడ "వాటిలో ఏదైనా" అనే పదాలు "ఏదైనా ఒకటి" అనే పదానికి సమానమైనవిగా పరిగణించబడుతున్నాయి.

ఈ విషయాన్ని పూర్తిగా మరియు శ్రద్ధగా పరిగణించిన తర్వాత, "డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అనే పదాలు సంధిగ్ధకరమైనవి; కొన్ని సందర్భాలలో వాటికి "డైరెక్టర్లలో ఒకరు, అది ఎవరైనా కావచ్చు" అని అర్థం, కానీ ఇంకొన్ని సందర్భాలలో "డైరెక్టర్లలో ప్రతి ఒక్కరు" అని అర్థం వచ్చే అవకాశం ఉంది.చట్టసభ ఒక ప్రత్యేక చట్టంలో రెండు అర్థాలలో ఏది ఉద్దేశించినది అనేది న్యాయస్థానాలు

ఆ పదాలు కనిపించే సందర్భాన్ని బట్టి , ఆ పథకం మరియు చట్టసభ యొక్క ఉద్దేశాలను పరిగణించాలి."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

113. "ఎవరైనా ఒకరు" అనే పదాలకు అర్థం "అందరు" అనీ, అంటే ఒకరు కాదు అందరు అని రాజ్యాంగ ధర్మాసనం కనుగొంది. "ఏదైనా/ఎవరైనా" అనే పదం నిశ్చయాత్మక వాక్యాలలో, అపరిమితంగా పేరుపెట్టబడిన వ్యక్తి లేదా వస్తువు విషయానికి వర్తిస్తుందని కనుగొన్నారు. "ఎవరైనా ఒకరు" అనే పదం తరచుగా "అందరు" అనే అర్థంలో వాడబడుతున్నదని స్పష్టమవుతుందని తీర్పునిచ్చారు.

114. రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయాన్ని పూర్తిగా మరియు శ్రద్ధగా పరిగణించాక, "ఎవరైనా ఒక డైరెక్టర్" అనే పదం సందిగ్ధకరమైనదని నిర్ధారణకు వచ్చింది. కొన్ని సందర్భాలలో అది "డైరెక్టర్లలో ఒకరు మాత్రమే, అది ఎవరైనా కావచ్చు" అనే అర్థంలో, మరి కొన్ని సందర్భాలలో "డైరెక్టర్లలో ప్రతి ఒక్కరు" కావడానికి ఆస్కారం ఉందని తీర్పునిచ్చింది. ఏదైనా శాసనీక పదబంధలో ఈ రెండింట్లో ఏది చట్టసభ ఉద్దేశ్యం అనేది, ఈ పదాలు కనిపించే సందర్భాన్ని బట్టి, ఆ పథకం మరియు చట్టసభ ఉద్దేశాలాను బట్టి న్యాయస్థానం నిర్ణయించాలి.

115. గనుల చట్టం, 1952 యొక్క పథకరచనను పరీక్షించిన రాజ్యాంగ ధర్మాసనం, కిందివిధంగా పేర్కొంది:

"కానీ, భాష సందిగ్ధకరంగా ఉంటే నిందితుడికి అనుకూలంగా ఉండే వివరణని స్వీకరించాలనే "శిక్షా స్మృతి" లోని వివరణ యొక్క ప్రత్యేక నియమాన్ని మరిచిపోకూడదని మిస్టర్ పాఠక్ వాదించారు. "ఎవరైనా ఒకరు" ని ఆయన చెప్పినవిధంగా అర్థం చేసుకుంటే, ఆయన సూచించిన చట్టం చెల్లదు మరియు అందువలన నిందితులు తప్పించుకుంటారు. అందుచేత రెండింట్లో నిందితుడికి అనుకూలంగా ఉన్న ఒక వివరణను స్వీకరించాలి. మా అభిప్రాయంలో, ఈ వాదనలో విషయం లేదు. ***శిక్షా స్మృతి నిబంధనలను నిందితులకి అనుకూలంగా ఉండే విధంగా తీసుకోవాలనేది సార్వత్రిక అన్వయం కాదు, మరియు తప్పనిసరిగా స్థిరపరచబడ్డ ఇతర వివరణల నియమాలతో పరిగణించబడాలి. చట్టం యొక్క పథకం మరియు లక్ష్యాలను ముందుగా పరిశీలించినట్లుగా, చట్టం బొగ్గు గనులను కలిగి ఉన్న అందరు డైరెక్టర్లను విచారణ మరియు జరిమానాలను విధించడానికి చట్టపరిధిలోకి తెచ్చి ఉద్దేశించినదని చూడగలం అంతేగానీ, కేవలం ఒక డైరెక్టర్ని కాదు. ఈ పరిశీలనల దృష్ట్యా నిందితుడికి అనుకూలంగా చట్ట నియమాలను అర్థం చేసుకోవడానికి ఆస్కారం లేదు.***

వేరే చట్టాలలో చట్టసభ ఒక సమూహంలో కానీ వర్గంలో కానీ అందరినీ బాధ్యులని చేయాలనుకుంటే స్పష్టమైన భాషని

ఉపయోగించిందనే వాస్తవం హై కోర్టుని బాగా ఆకట్టుకున్నట్టుగా కనపడుతుంది; ఈ దేశంలోని చట్టాలలో "ఎవరైనా" అనే పదం "అందరు" అనే అర్థంలో వాడబడలేదు. ***మా ఉద్దేశ్యంలో, ఈ సందర్భానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం అసమంజసమైనది; మరియు పైన పేర్కొన్న కారణాల విషయానికి వస్తే, "డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అనే వాక్యం "డైరెక్టర్లలో ప్రతి ఒక్కరూ" అనే అర్థానికి అనువైనది, ఇతర చట్టాలలో ఇలాంటి అర్థం రావడానికి వేరే పదాలు వాడారన్నది అప్రస్తుతం.***

మేము ఇవన్నీ పరిశీలించాక, సెక్షన్ 76 లో వాడబడిన "డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అనే పదాలకి "డైరెక్టర్లలో ప్రతి ఒక్కరు" అని అర్థం అని ముగింపునకు వచ్చాం, మరియు దీనికి వ్యతిరేకంగా హై కోర్టు ఇచ్చిన వివరణ సరైనది కాదు."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

116. శిక్షా స్మృతిలోని చట్టాలను నిందితులకి అనుకూలంగా ఉండాలనే ఖచ్చితమైన వివరణను అనుసరించాలని వాదించడానికి అనుమతి కొరినట్లుగా అవగతమవుతున్నది మరియు "ఒక" అనే పదం "ఎవరైనా" అనే పదాన్ని అనుసరించింది, దీనికి పరిమిత అర్థం ఇవ్వాల్సి ఉంటుంది; గనుల చట్టంలోని సెక్షన్ 76 లో వాడిన "డైరెక్టర్లలో ఎవరైనా ఒకరు" అనే పదాలకి "డైరెక్టర్లలో ప్రతి

ఒక్కరు" అనే నిర్ణయానికి వచ్చింది. ఈ కేసులో "ఎవరైనా"అనే పదం తర్వాత "ఒకరు" అనే పదం వచ్చిందనేది గమనించాల్సిన విషయం, అయిననూ "ఎవరైనా ఒకరు" అనే అర్థం "అందరు" అని "ఒకరు" కాదని తీర్పునిచ్చింది. ప్రస్తుత కేసులో, చట్టసభ "ఏదైనా" అనే పదం తర్వాత "ఒక" అనే పదాన్ని వాడలేదు. చట్టసభ వాడిన లేదా వాడని ప్రతి పదం వెనక ఒక పరామర్థం ఉంటుందని భావించాల్సి ఉంటుందనేది స్థిర చట్టం.

117.*ద చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ మైన్స్ మరియు మరొకరు వర్సెస్ లాలా కరమ్ చంద్ థాపర్ మొ.* (పైన పేర్కొనబడిన) తీర్పు వెలువడిన రోజునే అదే రాజ్యాంగ ధర్మాసనం ***బన్వరీలాల్ ఆగర్వాలా*** (పైన పేర్కొనబడిన) కేసులో తీర్పు వెలువరించింది, ఇందులో రాజ్యాంగ ధరమసనం క్రింది విధంగా గమనించింది:

> "మొదటి వివాదం సెక్షన్ 76 లోని "ఎవరైనా" అనే పదానికి "డైరెక్టర్లలో ఒకరు మరియు వాటాదారులలో ఒకరున్ మాత్రమే" అనే భావనపై ఆధారపడింది. సెక్షన్ 76 లోని "ఎవరైనా" అనే పదం యొక్క వివరణకు సంబంధించి ఈ ప్రశ్న 1959 లోని క్రిమినల్ అప్పీల్స్ నం. 98 నుండి 106 (మైన్‌ల చీఫ్ ఇన్‌స్పెక్టర్ మొదలైనవి)లో లేవనెత్తబడింది మరియు అక్కడ "ఎవరైనా" అనే పదం నిర్ణయించబడింది. అక్కడ "ప్రతి ఒకరు" అని అర్థం చేసుకోవాలి. ***ఈ విధంగా సెక్షన్ 76 ప్రకారం గనిని కలిగి ఉన్న ప్రైవేట్ కంపెనీ***

వాటాదారులలో ప్రతి ఒక్కరూ మరియు గనిని కలిగి ఉన్న ప్రభుత్వ కంపెనీ డైరెక్టర్లలో ప్రతి ఒక్కరూ ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తారు. కాబట్టి అధికరణం 14 ను ఉల్లంఘించే ప్రశ్నే తలెత్తదు.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

118. ***తేజ్ కిరణ్ జైన్*** మరియు ఇతరులు (పైన పేర్కొనబడిన)కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం భారత రాజ్యాంగం యొక్క 105 అధికరణను పరిశీలించింది, ముఖ్యంగా, "పార్లమెంటు .. లో చెప్పిన విషయాలపై" పార్లమెంటు సభ్యుడికి గల రక్షణను పరిశీలించింది. రాజ్యాంగ ధర్మాసనం క్రింది విధంగా గమనించింది:

> "**8.** అధికరణంలోని నిబంధనలను సూచించిన విధంగా చదవడం సాధ్యం కాదని మా నిర్ణయం. అధికరణ అంటే సాధారణ భాషలో ఉండలేనిది. "పార్లమెంట్‌లో ఏదైనా చెప్పినట్లయితే" అనే విషయంలో ఈ అధికరణం ఇతర అంశాల మధ్య రక్షణను అందిస్తుంది. ***"ఏదైనా" అనే పదానికి అర్థం విస్తృతమైనది మరియు "అన్ని"కి సమానమైనది. "పార్లమెంటులో" అనే పదం చేత మాత్రమే పరిమితి ఉత్పన్నమవుతుంది దీనికి అర్థం పార్లమెంటులో సమావేశాలపుడు మరియు పార్లమెంటు యొక్క కార్యకలాపాల సమయంలో.*** మేము కేవలం పార్లమెంటులో ప్రసంగాల విషయాన్నే

పరిశీలిస్తున్నాము. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని మరియు దాని కార్యకలాపాలు నడుస్తున్నాయని ఒకసారి నిర్ధారణ అయ్యాక, ఆ కార్యకలాపాలలో చెప్పినది ఏదైనా న్యాయస్థాన ప్రొసీడింగ్ పరిధిలోకి రాదు, ఇది పూర్తి రక్షణ మాత్రమే కాదు ఉండవలిసిన విధంగా ఉన్నది కూడా. న్యాయ పరిణామాల గురించి భయపడకుండా ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే ప్రభుత్వం యొక్క పార్లమెంటరీ సారం ఇది. వారు ఏం చెప్తారనేది పార్లమెంటు యొక్క ప్రవర్తన నియమావళి, సభ్యుల చిత్తశుద్ధి మరియు స్పీకర్ చేత సభ నిర్వహణ నియంత్రణలకి కి సంబంధించిన విషయం. ఈ విషయంలో న్యాయస్థానాల జోక్యం లేదు మరియు అనవసరం."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

119. "ఏదైనా" అనే పదానికి అర్థం విస్తృతమైనది మరియు "అన్ని"కి సమానమైనదని ఈ న్యాయస్థానం తీర్పునిచ్చింది. "పార్లమెంటు" అనే పదం చేత మాత్రమే పరిమితి ఉత్పన్నమవుతుంది దీనికి అర్థం పార్లమెంటులో సమావేశాలపుడు మరియు పార్లమెంటు యొక్క కార్యకలాపాల సమయంలో. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని మరియు దాని

కార్యకలాపాలు నడుస్తున్నాయని ఒకసారి నిర్ధారణ అయ్యాక, ఆ కార్యకలాపాలలో చెప్పినది ఏదైనా న్యాయస్థాన ప్రొసీడింగ్ పరిధిలోకి రాదు.

120. ***లక్నో డెవలప్మెంట్ అథారిటీ*** (పైన పేర్కొనబడిన) కేసులో, వినియోగదారుల రక్షణ చట్టం, 1986 లోని "సర్వీసు" ని నిర్వచించే సెక్షన్ (2) నందలి క్లాజ్ (o) ని ఈ న్యాయస్థానం పరిశీలిస్తున్నపుడు, "ఏదైనా" అనే పదం పరిశీలనకు వచ్చింది. ఈ న్యాయస్థానం ఇలా గమనించింది:

> "**4. ....**.. "ఏదైనా" మరియు "సంభావ్య" అనే పదాలు ప్రాముఖ్యమైనవి. రెండింటికీ విస్తృత వ్యాప్తి ఉంది. "ఏదైనా" అనే పదానికి నిఘంటువు అర్థం 'ఒక లేదా కొన్ని లేదా అన్ని'. *బ్లాక్స్ న్యాయనిఘంటువు ప్రకారం*"'ఏదైనా' అనే పదం విభిన్న అర్థాలు కలిగినది మరియు 'అన్ని' లేదా 'ప్రతి'తో పాటు 'కొన్ని' లేదా 'ఒకటి' అనే అర్థాలు కూడా ఆపాదించవచ్చు మరియు ఇచ్చిన చట్టంలో దాని అర్థంసందర్భం మీద ఆ చట్టం యొక్క విషయం మీద ఆధారపడుతుంది". క్లాజ్ (o) లో 'ఏదైనా' అనే పద ప్రయోగం ఒకటి నుంచి అన్ని అనే విస్తృత అర్థంలో ఉందని సూచిస్తుంది.

121. "ఏదైనా" అనే పదానికి విస్తృత పరిధి ఉందని ఈ న్యాయస్థానం తీర్పునిచ్చింది. దానికి అర్థం "ఒకటి లేదా కొన్ని లేదా అన్ని". బ్లాక్స్ లా నిఘంటువుని సూచిస్తూ, "ఏదైనా" అనే పదానికి

విభిన్న అర్థాలున్నాయని మరియు "అన్ని" లేదా "ప్రతి" అలాగే "కొన్ని" లేదా "ఒకటి" లను సూచించడానికి వాడొచ్చని గమనించింది. డానికి ఆపాదించిన అర్థం సందర్భం మీద మరియు చట్టం యొక్క విషయం మీద ఆధారపడతాయి.

122. ***"కె.పి. మహమ్మద్ సలీం"*** (పైన పేర్కొనబడిన) కేసులో, ఈ న్యాయస్థానం డైరెక్టర్ జనరల్ లేదా చీఫ్ కమీషనర్ లేదా కమీషనర్‌కు ఏదైనా కేసును తనకు అధీనంలో ఉన్న ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మదింపు అధికారుల నుండి ఏ ఇతర మదింపు అధికారి లేదా మదింపు అధికారులకు బదిలీ చేసే అధికారాన్ని పరిశీలిస్తోంది.న్యాయస్థానం క్రింద విధంగా పేర్కొంది:

> "**17**. "ఏదైనా" అనే పదం చట్టంలోని సందర్భాన్ని మరియు దాని ఉద్దేశ్యాన్ని బట్టి చదవాల్సి ఉంటుంది, ఈ స్వభావానికి చెందిన సందర్భంలో అన్ని అనే అర్థం రావచ్చు. పేర్కొన్న ప్రయోజనం కోసం ఉద్దేశించిన నిర్మాణ సూత్రాలను ఆశ్రయించవచ్చు. (*న్యూ ఇండియా అష్యూరెన్స్ కం. లి. వర్సెస్ నుస్లీ నెవిల్ వాడియా* [(2008) 3 ఎస్సీసీ 279 : (2007) 13 ఎస్. సి.ఆర్. 598] చూడండి)
>
> ***అందువల్ల, శాసనం సందర్భంలో, సెక్షన్ 127 కింద పేర్కొన్న***

అధికారులకు బదిలీ అధికారం ఇవ్వబడిన ఆదాయపు పన్ను చట్టం సందర్భంలో "ఏదైనా" అనే పదాన్ని అన్నీ అని చదవవచ్చు.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

123. "ఏదైనా" అనే పదాన్ని చట్టం యొక్క సందర్భాన్ని బట్టి చదవాలని న్యాయస్థానం పునరుద్ఘాటిస్తుంది. "ఏదైనా" అనే పదానికి "అన్ని" అనే అర్థంలో న్యాయస్థానం ప్రయోజన నిర్మాణ సూత్రాలను కూడా అన్వయించింది.

124. ***"రాజ్ కుమార్ శివహరే"*** (పైన పేర్కొనబడిన) కేసులో, ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా), 1999 లోని సెక్షన్ 35 "ఏదైనా నిర్ణయం లేదా ఉత్తర్వు(ఆర్డర్)" అనే పదాలను ఉపయోగిస్తుంది కాబట్టి, తుది ఉత్తర్వు నుండి అప్పీళ్లను మాత్రమే దాఖలు చేయవచ్చని ఒక వాదన ముందుకు తేబడింది. పేర్కొన్న వాదనను తిరస్కరిస్తూ, ఈ న్యాయస్థానం ఈ విధంగా గమనించింది:

*"**19.** "ఏదైనా" అనే పడానికి ఈ సందర్భంలో "అన్ని" అని అర్థం. ఈ సెక్షన్ బాధిత వ్యక్తి ఎవరైనా అప్పీలు చేసుకొనే హక్కుని కల్పిస్తుంది కాబట్టి మేము ఈ అభిప్రాయానికి వచ్చాం. అప్పీలు చేసుకొనే హక్కు,*

చట్టంలో స్థిరపడిన విధంగా, చట్టం యొక్క సృష్టి. దావా వేసే హక్కు లాగా అది స్వాభావిక హక్కు కాదు. ఫెమా లోని సెక్షన్ 34 లో నిషేధించబడినట్లుగా నిషేధించబడితే తప్ప దావా వేసుకొనే హక్కు స్వాభావిక హక్కు (సివిల్ ప్రొసీజర్ కోడ్ నందలి సెక్షన్ 9 చూడండి) కానీ అప్పీలు చేసుకొనే హకు ఎప్పుడు కూడా చట్టం ద్వారా అంధించబడినదే. అలాంటి ఒక హక్కుని కల్పించేటప్పుడు చట్టం ఆ హక్కుకి పరిమితిని లేదా జరిమానా యొక్క ముందస్తు జమ లేదా అప్పీలు యొక్క పరిధిని చట్ట సంబంధిత ప్రశ్నకు లేదా చట్టం యొక్క ముఖ్యమైన కొన్ని ప్రశ్నలకు పరిమితం చేస్తూ కొన్ని పరిధులను విధించవచ్చు. ఇలాంటి పరిధులు విధించినపుడు, అవి తప్పనిసరిగా పాటించబడాలి. కానీ, ఈ కేసులో ఉన్నట్టుగా, అప్పీలు చేయబడిన ఉత్తర్వు లేదా నిర్ణయం యొక్క స్వభావంపై ఎలాంటి పరిధులు లేనపుడు, అప్పీలు చేసే హక్కుని వివరణాత్మకత పాటించి ఈ న్యాయస్థానం ఇకపై తగ్గించలేదు.

20. ఫెమా యొక్క సెక్షన్ 35 ప్రకారం, అప్పీలేట్ ట్రైబ్యునల్ యొక్క "ఏదైనా" "ఉత్తర్వు" లేదా "నిర్ణయం" చేత బాధింపబడిన వ్యక్తికి అప్పీలు చేసుకొనే హక్కుని చట్టసభ ప్రసాదించింది. అలాంటి ఒక

అప్పీలు చట్టానికి సంబంధించిన ప్రశ్న అయ్యి ఉండాలి. ఈ సందర్భంలో "ఏదైనా" అనే పదానికి "అన్ని" అని అర్థం.

xxx xxx xxx

26. ప్రస్తుత కేసులో కూడా ట్రిబ్యునల్ యొక్క "ఏదైనా" ఉత్తర్వు లేదా నిర్ణయం చేత బాధింపబడిన వ్యక్తికి అప్పీలు దాఖలు చేసే హక్కుని ప్రసాదించబడినపుడు, దీనికి విరుద్ధ చట్ట ఉద్దేశ్యం ఏమి లేనపుడు, దానికి పరిమిత అర్థం ఇవ్వడానికి కారణం లేదు. ఫెమా యొక్క సెక్షన్ 35 మీద మా తీర్పులో, అప్పీలేట్ ట్రిబ్యునల్ యొక్క ఏదైనా "ఉత్తర్వు" లేదా "నిర్ణయం" అంటే అప్పీలేట్ ట్రిబ్యునల్ యొక్క అన్ని నిర్ణయాలు మరియు ఉత్తర్వులు మరియు అలాంటి నిర్ణయాలు లేదా ఉత్తర్వులు, పరిధి మేరకు, చట్టబద్ధ ప్రశ్న విషయంలో హై కోర్టు కి అప్పీలు చేయతగినవి.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

125. ఈ సందర్భంలో "ఏదైనా" అనే పదానికి "అన్ని" అనే అర్థం వస్తుందని తీర్పునిస్తూ, అప్పీలు చేసుకొనే హక్కు చట్టం ప్రసాదించిన హక్కని ఈ న్యాయస్థానం గమనించింది. ఇలాంటి హక్కుని ప్రసాదించేటపుడు, చట్టం కొన్ని పరిధులని విధించవచ్చు, పరిమితులు లేదా జరిమానా

ముందస్తు జమ లేదా చట్టం యొక్క ప్రశ్నకి గాని కొన్ని సందర్భాలలో ముఖ్యమైన కొన్ని ప్రశ్నలకు ఆ అప్పీలు పరిధిని పరిమితం చేయవచ్చు. అలాంటి పరిధులు విధించినపుడు, అవి తప్పనిసరిగా పాటించబడలని తీర్పునిచ్చింది. ఎలాంటి పరిధులు లేని విషయంలో, అప్పీలు హక్కుని వివరణాత్మకత పాటించి ఈ న్యాయస్థానం తగ్గించలేదని నిర్ణయించింది.

126. ***భారత ప్రభుత్వం వర్సెస్ ఏ. బి. షా మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థాన తీర్పుపై శ్రీ పి. చిదంబరం ఆధారపడ్డారు. ఈ కేసులో, ట్రయల్ కోర్టు నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం సవాలు చేస్తూ హై కోర్టులో అప్పీలు దాఖలు చేసింది, అపీలులో హై కోర్టు ఇదే నిర్ణయాన్ని నిర్ధారించింది. దాఖలు చేసిన ఫిర్యాదు పరిమితులకి మించిందని ట్రయల్ కోర్టు మరియు హై కోర్టులు తీర్పునిచ్చాయి. ఈ న్యాయస్థానం ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు యొక్క తీర్పులని రద్దు చేసింది. "ఏదైనా సమయంలో" అనే వ్యక్తీకరణను వివరిస్తూ క్రింది విధంగా గమనించింది:

> "12. **మేము** ఈ చట్టం యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 3 మరియు 6 షరతులను పరిశీలిస్తే,ఈ షరతులు పిల్లర్లను తొలగించే సమయానికి అవసరమైన వాటికి అనుబంధమైనవి

మాత్రమే కాదు, అవసరమైన పొడవు కోసం అన్ స్టాయింగ్ సదా ఉండాలి. ***షరతు 6 లో ఉండే "ఏ సమయం లోనైనా" అనే వ్యక్తీకరణ, దానిని "ఎటువంటి సమయంలో నైనా" లో వాడిన సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలి, అంటే దీనర్థం అవరసరమైన పొడవుని అన్ని సమయాల్లో కలిగి ఉండాలి.*** గనులలో భద్రత అనే చట్టంలోని ఆబ్జెక్ట్‌ను నెరవేర్చడానికి, అటువంటి దృక్కోణాన్ని తీసుకోవడం అవసరం, ప్రత్యేకించి పునరావృతమయ్యే గని విపత్తుల నేపథ్యంలో, మైనర్‌ల జీవితాలు భారీగా నష్టపోతున్నాయి. చట్టం యొక్క ఉద్దేశ్యం అయిన గనుల భద్రత సాధనలో ఇలాంటి దృక్కోణాన్ని తీసుకోవడం ఆవశ్యకం, ముఖ్యంగా పునరావృతం అవుతూ లోపల బయట గాని కార్మికుల ప్రాణాలు తీస్తున్న గాని ప్రమాదాల నేపథ్యంలో. ***'ఏదైనా' అనే పదానికి విభిన్న అర్థాలు ఉన్నాయని సూచించవచ్చు మరియు బ్లాక్స్ న్యాయ నిఘంటువులో ఈ పదాన్ని "అన్ని" లేదా "ప్రతి" అని సూచించడానికి వాడవచ్చని మరియు దీని అర్థం "చట్టం యొక్క విషయం మరియు సందర్భం" మీద ఆధారపడుతుంది.***స్ట్రౌడ్ న్యాయ నిఘంటువు యొక్క సంపుటి ఈ లోని పేజీ నం.145 నుండి 153 లలో "ఏదైనా" అనే పదానికి అర్థాలు వివరించబడినవని చూడవచ్చు, వీటిని పరిశీలిస్తే చట్టం

యొక్క ఉద్దేశ్యం మరియు అది వాడబడుతున్న సందర్భం మీద ఇది ముఖ్యంగా ఆధారపడుతుందని చూడవచ్చు. *లక్నో డెవలప్మెంట్ అథారిటీ వర్సెస్ ఎమ్ . కె. గుప్తా* [(1994) 1 ఎస్సెస్సీ 243] కేసులో ఈ న్యాయస్థానం యొక్క ధర్మాసనం, వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 లో 'సర్వీస్' ని నిర్వచించిన సెక్షన్ 2(o) లో కనపడిన ఈ పదానికి విస్తృత అర్థం ఇచ్చింది. (పేరా 4 చూడండి)

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

127."ఏదైనా" అనే పదాన్ని పథకం మరియు శాసనం యొక్క ఉద్దేశ్యాలను దృష్టిలో పెట్టుకొని, దాని సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలని శ్రీ చిదంబరం సరిగ్గా వాదించారు. ఈ ప్రతిపాదనపై(భావనపై) ఎలాంటి గొడవ ఉండజాలదు. ***ద చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ మైన్స్ మరియు మరొకరు వర్సెస్ లాలా కరమ్ చంద్ థాపర్ మొ.*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు నుంచి కూడా ఈ భావన స్పష్టం. ఒక చట్టం లోని చట్టబద్ధ నిబంధనకు చట్టసభ ఏ అర్థం ఇవ్వదలచుకున్నదనే విషయాన్ని, పదం(పదాలు) వచ్చే సందర్భాని

మరియు ముఖ్యంగా ఆ పథకం తేవడంలో చట్టసభ యొక్క ఉద్దేశ్యాలను పరిగణించి న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాలి.

ఉద్దేశ్య వివరణ

128. ప్రస్తుత కేసుని నిర్ణయించడానికి చట్టాల వివరణ యొక్క ముఖ్యమైన ఒక నియమమైన ఉద్దేశ్య వివరణని సూచించడం అవసరం.

129. "శాసనానికి(చట్టానికి) ఒక లక్ష్యం ఉంటుంది, దుశ్చేష్టలను నివారించ తలపెడుతుంది, ఒక లోపాన్ని పూరిస్తుంది, విధాన మార్పును సాధ్యం చేస్తుంది, ప్రభుత్వం యొక్క పథకాన్ని సూత్రీకరిస్తుంది. ఆ లక్ష్యం, ఆ పథకం గాలి నుంచి నైట్రోజన్ తీసినట్లుగా వెలికిరాదు; అది శాసనం (చట్టం) యొక్క భాష నుంచి నుంచి నిరూపితమవుతుంది, ఇతర బాహ్య ప్రయోజన వ్యక్తీకరణల వెలుగులో చదవబడుతుంది. [సమ్ రెఫ్లెక్షన్స్ ఆన్ ద రీడింగ్ ఆఫ్ స్టాట్యూట్స్, 47 కొలంబియా ఎల్. ఆర్. 527, ఎట్ పే. 538(1947)]."

130. జస్టిస్ ఫ్రాంక్ఫర్టర్ ప్రయోజన వ్యక్తీకరణ నియమాన్ని ఇలా క్లుప్తంగా ప్రతిపాదించారు. అందుచేత శాసన నియమాన్ని చట్టంలోని పదాల, చట్ట పీఠిక, లక్ష్యాలు మరియు కారణాల

ప్రకటన, మరియు ఇచ్చిన ఒక కేసులో ఉన్న పరిస్థితులనుంచి బయటకు తీయడం అవసరం. శాసన నియమం కనుగొనబడినపుడు, దానిలోని పదాలను ఆ శాసనాన్ని ఓడించే విధంగా కాకుండా దానిని ముందుకు తీసుకెళ్ళే విధంగా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

131. ఫ్రాన్సిస్ బెన్నియన్ తన గ్రంథం *చట్టబద్ధమైన వివరణ (Statutory Interpretation)*లో, పేజీ 810 వద్ద ఉద్దేశ్య నిర్మాణాన్ని కింది విధంగా అంతే సమానంగా అనర్గళంగా వివరించారు:

> "చట్టం యొక్క ఉద్దేశ్య నిర్మాణం అంటే క్రింది వాటి ద్వారా చట్టసభ యొక్క లక్ష్యాన్ని సాధ్య పరుస్తుంది-
>
> (ఎ) చట్టబద్ధమైన ఉద్దేశ్యానికి అనుగుణంగా ఉన్న శాసనం యొక్క అక్షర అర్థాన్ని (literal meaning) అనుసరించడం (ఈ కోడ్‌లో ఉద్దేశపూర్వక మరియు అక్షర నిర్మాణం అని పిలుస్తారు), లేదా
>
> (బి) అక్షర అర్థం అనుగుణంగా లేని చోట శాసన ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని వడకట్టిన అర్థాన్ని వర్తింపజేయడం (కోడ్‌లో ఉద్దేశపూర్వక మరియు వడపోతతో కూడిన నిర్మాణం అని పిలుస్తారు)."

132. చట్టసభ యొక్క ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక చట్టాన్ని అర్థం చేసుకోవాలి. అది అర్థవంతంగా ఉండాలి. చట్టసభ యొక్క లక్ష్యాన్ని అందుకొనేది కాకుండా అసంబద్ధత ఉద్భవించే నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వరాదు.

133.***మాడ్రన్ డెంటల్ కాలేజీ అండ్ రీసెర్చ్ సెంటర్ మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం ఆమోదించిన మరియు ముందు వచ్చే పేరాగ్రాఫులలో మేము సూచించే "దామాషా సిద్ధాంతం"పై వివరణను అందించిన ఇజ్రాయెల్ సుప్రీం కోర్టు యొక్క పూర్వ అధ్యక్షులు, అహరోన్ బరాక్, తన "చట్టంలో ఉద్దేశ్య వివరణ" పై తన వ్యాఖ్యానంలో 'చట్టంలో వివరణ యొక్క లక్ష్యం'ను క్రింది విధంగా సంగ్రహించారు:

> "ఏదో ఒక సమయంలో ప్రశ్నకు సమాధానమివ్వడానికి అక్షరాల బయట ఆర్కిమెడియన్ స్థానాన్ని కనుగొనాలి. ఆ సమాధానమిదే: "చట్టంలో వివరణ యొక్క లక్ష్యం, లక్ష్యాన్ని అంటే ఆ చట్ట లక్ష్యాన్ని సాధించడమే[56]. చట్ట వివరణ వ్యవస్థ యొక్క పాత్ర, ఇచ్చిన ఎంపికలలో పదాల ఉద్దేశ్యాన్ని అత్యున్నతంగా ఎంపిక చేయడం. ప్రతి న్యాయ పదం – విల్లు, చట్టం, మరియు రాజ్యాంగం, ప్రతి ఒకటి సామాజిక లక్ష్యం కోసం ఎంపిక చేయబడ్డవి. ఈ లక్ష్యాన్ని, ఈ ఉద్దేశ్యాన్ని సాధించడం వివరణ యొక్క లక్ష్యం. వివరణ వ్యవస్థ అనేది

> పరికరం మరియు సాధనం. ఇది చట్టం స్వీయ-సాక్షాత్కారాన్ని సాధించే సాధనం. ఇచ్చిన పదాలని అర్థం చేసుకోవడంలో, అంటే, చట్టంలోని వివరణ ఏమి చేస్తుందో, ఒక వివరణ వ్యవస్థ దానిలో చిక్కుకున్న ప్రమాణం యొక్క ఉద్దేశ్యం - మన పరిభాషలో, వాక్యాల యొక్క ఉద్దేశ్యం - ఉత్తమంగా సాధించబడుతుందని హామీ ఇవ్వాలి. అందువల్ల వివరణ వ్యవస్థ హేతుబద్ధమైన కార్యకలాపంగా ఉండాల్సిన అవసరం ఉందనే ఆవశ్యకత. కాయిన్ టాస్ పని చేయదు. ఇది హేతుబద్ధమైనది - ఇది నా స్వంత అభిప్రాయాలలో ప్రధానమైనది - ఉద్దేశపూర్వక వివరణ అనేది అత్యంత సరైన వివరణ వ్యవస్థ అనే నమ్మకం వలన. ఈ వ్యవస్థ సరైనది ఎందుకంటే ఇది చట్టం యొక్క లక్ష్య సాధనకు హామీ ఇస్తుంది. చట్టం యొక్క లక్ష్యాన్ని వెతకడం అనేది వివరణ యొక్క సరైన ప్రమాణమనే నా దావాకు మద్దతుగా సామాజిట, న్యాయ, వివరాత్మక మరియు రాజ్యాంగ మద్దతు ఉంది, ఉద్దేశ్య వివరణ ఈ ప్రమాణాన్ని ఉత్తమంగా నెరవేరుస్తుంది. చట్టంలో తులనాత్మక పరిశీలన కూడా దీనికి మద్దతు ఇస్తుంది. ఆ మద్దతులోని ప్రతి అంశాన్ని నేను క్రింద చర్చిస్తాను."

134. ఉద్దేశ్య వివరణ అనేది వివరణ యొక్క సరైన వ్యవస్థ అని న్యాయమూర్తి ఉద్ఘాటించారు. చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి ఇది హామీ ఇస్తుంది కాబట్టి ఈ వ్యవస్థ సరైనది అని

ఆయన గమనించారు. వివరణ యొక్క సరైన ప్రమాణం ఏమిటంటే చట్టం యొక్క లక్ష్యాన్ని వెతకడం, ఆ ఉద్దేశ్య వివరణ ఈ ప్రమానాన్ని నెరవేరుస్తుంది.

135. ఉద్దేశ్య వివరణ నియమాలను ఈ న్యాయస్థానం యొక్క తీర్పుల ద్వారా కూడా వివరించవచ్చు. ***ఎమ్. పెంటయ్య మరియు ఇతరులు వర్సెస్ ముద్దాల వీరమల్లప్ప మరియు ఇతరులు***[57] కేసులో ఈ న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం ఒక ప్రశ్నను పరిశీలించింది, హైదరాబాద్ జిల్లా మునిసిపాలిటీల చట్టం, 1956 ననుసరించి సభ్యుడిగా భవించబడిన ఒక వ్యక్తికి సెక్షన్ 34 లో నిర్దేశించిత పదం వర్తిస్తుందా లేదా. నిబంధన 16 యొక్క సరైన వివరణ చేత అది సరైనది మరియు అనుమతించ తగినది అనే వాదన మా ముందుకు వచ్చింది. ఈ వాదనను తోసిపుచ్చుతూ న్యాయమూర్తి కె. సుబ్బా రావ్ ఇలా గమనించారు:

> "మేము ఈ వాదనను కొంత వివరంగా పరిగణించే ముందు, ఈ దశలో బాగా స్థిరపడిన నిర్మాణ నియమాలను గమనించడం ఈ చట్టం సృష్టించిన చిక్కుల నుండి మరలా డానికి సాయపడుతుంది. మాక్స్వెల్ చట్ట వివరణలు పే. 7 లో ఇలా చెప్పారు:
>
> > "... ఎంపిక రెండు వివరణల మధ్య అయితే, దానిలో ఇరుకైనది చట్టం యొక్క స్పష్టమైన ప్రయోజనాన్ని

> సాధించడంలో విఫలమైతే, చట్టాన్ని నిష్ఫలమయ్యేలా చేసే నిర్మాణాన్ని మనం నివారించాలి మరియు సమర్థవంతమైన ఫలితాన్ని తీసుకురావడానికి మాత్రమే పార్లమెంటు చట్టాన్ని చేస్తుందనే విషయంపై ఆధారపడి ధృఢమైన నిర్మాణాన్ని స్వీకరించాలి".

స్టాట్యూట్ లా, 5 వ సంపుటి, పే. 82 బ లో క్రయిస్ ఇలా అన్నారు-

> “అసంబద్ధత లేదా వ్యర్థత, స్పష్టంగా కనిపించే అన్యాయం లేదా అసంబద్ధమైన అసౌకర్యం లేదా క్రమరాహిత్యాన్ని నివారించాలి.”

కెనడా షుగర్ రిఫైనింగ్ కం. వర్సెస్ ఆర్. [(1898) ఏ. సీ. 735] లో లార్డ్ డేవీ ఇలాంటి సమస్యలపై సరైన దృక్కోణాలకు సంబంధించి మార్గదర్శకాలు పొందుపరచారు.

> “ఒక శాసనంలోని ప్రతి క్లాజును సందర్భం మరియు చట్టంలోని ఇతర క్లాజుల సూచనతో అర్థం చేసుకోవాలి, తద్వారా విషయానికి సంబంధించిన మొత్తం శాసనం లేదా శాసనాల శ్రేణిని వీలైనంత వరకు స్థిరంగా అమలు చేయవచ్చు.”

136. న్యాయమూర్తి ఏ. కె. సర్కార్ దీనితో ఏకీభవిస్తూ ఇలా గమనించారు:

"ఈ చట్టం కొన్ని ఇబ్బందులను కలిగించిందనడంలో సందేహం లేదు. రద్దు చేయబడిన చట్టం ప్రకారం కమిటీకి ఎన్నికైన సభ్యులకు శాశ్వత పదవీకాలం ఇవ్వాలని లేదా కొత్త చట్టం ప్రకారం ఎన్నికలు ఉండకూడదని ఖచ్చితంగా ఉద్దేశించబడలేదు. కొత్త చట్టంలో ఉపయోగించిన భాషను ఖచ్చితంగా మరియు అక్షరాలా అన్వయిస్తే అటువంటి ఫలితం కనిపిస్తుంది.***ఏది ఏమైనప్పటికీ, "చట్టం యొక్క భాష, దాని సాధారణ అర్థం మరియు వ్యాకరణ నిర్మాణంలో, చట్టం యొక్క స్పష్టమైన ప్రయోజనం యొక్క స్పష్టమైన వైరుధ్యానికి దారి తీస్తే, లేదా కొంత అసౌకర్యం లేదా అసంబద్ధత, కష్టాలు లేదా న్యాయం, బహుశా ఉద్దేశించబడనివి, పదాల అర్థాన్ని మరియు వాక్యం యొక్క నిర్మాణాన్ని కూడా సవరించే పద నిర్మాణాన్ని దానిపై ఉంచవచ్చు....చట్టం యొక్క ప్రధాన విషయం మరియు ఉద్దేశం స్పష్టంగా ఉన్న చోట, అవసరమైన చోట లేదా వాడబడిన భాష యొక్క సంపూర్ణ అసమర్థత తప్ప, డ్రాఫ్ట్స్‌మ్యాన్ యొక్క నైపుణ్యం లేకపోవటం లేదా చట్టనిర్లక్ష్యం వలన అది శూన్యంగా తగ్గించబడకూడదు.*** కానీ, న్యాయస్థానాలు ఒక చట్టంలోని పదాలను మార్చడానికి లేదా చేర్చడానికి సంకోచిస్తాయి, మరియుమంచి భావానికి విముఖత ఉన్న చోట మాత్రమే వారు అలా చేస్తారని చెప్పబడింది. స్టాట్యూట్స్ మీద మాక్స్ వెల్ (పదవ సంపుటి) పే. 229. సీఫోర్డ్ కోర్టు ఎస్టేట్స్ లి. వర్సెస్ ఆశర్ [(1949) 2 ఏ. ఈ. ఆర్. 155. 164] లో జస్టిస్ ఎల్. డెన్నింగ్ ఇలా అన్నారు:

"ఒక లోపం కనపడినప్పుడు న్యాయమూర్తి తన చేతులు ముడుచుకొని మూసాయిదకర్తని నిందించలేరు. పార్లమెంటు యొక్క ఉద్దేశ్యాన్ని కనుగొనే నిర్మాణాత్మక పనిలో అతడు నిమగ్నమవ్వాలి ... మరియు అపుడు అతను చట్టసభ యొక్క ఉద్దేశ్యానికి అనుగుణంగా లిఖిత పదానికి "బలాన్ని మరియు జీవాన్ని"ఇవ్వడానికి అనుబంధాన్ని ఇవ్వాలి ....చట్టం యొక్క రూపకర్తలు స్వయంగా ఈ మడతను దాని ఆకృతిలో ఎదుర్కొంటే, వారు దానిని ఎలా సరిదిద్దేవారు అని ఒక న్యాయమూర్తి తనను తాను ప్రశ్నించుకోవాలిఅప్పుడు వాళ్లు చేసినట్లే అతను చేయాలి. ఒక న్యాయమూర్తి చట్టం అల్లిన పదార్థాన్ని మార్చకూడదు, కానీ అతను మడతలను సరిచేయవచ్చు మరియు చేయాలి.""

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

137. ***ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతరులు వర్సెస్ ఎల్. వి. ఏ. దీక్షితులు మరియు ఇతరులు***[58] కేసులో ఈ న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం తన స్థానాన్ని క్రింది పదాలలో పునరుద్ఘాటించింది:

"67. రెండు ప్రత్యామ్నాయ నిర్మాణాలు సంభవమైనపుడు**,** చట్టం యొక్క ఇతర భాగలతో సరిపడే మరియు చట్ట యొక్క సాఫీ అయిన**,** సామరస్యపూర్వకమైన దానిని ఎంచుకొని**,** మిగిలిన నియమాలతో అసంబద్ధత**,** గందరగోళం లేదా ఘర్షణ**,** వైరుధ్యం మరియు సంఘర్షణ కలిగించే లేదా చట్టం యొక్క ప్రాథమిక పథకం మరియు ఉద్దేశ్యాన్ని బలహీనపరచే లేదా ఓడించడానికి లేదా నాశనం చేయడానికి ప్రయత్నించే రెండో దానిని వదిలి వేయాలి**. ...."**

138. ***గిరిధారి లాల్ మరియు కుమారులు వర్సెస్ బల్బీర్ నాథ్ మాథుర్ మరియు ఇతరులు***[59]

కేసులో జస్టిస్ ఓ. చిన్నపరెడ్డి ఈ స్థితిని క్రింది విధంగా వివరించారు:

"90. చట్టాన్ని అర్థం చేసుకోవడంలో న్యాయస్థానం యొక్క ప్రధమ మరియు ప్రాథమిక కర్తవ్యం చట్టసభ యొక్క అసలు లేదా మోపబడిన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడం**.** ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకున్నాక**,** న్యాయస్థానం చట్టం యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాలను ప్రోత్సహించే లేదా ముందుకు తీసుకువెళ్ళే విధంగా ఆ చట్ట నిబంధనను అర్థం చేసుకోవాలి**.** ఇందుకోసం**,** సామాన్య పదాలను వాటి సామాన్య అర్థాల ఆధారంగా అర్థం చేసుకోవాలనే నియమాన్ని కూడా న్యాయస్థానాలు వదలవచ్చు**.** భాష యొక్క సాదాసీదాతత్వంపై సౌమ్య మరియు మూగ సమర్పణలు ఉండనవసరం లేదు**.** విస్పష్ట అన్యాయం**,** అసాధారణత మరియు అసంబద్ధతలను నివారించడానికి

లేదా చట్టం నిర్వీర్యం కాకుండా చూడడానికి, న్యాయస్థానం స్వర్ణ నియమంగా పేరుగాంచిన నియమాన్ని వదలవచ్చు, తద్వారా చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైతే లిఖిత పదాలకు చేర్పులు చేయవచ్చు.”

139. వేరే ***జ్యూరిస్డిక్షన్లు*** వివిధ మునుపటి తీర్పులని సూచిస్తూ న్యాయమూర్తి ఇలా అన్నారు:

“16.***చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవడమే చట్ట నిర్మాణ ప్రాథమిక నియమమని మన*** న్యాయస్థానమే ***ఒక సాధారణ దృక్కోణాన్ని తీసుకుంది మరియు చట్టం యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళే నిర్మాణ నియమాన్ని ఎంచుకొనాలి మరియు సాదా భాష కి చెందిన నిర్మాణాన్ని ఎంచుకున్నా, అసాధారణత, అన్యాయం మరియు అసంబద్ధతకు దారితీసే నిర్మాణాన్ని ఎంచుకోకూడదు,*** కె. పి. వర్గీస్ వర్సెస్ ఐ. టి.ఓ. ***[(1981) 4*** ఎస్సెస్సీ ***173 : 1981*** ఎస్సెస్సీ ***(టాక్స్) 293],*** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెనకోర్ వర్సెస్ మొ. ఎమ్ . ఖాన్ ***[(1981) 4*** ఎస్సెస్సీ ***82],*** సోమ్ ప్రకాష్ రేఖీ వర్సెస్ భారత ప్రభుత్వం ***[(1981) 1*** ఎస్సెస్సీ ***449 : 1981*** ఎస్సెస్సీ ***(ఎల్&ఎస్) 200],*** రావుల సుబ్బా రావ్ వర్సెస్ సి. ఐ. టి. ***[ఏ.*** ఐ. ఆర్. ***1956*** ఎస్సీ ***604 : 1956*** ఎస్సీఆర్ ***577],*** గోవింద్ లాల్ వర్సెస్ అగ్రికల్చర్ ప్రాడ్యూస్ మార్కెట్ కమిటీ ***[(1975) 2*** ఎస్సెస్సీ ***482 :*** ఏ. ఐ. ఆర్. ***1976*** ఎస్సీ ***263***

*: **(1976) 1** ఎస్సీఆర్ **451]** అండ్ బాబాజీ కొండాజీ వర్సెస్ నాసిక్ మర్చంట్స్ కో ఓపెరేటివ్ బ్యాంక్ లి. **[(1984) 2** ఎస్సెస్సీ **50]"***

[**ప్రాధాన్యత ఇవ్వబడినది**]

140. ***తీన్ సుఖియా ఎల్క్ట్రిక్ సప్లయ్ కం. లి. వర్సెస్ అస్సాం రాష్ట్రం మరియు***[60] **ఇతరులు** కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తరపున మాట్లాడుతూ జస్టిస్ ఎమ్. ఎన్. వెంకటాచలయ్య ఇలా గమనించారు**:**

"118. చట్టాన్ని నిరర్థకం చేసే ఏదైనా నిర్మాణానికి వ్యతిరేకంగా న్యాయస్థానాలు మొగ్గుచూపుతాయి**. " "**నాశనం కావడం కంటే విలువైన విధంగా" అనే నియమం ఆధారంగా ఒక చట్టం యొక్క నియమాలను దాన్ని ఫలవంతం మరియు కార్యసాధకం చేసే విధంగా అర్థం చేసుకోవాలి**.** ఒక శాసనం పూర్తిగా అస్పష్టంగా మరియు దాని భాష పూర్తిగా అస్పష్టంగా మరియు పూర్తిగా అర్థరహితంగా ఉంటే**,** అస్పష్టత చేత శాసనం నిరర్థకంగా ప్రకటించబడుతుందనేది నిస్సందేహంగా నిజం**.14** వ అధికరణ ప్రకారం చట్టం ఏకపక్షమైనదా లేదా అసమంజసమైనదా అని పరీక్షించడం న్యాయ సమీక్ష పని కాదు**;** కానీ శాసనం యొక్క భాషని పరిశీలిస్తున్న నిర్మాణ న్యాయస్థానం**,** చట్టసభ దానికి ఇవ్వాలనుకున్న అర్థం మరియు లక్ష్యాన్ని తరచి చూడటం మరియు అందించడం చేయవచ్చు**.** మాంచెస్టర్ షిప్ కెనాల్

కం. వర్సెస్ మాంచెస్టర్ రేస్ కోర్సు *కం.* **[(1904) 2** అధ్యాయం **352 : 16** టి. ఎల్. ఆర్ **429 : 83** ఎల్. టి. **274]**లో న్యాయమూర్తి ఫార్వెల్ ఇలా అన్నారు**: (**పీపీ. **360-61)**

> **"**నేను వాటితో ఏమి చేయలేనంతగా పదాలు పూర్తిగా అర్థంలేకుండా ఉంటే తప్ప**,** ఎంతో కొంత అర్థం వెతికే బాధ్యత మరియు దానిని అనిశ్చితి కారణంగా నిరర్థకంఅని ప్రకటించడానికి లేని బాధ్యత నాపై ఉంది**."**

119. ఫార్వెల్ భావనను ఆమోదిస్తూ ఫార్సెట్ ప్రాపర్టీస్ లి. వర్సెస్ బకింగ్హం కౌంటీ కౌన్సిల్ **[(1960) 3** ఆల్ ఈ. ఆర్. **503]** కేసులో లార్డ్ డెన్నింగ్ ఇల అన్నారు**: (**ఆల్ ఈ. ఆర్. పే. **516]**

> **"**కానీ ఎప్పుడైతే శాసనానికి కొంత అర్థం ఉంటుందో**,** అది ఎంత నిగూఢమైనదైనా అవ్వవచ్చు**,** లేదా అనేక అర్థాలు కలిగి ఉండవచ్చు**,** రెండింటికీ మధ్య ఎంచుకోవడానికి చాలా తక్కువ సామ్యం ఉండవచ్చు**,** శూన్యత ఆధారంగా తిరస్కరించకుండా న్యాయస్థానాలు ఆ శాసనానికి అర్థం తెలిపాలి**."**

120. అందుచేత**,** శాసనాలు అమలుచేయడానికే ఉన్నాయి అందుకే ఏమి చేయవచ్చో న్యాయస్థానాలు చూడాలి పనికిరానిది మరియు అసంభవం అయితే తప్ప శాసనాన్ని నిరర్థకం అని ప్రకటించరాదు**.**

విట్నీ వర్సెస్ ఐ. ఆర్. ఎస్. **[1926** ఏ సీ **37]** లో లార్డ్ డ్యునడిన్ ఇలా అన్నారు**: (**ఏసి పే**. 52)**

> **"**ఒక శాసనం పని చేయడానికి తయారు చేయబడుతుంది**,** కీలకమైన లోపం లేదా స్పష్టమైన ఆదేశం ఉంటే తప్ప న్యాయస్థానాలు దాని వివరణని ఆ లక్ష్యానికి అనుగుణంగా ఏర్పర్చుకోవాలి**."**

141**.** ***గుజరాత్ రాష్ట్రం మరియు మరొకరు వర్సెస్ జస్టిస్ ఆర్. ఏ. మెహతా (రిటైర్డ్) మరియు ఇతరులు61*** కేసులో ఈ న్యాయస్థానం క్రింది విధంగా పేర్కొంది**:**

> "98. చట్టబద్ధమైన నిబంధనలకు పూర్తి ప్రభావం చూపే ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వక నిర్మాణం యొక్క సిద్ధాంతాన్ని ఆశ్రయించవచ్చు మరియు చట్టాలు కార్యరూపం దాల్చడానికి ఉద్దేశించబడినవి మరియు పనికిరానివి కావు కాబట్టి**,** చట్టాన్ని శూన్యంగా మార్చడం కంటే చట్టం యొక్క అర్థం ఏమిటో న్యాయస్థానాలు పేర్కొనాలి**.** శాసనం పనికిరానిదని పరకటించడం నుంచి న్యాయస్థానాలు తప్పనిసరిగా దూరం పాటించాలి**.** ***చట్టంలోని వాక్యం మరియు సందర్భాన్ని పరిశీలించి, శాసనం యొక్క లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే, పార్టీల ప్రయోజనాలను పరిరక్షించే మరియు పరిష్కారాన్ని సజీవంగా ఉంచే నిర్మాణాన్ని ప్రాధాన్యతనివ్వాలని వ్యాఖ్యాన నియమాలు కోరుతున్నాయి. న్యాయస్థానం ఇచ్చిన నిర్మాణం***

తప్పనిసరిగా శాసనం యొక్క ఉద్దేశ్యాన్ని ప్రోత్సహించాలి మరియు అది అమలు చేయబడిన ప్రయోజనాన్ని అందించాలి మరియు దాని ప్రయోజనాన్ని భంగపరచకూడదు. **"**చట్టాన్ని నిరర్థకం చేసే ఏ నిర్మాణానికి అయినా న్యాయస్థానాలు వ్యతిరేకంగా మొగ్గు చూపాలి**.** శాసనం యొక్క నియమాలను అది ప్రభావవంతంగా మరియు అమలు చేయబడేవిధంగా అర్థం చేసుకోవాలి**."** ***న్యాయస్థానం ఆచరణాత్మక దృక్పథాన్ని తీసుకోవాలి మరియు చట్టం యొక్క ఉద్దేశ్యమే చట్టం యొక్క నిజమైన అర్థాన్ని అర్థం చేసుకునేందుకు న్యాయస్థానాలకు మంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది కాబట్టి శాసనం ఏ ఉద్దేశ్యంతో రూపొందించబడిందో గుర్తుంచుకోవాలి మరియు శాసన వ్యర్థం కావడాన్ని తప్పక నివారించాలి.***చట్టం అనేది మృతాక్షరంగా మారకుండా మరియు సంపూర్ణ అస్థిరతకు దారి తీస్తే తప్ప చట్టసభ యొక్క స్పష్టమైన ఉద్దేశ్యం ఓడిపోకుండా ఉండేలా ఒక శాసనాన్ని తప్పనిసరిగా అర్థం చేసుకోవాలి**.**న్యాయస్థానం దుశ్చేష్టలను అణచివేసే మరియు నివారణలను ముందుకు తీసుకువెళ్ళే నిర్మాణాన్ని అవలంభించాలి మరియు "దుశ్చేష్టల కొనసాగింపుకై జరిగే చిన్న ఆవిష్కరణలను మరియు ఎగవేతలను అణచివేయడానికి**,** మరియు *ప్రైవేట్ సౌలభ్యం కోసం* **(***ప్రో ప్రైవేటో కామోడో***),** మరియు శాసనకర్తల నిజ ఉద్దేశ్యాలకు అనుగుణంగా ఔషధం మరియు నివారణలకు బలం మరియు జీవం ఇవ్వడానికి**,** *ప్రజా ప్రయోజనార్థం* **(***ప్రో బోనో పబ్లికో***)** ఉండాలి**".** చట్టసభ ఒక సహేతుకమైన శాసనాన్ని రూపొందించిందని

భావించి చట్టం యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాలను న్యాయస్థానం తప్పనిసరిగా ముందుకు తీసుకెళ్ళేలాచూడాలి.(పెంటయ్య వర్సెస్ ముద్దల వీరమల్లప్ప [ఏ. ఐ. ఆర్ **1961** ఎస్సీ **1107],** ఎస్. పి. జైన్ వర్సెస్ కృష్ణ మోహన్ గుప్తా **[(1987) 1** ఎస్సెస్సీ **191 :** ఏ. ఐ. ఆర్ **1987** ఎస్సీ **222],** ఆర్బిఐవర్సెస్ పీర్లెస్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కం. లి. **[(1987) 1** ఎస్సెస్సీ **424 :** ఏ. ఐ. ఆర్. **1987** ఎస్సీ **1023],** తీన్ సుఖియా ఎలెక్ట్రిక్ సప్లయ్ కం. లి. వర్సెస్ అస్సాం రాష్ట్రం **[(1989) 3** ఎస్సెస్సీ **709 :** ఏ. ఐ. ఆర్. **1990** ఎస్సీ **123],** ఎస్. సి. సి. పే. **754,** పేరా **118,** యూకో బ్యాంక్ వర్సెస్ రాజిందర్ లాల్ కపూర్ **[(2008) 5** ఎస్సెస్సీ **257 : (2008) 2** ఎస్సెస్సీ **(**ఎల్**&**ఎస్**) 263]** మరియు గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఒరిస్సా లి. వర్సెస్ ఈస్టర్న్ మెటల్స్ అండ్ ఫెర్రో అలాయ్స్ **[(2011) 11** ఎస్సెస్సీ **334].)"**

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

142. ఉద్దేశ్య నిర్మాణ సూత్రాలు ఈ న్యాయస్థానం యొక్క వివిధ తదుపరి తీర్పులలో ఉదహరించబడినవి. కానీ, మేము అనేక అనులేఖనాలతో ఈ తీర్పుపై భారం వేయదలచుకోలేదు. ఈ విషయంలో చట్టం చాలా స్పష్టంగా ఉందని చెప్పగలం.

143. వివరణ యొక్క ఆధునిక విధానం ఆచరణాత్మకమైనది, సంకుచితమైనది కాదు అనేది స్థిర సూత్రమని స్పష్టమవుతుంది. శాసనం యొక్క లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్ళేది మరియు దాని కార్యచరణలో సాఫీ అయిన మరియు సామరస్యాపూరకమైన దానిని ఎంచుకొని అసంబద్ధత, లేదా అస్పష్టత, లేదా ఘర్షణ, లేదా దాని వివిధ నియమాల మధ్య వైరుధ్యం మరియు సంఘర్షణ, లేదా చట్టం యొక్క ప్రాధమిక పథకం మరియు ఉద్దేశ్యాన్ని అనాగడవక్కే లేదా ఓడించే లేదా నాశనం చేసే దానిని వదిలివేయాలి. శాసనాన్ని అర్ధం చేసుకోవడంలో న్యాయస్థానం యొక్క ప్రాధమిక మరియు అన్నింటి కంటే ముందటి కర్తవ్యం, ఆ చట్టం యొక్క అసలు లేదా ఆపాదిత లక్ష్యాన్ని పొగుచేయడం. ఉద్దేశ్యాన్ని అర్ధం చేసుకున్నాక, ఆ చట్టం యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాలను అందుకోవడానికి తగినట్లుగా అర్ధం చేసుకోవడానికి న్యాయస్థానం ప్రయత్నించాలి. ఇందుకోసం, ఎక్కడైనా అవసరమైతే, సాదా పదాలను వాటి సాధారణ అర్ధంలో అన్వయించాలనే నియమం నుండి న్యాయస్థానం దూరమవవచ్చు. భాష యొక్క సాదాసీదాతనం మీద సౌమ్య మరియు మూగ సమర్పణలు ఉండరాదు. విస్పష్ట అన్యాయం**,** అసాధారణత మరియు అసంబద్ధతలను నివారించడానికి లేదా చట్టం నిర్వీర్యం కాకుండా చూడడానికి**,** న్యాయస్థానం స్వర్ణ నియమంగా పేరుగాంచిన నియమాన్ని వదలి చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని మరియు లక్ష్యాన్ని

ముందుకు తీసుకు వెళ్ళవచ్చు. చట్టసభ ఉద్దేశ్యాన్ని నిర్ధారించడం అనేది చట్టబద్ధమైన నిర్మాణం యొక్క ప్రాథమిక నియమం.

ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) యొక్క నిర్మాణం.

144. "ఏదైనా" అనే పదం మీద పైన పేర్కొన్న తీర్పులని మరియు ఉద్దేశ్యపూర్వక నిర్మాణ సూత్రాలని అన్వయించిఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) లో ఉపయోగించిన "ఏదైనా" అనే పదం యొక్క పరిధిని పరిగణిస్తాము.

145. నోటిఫికేషన్లో సూచిత తేదీ నుండి ఏ డినామినేషన్ కు చెందిన ఏ సిరీస్ లోని బ్యాంక్ నోట్లయినా చట్టప్రకారం చెల్లవని భారత గెజిట్లో నోటిఫికేషన్ జారీ చేయడానికి ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. కేంద్రీయ బోర్డు యొక్క సిఫారసుపై కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యను చేపట్టాలని కూడా పొందుపరచింది.

146. పైన చర్చించినట్లుగా ఆర్‌బిఐచట్టం ఒక ప్రత్యేక చట్టం, ద్రవ్య విధానం మరియు కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణ విషయాలు మొత్తాన్ని ఆర్‌బిఐకి ధారాదత్తం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సు మీద నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

147. అందుచేత అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడినదని చూడగలం మరియు ఈ అధికారం ఆర్‌బిఐయొక్క సిఫార్సు మేరకు ఉపయోగించాల్సి ఉంటుంది. ద్రవ్య విధానంలో మరియు కరెన్సీ జారీలో ఆర్‌బిఐఅసమాన పాత్ర పోషిస్తుందని రెండువైపులా ఒప్పుకుంటున్నారు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) ప్రకారం ఏదైనా సిరీస్ లోని ఏదైనా డినామినేషన్లోని బ్యాంక్ నోట్లు చట్ట పరంగా చెల్లవని నోటిఫికేషన్ ద్వారా ప్రకటించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అలాంటి నోటిఫికేషన్ ద్వారా ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 34 ప్రకారం ఉన్న బాధ్యతలు మరియు ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (1) ప్రకారం ఉండే హామీ ఈ నోటిఫికేషన్ లోని విముద్రీకరణ జరిగిన బ్యాంక్ నోట్లపై నిలిచిపోతాయి.

148. పైన చర్చించినట్లుగా, ఆర్‌బిఐచట్టం బ్యాంక్ నోట్ల జారీకి మరియు సాధారణంగా కరెన్సీ మరియు ఋణ వ్యవస్థలను నిర్వహించడానికి తేబడినది. కేంద్ర ప్రభుత్వం నుండి కరెన్సీ నిర్వహణను తీసుకోవడానికి మరియు ఆర్‌బిఐచట్టంలోని నిబంధనలననుసరించి బ్యాంకింగ్ లావాదేవిలను నిర్వహించడానికి ఆర్‌బిఐఏర్పాటు చేయబడినడాని ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 3 తెలుపుతుంది. భారత దేశంలో నోట్ల జారీకి కేవలం ఆర్‌బిఐకి మాత్రమే హక్కు ఉందని ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 22 నందలి సబ్ సెక్షన్ (1) తెలుపుతుంది. కానీ, కేంద్రీయ బోర్డు

సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి భారత ప్రభుత్వం సరఫరా చేసిన కేంద్ర ప్రభుత్వం యొక్క కరెన్సీ నోట్లని అది జారీ చేయగలదు. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 22 నందలి సబ్ సెక్షన్ (2) ఆర్‌బిఐచట్టంలోని అధ్యాయం III అమలులోకి వచ్చిన తేదీ మరియు తదనంతరం కేంద్ర ప్రభుత్వం ఏవైనా నోట్లు జారీ చేయకుండా నిషేధిస్తుంది.

149. అందుచేత బ్యాంక్ నోట్ల జారీ ఆర్‌బిఐకి అప్పగించిన ప్రాధమిక మరియు అతి ముఖ్యమైన పాత్ర అని స్పష్టంగా కనపడుతుంది. పీర్లెస్స్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కం. లి. మరియు మరొకరు (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం తీర్పునిచ్చినట్టుగా, ఆర్‌బిఐవద్ద పెద్ద మొత్తంలో నిపుణుల సలహాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని వినియోగిస్తుంది. ద్రవ్య విధానం మరియు కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణలను ప్రాధమిక పాత్రగా కలిగిన ఆర్‌బిఐయొక్క కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సులను పరిగణించిన తరువాతనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తెసుకుంటుందని చట్టమే చెప్పాక, చట్టసభ ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)లో పరిమిత అధికారాలను ఇవ్వదలచలేదని మా అభిప్రాయం. ఏదేమైనా, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్

(2) లోని నిబంధనలను పరిమిత పద్ధతిలో చూడాలనే వాదనను అంగీకరిస్తే, కొన్ని సందర్భాలలో ఇది అసాధారణ పరిస్థితులకు దారితీయవచ్చు.

150. ఉదాహరణకు, ఒక డినామినేషన్లో 20 సిరీసులు ఉంటే, పీటీషినర్ యొక్క వాదనను అంగీకరించినట్లైతే, కేంద్ర ప్రభుత్వానికి 19 సిరీసుల నోట్ల విముద్రీకరణం చేయడానికి, ఆ డినామినేషన్ యొక్క మిగిలిన ఒక సిరీస్ లోని నోట్లని చట్టబద్ధ టెండర్ గా కొనసాగనించడానికి వదిలే అధికారం ఉంటుంది, ఇది గందరగోళానికి దారి తీస్తుంది.

151. పైన చర్చించినట్లుగా, ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి నిబంధనల అంతః సూత్రం కేంద్రీయ బోర్డు యొక్క సిఫార్సులపై విముద్రీకరణ గావించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని సశక్త పరచడమే. ఇలానే ఏ డినామినేషన్లోని ఏ సిరీసుల బ్యాంక్ నోట్లకైనా జరపవచ్చు. చట్ట విధానం కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణలకు సంబంధించినది. నోట్ల విముద్రీకరణ ఖచ్చితంగా కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణలో భాగమే. చట్టసభ అలాంటి అధికారాన్ని వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారాన్నిచ్చింది. అనేక అంశాలను పరిగణించాక అలాంటి అధికార వినియోగం అవసరమైనపుడు కేంద్ర ప్రభుత్వం అలాంటి అధికారాన్ని

వినియోగించాలి. ఈ అంశాలు సాధించాలనుకున్న లక్ష్యానికి సహేతుకమైన అనుబంధాన్ని కలిగి ఉండాలనడంలో సందేహం లేదు. ఒక డినామినేషన్లో నకిలీ కరెన్సీ విస్తృత వ్యాప్తిలో ఉందని కేంద్ర ప్రభుత్వం కనుగొన్నపుడు మరియు అవి తీవ్రవాదాన్ని ప్రోత్సహించడానికి వాడబడుతున్నట్లుగా కనిపెట్టినప్పుడు, ఆ డినామినేషన్లో 20 సిరీసుల నోట్లు ఉన్నాయనుకుంటే, మొత్తం 20 కాకుండా 20 లో కేవలం 19 సిరీసుల బ్యాంక్ నోట్లని విముద్రీకరణం చేయవచ్చని చెప్పగలమా? మా దృష్టిలో ఇది అసంబద్ధతకు తప్పితే మరి దేనికీ దారి తీయదు మరియు ఈ అధికారాం ద్వారా సాధించాలనుకున్న లక్ష్యం నిష్ఫలమవుతుంది. ఏ లక్ష్యం కోసం అధికారం అంధించబడినదో ఆ లక్ష్యాన్ని నిష్ఫలం చేసే వివరణ, మా దృష్టిలో, ప్రయోజనాత్మక వివరణ యొక్క సూత్రాలకు వ్యతిరేకం. అలాంటి వివరణ, మా దృష్టిలో చట్టం యొక్క లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోకపోగా, దానిని ఓడిస్తుంది.

152. ఆర్బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)లోని అధికారం కేవలం “ఒక” లేదా “కొన్ని” సిరీసుల బ్యాంక్ నోట్లకే పరిమితమని చేసిన సమర్పణ ద్వారా ముందుకు తీసుకువచ్చిన వాదనకి సంబంధించి, పార్లమెంటు ఇంతకు ముందు రెండు సందర్భాలలో అంటే 1946 మరియు 1978 లలో కూడా ఇదే అర్థంలో “అన్ని” సిరీసుల విషయంలో చట్టం ద్వారా

విముద్రీకరణ గావించింది. శ్రీ చిదంబరం ఆర్‌బిఐయొక్క చరిత్రలో వివిధ సంపుటాల నుంచి మమ్మల్ని తీసుకెళ్లారు. మొదటి సంపుటిని చదివినప్పుడు, 1946 లో ప్రభుత్వ అధికారులు విముద్రీకరణ చర్య గురించి ఎప్పుడు ఆలోచించడం మొదలు పెట్టారో తెలియదు కానీ ఆఖరి సంప్రదింపులు గవర్నర్ మరియు డిప్యూటీ గవర్నర్ తో సంభవించినవి. ఆర్‌బిఐఅధికారులు ఈ పధకం మీద ఆసక్తితో లేరని అర్థమవుతుంది. అప్పటి గవర్నర్ అయిన శ్రీ సి. డి. దేశముఖ్ వ్యతిరేకత నడుమ ప్రభుత్వం పద్ధకాన్ని ముందుకు తీసుకు వెళ్ళింది మరియు 12 జనవరి 1946 నాడు ఆర్డినెన్సు జారీ చేసింది.

153. ఇంకా, III అధ్యాయం పరిశీలిస్తే 1978 లో అప్పటి గవర్నర్ ఐ. జి. పటేల్ విముద్రీకరణ పధకానికి అనుకూలంగా లేరని తెలుస్తుంది. కానీ, ఆర్‌బిఐగవర్నర్ వ్యతిరేకత నడుమనే ప్రభుత్వం విముద్రీకరణ పధకంతో ముందుకు వెళ్ళింది మరియు 1978 జనవరి 16 నాడు పొద్దుటి వేళ ఆర్డినెన్సు జారీ చేసింది మరియు ఆల్ ఇండియా రేడియోలో అదే రోజు ఉదయం 9 గంటల వార్తా ప్రసారంలో ఈ వార్తా ప్రసారమైనది.

154. మునుపటి రెండు సందర్భాలలో ఆర్‌బిఐవిముద్రీకరణకు అనుకూలంగా లేదని కనపడుతుంది, ఈ విషయంలో ఆర్డినెన్సు జారీ మార్గాన్ని ప్రభుత్వం ఆశ్రయించాల్సి వచ్చింది.

155. 1946 ఆర్డినెన్సు తీసుకువచ్చాక, 1956 యొక్క 62 వ చట్టం ద్వారా ఆర్‌బిఐచట్టాన్ని సవరించి సెక్షన్ 26A చేర్చారనేది గమనించదగినది, తద్వారా రూ. 500/-, రూ. 1,000/- మరియు రూ. 10,000/- డినామినేషన్లు కలిగి 13 జనవరి 1946 కి ముందు జారీ చేయబడిన ఏ బ్యాంక్ నోటు చెల్లింపులలకి మరియు దానిలో వ్యక్తపరచిన విలువకి చట్టబద్ధ టెండర్గా ఉండదని ప్రత్యేకంగా తెలుపబడినది.

156. 16 జనవరి 1978 నాడు ఆర్డినెన్సు జారీ చేశాక, 30 మార్చి 1978 నాడు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశాక దానిని పార్లమెంటు యొక్క చట్టం గా మార్చబడినది.

157. కేవలం మునుపటి రెండు సందర్భాలలో ప్రభుత్వం చట్టసభ మార్గాన్ని తీసుకోవడానికి నిర్ణయించినందున, ఇది దానంతట అదే, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) లోని “ఏదైనా” అనే పదం యొక్క అర్థాన్ని పరిమితం చేయడానికి తగిన ఆధారం కాజాలదు. ఇక్కడ ఇంతకుముందే పైన చర్చించినట్లుగా, మా దృష్టిలో చట్టసభ యొక్క ఉద్దేశ్యం

ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)లోనున్న "ఏదైనా" అనే పదానికి పరిమిత అర్థం ఇవ్వాలని కాదు.

158. అందువలన మేము, పూర్తి పద్ధకాన్ని పరిగణించి, ఆర్‌బిఐచట్టం యొక్క ఉద్దేశ్యం మరియు లక్ష్యాలను మరియు అధికార వినియోగానికి సంబంధించిన సందర్భాన్ని గరిగణించాక, "ఏదైనా" అనే పదానికి పరిమిత అర్థం ఇవ్వాలనే వాదనను అంగీకరించలేకున్నాము. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2)లోని "ఏదైనా" అనే పదానికి "అన్నీ"అని అర్థమని మేము కనుగొన్నాము.

సమస్య నం. (ii): ఒకవేళ ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) లో పొందుపరచిన అధికారం "అన్ని" సిరీసుల బ్యాంక్ నోట్ల విషయంలో వినియోగించవచ్చని తీర్పునిస్తే, ఆ సబ్ సెక్షన్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రసాదించిన అధికారం అపరిమిత అధికారం అవుతుందా, మరియు అలా అయితే, కొట్టివేయ తగినదా?

159. పీటీషినర్ల తరపున రెండవ వాదనాంగం ఏమిటంటే, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) వాడిన "ఏదైనా" అనే పదానికి పరిమిత అర్థం ఇవ్వనప్పుడు, ఆర్‌బిఐచట్టంలోని

సెక్షన్ 26 నందలి సబ్ సెక్షన్ (2) కేంద్ర ప్రభుత్వానికి అపరిమిత అధికారాన్ని అందించిన కారణంగా చెల్లదని తీర్పునివ్వాలి.

160. ఆర్‌బిఐచట్టం యొక్క సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) కేంద్ర ప్రభుత్వానికి అనాలోచిత, మార్గదర్శకత్వం లేని మరియు ఏకపక్ష అధికారాన్ని అందిస్తుందని మరియు అందువలన ఈ ఒక్క ఆధారం వలననే ఆ నిబంధన కొట్టివేయదగినదని విన్నవించారు.

161. శ్రీ పి. చిదంబరం తన సమర్పణలకు మద్దతుగా ***హమ్దర్ దవాఖాన (వక్ఫ్) లాల్ కువా, ఢిల్లీ మరియు మరొకరు***(పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసన తీర్పుపై ఆధారపడ్డారు.

ప్రతినిధి చట్టాన్ని పరిగణనలోకి తీసుకునే పూర్వాపరాలు

162. ***హమ్దర్ దవాఖాన (వక్ఫ్) లాల్ కువా, ఢిల్లీ మరియు మరొకరు***(పైన పేర్కొనబడిన) కేసులో డ్రగ్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతరకరమైన ప్రకటన) చట్టం, (1954 యొక్క 21వ చట్టం)లోని సెక్షన్ నందలి క్లాజ్(d)ని పరిశీలిస్తూ ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం క్రింది విధంగా గమనించింది:

"**33**. ఈ చట్టంలోని నిషేదాజ్ఞలు సెక్షన్ 3 లోని వివిధ క్లాజులలో మరియు సెక్షన్ 16 లోని క్లాజ్ (d) లో చివర పేర్కొన్న జాడ్యాలుమరియు వ్యాధుల మీద మాత్రమే వర్తిస్తాయి. సెక్షన్ 16 లోని మొదటి సబ్ సెక్షన్ చట్టం యొక్క లక్ష్యాల కొరకు నియమాలను తయారుచేయడాన్ని ఆధీకృతం చేస్తుంది మరియు ఆ సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (a) సెక్షన్ 3 లోని నిబంధనలు వర్తించే వ్యాధులు మరియు జాడ్యాల వివరణను ప్రత్యేకంగా ఆధీకృతం చేస్తుంది. సెక్షన్ 16 యొక్క మొదటి సబ్ సెక్షన్ సాధారణ రూల్ తయారీ అధికారాన్ని అందిస్తుంది అంటే చట్టం యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యాలను అందుకోవడానికి నియమాలు మరియు నియంత్రణల రూపకల్పన అధికారాన్ని సంబంధిత పరిపాలనా అధికారులకి అందిస్తుంది. మొదటి సబ్ సెక్షన్ లో ఇవ్వబడిన అధికారాలకు రెండవ సబ్ సెక్షన్ లోని క్లాజ్ (a) కేవలం దృష్టాంతం మాత్రమే; *కింగ్-ఎంపరర్ వర్సెస్ సీబనాథ్ బెనర్జీ* [(1945) ఎల్. ఆర్. 72 ఐ. ఏ. 241]. అందువలన, సబ్ సెక్షన్ 2(a) కూడా సబ్ సెక్షన్ (1) యొక్క ఉద్దేశ్యాన్నే కలిగి ఉంది అంటే చట్టం యొక్క లక్ష్యాన్ని అందుకోవడం. పర్యవసానంగా, నియమావళి రూపకర్తలు జాడ్యాలు మరియు వ్యాధులను షెడ్యూల్ లో వివరించినప్పుడు, సబ్ సెక్షన్ (1)లో అందించబడిన అధికారాలనే వాడతాయి మరియు నియమావళిని తయారు చేస్తాయి అందువలన ఇది ఆధీకృత చట్టం. ***అప్పుడునిర్ణయించాల్సిన ప్రశ్న ఏమిటంటే, ఈ అధికారమిచ్చుట***

రాజ్యాంగబద్ధమేనా అంటే పరిపాలన అధికారులకి సరైన మార్గదర్శకాలు అందించబడినదేనా. మా దృష్టిలో ఆపేక్షిత పదాలు ఆస్పష్టమైనవి. పార్లమెంటు ఒక వ్యాధి లేదా జాడ్యం షెడ్యూల్లో సూచించబడడానికి ఉండాల్సిన లక్షణం మరియు ప్రమాణాలను నెలకొల్పలేదు మరియు ఎలాంటి నియమాన్ని నిర్దేశించలేదు.ఏదైనా జాడ్యం లేదా వ్యాధిని చేర్చడానికి ఏ వాస్తవాలను మరియు పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలో తెలుపలేదు.సెక్షన్ 3 (d)లోసూచించినట్లుగా వ్యాధులు మరియు జాడ్యాలను సూచించే అధికారం అందువలన చెల్లుబాటు అయ్యే అధికార పంపిణీ యొక్క పరిమిత అవధులు దాటి పోతుందని ఖచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. పర్యవసానంగా నియమావళిలోని షెడ్యూల్ని తప్పనిసరిగా కొట్టివేయాలి. కానీ రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించబడిన క్లాజ్ (డి)లోని భాగాన్ని మినహాయించి సెక్షన్ 3 లోని నాలుగు క్లాజుల పరిధిలోకి సక్రమంగా వచ్చే అట్టి జాడ్యాలు మరియు వ్యాధులను ప్రభావితం చేయదు. మేము తీసుకున్న దృక్పథం వలన *బ్యాక్స్టర్ వర్సెస్ అహ్* వే [(1957) ఎస్సీఆర్ 604] వర్తిస్తుందా అనేది అనవసరం.

163. ఈ కేసులో, చట్టంయొక్క ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి సెక్షన్ 16 లోని సబ్ సెక్షన్ (1) కేంద్ర ప్రభుత్వానికి నియమాలను రూపొందించే అధికారాన్ని ఇచ్చింది. సెక్షన్ 16 యొక్క మొదటి

సబ్ సెక్షన్ సాధారణ నియమావళి రూపకల్పన అధికారాన్ని ఇస్తుందని న్యాయస్థానం కనుగొంది అంటే పరిపాలన వ్యవస్థకు చట్టం యొక్క లక్ష్యానికి అనుగుణంగా నియమాల మరియు నియంత్రణల రూపకల్పన అధికారాన్ని అందించింది. అందువలన, సరైన మార్గదర్శకత్వం లేని అధికార పంపిణీ రాజ్యాంగబద్ధమైనదేనా అనే ప్రశ్న ఉదయించిందని న్యాయస్థానం కనుగొంది.ఆక్షేపిత పదాలు ఆస్పష్టమైనవని మరియు ఏదైనా ఒక వ్యాధి కానీ జాడ్యం కానీ షెడ్యూల్ లో సూచించబడడానికి ఎలాంటి లక్షణాన్ని, ప్రమాణాన్ని మరియు ఏ నిమయం ఆధారంగా సూచించవచ్చో దానిని పార్లమెంటు రూపొందించలేదని న్యాయస్థానం తీర్పునిచ్చింది. అందువలన, న్యాయస్థానం సెక్షన్ 3 లోని క్లాజ్ (d) అపరిమిత అధికారాలు కలిగినదని అందుచేత రాజ్యాంగ విరుద్ధమని తీర్పునిచ్చింది.

164. ***హరక్ చంద్ రతన్ చంద్ బంతియా మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లో పరిపాలనాధికారికి ఇచ్చిన అధికారాలను పరిశీలించింది. పరిపాలనాధికారికి ఆదేశాలు మరియు ఉత్తర్వులు ఇచ్చే అధికారాన్నిచ్చిన బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 పరిశీలనకు వచ్చింది:

"5. పరిపాలనాధికారికి ఆదేశాలు మరియు ఉత్తర్వులు ఇచ్చే అధికారం. – (1) ఈ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా లేనంతవరకు, పరిపాలానాధికారి తనకు సబబుగా అనిపించిన, ఈ చట్టంలోని నిబంధనలను అమలు చేసేలా, ఆదేశాలు మరియు ఉత్తర్వులు ఇవ్వవచ్చు.

(2) పరిపాలనాధికారి తనకి అవసరమనిపిస్తే లేదా ఈ చట్టంలోని నిబంధనలకు ప్రయోజనకరమనిపిస్తే ఉత్తర్వుల ద్వారా-

(a) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సంప్రదించి, బంగారం కొనడానికి మరియు అమ్మడానికి ధరను నియంత్రించవచ్చు, మరియు

(b) లైసెన్సులు, అనుమతి పత్రాలు లేదా ఇతరత్రా ద్వారా బంగారం యొక్క ఉత్పత్తి, సముపార్జన, స్వాధీనత, బదిలీ, పారవేయడం, ఉపయోగం లేదా వినియోగాలను నియంత్రించడం."

[ప్రాధాన్యత అందించబడినది]

165. బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 నందలి సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (b)లో పరిపాలనాధికారికి లైసెన్సులు, అనుమతి పత్రాలు లేదా ఇతరత్రా ద్వారా బంగారం యొక్క ఉత్పత్తి, సముపార్జన, స్వాధీనత, బదిలీ, పారవేయుట,ఉపయోగం లేదా వినియోగాలను నియంత్రించే అధికారం ఇవ్వబడినట్లుగా చూడగలం. ఈ నేపథ్యంలో ఈ న్యాయస్థానం క్రింది విధంగా గమనించింది:

"**20**. ఈ నిబంధనలను సమీక్షించాక సెక్షన్ 5(2)(b)లో పరిపాలనాధికారికి ఇచ్చిన ***అధికారాలు శాసన లక్షణాలు కలిగినవి మరియు చాలా విస్తృత పరిధి కలిగినవని స్పష్టంగా తెలుస్తుంది. ఈ చట్టంలోని సెక్షన్ 114(1) మరియు (2)లలో కేంద్ర ప్రభుత్వానికి సమాంతర సబార్డినేట్ లెజిస్లేషన్ అందించబడినది. కానీ సెక్షన్ 114(3) అయితే, ఒక సెషన్‌లో లేదా రెండు వరుస సెషన్‌లలో కలిపి మొత్తం ముప్పై రోజుల పాటు సెషన్‌లో ఉన్నప్పుడు ప్రతి పార్లమెంటు సభ ముందు నిబంధనలను ఉంచడానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్తుంది.*** చట్టంలోని ప్రముఖ నిబంధనలైన సెక్షన్ 8, 11, 21, 31(3), 34(3) పరిపాలానాధికారికి సెక్షన్ 5(2)(b) లో అందించినటువంటి అధికారాల వంటి వాటినే అంధిస్తున్నాయి. ***ఈ పరిస్థితుల్లో సెక్షన్ 5(2)(b)లో పరిపాలానాధికారికి ఇచ్చిన అధికారాలు అపరిమితమైన శాసనాధికారం చేత బాధింపబడుతున్నవని మరియు రాజ్యాంగవిరుద్ధమని తీర్పునివ్వడం తప్పనిసరి అని మేము భావిస్తున్నాము.***

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

166. ***హరక్ చంద్ రతన్ చంద్ బంతియా మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్ (2)

నందలి క్లాజ్ (b) లో పరిపాలనాధికారికి అందించబడిన అధికారాలను పరిశీలించింది. ఆ చట్టంలోని సెక్షన్ 114(1) మరియు (2) లలో కేంద్ర ప్రభుత్వానికి సబార్డినేట్ లెజిస్లేషన్ యొక్క సమాంతర అధికారం అందించబడినదని ఈ న్యాయస్థానం కనుగొంది. కానీ, సెక్షన్ 114 యొక్క సబ్ సెక్షన్ (3) ప్రకారం పార్లమెంటు యొక్క ప్రతి సభ ముందు ఈ నియమావళిని ప్రవేశపెట్టే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని చెప్తుంది. చట్టం యొక్క ప్రముఖమైన నిబంధనలు అంటే సెక్షన్ 8, 11, 21, 31(3) మరియు 34(3) కూడా ఈ చట్టంలోని సెక్షన్ 5(2)(b) లో పరిపాలనాధికారికి అందించిన అధికారాలవంటివాటినే అందిస్తున్నాయి. ఈ పరిస్థితులలో, చట్టం యొక్క సెక్షన్ 5(2)(b) లో పరిపాలనాధికారికి అందించిన అధికారాలు అపరిమిత అధికారాలని మరియు రాజ్యాంగ విరుద్ధమైన న్యాయస్థానం తీర్పునిచ్చింది.

167. బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 సబ్ సెక్షన్ (2) నందలి క్లాజ్ (b)లో బంగారం యొక్క వాడకం మరియు వినియోగాన్ని నియంత్రించడానికి పరిపాలనాధికారికి అందించిన అధికారం స్వభావరీత్యా శాసనాధికారం.

168. బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 సబ్ సెక్షన్ (2) నందలి క్లాజ్ (a) పరిపాలానాధికారికి, ***ఆర్‌బిఐతో సంప్రదించిన తర్వాత,*** బంగారం ఏ ధరకి కొనవచ్చో మరియు అమ్మవచ్చో నియంత్రించే అధికారం కల్పించింది. ఈ అధికారం మార్గదర్శకత్వం లేనిదైనందున అపరిమిత అధికార అందించబడటం చేత ఇది కొట్టివేయదగినదని కూడా న్యాయస్థానం ముందు వాదించారు. ఈ వాదనని ఈ న్యాయస్థానం ప్రత్యేకంగా తిరస్కరించింది. ఈ న్యాయస్థానం యొక్క పరిశీలనని సూచించడం ముదావహం:

> "..... ప్రాధమిక బంగారం మాత్రమే కాకుండా వస్తువులు మరియు పీటీషినర్లు మరియు ఆభరణాల ధరల నిర్ణయంలో కూడా ఈ అధికారం వినియోగించగలగడం వలన ఆభరాణాల వ్యాపారులు మరియు ఇతర వర్తకులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ***కానీ ఈ సెక్షన్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని సంప్రదించాక మాత్రమే ధరల నియంత్రణ జరగాలనే రక్షణ ఏర్పాటు కలిగి ఉంది.*** "పరిపాలనాధికారి తనకి అవసరమనిపిస్తే లేదా ఈ చట్టంలోని నిబంధనలకు ప్రయోజనకరమనిపిస్తే" అనే వాక్యం వ్యక్తిగత అభిప్రాయ సూత్రం మరియు సెక్షన్ 5(2)(a) అనుసరించి పరిపాలనాధికారి జారీ చేసే ఉత్తర్వులు ఏకపక్షం మరియు అసమంజసమైనవి అయ్యి ఉండవచ్చునని వాదించారు. కానీ మా అభిప్రాయం ప్రకారం ఈ

సూత్రం వ్యక్తిగత అభిప్రాయ సూత్రం కాదు మరియు ఈ చట్ట నిబంధనల ఉద్దేశ్యాలకు ప్రయోజనకరమైనవి ఏవనే నిర్ణయంలో పరిపాలానాధికారిని ఏకైక నిర్ణయాధికారిని చేయదు. దీనికి విరుద్ధంగా చట్టం యొక్క పథకము మరియు చట్టసభ లక్ష్యాల మొత్తం సందర్భంలో ఈ వ్యక్తీకరణని వ్యక్తిగతమైనదిగా చూడలేము మరియు ఉత్తర్వుల జారీలో పరిపాలనాధికారి సంబంధిత పరిశీలనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అభిప్రాయానికి నిష్పాక్షికంగా చేరుకోవాలి మరియు న్యాయస్థానంలో సహేతుకంగా సమర్థించబడాలి. పరిపాలానాధికారి సాధారణంగా పరిస్థితుల స్థితిగతులను స్వయంగా పరిశీలించుకొని చట్టం యొక్క లక్ష్యానికి సంబంధం లేని ఉద్దేశ్యాలను వదిలి వేశాడని భావించాలి...”

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

169.బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5(2)(b) అపరిమిత అధికారమివ్వబడినదని న్యాయస్థానం మరియు అందువలన, రాజ్యాంగ విరుద్ధమైనడాని కనుగొన్నదని సపస్తామవుతుంది; కానీ, బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5(2)(a) విషయానికొస్తే, ఆర్‌బిఐని సంప్రదించాక పరిపాలనాధికారి ధరల నియంత్రణ జరపాలనే రక్షణ వ్యవస్థ పొందుపరచి ఉన్నందున దాని మీద వివాదాన్ని పూర్తిగా తిరస్కరించింది.

170. “పరిపాలనాధికారి తనకి అవసరమనిపిస్తే లేదా ఈ చట్టంలోని నిబంధనలకు ప్రయోజనకరమనిపిస్తే”అనే వాక్యం అనే వాక్యం వ్యక్తిగత అభిప్రాయ సూత్రంఅని అందువలన సెక్షన్ 5(2)(a) ప్రకారం పరిపాలానాధికారి చర్య ఏకపక్షం మరియు అసమంజసమానే వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. ఈ వాదనను తిరస్కరిస్తూ, పధకం యొక్క సందర్భం మరియు చట్టసభి యొక్క లక్ష్యాల దృష్ట్యా, ఈ వాక్యాన్ని ఆత్తమాశ్రయ దృష్టితో కాకుండా చూడాలి మరియు ఉత్తర్వుల జారీలో పరిపాలనాధికారి సంబంధిత పరిశీలనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అభిప్రాయానికి నిష్పాక్షికంగా చేరుకోవాలి మరియు న్యాయస్థానంలో సహేతుకంగా సమర్థించబడాలి.

171. అందువలన బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5(2)(b), అధిక అధికార ప్రదానం గావింపబడటం చేత చెల్లనిదని న్యాయస్థానం కనుగొన్నా, ఆర్బిఐతో సంప్రదించాక పరిపాలనాధికారి చర్య తీసుకోవాలనే అంతర్నిర్మిత రక్షణ వ్యవస్థ ఉన్నందున బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5(1)(a) చెల్లుతుందని కనుగొంది.

172. ***బిర్లా కాటన్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ ఢిల్లీ*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క ఐదుగురు న్యాయమూర్తుల ధరమాసనం ఢిల్లీ మునిపాల కార్పొరేషన్ చట్టం, 1957 నందలి సెక్షన్ 150 యొక్క చెల్లుబాటును పరిశీలించింది, ఆ సెక్షన్ ఇలా ఉంది:

> "150. ఇతర పన్నుల విధింపు.
>
> కార్పొరేషన్, ఒక సమావేశంలో, సెక్షన్ 113 లోని సబ్-సెక్షన్ (2)లో పేర్కొన్న ఏదైనా పన్నుల విధింపు కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించవచ్చు, విధించాల్సిన పన్ను యొక్క గరిష్ట రేటు, వ్యక్తుల తరగతి లేదా తరగతులు లేదా పన్ను విధించాల్సిన వస్తువులు మరియు ఆస్తుల వివరణ లేదా వివరణలు, ఎలాంటి మదింపు విధానాన్ని అవలంబించాలి మరియు మినహాయింపులు మంజూరు చేయడం, ఏవైనా ఉండి ఉంటే.
>
> సబ్-సెక్షన్ (1) కింద ఆమోదించబడిన ఏదైనా తీర్మానం దాని మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడుతుంది మరియు ఆ ప్రభుత్వం మంజూరు చేసినట్లయితే, మంజూరు ఉత్తర్వులో పేర్కొన్న తేదీ నుండి అమలులోకి వస్తుంది.
>
> సబ్ సెక్షన్ (2) కింద ఒక తీర్మానం అమల్లోకి వచ్చిన తర్వాత, కార్పొరేషన్ గరిష్ట రేటుకు లోబడి, పన్ను విధించదగిన వాస్తవ రేట్లను నిర్ణయించే రెండవ తీర్మానాన్ని ఆమోదించవచ్చు; మరియు

> అటువంటి రెండవ తీర్మానం ఆమోదించబడిన తేదీ తర్వాత సంవత్సరం త్రైమాసికంలో మొదటి రోజు పన్ను అమలులోకి వస్తుంది. ఈ సెక్షన్‌లోని పైన పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా పన్ను విధించిన తర్వాత, సెక్షన్ 109 లోని సబ్-సెక్షన్ (2)లోని నిబంధనలు, సెక్షన్ 113 నందలి సబ్ సెక్షన్ (1)లో విధించిన ఏదైనా పన్నుకి వర్తించిన విధంగానే వర్తిస్తాయి.

173. ఐచ్ఛిక పన్ను విషయంలో సెక్షన్ 150(1) కార్పొరేషన్ కి మార్గదర్శకత్వం లేని అధికారాన్ని అందిస్తుందని మరియు అపరిమిత అధికారం అందివ్వబడినదనీ అందుచేత రాజ్యాంగ విరుద్ధమనే వాదన ముందుకు తేబడినది.

174. ఈ న్యాయస్థానం హమ్దర్డ్ దవాఖాన (వక్ఫ్) లాల్ కుఆ, ఢిల్లీ మరియు మరొకరు (పైన పేర్కొనబడిన) కేసుతో సహా ఇతర కేసులని పరిశీలించి, ఇలా గమనించింది:

> “అందువలన, ఈ న్యాయస్థానానికి సంబంధించినంతవరకు ఈ అధికారాల సమీక్ష, ముఖ్యమైన శాసన విధులు శాసన విధానాన్ని నిర్ణయించడం మరియు దాని సూత్రీకరణను కట్టుదిట్టమైన ప్రవర్తనా నియమావళిగా రూపొందించడం అనే సూత్రం బాగా స్థిరపడిందని నిర్ధారణకు దారి తీస్తుంది. అలాగే శాసనాధికారంలోనే అంతర్లీనంగా అధికార ప్రతినిధిత్వానికి అపరిమిత హక్కు లేదు.ఇది రాజ్యాంగంలోని

నిబంధనల ద్వారా సమర్థించబడదు.శాసనసభ తన చేతుల్లో తప్పనిసరిగా అవసరమైన శాసన విధులను నిలుపుకోవాలి మరియు చట్టం యొక్క ప్రయోజనాలను మరియు లక్ష్యాలను అమలు చేయడానికి అవసరమైన అధీన శాసనం యొక్క పనిని అప్పగించవచ్చు.శాసన విధానం తగినంత స్పష్టతతో లేదా ఒక ప్రమాణం నిర్దేశించబడినప్పుడు, కోర్టులు జోక్యం చేసుకోకూడదు. ***ఒక నిర్దిష్ట కేసులో ఏ మార్గదర్శన ఇవ్వాలి మరియు ఏ మేరకు ఇవ్వాలి మరియు మార్గదర్శన ఇవ్వబడిందా అనేది నిర్దిష్ట చట్టంలోని నిబంధనలను పరిగణనలోకి తీసుకోవడంపై ఆధారపడి ఉంటుంది, దానితో న్యాయస్థానం దాని పీఠికతో సహా వ్యవహరించాలి. ఇంకనూ అధికారం అందించబడిన సంస్థ కూడా తగినంత మార్గదర్శన అందించబడినడా లేదా చూడడంలో పరిగణించాల్సిన ఒక కారకం. మార్గదర్శన ఏ రూపంలో ఉండాలనేది సాధారణ వాక్యాలలో చెప్పేది కాదు. పరిశీలించబడుతున్న ప్రతీ చట్ట నిబంధన యొక్క సందర్భం మీద ఇది ఆధారపడుతుంది; కొన్ని సందర్భాలలో సాధారణ వాక్యాలలో విస్తృతపరిధిగల మార్గదర్శకత్వం సరిపోవవచ్చు; మరి కొన్ని సందర్భాలలో వివరణాత్మక మార్గదర్శకత్వం అవసరమై ఉండవచ్చు.”***

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

175. కె. ఎన్. వాంచూ, ప్రధాన న్యాయమూర్తి తన మరియు న్యాయమూర్తి జె. యం షేలత్ తరపున మాట్లాడుతూ, శాసన విధానం తగినంత స్పష్టతను సూచించినప్పుడు, లేదా ఒక

ప్రమాణం ఏర్పరచినప్పుడు, న్యాయస్థానాలు జోక్యం చేసుకోకూడదు. ఎలాంటి మార్గదర్శన చేయాలి, ఎంతవరకు చేయాలి, ఒక నిర్దిష్ట కేసులో మార్గదర్శకత్వం చేయబడినదా లేదా అనే విషయాలు న్యాయస్థానం చేపట్టిన ఒక నిర్దిష్ట చట్టంలోని నిబంధనలను దాని పీఠికతో సహా పరిగణించడం పై ఆధారపడతాయి. తగినంత మార్గదర్శకత్వం అందించబడిందా లేదా అనే విషయాన్ని నిర్ణయించడంలో అధికారం అందించబడిన సంస్థ కూడా ఒక ముఖ్యమైన కారకమని వారు తీర్పునిచ్చారు. మార్గదర్శన ఏ రూపంలో ఉండాలనేది సాధారణ వాక్యాలలో చెప్పేది కాదని ఈ న్యాయస్థానం ఇంకనూ తీర్పునిచ్చింది. పరిగించబడుతున్న ప్రతీ నిబంధన యొక్క సందారభ్యం మీద అది ఆధారపడుతుంది. కొన్ని సందర్భాలల్లో సాధారణ పదాలలో విస్తృత పరిధి గల మార్గదర్శన సరిపోవవచ్చు, ఇంకొన్ని సందర్భాలలో వివరణాత్మక మార్గదర్శన అవసరం అవ్వవచ్చు.

176. న్యాయస్థానం ఇంకనూ ఇలా గమనించింది:

> ***"పన్నులు చెల్లించే వారితో సహాప్రజలకు బాధ్యత వహించే ఒక ఎన్నికైన సంస్థకు అధికారం అందించబడినదన్న విషయం ఈ విషయంలో పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి సందర్భం. కౌన్సిలర్లు ప్రతి***

నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అంటే వారు అసమంజసంగా ప్రవర్తిస్తే అలా అని ఆ ప్రాంత వాసులుపరిగణిస్తే తదుపరి ఎన్నికల్లో వారిని బయటికి విసిరేస్తారు. అసమంజసంగా ప్రవర్తించే కౌన్సిలర్లు మరియు అసమంజసమైన పన్నుల రేట్లు విధించే వారిపై ఇదొక గొప్ప నియంత్రణ అని మా అభిప్రాయం. ఇలాంటి విషయాలలో అసమంజసంగా వ్యవహరించే ఎన్నికైన ప్రతినిధులను దారిలో పెట్టడానికి ఇది ప్రజాస్వామ్య పద్ధతి."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

177. పన్నులు చెల్లించే వారితో సహాయ ప్రజలకు బాధ్యత వహించే ఒక ఎన్నికైన సంస్థకు అధికారమివ్వబడిందన్న విషయం తెలిసింది. కౌన్సిలర్లు అసమంజసంగా ప్రవర్తిస్తే, ఆ ప్రాంత ప్రజలు అలా అని పరిగణిస్తే, వారు బయటకు విసిరేయబడతారని గమనించారు. అందువలన, అసమంజసంగా ప్రవర్తించే ఎన్నికైన కౌన్సిలర్లు మరియు అసమంజస పన్ను రేట్లు విధించే వారిపైన ఒక గొప్ప నియంత్రణ ఉంది. ఇది అసమంజసంగా ప్రవర్తించే ఎన్నికైన ప్రతినిధులను దారిలో పెట్టడానికి ఉన్న ప్రజాస్వామ్య పద్ధతి.

178. పన్ను పరిమితిపై మరొక మార్గదర్శన లేదా నియంత్రణ చట్టం యొక్క లక్ష్యం నుంచి పొందవచ్చని న్యాయస్థానం కనుగొంది. ఢిల్లీ మున్సిపల్ చట్టం, 1957 లోని వివిధ

నిబంధనలను జాగ్రత్తగా పరిగణించాక, సెక్షన్ 150 లో కార్పొరేషన్ కి దక్ష పరిచిన అధికారాలు మార్గదర్శన లేనివి కావని మరియు అపరిమిత అధికారమందించబడినదని చెప్పలేమని తీర్పునిచ్చింది.

179. న్యాయమూర్తి ఎస్.యం. సిక్రీ గారి సమ్మతించే తీర్పుని సూచించడం ముదావహం:

> "చట్టంలో మార్గదర్శన మరియు విధానం ఉందో లేదో నిర్ధారించుకొని చట్టం యొక్క సెక్షన్ 113(2)(d) మరియు సెక్షన్ 150 ల చెల్లుబాటుని నిర్ణయించే ఈ న్యాయస్థానం యొక్క అధికారానికి నేను బద్ధుడైనానుకుంటే, ***సెక్షన్ 113 లోని "చట్టం యొక్క ఉద్దేశ్యం" అనే వ్యక్తీకరణలో నేను తగినంత మార్గదర్శన మరియు విధానాన్ని కనుగొన్నాను. చట్టం లక్ష్యాలను మరియు సాధించాలనుకున్న ఫలితాలను ఎత్తి చూపింది మరియు ఈ లక్ష్యాలు మరియు ఫలితాలను అందుకోవడానికి మాత్రమే పన్ను విధించాల్సి ఉంటుంది.*** ఇది, నా దృష్టిలో, సరిపోయే మార్గదర్శన, ముఖ్యంగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లాంటి సంస్థకి. అధికార పంపిణిని నిలబెట్టడానికి ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్న రక్షణ వ్యవస్థ మీద ఆధారపడాల్సిన అవసరం లేదు.
>
> *[ప్రాధాన్యత ఇవ్వబడినది]*

180. న్యాయమూర్తి ఎస్. యం. సిక్రీ తన సమ్మతించే తీర్పులో సెక్షన్ 113 లో "చట్టం యొక్క ఉద్దేశ్యం" అనే వ్యక్తీకరణలో తగినంత మార్గదర్శన మరియు విధానం ఉందని తీర్పునిచ్చారు. చట్టం లక్ష్యాలను మరియు సాధించాల్సిన ఫలితాలను ఎత్తి చూపిందని మరియు లక్ష్యాలను మరియు ఫలితాలను సాధించడానికి మాత్రమే పన్నులు విధించాలని తెలిపిందని ఆయన గమనించారు. ఆయన దృష్టిలో, ఇది సరిపోయే మార్గదర్శన, ముఖ్యంగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లాంటి సంస్థకి.

181. తన సమ్మతించే తీర్పులో న్యాయమూర్తి యం. హిదాయతుల్లా యొక్క పరిశీలనలను సూచించడం ముదావహం:

> "....చట్టసభ సంకల్పం అమలుచేయబడినదా లేదా అనేదే ఎప్పటికీ ప్రశ్న. ***శాసనసభ స్వయంగా ఒక నిర్దిష్ట పనిని చేయాలని సంకల్పించిందని మరియు దానిని అమలు చేయడాన్ని ఎంచుకున్న సాధనానికి వదిలివేసిందని (అది తన నియంత్రణతో విడిపోకపోతే) నిరూపితమయ్యాక అధిక అధికార ప్రదానం యొక్క ప్రశ్న ఉండదు. అధికార ప్రదానం శాసనసభ ఇష్టానికి విరుద్ధంగాఉంటే, ఆ ప్రదానం చేత చేసిన పనిని శాసనసభ రద్దు చేయవచ్చు.*** న్యాయస్థానాలను కూడా, ప్రస్తుతం మనం చూపించబోతున్నట్లుగా, అధిక అధికార

ప్రదానం తన అధికారాలు మరియు విధులను అధిగమించినప్పుడు జోక్యం చేసుకోమని కోరవచ్చు."

"మున్సిపల్ పన్ను విధానానికి సంబంధించిన ప్రతి విషయం చట్టసభ చేపట్టాలని పట్టుబట్టడం మునిసిపాలిటీలని ప్రభుత్వం యొక్క పన్ను వసూలు విభాగాలగా మారుస్తుంది మరియు ఉద్దేశించిన విధంగా స్వయం పాటి సంస్థలుగా కాదు.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

182. ఇలా పరిశీలిస్తూ, న్యాయమూర్తి యం. హిదాయతుల్లా సెక్షన్ 150 లోని నిబంధనలు అధిక అధికార ప్రదానం చేత పీడింపబడుతున్నాయన్న వాదనని కూడా తిరస్కరించారు. శాసనసభ స్వయంగా ఒక నిర్దిష్ట పనిని చేయాలని సంకల్పించిందని మరియు దానిని అమలు చేయడాన్ని ఎంచుకున్న సాధనానికి వదిలివేసిందని నిరూపితమయ్యాక అధిక అధికార ప్రదానం యొక్క ప్రశ్న ఉండదని గౌరవ న్యాయమూర్తి గమనించారు. కానీ, ఇది చట్టసభ తన నియంత్రణ కోల్పోలేదనే షరతు పై ఆధారపడి ఉంటుంది. అధికారం పొందినవారు చట్టసభ అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టసభ ఆ పనిని రద్దు చేయవచ్చు.

183. ***గ్వాలియర్ రేయాన్ సిల్క్ మాన్యుఫాక్చర్ (వీవింగ్) కం. లి.*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర విక్రయ పన్ను చట్టం, అధిక

అధికార ప్రదానం గావింపడిందన్న ప్రాతిపదికపై1956 లోని సెక్షన్ 8(2)(b) యొక్క చెల్లుబాటును పరిశీలించింది. ***బిర్లా కాటన్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ ఢిల్లీ*** (పైన పేర్కొనబడిన) కేసుతో పాటు ఈ న్యాయస్థానం యొక్క మునుపటి తీర్పులని క్షుణ్ణంగా పరిశీలించాక ఈ కేసులో మెజారిటీ తరపున మాట్లాడుతూ న్యాయమూర్తి హెచ్. ఆర్. ఖన్నా, క్రింది విధంగా గమనించారు:

> "**13**. కార్యనిర్వాహక విభాగం యొక్క చట్ట అధికారాల పెరుగుదల ఇరవయ్యో శతాబ్దపు గణనీయ అభివృద్ధి అని ముందుగా చెప్పవచ్చు. విషయాలలో జోక్యం చేసుకోకుండా వాటి దారిలో వాటిని వదిలివేయడం అనే సిద్ధాంతం అనుమతింపబడినది మరియు ప్రజల సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి రాష్ట్రాలు పెద్ద మరియు సమగ్రమైన అధికారాలను తీసుకుంటున్నాయి. ***చట్టసభల చేత ఆమోదింపబడిన చాలామటుకు ఆధునిక సామాజిక-ఆర్థిక శాసనాలు మార్గదర్శక సూత్రాలను మరియు శాసన విధానాన్ని నిర్దేశిస్తాయి. చట్టసభలు వాటికున్న సమయ పరిమితుల దృష్ట్యా విషయం యొక్క వివరాలలోకి వెళ్ళవు. కాబట్టి, వశ్యత, స్థితిస్థాపకత, అన్వేషణ మరియు ప్రయోగాలకు అవకాశం పొందేందుకు నిబంధన ఏర్పాటు చేయబడింది.***కార్యనిర్వాహక విభాగాన్ని సబ్‌ఆర్డినేట్ చట్టం చేయగలగడానికి సక్ష్యమపరచడం అనే అవసరం ఆధునిక సంక్షేమ

సంఘం యొక్క అవసరం నుంచి పుట్టుకొచ్చింది.***అదే సమయంలో మన రాజ్యాంగ నిర్మాతలు ఇట్టి అధికారాన్ని కేవలం ప్రజల పేరుతోనే కాకుండా ప్రజల చేత వారి ప్రతినిధుల ద్వారా చట్టం చేసే అధికారాలను ప్రజల ప్రతినిధులకి అందించారనే విషయం మనం గుర్తు పెట్టుకోవాలి.*** చట్ట అధికార అధిక అధికార ప్రదానం యొక్క వ్యతిరేక పాత్ర ప్రజల సార్వభౌమాధికారానికి సంభంధించినది మరియు దాని నుంచే అది ప్రవహిస్తుంది. వ్యక్తిగత అధికారులు లేదా ఇతర అధికారుల అభిప్రాయాలను, వారు ఎంత సమర్థులైనప్పటికీ, ప్రజాప్రతినిధులు వ్యక్తం చేసిన ప్రజాభిప్రాయానికి సంబంధించిన అభిప్రాయాలను శాసన విధాన విషయంలో ప్రత్యామ్నాయం చేయడం అనుమతించబడదని నియమం చెబుతోంది."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

184. ఇరవయ్యో శతాబ్దంలో కార్యనిర్వాహక విభాగం యొక్క శాసనాధికారాల వృద్ధి గణనీయంగా ఉందని న్యాయస్థానం గమనించింది. విషయాలలో జోక్యం చేసుకోకుండా వాటి దారిలో వాటిని వదిలివేయడం అనే సిద్ధాంతం అనుమతింపబడినది మరియు ప్రజల సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి రాష్ట్రాలు సమగ్రమైన అధికారాలను తీసుకుంటున్నాయి. చట్టసభల చేత ఆమోదింపబడిన చాలామటుకు ఆధునిక సామాజిక-ఆర్థిక శాసనాలు మార్గదర్శక సూత్రాలను మరియు శాసన విధానాన్ని నిర్దేశిస్తాయని గమనించారు.

చట్టసభలకి విషయాల వివరాలలోకి వెళ్ళడం సాధ్యం కాదు. అందుచేత, వశ్యత, స్థితిస్థాపకత, అన్వేషణ మరియు ప్రయోగాలకు అవకాశం పొందేందుకు నిబంధన ఏర్పాటు చేయబడింది. కార్యనిర్వాహక విభాగాన్ని సబ్‌ఆర్డినేట్ చట్టం చేయగలగడానికి సక్ష్యమపరచడం అనే అవసరం ఆధునిక సంక్షేమ సంఘం యొక్క అవసరం నుంచి పుట్టుకొచ్చిందని తీర్పునిచ్చింది. చట్ట అధికార అధిక అధికార ప్రదానం యొక్క వ్యతిరేక పాత్ర ప్రజల సార్వభౌమాధికారానికి సంభంధించినది మరియు దాని నుంచే అది ప్రవహిస్తుందని గమనించబడినది. వ్యక్తిగత అధికారులు లేదా ఇతర అధికారుల అభిప్రాయాలను, వారు ఎంత సమర్థులైనప్పటికీ, ప్రజాప్రతినిధులు వ్యక్తం చేసిన ప్రజాభిప్రాయానికి సంబంధించిన అభిప్రాయాలను శాసన విధాన విషయంలో ప్రత్యామ్నాయం చేయడం అనుమతించబడదని నియమం చెబుతోందని తీర్పునిచ్చింది.

185. ఇంకా ఇలా గమనించారు:

> “15. దేవి దాస్ గోపాల్ కృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ [ఏ. ఐ. ఆర్.1967 SC 1895 : (1967) 3 ఎస్సీజే 557 : (1967) 20 ఎస్టీసీ430] కేసులో ఈ న్యాయస్థానం గమనించినట్లుగా

రాజ్యాంగం చట్టసభకు అధికారాన్ని అందిస్తుంది మరియు చట్టాలు చేసే విధిని విధిస్తుంది. ***చట్టసభ యొక్క ముఖ్యమైన ధర్మము చట్టం యొక్క విధానం మరియు దాన్ని ప్రవర్తనా నియమావళిగా సూత్రీకరించడం. సహజంగానే అది మరొకరికి అనుకూలంగా తన విధులను వదులుకోదు. కానీ సంక్షేమ రాజ్యం యొక్క బహుళ కార్యకలాపాల దృష్ట్యా, సంక్లిష్ట పరిస్థితి యొక్క విభిన్న అంశాలకు అనుగుణంగా అన్ని వివరాలను అది బహుశా రూపొందించదు. తప్పనిసరిగా వివరాలపై పనిచేయడాన్ని కార్యనిర్వాహక అంగం లేదా ఏదైనా ఇతర ఏజెన్సీకి అప్పగించాలి.***కానీ, అటువంటి అధికార ప్రదాన ప్రక్రియలో అంతర్లీనంగా ప్రమాదం ఉంది. అధిక భారం ఉన్న చట్టసభ లేదా శక్తివంతమైన కార్యనిర్వాహక అధికారిచే నియంత్రించబడే అధికా ప్రదానం ఆ అధికార పరిమితులను అనవసరంగా అధిగమించవచ్చు. ***ఇది ఏ విధానాన్ని నిర్దేశించకపోవచ్చు; అది తన విధానాన్ని అస్పష్టమైన మరియు సాధారణ నిబంధనలలో ప్రకటించవచ్చు; కార్యనిర్వాహక అధికారి మార్గదర్శకత్వం కోసం ఇది ఏ ప్రమాణాన్ని నిర్దేశించకపోవచ్చు; సబార్డినేట్ చట్టంపై ఎటువంటి నియంత్రణను రిజర్వ్ చేయకుండా అది నిర్దేశించిన విధానాన్ని మార్చడానికి లేదా సవరించడానికి ఎగ్జిక్యూటివ్‌కు ఏకపక్ష అధికారాన్ని అందించవచ్చు.*** మరొక ఏజెన్సీకి అనుకూలంగా లేదా పాక్షికంగా శాసనాధికారం యొక్క ఈ స్వీయ-ప్రయోజనం అధికార ప్రదానం యొక్క అనుమతించదగిన పరిమితులకు మించినది. ***ఒక ఆక్షేపిత శాసనం***

విషయంలో శాసనసభ అటువంటి పరిమితులను అధిగమించిందా లేదా అనేది ఒక న్యాయమైన, ఉదారమైన నిర్మాణం ద్వారా సమీక్షించే అధికారం న్యాయస్థానం కలిగి ఉంటుంది.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

186. శాసన విధానాన్ని నిర్ణయించడం మరియు ప్రవర్తనా నియమావళిగా దానిని రూపొందించడం ముఖ్యమైన శాసన విధి అని నిర్ధారించబడింది. శాసనసభ మరొకరికి అనుకూలంగా తన విధులను వదులుకోదు.ఏది ఏమైనప్పటికీ, సంక్షేమ రాజ్యం యొక్క బహుళ కార్యకలాపాల దృష్ట్యా, సంక్లిష్ట పరిస్థితి యొక్క విభిన్న అంశాలకు అనుగుణంగా అన్ని వివరాలను ఇది బహుశా రూపొందించదు. అందువల్ల, కార్యనిర్వాహక అధికారికి లేదా ఏదైనా ఇతర ఏజెన్సీకి తప్పనిసరిగా ఈ పనిని అప్పగించాలి.అధికార ప్రదాన ప్రక్రియలో అంతర్లీనంగా ఉన్న ప్రమాదం గురించి కూడా న్యాయస్థానం హెచ్చరించింది. అధిక భారం ఉన్న శాసనసభ లేదా శక్తివంతమైన కార్యనిర్వాహక అధికారిచే నియంత్రించబడే అధికార ప్రదానం యొక్క పరిమితులను అనవసరంగా అధిగమించవచ్చని ఇది గమనించింది. ఇది ఏ పాలసీని నిర్దేశించకపోవచ్చు; అది తన విధానాన్ని అస్పష్టమైన మరియు సాధారణ నిబంధనలలో ప్రకటించవచ్చు; కార్యనిర్వాహక అధికారి మార్గదర్శకత్వం కోసం ఇది ఏ ప్రమాణాన్ని నిర్దేశించకపోవచ్చు; సబార్డినేట్ చట్టంపై ఎటువంటి

నియంత్రణను రిజర్వ్ చేయకుండా అది నిర్దేశించిన విధానాన్ని మార్చడానికి లేదా సవరించడానికి ఎగ్జిక్యూటివ్‌కు ఏకపక్ష అధికారాన్ని అందించవచ్చు. శాసనసభ అటువంటి పరిమితులను అధిగమించిందో లేదో పరిశీలించడానికి న్యాయమైన, ఉదారమైన మరియు ఉదారవాద నిర్మాణాన్ని న్యాయస్థానం నిర్వహించాలని నిర్ణయించబడింది.

187. న్యాయమూర్తి కె. కె. మాథ్యు గారి సమర్థించే తీర్పులోని గమనికలను మేము సమర్థనగా సూచించదలచుకున్నాం:

> "**57**. "చట్టాన్ని రూపొందించే" అధికారాన్ని అప్పగించడం, ఆధునిక ప్రభుత్వం యొక్క డైనమో అని చెప్పబడింది. చట్టసభ అధికారాన్ని వినియోగించడం వ్యర్థం కాకుండా ఉండాలంటే చట్టసభ ద్వారా అధికార ప్రదానం అవసరం. ***నేడు, సిద్ధాంతపూర్వకంగా ఇప్పటికీ శాసన ఆధిపత్యాన్ని ధృవీకరిస్తున్నప్పటికీ, కార్యనిర్వాహక విభాగానికి అధికారం తిరిగి ప్రవహించడాన్ని మనం చూస్తున్నాము. యథాతథ స్థితి యొక్క సాంప్రదాయిక హేతుబద్ధీకరణ నుండి వైదొలగడం అపనమ్మకాన్ని రేకెత్తిస్తుంది***. చట్టసభ ఏదైనా ఒక పరిపాలనా సంస్థ కంటే విస్తృతమైన ఆసక్తులను కలిగి ఉంటుంది; ఇది నిర్దిష్ట ఆసక్తుల ద్వారా సంగ్రహించబడే అవకాశం తక్కువ. ***కాబట్టి, ప్రతినిధి బృందం ముసుగులో శాసనాధికారం బదిలీ చేయబడుతుందని, అది విధినితప్పించుకోవడానికి సమానమని***

మనం తేలికగా చెప్పకూడదు. అదే సమయంలో, ఆచరణాత్మక వాస్తవికత గురించి మనం తెలుసుకోవాలి, అంటే, పార్లమెంటు అన్ని శాసన వ్యవహారాల వివరాలలోకి వెళ్లలేదు.విధి త్యజనా సిద్ధాంతం ఒక ప్రాథమిక ప్రజాస్వామ్య భావనను వ్యక్తపరుస్తుంది, అయితే అదే సమయంలో చట్టాన్ని రూపొందించడం శాసనసభ యొక్క ప్రత్యేక అధికారం అని మనం నొక్కి చెప్పకూడదు. ప్రభుత్వ లక్ష్యం కావాల్సినవిగా ప్రదర్శించబడిన లక్ష్యాలకు ఆమోదం పొందడం మరియు వాటిని సాధ్యమైనంత పూర్తిగా సాధించడం. చట్టాన్ని రూపొందించడం అనేది ఒక లక్ష్యాన్ని సాధించే సాధనం మాత్రమే. ఇది అంతం కాదు. ఈ అంతం చట్టాన్ని చేసే చట్టసభ ద్వారా సాధించవచ్చు. ***కానీ అనేక చట్ట అంశాలు లేదా చట్టాల విషయాలకు నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరియు పార్లమెంట్ కలిగి ఉండని పరిస్థితులకు అనుకూలంగా మారే స్థాయికి అనుగుణంగా ఉండాలి మరియు అందువల్ల, శాసనాధికారం యొక్క విస్తృతమైన అధికార బదిలీ ద్వారా ఈ ముగింపు మరింత సురక్షితమైనది. ఒక నిర్దిష్ట విధానాన్ని వర్తింపజేయాలని కోరుకునే అసంఖ్యాక పరిస్థితులను ముందుగా అంచనా వేయడానికి మరియు ప్రతి పరిస్థితికి నిర్దిష్ట నియమాలను రూపొందించడానికి శాసనసభ అవసరం అయినట్లయితే శాసన ప్రక్రియ తరచుగా గందరగోళానికి గురవుతుంది.***అనేక శాసనాలలో హెన్రీ VIII నిబంధన ఉండటం విస్తృతమైన అధికార బదిలీ యొక్క ఆవశ్యకతను సూచిస్తుంది.***ఒక శాసనం లేదా దాని పీఠిక యొక్క ప్రతి మూలలో శాసన విధానం లేదా మార్గదర్శకత్వం కోసం న్యాయస్థానం***

వేటాడటం ఒక ఉత్తేజకరమైన దృశ్యం కాదు. అధికార బదిలీ ప్రాతినిధ్య సంస్థకు చెందినది కాబట్టి, ప్రతినిధి అసమంజసంగా అధికారాన్ని వినియోగించుకోరని ఇది హామీనిస్తుంది అని చెప్పడంలో ద్వారా సూత్రప్రాయంగా తేడా ఏమి వస్తుందో స్పష్టంగా తెలియదు, ఎందుకంటే మాజీ పరికల్పన ఉంటే శాసనసభ తప్పనిసరిగా అవసరమైన శాసన విధిని నిర్వహించాలి,విధి అప్పగించబడిన సంస్థ ప్రతినిధి పాత్రను కలిగి ఉండటం ఖచ్చితంగా ఓదార్పు కాదు.***మరో మాటలో చెప్పాలంటే, ఎటువంటి మార్గదర్శకత్వం అందించబడకపోయినా లేదా విధానాన్ని నిర్దేశించకపోయినా, ప్రతినిధికి ప్రాతినిధ్య పాత్ర ఉంది కాబట్టి వాస్తవానికి ఎటువంటి తేడా ఉండదు.***

[ప్రాధాన్యత అందించబడినది]

188. అధికార బదిలీ ముసుగులో విధి నిర్వహణ నుంచి తప్పించుకోవడాన్ని హెచ్చరించినప్పటికీ, ఆచరణాత్మక వాస్తవికత పట్ల జాగారుకతతో ఉండాలని న్యాయమూర్తి ఎత్తిచూపారు, అంటే పార్లమెంటు అన్ని శాసనీక విషయాల వివరాల్లోకి వెళ్లలేదు. ప్రభుత్వ లక్ష్యం కావాల్సినవిగా ప్రదర్శించబడిన లక్ష్యాలకు ఆమోదం పొందడం మరియు వాటిని సాధ్యమైనంత పూర్తిగా సాధించడమని గౌరవ న్యాయమూర్తి గమనించారు. కానీ అనేక చట్ట అంశాలు లేదా చట్టాల విషయాలకు నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరియు పార్లమెంట్ కలిగి ఉండని పరిస్థితులకు

అనుకూలంగా మారే స్థాయికి అనుగుణంగా ఉండాలి మరియు అందువల్ల, శాసనాధికారం యొక్క విస్తృతమైన అధికార బదిలీ ద్వారా ఈ ముగింపు మరింత సురక్షితమైనదవుతుందని న్యాయమూర్తి గమనించారు. ఒక నిర్దిష్ట విధానాన్ని వర్తింపజేయాలని కోరుకునే అసంఖ్యాక పరిస్థితులను ముందుగా అంచనా వేయడానికి మరియు ప్రతి పరిస్థితికి నిర్దిష్ట నియమాలను రూపొందించడానికి శాసనసభ అవసరం అయినట్లయితే శాసన ప్రక్రియ తరచుగా గందరగోళానికి గురవుతుందని తీర్పునిచ్చారు. అందించబడిన అధికారాల వినియోగంలో మార్గదర్శకాల అవసరాన్ని న్యాయస్థానం నొక్కి చెప్పింది.

189. ***ద రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్, త్రివేండ్రం మరియు మరొకరు వర్సెస్ కె. కుంజిబ్బు మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో అధిక అధికార ప్రదానం చేత మద్రాసు కో ఆపరేటివ్ సొసైటీస్ చట్టం, 1932 చెల్లదని కేరళ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుని ఈ న్యాయస్థానం తీర్పుని తిప్పికొడుతూ, క్రింది విధంగా గమనించింది:

> "**3**. .... ***ఆధీన లేదా సబార్డినేట్ శాసన వ్యవహారాలలో కార్యనిర్వాహక కార్యకలాపాలు ప్రత్యక్ష మరియు పరిధి వృద్ధి విషయాలలో పెరిగాయి. ఇది జరగాలి మరియు ఇలాగే జరగాలి. పార్లమెంటు మరియు రాష్ట్రాల***

శాసనసభలు నిపుణులు లేదా విశేషజ్ఞుల సంస్థలు కావు. తాము ప్రాతినిధ్యం వహించే ప్రజల యొక్క ఆకాంక్షలు, అంచనాలు మరియు అవసరాలు, వారి ఓపిక యొక్కల పరిమితులు మరియు వారి సమ్మతి మరియు వారి అభిప్రాయాలను కనుగొనడంలో వారు నైపుణ్యం కలవారు. **సాంకేతిక మరియు పరిస్థితుల చిక్కులకు బదులుగా సాధారణ సూత్రాలు, విస్తృత లక్ష్యాలు మరియు ప్రాథమిక సమస్యలపై వారు శ్రద్ధ వహించినప్పుడు వారు ఉత్తమంగా పని చేస్తారు, సాంకేతిక మరియు పరిస్థితుల చిక్కులని మెరుగైన పూర్తి సమయం నిపుణులైన కార్యనిర్వాహక సంస్థలు మరియు ప్రత్యేక ప్రభుత్వ సేవకులకు వదిలివేయడం మంచిది.**పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలకు వివరాలు మరియు పరిస్థితులలో పాల్గొనడానికి సమయం లేదా నైపుణ్యం లేదు. ***పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలు ఆధునిక జీవిత సంక్లిష్టత మరియు ఆధునిక మనిషి యొక్క చాతుర్యం నుండి ఉత్పన్నమయ్యే కొత్త, విచిత్రమైన, ఊహించలేని మరియు అనూహ్యమైన పరిస్థితులను దృశ్యమానం చేయలేవు మరియు అందించలేవు.*** అది ప్రతినిధ్య చట్టానికి మూలాధారం.అది ప్రతినిధి చట్టాన్ని అనివార్యంగా మరియు ఆవశ్యకంగా చేస్తుంది. భారత పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలు రాజ్యాంగం ద్వారా తమకు అప్పగించబడిన ఏదైనా విషయాలపై రాజ్యాంగం విధించిన పరిమితులకు లోబడి శాసనం చేసే ప్లీనరీ అధికారాన్ని కలిగి ఉంటాయి. శాసనం చేసే అధికారం దానితో అధికారాన్ని అప్పగించే అధికారాన్ని కలిగి ఉంటుంది. కానీ అధిక అధికార ప్రదానం విధినుంచి తప్పించుకోవడానికి

సమానం కావచ్చు. అపరిమిత అధికార అప్పగింత నిరోధించలేని ఏకచత్రాధిపత్యాన్ని ఆహ్వానించవచ్చు. కాబట్టి శాసన సభ తన ఆవశ్యక శాసన విధులను అప్పగించరాదు అనే సిద్ధాంతం రూపొందించబడింది.***విధానం మరియు సూత్రాన్ని నిర్దేశించడం ద్వారా దానిని తప్పనిసరిగా చట్టబద్ధం చేయాలి మరియు వివరాలను పూరించడానికి మరియు పాలసీని అమలు చేయడానికి దానిని అప్పగించవచ్చు. శాసనసభ అధికార అప్పగింత లేదా శాసనంలోని ఇతర నిబంధనల ద్వారా మాట్లాడటం ద్వారా ప్రతినిధికి మార్గనిర్దేశం చేయవచ్చు, పీఠిక, పథకం లేదా శాసనంలోని చాలా విషయాల గురించి కూడా మాట్లాడవచ్చు. మార్గదర్శకత్వం ఉంటే, అది ఎక్కడ కనిపించినా, అధికారాల అప్పగింత చెల్లుతుంది.***పన్ను విధించే చట్టాల విషయంలో మంచి అక్షాంశం అనుమతించబడుతుంది మరియు అదే సూత్రం ప్రకారం సంక్షేమ చట్టాల విషయంలో ఉదారమైన స్థాయి అక్షాంశం తప్పనిసరిగా అనుమతించబడాలి, ప్రత్యేకించి రాష్ట్ర ఆదేశిక సూత్రాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి రూపొందించబడిన శాసనాల విధానంలో."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

190. ప్రత్యక్షంగా, భౌతిక పురోగతిలో ప్రతినిధి లేదా అధీన చట్టాల రంగంలో కార్యనిర్వాహక కార్యకలాపాలు పెరిగినట్లు ఈ న్యాయస్థానం గమనించింది. పార్లమెంటు మరియు రాష్ట్ర

శాసనసభలు నిపుణులు లేదా విశేషజ్ఞుల సంస్థలు కాదని న్యాయస్థానం పేర్కొంది. సాధారణ సూత్రాలు, విస్తృత లక్ష్యాలు మరియు సాంకేతిక మరియు సందర్భోచిత చిక్కులకు బదులుగా ప్రాథమిక అంశాలకు సంబంధించి శాసన సభలు ఉత్తమంగా పనిచేస్తాయని గమనించవచ్చు, వీటిని మెరుగైన పూర్తి సమయం నిపుణులైన కార్యనిర్వాహక సంస్థలు మరియు ప్రత్యేక ప్రభుత్వ సేవకులకు వదిలివేయడం మంచిది.ఆధునిక జీవితంలోని సంక్లిష్టత మరియు ఆధునిక మానవుని చాతుర్యం నుండి ఉత్పన్నమయ్యే కొత్త, విచిత్రమైన, ఊహించలేని మరియు అనూహ్యమైన పరిస్థితులను పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలు దృశ్యమానం చేయలేవని మరియు అందించలేవని నిర్ధారించబడింది. వివిధ అంశాల నుండి మార్గదర్శకత్వం కనుగొనబడుతుందని మరియు అది కనుగొనబడిన తర్వాత, అధికారాల అప్పగింత చెల్లుబాటు అవుతుందని పునరుద్ఘాటించబడింది. పన్ను విధించే శాసనాలు మరియు సంక్షేమ చట్టాల విషయంలో అనుమతించబడటానికి మంచి అక్షాంశాన్ని నిర్వహించాలని నిర్ణయించబడింది.

191. ***రమేష్ బిర్చ్ మరియు ఇతరులు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం మళ్ళీ, మునుపటి తీర్పులను సూచిస్తూ మరియు శాసనాధికారాల అప్పగింత విషయంలో వివిధ గౌరవనీయ న్యాయమూర్తుల అభిప్రాయాలను సూచిస్తూ, ఇలా గమనించింది:

"**23**. కానీ, ఈ చక్కని అంశాలు కాకుండా, చట్టం యొక్క సందర్భం మరియు చట్టంలోని సెక్షన్ 87 ద్వారా సాధించాలనుకున్న లక్ష్యం మరియు ఉద్దేశ్యం గురించి ఒకరికి సరైన అవగాహన ఉంటే, "విధానం మరియు మార్గదర్శకం" సిద్ధాంతంపై కూడా సెక్షన్ 87 చాలా చెల్లుబాటు అవుతుందని మేము భావిస్తున్నాము. పైన పేర్కొన్న న్యాయపరమైన నిర్ణయాలు శాసనసభ తన పాలసీలోని "అన్ని ఐలపై చుక్క పెట్టాలని మరియు అన్ని టిలను మధ్యలో (గీత) కొట్టవలసిన" అవసరం లేదని స్పష్టం చేస్తున్నాయి. శాసనసభ యొక్క సాధారణ విధానానికి సంబంధించిన విస్తృత సూచనను అందిస్తే సరిపోతుంది...."

192. ఇటీవల, ***రోజర్ మాథ్యూ*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం, అర్హతలు, నియామకం, సేవా నిబంధనలు మరియు షరతులు, జీతం వంటివి నిర్దేశించని ఫైనాన్స్ యాక్ట్, 2017 లోని సెక్షన్ 184 అధిక అధికార ప్రదానానికి గురైందా అనే ప్రశ్నను పరిగణించింది. ఈ వాదనను తిరస్కరిస్తూ, ఈ న్యాయస్థానం ఈ విధంగా గమనించింది:

"**145**. కార్యనిర్వాహకాంగం ద్వారా సెక్షన్ 184 యొక్క సంభావ్య దుర్వినియోగాన్ని హెచ్చరిస్తూ, అటువంటి కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క అలాంటి అధికారాల విచక్షణాధికారం ట్రైబ్యునళ్ల స్వాతంత్ర్యానికి

> విఘాతమని పిటిషనర్ (లు) తరపు న్యాయవాది గట్టిగా వాదించారు. అటువంటి దావాకు మద్దతు ఇచ్చే ఎటువంటి సాక్ష్యం లేనప్పుడు కేవలం అధికారాలను దుర్వినియోగం చేసే అవకాశం లేదా సంభావ్యత, ఆర్థిక చట్టం, 2017 లోని నిబంధనలను కొట్టివేయడానికి కారణం కాదు. కార్యనిర్వాహకుడు రూపొందించిన ప్రతినిధి చట్టం మాతృ చట్టం మరియు ఇతర చట్టాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించడానికి చేసిన సవాలుపై రాజ్యాంగ న్యాయస్థానానికి ఎల్లప్పుడూ అవకాశం ఉంటుంది,మరియు "విధానం మరియు మార్గదర్శకాల" పరీక్ష పెట్టి అది దానికి విరుద్ధమని తేలితే, ఫైనాన్స్ యాక్ట్, 2017 లోని సెక్షన్ 186 కింద ఇవ్వబడిన నియమాలను రూపొందించే అధికారం యొక్క రాజ్యాంగబద్ధతను ప్రభావితం చేయకుండా కొట్టివేయవచ్చు."

193. అందించిన అధికారాలు దుర్వినియోగమయ్యే అవకాశం లేదా సంభావ్యతలను వాటిని సమర్థించే ఋజువులు లేనప్పుడు, కేవలం వాటి ఆధారంగా ఆ నిబంధనను కొట్టివేయలేమని న్యాయస్థానం తీర్పునిచ్చింది. కార్యనిర్వాహక వ్యవస్థ సిద్ధం చేసిన అధికారపంపిణీ చట్టానికి వ్యతిరేకంగా సవాలు దాఖలైనప్పుడు, రాజ్యాంగ న్యాయస్థానం దానిని పరీక్షించవచ్చని తీర్పునిచ్చారు. "విధానం మరియు మార్గదర్శకాల" పరీక్ష పెట్టి అది ఆ పరీక్షని సంతృప్తి పరచకపోతే, ఫైనాన్స్ యాక్ట్, 2017 లోని సెక్షన్ 186 కింద ఇవ్వబడిన నియమాలను

రూపొందించే అధికారం యొక్క రాజ్యాంగబద్ధతను ప్రభావితం చేయకుండా కొట్టివేయవచ్చునాని తీర్పునివ్వడం జరిగినది.

ఆర్‌బిఐయొక్క స్థాయి

194. అధికార మార్పిడి చట్టానికి సంబంధించిన వివిధ తీర్పులను సూచించినందున, ఆర్‌బిఐయొక్క స్థితిని వివరించే ఈ న్యాయస్థానం యొక్క కొన్ని తీర్పులను సూచించాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము.

195. ***జోసెఫ్ కురువిల్లా వెలుకున్నెల్*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం భారత రాజ్యాంగంలోని అధికరణలు 14, 19 మరియు 301 లను బ్యాంకింగ్ కంపెనీల చట్టం, 1949 లోని సెక్షన్ 38(1) మరియు (3)(బి)(iii)లు ఉల్లంఘిస్తున్నాయని అందుచేత, ఇది భారత రాజ్యాంగానికి అతి వైరుధ్యమన్న సవాలును పరిశీలించింది. సెక్షన్ 38 తన వ్యాపారాన్ని కొనసాగించడానికి పాలై బ్యాంక్ కి ఉన్న హక్కుపై అసమంజసమైన పరిమితి అని మరియు అందువల్ల రాజ్యాంగ విరుద్ధమని ఈ న్యాయస్థానం పేర్కొన్నప్పటికీ, తీర్పులోని 46 వ పేరాను సూచించడం సమంజసం:

"**46**. ప్రస్తుత కేసులో, భారతదేశానికి సెంట్రల్ బ్యాంక్‌గా రిజర్వ్ బ్యాంక్ స్థాపన చరిత్ర, బ్యాంకర్స్ బ్యాంక్‌గా దాని స్థానం, భారతదేశంలో బ్యాంకింగ్ కంపెనీలు మరియు బ్యాంకింగ్‌పై దాని నియంత్రణ, జారీ చేసే బ్యాంకుగా దాని స్థానం, బ్యాంకింగ్ కంపెనీలకు లైసెన్స్ ఇవ్వడానికి మరియు వారి లైసెన్స్‌లను రద్దు చేయడానికి మరియు అనేక ఇతర అధికారాల దృష్ట్యా, న్యాయస్థానం మరియు రిజర్వ్ బ్యాంక్ మధ్య, డిపాజిటర్ల ప్రయోజనాల దృష్ట్యా, తడబడుతున్న లేదా అసురక్షిత బ్యాంకింగ్ కంపెనీని మూసివేయాలనే ముఖ్యమైన నిర్ణయాన్ని రిజర్వ్ బ్యాంకుకు వదిలివేయాలనేది నిరాకరింపలేనిది. నిస్సందేహంగా, న్యాయస్థానం కూడా, సమయం వచ్చినప్పుడు, ఈ పనిని చేయగలదు. కానీ ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకోవాలి మరియు రిజర్వ్ బ్యాంకుకి ముందుగానే బ్యాంకింగ్ కంపెనీల వ్యవహారాలు బాగా తెలుసు మరియు వారి పుస్తకాలు మరియు ఖాతాలకు ప్రాప్యతను కలిగి ఉంది. తక్షణ చర్య తీసుకోవాలని కోర్టును కోరితే, అది దాదాపు ఎల్లప్పుడూ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయంతో మార్గనిర్దేశం చేయబడుతుంది. ***తక్షణం చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తే రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకత్వం లేని తీర్మానానికి న్యాయస్థానం చేరుకోవడం అసాధ్యం. కానీ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయానికి అదే స్థానం ఇచ్చే చట్టం అసమంజసమైనదిగా సవాలు చేయబడింది. మా అభిప్రాయం ప్రకారం, అటువంటి సవాలుకు బలం లేదు....***"

196. ఆర్‌బిఐసెంట్రల్ బ్యాంక్‌గా, బ్యాంకర్ల బ్యాంక్‌గా మరియు అది వినియోగించే అనేక ఇతర అధికారాలు వినియోగించడం ద్వారా అది పోషించే కీలక పాత్రను న్యాయస్థానం ప్రస్తావించింది. రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయానికి ముఖ్యమైన స్థానం కల్పించే చట్టం అసమంజసంగా సవాలు చేయబడిందని మరియు అలాంటి సవాలుకు బలం లేదని న్యాయస్థానం పేర్కొంది.

197. ***పీర్‌లెస్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కం. లిమిటెడ్ మరియు మరొకరు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క క్రింది పరిశీలనలను సూచించడం కూడా సమంజసం:

> "**30**. 1987 నాటి ఆదేశాలకు సంబంధించిన (6) మరియు (12) పేరాగ్రాఫ్‌ల పరిధి మరియు ప్రభావాన్ని పరిశీలించే ముందు, బ్యాంకర్ల బ్యాంకు అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేది శాసనం యొక్క సృష్టి అని కూడా గమనించడం ముఖ్యం. ***ఇది మొత్తం దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అంశాలకు సంబంధించి సలహాలనిచ్చే నిపుణుల పెద్ద మండలిని కలిగి ఉంది మరియు 1987 నాటి ఆక్షేపిత ఆదేశాలను జారీ చేయడంలో రిజర్వ్ బ్యాంక్ యొక్క నిజాయితీని ఎవరూ అనుమానించలేరు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరియు ఆర్థిక వ్యవహారాలలో రిజర్వ్ బ్యాంక్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు***

దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడం దాని ముఖ్యమైన విధుల్లో ఒకటి. దేశ ఆర్థిక వ్యవస్థను, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడడం రిజర్వ్ బ్యాంక్ కర్తవ్యం..."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

198. బ్యాంకర్ల బ్యాంకు అయిన ఆర్‌బిఐ శాసన సృష్టి అని ఈ న్యాయస్థానం గుర్తించినట్లు చూడవచ్చు. ఇది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అంశాలకు సంబంధించి నిపుణుల సలహాలను కలిగి ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరియు ఆర్థిక వ్యవహారాలలో ఆర్‌బిఐఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మరియు దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడం దాని ముఖ్యమైన విధుల్లో ఒకటి అని నిర్ధారించబడింది. దేశ ఆర్థిక వ్యవస్థను, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడడం ఆర్‌బీఐ విధి అని అభిప్రాయపడింది.

199. ***పీర్‌లెస్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కో. లిమిటెడ్ మరియు మరొకరు*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క క్రింది పరిశీలనలను సూచించడం కూడా సమంజసంగా ఉంటుంది:

"ఆర్థిక మరియు విత్త విధానాలకు సంబంధించిన విషయాలలో పూర్తిగా సమర్థంగా ఉండే రిజర్వ్ బ్యాంక్ వంటి సంస్థలకు సలహా ఇవ్వడం

న్యాయస్థానం విధి కాదు. ఆదేశాలు పూర్తిగా అసమంజసంగా ఉన్నాయని లేదా రాజ్యాంగం లేదా ఏదైనా శాసనంలోని ఏదైనా నిబంధనలను ఉల్లంఘించేవిగా ఉన్నాయని న్యాయస్థానం సంతృప్తి చెందిన సందర్భంలో మాత్రమే రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొన్ని లేదా మొత్తం ఆదేశాలను న్యాయస్థానం కొట్టివేయగలదు. కోర్టులు తెలియని మార్గంలో నడవడం ప్రమాదకరం మరియు అపాయకరం మరియు అటువంటి పనిని నిపుణుల సంస్థలకు వదిలివేయాలి. ఆర్థిక విధానానికి సంబంధించిన విషయాలను ప్రభుత్వానికి వదిలివేయాలని ఈ న్యాయస్థానం పదేపదే చెప్పింది."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

200. పూర్తిగా సమర్థంగా ఉండే రిజర్వ్ బ్యాంక్ వంటి సంస్థలకు ఆర్థిక మరియు విత్త విధానాలకు సంబంధించిన విషయాలలో సలహా ఇవ్వడం న్యాయస్థానానికి అనుమతించబడదని న్యాయస్థానం పేర్కొంది. కోర్టులు తెలియని మార్గంలో నడవడం ప్రమాదకరం మరియు అపాయకరమని, అలాంటి పనిని నిపుణుల సంస్థలకు వదిలివేయాలని అభిప్రాయపడింది.

201. ఇటీవల ఈ న్యాయస్థానం యొక్క ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం, ***ఇంటర్నెట్ మరియు మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా*** (పైన పేర్కొన్న) కేసులో మాలో ఒకరి (వి. రామసుబ్రమణియన్, న్యాయమూర్తి) ద్వారా మాట్లాడుతూ ఈ విధంగా గమనించింది:

> "**141**. ***కానీ ఇంకోచోట ఎత్తి చూపినట్లుగా, ఆర్‌బీఐచట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కరెన్సీ నిర్వహణకు ఆర్‌బీఐ ఏకైక అధికార భాండాగారం. సెక్షన్ 22(1) ప్రకారం బ్యాంకు నోట్లను జారీ చేసే మరియు భారత ప్రభుత్వం ద్వారా దానికి సరఫరా చేయబడిన కరెన్సీ నోట్లను జారీ చేసే ఏకైక హక్కు ఆర్‌బీఐ కి ఉంది మరియు వినియోగదారుల ధరల సూచిక పరంగా ద్రవ్యోల్బణ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన పాలసీ రేటును నిర్ణయించే ద్రవ్య విధాన కమిటీలో పాలుపంచుకోవడం ద్వారా దేశం యొక్క ద్రవ్య విధానాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.*** *అందువల్ల, ఋణ వ్యవస్థ లేదా చెల్లింపు వ్యవస్థలో భాగంగా చెప్పబడిన కార్యాచరణ ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగించే లేదా దానిపై ప్రభావం చూపే ఏదైనాఆర్‌బీఐచే నియంత్రించబడుతుంది*

లేదా నిషేధించబడుతుంది. సెక్షన్ 3(1) లో కనిపించే "కరెన్సీ నిర్వహణ" అనే వ్యక్తీకరణ తప్పనిసరిగా చట్టంలో కరెన్సీగా గుర్తించబడిన వాటి నిర్వహణకు మాత్రమే పరిమితం కానవసరం లేదు, నకిలీ లేదా కరెన్సీ పాత్రను పోషించగల వాటి మీద అధికార సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

202. కరెన్సీ నిర్వహణకు ఆర్‌బిఐ ఏకైక అధికార భాండాగారం అని ఈ న్యాయస్థానం అభిప్రాయపడింది. ఇది బ్యాంకు నోట్లను జారీ చేయడానికి మరియు భారత ప్రభుత్వం ద్వారా దానికి సరఫరా చేయబడిన కరెన్సీ నోట్లను జారీ చేయడానికి కూడా ఏకైక హక్కును కలిగి ఉంది. దేశ ద్రవ్య విధానాన్ని రూపొందించడంలో ఆర్‌బీఐ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడింది.

పైన పేర్కొన్న సూత్రాలను ప్రస్తుత కేసుకు అన్వయించడం

203. కరెన్సీ నోట్ల నిర్వహణ మరియు జారీ చేయడంలో, అలాగే దేశ ద్రవ్య విధానాన్ని అభివృద్ధి చేయడంలో ఆర్‌బిఐకి కేటాయించిన పాత్రను ఈ న్యాయస్థానం స్థిరంగా గుర్తిస్తోందని

స్పష్టమవుతుంది. కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణ మరియు దేశ ద్రవ్య విధానాన్ని అభివృద్ధి చేయడంలో ఆర్‌బిఐయొక్క ప్రాథమిక స్థితికి సంబంధించి మేము పైన పేర్కొన్న తీర్పులను ప్రస్తావించాము. ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి సంబంధించిన విషయానికి వస్తే, అది కేంద్రీయ బోర్డ్ సిఫార్సుపై తీసుకోవలసి ఉంటుంది. అందువల్ల, ఆర్‌బిఐచట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2)లో అంతర్నిర్మిత రక్షణ వ్యవస్థ ఉందని మేము గుర్తించాము, ఎందుకంటే ఆర్‌బిఐసిఫార్సుపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

204. ఇప్పటికే పైన చర్చించినట్లుగా, ఆర్‌బిఐ కి పెద్ద సంఖ్యలో నిపుణుల సలహాలు అందుబాటులో ఉన్నాయి. ఇది కరెన్సీకి సంబంధించిన అన్ని ఇతర విషయాల జారీ మరియు నిర్వహణలో మరియు దేశం యొక్క ద్రవ్య విధానాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్రను కలిగి ఉంది. ***హరక్‌చంద్ రతన్‌చంద్ బాంథియా మరియు ఇతరుల*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం తీర్పును మేము లాభదాయకంగా సూచించవచ్చు, ఈ కేసులో అధిక అధికార ప్రదానం గావింపబడటం చేత బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 నందలి సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (b) రాజ్యాంగవిరుద్ధమని రాజ్యాంగ ధర్మాసనం

కనుగొన్నప్పటికీ, ఆర్‌బిఐ తో చర్చించిన తర్వాత పరిపాలనాధికారి నిర్ణయం తీసుకొనే అంతర్నిర్మిత రక్షణ వ్యవస్థ ఉన్నదని కనుగొన్నందున బంగారం (నియంత్రణ) చట్టం, 1968 లోని సెక్షన్ 5 నందలి సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (a)ని సమర్థించింది.

205. ఆర్‌బిఐ చట్టం ప్రతినిధికి మార్గనిర్దేశం చేస్తుందా లేదా అనే ప్రశ్నను పరిగణనలోకి తీసుకోవడానికి, మొత్తం పథకం, లక్ష్యం మరియు చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అధికార ప్రదానాన్ని వ్యక్తీకరించే నిబంధన లేదా శాసనంలోని ఇతర నిబంధనలు, పీఠిక, పథకం లేదా చట్టం యొక్క అసలు లక్ష్యం నుండి మార్గదర్శకత్వం పొందవచ్చు. చట్టంలోని ఏదైనా భాగంలో మార్గదర్శకత్వం కనుగొనగలిగితే, అధికార ప్రదానం చెల్లుబాటు అయ్యేలా తీర్పునివ్వవచ్చు. అటువంటి విషయాలకు చాలా విలువ ఇవ్వాలి. పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలు నిపుణులు లేదా విశేషజ్ఞుల సంస్థలు కాదని స్థిరంగా చెప్పబడింది. వారు ప్రాతినిధ్యం వహించే ప్రజల ఆకాంక్షలు, అంచనాలు మరియు అవసరాలను కనుగొనే కళలో వారు నైపుణ్యం కలిగి ఉన్నారు. సాంకేతిక మరియు పరిస్థితుల చిక్కులకు బదులుగా సాధారణ సూత్రాలు, విస్తృత లక్ష్యాలు మరియు ప్రాథమిక సమస్యలకు సంబంధించిన విషయాలలో వారు

బాగా పని చేస్తారని తెలిపారు, వీటిని పూర్తి సమయం నిపుణులైన కార్యనిర్వాహక సంస్థలు మరియు ప్రత్యేక ప్రభుత్వ సేవకులకు వదిలివేయడం మంచిది.

206. పైన ఇప్పటికే చర్చించినట్లుగా, బ్యాంకు నోట్ల జారీని నియంత్రించడానికి ఆర్‌బిఐఏర్పాటు చేయబడింది. ఆర్‌బిఐ అనేది ద్రవ్య మరియు ఆర్థిక విధానాలకు సంబంధించి వివిధ విధులు అప్పగించిబడిన నిపుణుల సంస్థ. ఆర్‌బిఐచట్టం యొక్క పద్ధకాన్ని పరిశీలిస్తే కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణకు సంబంధించిన విషయాలలో దాని ప్రాథమిక పాత్ర ఉందని తెలుస్తుంది.కాబట్టి, శాసనం యొక్క విషయం మరియు చట్టంలోని ఇతర నిబంధనల నుండిఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) లోని అధికార వినియోగానికి తగిన మార్గదర్శకత్వం ఉందని మేము గుర్తించాము. ఏదైమైనా, పైన ఇప్పటికే చర్చించినట్లుగా, పార్లమెంటు ఆర్‌బిఐసిఫార్సు అనే అంతర్నిర్మిత రక్షణను అందించింది. ఆర్థిక, ద్రవ్య మరియు విత్త విధానాలకు సంబంధించినంతవరకు, అవసరమైన పరిజ్ఞానం ఉన్న నిపుణులకు ఇది వదిలివేయడం ఉత్తమం. ఆర్‌బీఐతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రంగంలో నిపుణులతో కూడిన బృందాలను కలిగినవి. అందువల్ల, నిపుణులకు వదిలివేయవలసిన ప్రాంతంలోకి న్యాయస్థానం ప్రవేశించడం సరైనది కాదు.

207. పీఠికతో పాటు పథకం మరియు ఆర్‌బీఐచట్టం యొక్క లక్ష్యాలలో తగిన మార్గదర్శకత్వం ఉందని మేము పరిగణిస్తున్నాము. పైన ఇప్పటికే చర్చించినట్లుగా, స్లైయిట్‌జాకెట్ ఫార్ములా (సంకుచిత ఫార్ములా) ఉండకూడదు మరియు అధిక అధికారం ఇవ్వబడిందా లేదా అనే ప్రశ్న పరిశీలనలో ఉన్న చట్టం యొక్క పథకం, లక్ష్యం మరియు ప్రయోజనం ఆధారంగా నిర్ణయించబడాలి.

208. పరిగణించాల్సిన మరో విషయం, ఈ అధికార బదిలీ ఏ విధమైన సంస్థకు చేయబడుతున్నది అని. ప్రస్తుత కేసులో అధికార బదిలీ కేంద్ర ప్రభుత్వానికి జరిగినది ఏదైనా సాధారణ సంస్థకు కాదు.

209. ***బిర్లా కాటన్, స్పిన్నింగ్ మరియు వీవింగ్ మిల్స్ ఢిల్లీ*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం యొక్క ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం, పన్నులు చెల్లించే వారితో సహా ప్రజలకు బాధ్యత వహించే ఎన్నికైన సంస్థకు అధికార బదిలీ జరిగినదని పేర్కొంది. కౌన్సిలర్లు ప్రతి నాలుగేళ్లకోసారి ఎన్నికలకు వెళ్లాలని గమనించారు. కౌన్సిలర్లు అసమంజసంగా ప్రవర్తిస్తే, ఆ ప్రాంత వాసులు దీనిని పరిగణనలోకి తీసుకుంటే, తదుపరి ఎన్నికలలో వారిని పదవీచ్యుతులని

చేయవచ్చని కూడా గమనించబడింది. ఎన్నికైన కౌన్సిలర్లు అసమంజసంగా వ్యవహరించడం మరియు అసమంజసమైన పన్నుల రేట్లను నిర్ణయించడంపై ఇది గొప్ప నియంత్రణ అని ఈ న్యాయస్థానం గుర్తించింది. ఇలాంటి విషయాల్లో అసమంజసంగా ప్రవర్తించే ప్రజాప్రతినిధులను ఇలా శిక్షించడం ప్రజాస్వామ్య పద్ధతి అని అభిప్రాయపడింది.

210. ప్రస్తుత సందర్భంలో కూడా, అధికార బదిలీ జరిగినది కేంద్ర ప్రభుత్వానికి, అంటే దేశంలోని అత్యున్నత కార్యనిర్వాహక సంస్థకి. ప్రభుత్వం పార్లమెంటుకు బాధ్యత వహించే పార్లమెంటరీ వ్యవస్థ మనకు ఉంది. కార్యనిర్వాహకవర్గం తన చట్టపర అధికారాన్ని అమలు చేస్తున్నప్పుడు సహేతుకంగా ప్రవర్తించకపోతే, అటువంటి విషయాలలో అసమంజసంగా ప్రవర్తించే ఎన్నికైన ప్రజాప్రతినిధులను పొరులచే ఎన్నుకోబడిన పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులుశిక్షించడం ప్రజాస్వామ్య పద్ధతి.

211. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే, ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) మితిమీరిన అధికార బదిలీకి గురికాదని మేము భావిస్తున్నాం.

సమస్య నం.(iii): నిర్ణయాత్మక ప్రక్రియ చట్టరీత్యా లోపభూయిష్టమైనందున నవంబర్ 8, 2016 నాటి ఆక్షేపిత నోటిఫికేషన్ కొట్టివేయతగినదా?

212. కేంద్ర బోర్డు సిఫార్సులు చేసే దశలోనూ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే దశలోనూ సంబంధిత కారకాలను పట్టించుకోకుండా మరియు అసంబద్ధమైన వాటిని తప్పించకుండా తీసుకున్న నిర్ణయాత్మక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్ల తరపున కోరడం జరిగింది. ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) పథకం ప్రకారం, ఈ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం నుండి కాకుండా కేంద్రీయ బోర్డ్ నుండి ఉద్భవించాల్సిన అవసరం ఉందని కూడా కోరడమైనది. పిటిషనర్ల ప్రకారం, ప్రస్తుత కేసులో, కేంద్ర ప్రభుత్వం 2016 నవంబరు 7 వ తేదీ నాటి లేఖను అనుసరించి, బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసి సిఫార్సు చేయాలని సూచించింది, మరుసటి రోజున, అంటే నవంబర్ 8, 2016 వ తేదీన హడావుడిగా సమావేశం ఏర్పాటు చేయడమైంది, ఈ సమావేశంలోనే డీమోనిటైజేషన్‌ను సిఫారసు చేయాలని బోర్డు నిర్ణయించింది మరియు కొన్ని గంటల్లోనే, గౌరవనీయ ప్రధానమంత్రి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

213. హడావిడిగా కేంద్ర ప్రభుత్వం సిఫార్సును కోరిన విధానం, ఆపై కేంద్ర బోర్డు చేసిన హడావిడి విధానాన్ని పరిగణనలోకి తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నిర్ణయం తీసుకున్నందున, కేంద్ర బోర్డు లేదా కేంద్ర క్యాబినెట్ కి సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని, అసంబద్ధమైన అంశాలను దూరం పెట్టే ఎటువంటి అవకాశం లేదని సమర్పించబడింది. అందువల్ల, ఈ నిర్ణయం పూర్తిగా ఏకపక్ష పద్ధతిలో తీసుకోబడిందని మరియు ఏకపక్షంగా ఉన్న కారణంగా ఆక్షేపిత నోటిఫికేషన్‌ను పక్కన పెట్టడానికి తగినదని సమర్పించబడింది. కేంద్రీయ బోర్డు సమావేశంలో, 1949 నిబంధనల ప్రకారం కోరం లేదని పిటిషనర్ల వాదన కూడా ఉంది.

214. దీనికి విరుద్ధంగా, ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2)లో జంట అవసరాలు ఉన్నాయని ప్రతివాదుల సమర్పణ, అనగా (i) కేంద్రీయ బోర్డ్ సిఫార్సు; మరియు (ii) కేంద్ర ప్రభుత్వ నిర్ణయం. ప్రస్తుత సందర్భంలో ఈ రెండు అవసరాలు సంతృప్తి చెందాయని సమర్పించబడింది. ప్రస్తుత చర్య వంటి చర్యలో, గోప్యత మరియు వేగం చాలా ముఖ్యమైనవి అని సమర్పించబడింది.

న్యాయ సమీక్ష పరిధి

215. ***టాటా సెల్యులార్*** (పైన పేర్కొనబడిన) కేసులో న్యాయ సమీక్ష పరిధికి సంబంధించిన చట్టం చాలా బాగా స్పటికీకరించబడింది. పేర్కొన్న కేసులో, న్యాయస్థానం యొక్క విధి చట్టబద్ధతకు సంబంధించిన ప్రశ్నకు మాత్రమే పరిమితం చేసుకోవాలని ఈ న్యాయస్థానం పేర్కొంది. నిర్ణయం తీసుకునే వ్యవస్థ తన అధికారాలను అధిగమించిందా, చట్ట తప్పిదానికి పాల్పడిందా, సహజ న్యాయ నియమాల ఉల్లంఘనకు పాల్పడిందా, సహేతుకమైన న్యాయస్థానం ఏదీ చేరుకోని నిర్ణయానికి చేరుకుందా లేదా తన అధికారాలను దుర్వినియోగం చేసిందా అనేది దానికి సంబంధించినది. ఒక నిర్దిష్ట విధానం లేదా ఆ విధానాన్ని నెరవేర్చడంలో తీసుకున్న నిర్దిష్ట నిర్ణయం న్యాయమైనదో కాదో నిర్ణయించడం న్యాయస్థానం పని కాదని న్యాయస్థానం పేర్కొంది. ఆ నిర్ణయాలను తీసుకున్న తీరుతో మాత్రమే న్యాయస్థానం సంబంధం కలిగిఉంటుంది.

216. న్యాయ సమీక్ష పరిధిపై వివిధ తీర్పులను ప్రస్తావించిన తర్వాత, న్యాయస్థానం ఈ విధంగా సమాహారం చేసింది:

> **"94**. పైవాటి నుండి తీసుకోదగిన సూత్రాలు:

(1) ఆధునిక ధోరణి పరిపాలనా చర్యలో న్యాయపరమైన నిగ్రహాన్ని సూచిస్తుంది.

(2) న్యాయస్థానం అప్పీల్ కోర్టుగా కూర్చోదు కానీ నిర్ణయం తీసుకున్న విధానాన్ని సమీక్షిస్తుంది.

(3) న్యాయస్థానానికి పరిపాలనా నిర్ణయాన్ని సరిచేసే నైపుణ్యం లేదు. పరిపాలనా నిర్ణయం యొక్క సమీక్ష అనుమతించబడితే, అది దాని స్వంత నిర్ణయాన్ని భర్తీ చేస్తుంది, అవసరమైన నైపుణ్యం లేకుండా అది తప్పు కావచ్చు.

(4) టెండర్ ఆహ్వానం యొక్క నిబంధనలు న్యాయ పరిశీలనకు అనుమతించబడవు ఎందుకంటే టెండర్‌కు ఆహ్వానం కాంట్రాక్ట్ రంగంలో ఉంటుంది. సాధారణంగా చెప్పాలంటే, టెండర్‌ను అంగీకరించడం లేదా కాంట్రాక్టును ఇవ్వడం అనే నిర్ణయం అనేక శ్రేణుల ద్వారా చర్చల ప్రక్రియ ద్వారా చేరుకుంటుంది. చాలా

తరచుగా, అటువంటి నిర్ణయాలు నిపుణులచే గుణాత్మకంగా తీసుకోబడతాయి.

(5) ప్రభుత్వానికి ఒప్పంద స్వేచ్ఛ ఉండాలి. మరో మాటలో చెప్పాలంటే, పరిపాలనా గోళంలో లేదా పాక్షిక-పరిపాలన రంగంలో పనిచేసే ఒక పరిపాలనా సంస్థకి దాని కీళ్లల్లో మృడత్వం సజావుగా పని చేయడానికి అవసరం. ఏది ఏమైనప్పటికీ, నిర్ణయం వెడ్నెస్‌బరీ యొక్క సహేతుకత సూత్రం (పైన చూపిన ఇతర వాస్తవాలతో సహా) యొక్క అన్వయం ద్వారా మాత్రమే పరీక్షించబడకూడదు ఏకపక్షంగా కానీ పక్షపాతంతో ప్రభావితం కాని లేదా దురభిమానాలచే ప్రేరేపించబడకుండా ఉండాలి.

(6) రద్దు నిర్ణయాలు పరిపాలనపై అధిక పరిపాలనా భారాన్ని మోపవచ్చు మరియు పెరిగిన మరియు పరిమితి లేని వ్యయానికి దారితీయవచ్చు.

ఈ సూత్రాల ఆధారంగా మేము ఈ కేసు యొక్క వాస్తవాలను పరిశీలిస్తాము ఎందుకంటే అవి సరైన సూత్రాలుగా మాకుఅగుపించాయి.

217. న్యాయ సమీక్ష పరిధికి సంబంధించి బార్‌లో వివిధ అధికారాలను ఉదహరించినప్పటికీ, వివిధ తీర్పులను సూచించాల్సిన అవసరం మాకు లేదు. మేము ***రష్మీ మెటాలిక్స్ లిమిటెడ్ మరియు మరొకరు వర్సెస్ కోల్‌కతా మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరియు ఇతరులు***[62] కేసులో ఈ న్యాయస్థానం యొక్క తీర్పును లాభదాయకంగా సూచించవచ్చు, పై తీర్పులో న్యాయస్థానం ***టాటా సెల్యులార్*** (పైన పేర్కొనబడిన) కేసులో తీర్పు ద్వారా విషయాన్ని చట్టం కవర్ చేసినప్పుడు అనేక తీర్పులని సూచించడాన్ని తిరస్కరించింది.

218. కాబట్టి, మా విచారణ, ***టాటా సెల్యులార్*** (పైన పేర్కొన్న) విషయంలో నిర్దేశించిన పరిమిత కారణాలపై మాత్రమే పరిమితమ చేసి నిర్ణయం తీసుకునే ప్రక్రియను పరిశీలన చేయాల్సి ఉంటుంది.

ఆర్థిక విధానంపై న్యాయ జోక్యం యొక్క పరిధి

219. ప్రమేయం ఉన్న సమస్య దేశ ద్రవ్య మరియు ఆర్థిక విధానానికి సంబంధించినది కాబట్టి, ఈ న్యాయస్థానం యొక్క కొన్ని ఇతర తీర్పుల ద్వారా కూడా మేము మార్గనిర్దేశం చేసుకుంటాం.

220.*M/s ప్రాగ్ ఐస్ &ఆయిల్ మిల్స్ మరియు మరొకరువర్సెస్యూనియన్ ఆఫ్ ఇండియా*[3] కేసులో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం యొక్క క్రింది పరిశీలనలను మేము లాభదాయకంగా సూచించవచ్చు**:**

> **"24.** దేశంలోని వివిధ ప్రాంతాలలో చమురు ఉత్పత్తిదారులు మరియు అమ్మకందారులు నష్టపోతారు, తద్వారా వారు ఆవనూనెను ఉత్పత్తి చేయడం లేదా వ్యాపారం చేయడం మానేస్తారని మాకు ఎత్తిచూపే సుదీర్ఘ వాదనలను మేము విన్నాము. ఇది చాలా సహజంగానే, ఆవనూనె అంతిమంగా ఎన్నడూ లేనంతగా కొరతగా మారి వినియోగదారులపై దాని పర్యవసానాలను కలిగిస్తుందని చెప్పబడినది. ***ఆర్థిక విధానానికి సంబంధించిన విషయాలపై తీర్పులో కూర్చోవడం ఈ న్యాయస్థానం లేదా ఏ న్యాయస్థానం యొక్క విధి అని మేము భావించడం లేదు, వాటిని***

నిర్ణయించడానికి తప్పనిసరిగా ఆనాటి ప్రభుత్వానికి వదిలివేయాలి. వాటిలో చాలా వరకు, ధరల స్థిరీకరణ యొక్క ప్రమాణంగా తప్పనిసరిగా ఉండి, అంతిమ ఫలితాల అంచనాకు సంబంధించిన అంశాలు, వీటిపై నిపుణులు కూడా తీవ్రంగా తప్పు చేయవచ్చు మరియు నిస్సందేహంగా విభేదిస్తారు. నిపుణుల సహాయం లేకుండా న్యాయస్థానాలు ఖచ్చితంగా వాటిని నిర్ణయిస్తాయని ఆశించలేము.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

221. ***ఆర్. కె. గార్గ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా***[64] కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనం క్రింది విధంగా పేర్కొంది:

"8. సమాన ప్రాముఖ్యత కలిగిన మరొక నియమం ఏమిటంటే, ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించిన చట్టాలను వాక్ స్వాతంత్ర్యం, మతంస్వాతంత్ర్యం మొదలైన పౌర హక్కులను స్పృశించే చట్టాల కంటే ఎక్కువ విస్తృతితో చూడాలి. ఇది హోమ్స్, J. వంటి వారు చెప్పినట్లు

చట్టసభకుకొంత మేర స్వేచ్ఛని అనుమతించాలి, ఎందుకంటే డానికి ఏదైనా సిద్ధాంతం లేదా స్ట్రెయిట్-జాకెట్ (సంకుచిత) ఫార్ములా ద్వారా పరిష్కారాన్ని అంగీకరించని సంక్లిష్ట సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది మరియు ఆర్థిక విషయాలతో వ్యవహరించే చట్టం విషయంలో ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది, ఇక్కడ, పరిష్కరించాల్సిన సమస్యల స్వభావం, ప్రాథమిక మానవ హక్కులు ప్రమేయం ఉన్న ఇతర రంగాల కంటే ఆర్థిక నియంత్రణ రంగంలో శాసనపరమైన నిర్ణయానికి న్యాయపరమైన గౌరవం ఇవ్వడానికి న్యాయస్థానం ఎక్కువ మొగ్గు చూపుతుంది. ....."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

222. మళ్ళీ, ***శ్రీ సీతారాం షుగర్ కంపెనీ లిమిటెడ్ మరియు మరొకరు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు[65]*** కేసులో ఈ న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం ఈ విధంగా గమనించింది:

"57. ***న్యాయ సమీక్ష ఆర్థిక విధానానికి సంబంధించిన అంశాలకు సంబంధించినది కాదు. న్యాయస్థానం తన తీర్పును శాసనసభ లేదా దాని ఏజెంట్ల పరిధిలోని అంశాలకు ప్రత్యామ్నాయం చేయదు. న్యాయస్థానం తన స్వంత అభిప్రాయాల ద్వారా "నిపుణుడి అనుభూతిని" భర్తీ చేయదు.***శాసనసభ తన అధికార పరిధిలో పని చేసి, అధికారాన్ని ఏజెంట్‌కు అప్పగించినప్పుడు, ***అది సహేతుకత యొక్క పరీక్షను సంతృప్తిపరిచే విధంగా నిశ్చయాత్మకమైన వాస్తవాలను కనుగొనడానికి ఏజెంట్‌కు అధికారం ఇవ్వవచ్చు.*** అటువంటి కేసులన్నింటిలో, న్యాయ విచారణ అనేది వాస్తవం యొక్క నిర్ధారణలు సహేతుకంగా సాక్ష్యాధారాలపై ఆధారపడి ఉన్నాయా మరియు అటువంటి పరిశోధనలు దేశం యొక్క చట్టాలకు అనుగుణంగా ఉన్నాయా అనే ప్రశ్నకు పరిమితం చేయబడింది. *గుప్తా షుగర్ వర్క్స్*లో న్యాయమూర్తి జగన్నాథ శెట్టి చెప్పినట్లుగా, [1987 సప్ SCC 476, 481] : (SCC పేజీ. 479, పేరా 4)

"... న్యాయస్థానం చార్టర్డ్ అకౌంటెంట్ లాగా లేదా ఆదాయపు పన్ను అధికారిలా వ్యవహరించదు. న్యాయస్థానం ఏదైనా వ్యక్తిగత కేసు లేదా ఏదైనా నిర్దిష్ట సమస్యకు సంబంధం ఉన్నది కాదు. నిర్ణయించిన ధర చట్టం ద్వారా అందించబడిన పరిగణనలకు తగినట్లుగా ఉందో లేదో మాత్రమే న్యాయస్థానం పరిశీలిస్తుంది. మరియు సంకల్పం నుండి అదనపు విషయాలు మినహాయించబడ్డాయా చూస్తుంది.""

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

223. ఇటీవల, ***స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (రిజిస్టర్డ్) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్***[66] కేసులో ఈ న్యాయస్థానం ఆర్థిక మరియు ఆర్థిక నియంత్రణ చర్యల యొక్క న్యాయపరమైన సమీక్ష పరిధికి సంబంధించి సమస్యను పరిగణనలోకి తీసుకోవాల్సిన సందర్భాన్ని కలిగి ఉంది. ఈ న్యాయస్థానం ఈ విధంగా గమనించింది:

"**69**. జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఏది ఉత్తమమైనది మరియు ఆర్థిక ఉపశమనాలు/ప్యాకేజీలను ఏ పద్ధతిలో మరియు ఏ మేరకు రూపొందించాలి, అందించాలి మరియు అమలు చేయాలి అనేది అంతిమంగా నిపుణుల సహాయం మరియు సలహాపై ప్రభుత్వం మరియు ఆర్బిఐ ద్వారా నిర్ణయించబడుతుంది. ఇది ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని నిర్ణయానికి సంబంధించిన అంశం. ఇటువంటి విషయాలు సాధారణంగా న్యాయ సమీక్ష అధికారాన్ని ఆకర్షించవు. కొన్ని తరగతి/రంగం అటువంటి ప్యాకేజీలు/విధాన నిర్ణయాలతో సమ్మతించకపోవచ్చు మరియు/లేదా సంతృప్తి చెందకపోవచ్చు కాబట్టి, అటువంటి విధానం దుష్ప్రవర్తన, ఏకపక్షం, అన్యాయం మొదలైన వాటి యొక్క ప్రాతిపదికన తప్పుగా ఉంటే తప్ప, న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించి, న్యాయస్థానాలు సాధారణంగా విధాన నిర్ణయాలలో జోక్యం చేసుకోవు.

70. న్యాయమూర్తులు మరియు న్యాయస్థానాల న్యాయవాదులు వారి శిక్షణ మరియు నైపుణ్యం కారణంగా ఎక్కువ జ్ఞానం కలిగి ఉంటారని ఊహించలేని విషయాలు ఉన్నాయి. న్యాయమూర్తులు రంగం ఆర్థిక మరియు ఆర్థిక నియంత్రణ చర్యలు విషయాలలో నిపుణులు కానందున న్యాయమూర్తులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

71. ఒక చర్యకు బదులుగా మరొక చర్యను తీసుకునే నిర్ణయంలో ప్రభుత్వాన్ని ప్రేరేపించిన కారణాల సరైనదా కాదా అనేది న్యాయ సమీక్షలో చూడాల్సిన అంశం కాదు మరియు అటువంటి విచారణకు న్యాయస్థానం సరైన వేదిక కాదు. వివిధ కోణాల్లోని అంశాలను పరిశీలించిన తర్వాత ఏ విధానాన్ని అవలంబించాలో దాన్ని మాత్రమే అవలంబించగలదు కాబట్టి విధాన నిర్ణయాన్ని ప్రభుత్వానికే వదిలివేయాలి. ప్రభుత్వ నిర్ణయం యొక్క ఔచిత్యాన్ని అంచనా వేయడంలో ప్రభుత్వం నుండి రెండవ దృక్పథం సాధ్యమైనప్పటికీ న్యాయస్థానం జోక్యం చేసుకోలేదు.

72. విధానం యొక్క చట్టబద్ధత న్యాయ సమీక్షకు సంబంధించిన అంశం,విధాన జ్ఞానం లేదా సవ్యత కాదు. ప్రభుత్వ విధానం యొక్క న్యాయ సమీక్ష యొక్క పరిధి ఇప్పుడు బాగా నిర్వచించబడింది. విధానం యొక్క ఖచ్చితత్వం, స్థిరత్వం మరియు సముచితతను పరిశీలించే అప్పీలేట్ అథారిటీగా న్యాయస్థానాలు పని చేయవు మరియు పనిచేయరాదు లేదా కార్యనిర్వాహకులు రూపొందించడానికి అర్హులైన పాలసీ విషయాలపై కార్యనిర్వాహకులకు న్యాయస్థానాల సలహాదారులుగా ఉండరు."

224. సంబంధిత వాస్తవాలు మరియు పరిస్థితుల ఆధారంగా లేదా నిపుణుల సలహా ఆధారంగా ప్రభుత్వం రూపొందించిన ఏ అభిప్రాయానికి న్యాయస్థానం జోక్యం చేసుకోదని ఈ న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక అధికారి యొక్క చర్య ఏకపక్షంగా మరియు ఏదైనా రాజ్యాంగ, చట్టబద్ధమైన లేదా ఇతర చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినప్పుడు మాత్రమే న్యాయస్థానం జోక్యం చేసుకునే హక్కును కలిగి ఉంటుంది. ప్రభుత్వం తన విధానాన్ని రూపొందించినప్పుడు, అది అనేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది మరియు నిపుణుల

అభిప్రాయంపై కూడా ఆధారపడి ఉంటుంది, ఇది స్పష్టమైన ఏకపక్ష కారణాలుంటే తప్ప జోక్యం చేసుకోకూడదు. కార్యనిర్వాహక విభాగం మరియు చట్టసభకు ఆర్థిక విధానానికి సంబంధించిన విషయాలలో న్యాయస్థానం పెద్ద వెసులుబాటును కల్పిస్తుంది. ఈ విషయంలో P.T.R. ఎక్స్‌పోర్ట్స్ (మద్రాస్) ప్రై. లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు67 మరియు బజాజ్ హిందుస్థాన్ లిమిటెడ్ వరసే సర్ షాదీ లాల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మరియు మరొకరు (పైన పేర్కొనబడిన) కేసుల్లో ఈ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను ప్రస్తావించవచ్చు.

225. ఆర్థిక విధానానికి సంబంధించిన తత్సంబంధిత విషయాలపై తీర్పులకై కూర్చోవడం ఈ న్యాయస్థానం లేదా మరే ఇతర న్యాయస్థానం యొక్క విధి కాదు మరియు అటువంటి ఆర్థిక విషయాలలో నిర్ణయం తీసుకోవడాన్ని తప్పనిసరిగా ఆనాటి ప్రభుత్వానికి వదిలివేయాలి. అంతిమ ఫలితాల అంచనాకు సంబంధించి అటువంటి నిపుణులు కూడా తీవ్రంగా తప్పు చేయవచ్చు మరియు నిస్సందేహంగా విభేదిస్తారు. నిపుణుల సహాయం లేకుండా న్యాయస్థానాలు ఖచ్చితంగా వాటిని నిర్ణయిస్తాయని ఆశించలేము.

ప్రస్తుత కేసులో పైన పేర్కొన్న సూత్రాల అన్వయం

226. అందువల్ల, ప్రస్తుతం ఉన్నటువంటి కేసులో లాగా న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించేటప్పుడు, జోక్యం యొక్క పరిధి ఇంకా తక్కువగా ఉంటుంది. పైన పేర్కొన్న తీర్పులలో పేర్కొన్న సూత్రాలను వర్తింపజేస్తూ, ప్రస్తుత కేసులో నిర్ణయం తీసుకునే విధానం లోపభూయిష్టంగా ఉందా లేదా అని మనం పరిశీలించాలి. నిర్ణయం తీసుకునే ప్రక్రియలో చట్టవిరుద్ధంగా ఉందో లేదో తెలుసుకోవడానికి మాత్రమే మా విచారణ పరిమితం కావాలి, అంటే నిర్ణయాధికారులు నిర్ణయాధికారాన్ని నియంత్రించే చట్టాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నారా మరియు నిర్ణయం తీసుకునే ప్రక్రియ అహేతుకత చేత అంటే, అంటే వెడ్నెస్‌బరీ సూత్రాల వల్ల బాధింపబడిందా. వర్తింపజేయవలసిన పరీక్ష ఏమిటంటే, సంబంధిత చట్టంపై సరిగ్గా వ్యవహరించిన మరియు సహేతుకంగా వ్యవహరించిన అధికారి ఈ నిర్ణయానికి రాలేకపోయేవారు, మరియు విధాన మరియు విధానపరమైన తప్పు జరిగిందా అనే విషయం.

227. నవంబర్ 7, 2016 నాటి లేఖ, నవంబర్ 8, 2016 నాటి కేంద్రీయ బోర్డ్ మీటింగ్ యొక్క మినిట్స్ మరియు నవంబర్ 8, 2016 నాటి కేబినెట్ సమావేశానికి సంబంధించిన నోట్ లను ఈ న్యాయస్థానం పరిశీలిస్తే తప్ప, విముద్రీకరణను సిఫారసు చేయాలని నిర్ణయించేటప్పుడు కేంద్రీయ బోర్డు మరియు విముద్రీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేటప్పుడు కేంద్ర

ప్రభుత్వం సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని అసంబద్ధమైన అంశాలను విస్మరించాయా లేదా అనే విషయంలో న్యాయస్థానం సంతృప్తి చెందడం సాధ్యం కాదు. తీర్పు/ఆదేశానికి సంబంధించిన విషయాలను మూసివేస్తున్నప్పుడు, మా పరిశీలన కోసం సంబంధిత రికార్డులను సమర్పించాలని మేము యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఆర్బిఐని ఆదేశించాము. దీని ప్రకారం ప్రతివాదులు రికార్డులు తయారు చేశారు.

228. మేము మొత్తం రికార్డును పరిశీలించాము, అనగా నవంబర్ 7, ఆర్బిఐ గవర్నర్ కు 2016 న సెక్రెటరీ, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్రాసిన లేఖ, 8 వ నవంబర్ 2016 తేదీ నాటి కేంద్రీయ బోర్డ్ సమావేశపు మినిట్స్, నవంబర్ 8, 2016 నాటి ఆర్బిఐ సిఫార్సులు మరియు 8 నవంబర్ 2016 న జరిగిన క్యాబినెట్ మీటింగ్ యొక్క నోట్.

229. సెక్రటరీ, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆర్‌బిఐ గవర్నర్‌కు పంపిన 2016 నవంబర్ 7 వ తేదీ నాటి లేఖను పరిశీలిస్తే, నకిలీ కరెన్సీ వ్యాప్తి మరియు నల్ల ధనం ఉత్పాదనకి సంబంధించి భారత ప్రభుత్వం తన ఆందోళనను పంచుకున్నట్లు తెలుస్తుంది. నకిలీ భారతీయ కరెన్సీ నోట్లు (FakeIndianCurrencyNotes - FICN)

రూ.500/- మరియు రూ.1000/- డినామినేషన్లలో ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నవని సూచించబడింది. అధిక విలువ కలిగిన నోట్ల ప్రభావం ఆర్థిక వ్యవస్థపై చాలా ప్రతికూలంగా ఉందని కూడా ఎత్తి చూపారు. 2012 లో రెవెన్యూ శాఖ బ్లాక్ మనీపై శ్వేతపత్రం ప్రస్తావిస్తూ, నగదు రూపంలో జరిపిన లావాదేవీలు ఎలాంటి ఆడిట్ ట్రయల్‌ను వదలవు కాబట్టి నగదు ఎప్పుడూ నల్లధనాన్ని సులభతరం చేస్తుందని పేర్కొంది. శ్వేతపత్రం దేశం యొక్క షాడో ఆర్థిక వ్యవస్థ (చీకటి వ్యాపారాలు, అక్రమ వ్యాపారాలు) యొక్క పరిమాణంలో పెరుగుదలను కూడా సూచిస్తుంది మరియు ఒక సమాంతర షాడో ఆర్థిక వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాణాధారాలను నాశనం చేస్తుంది మరియు తినేస్తుంది.

230. పేర్కొన్న కమ్యూనికేషన్ తదుపరి ఈ కోర్టులోని ఇద్దరు మాజీ న్యాయమూర్తుల నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) యొక్క ఏర్పాటుని సూచిస్తుంది, ఈ బృందం నగదు ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన పరిశీలనలు చేసింది. ఆర్థిక వ్యవస్థలో నల్లధనాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఇది మరింత సూచిస్తుంది. పైన పేర్కొన్న అంశాలను ఎత్తి చూపిన తర్వాత, పైన పేర్కొన్న అంశాలను గమనించి, అవసరమైన సిఫార్సులు చేయడం గురించి ఆలోచించాలని లేఖకేంద్రీయ బోర్డ్‌కు సలహా ఇస్తుంది. పైన పేర్కొన్న సూచనలను ప్రజలు

మరియు వ్యాపార సంస్థలకు వీలైనంత తక్కువ ఇబ్బంది కలిగేలా మరియు చిక్కులు లేకుండా ఉండేలా ఒక ముసాయిదా (డ్రాఫ్ట్) పద్ధకాన్ని సిద్ధం చేయమని ఆర్బిఐ ని లేఖ కోరింది.

231. మేము 8 నవంబర్ 2016 న జరిగిన ఆర్బిఐయొక్క కేంద్రీయ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ యొక్క ఐదు వందల అరవై ఒకటవ (561 వ) మీటింగ్ యొక్క మినిట్లను కూడా పరిశీలించాము. 2016 నవంబర్ 7 నాటి కమ్యూనికేషన్ డిప్యూటీ గవర్నర్ ద్వారా కేంద్రీయ బోర్డు ముందు ఉంచబడిందని పేర్కొన్న మినిట్స్ చూపిస్తుంది. ఈ ప్రతిపాదనపై విస్తృత చర్చ జరిగింది. కేంద్రీయ బోర్డు ఈ చర్య యొక్క సాధకబాధకాలను పరిగణనలోకి తీసుకుంది. ఎలక్ట్రానిక్ చెల్లింపు పద్ధతుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక చేరిక ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిపాదిత దశ ఒక పెద్ద అవకాశాన్ని అందజేస్తుందని కూడా కేంద్రీయ బోర్డ్ పరిగణించింది, తద్వారా ప్రజలు నగదు వినియోగంపై బ్యాంకు ఖాతాలు మరియు ఎలక్ట్రానిక్ చెల్లింపు మార్గాల ప్రయోజనాలను చూస్తారు. ఈ అంశంపై గత ఆరు నెలలుగా కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా కేంద్రీయ బోర్డు సమావేశంలో లేవనెత్తిన చాలా అంశాలను పరిగణనలోకి తీసుకున్నారని పరిగణించింది.

232. సవివరమైన చర్చల తర్వాత, కేంద్రీయ బోర్డ్ రూ.500/- మరియు రూ.1000/- డినామినేషన్‌లోని ఇప్పటికే ఉన్న చెలామణిలో మరియు ఏదైనా సిరీస్ లోని బ్యాంక్ నోట్ల యొక్క చట్టబద్ధమైన టెండర్‌ను ఉపసంహరించుకోవాలని సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఆ తర్వాత, డిప్యూటీ గవర్నర్, నవంబర్ 8, 2016 నాటి కమ్యూనికేషన్ ద్వారా, కేంద్రీయ బోర్డ్ యొక్క పై సిఫార్సుల గురించి సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంకి తెలియజేశారు. అంతే కాదు, దాని అమలు కోసం ముసాయిదా పథకం కూడా పేర్కొన్న సిఫార్సులతో పాటు జతచేయబడింది.

233. మేము నవంబర్ 8, 2016 నాటి క్యాబినెట్ సమావేశాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి నోట్‌ను కూడా పరిశీలించాము. క్యాబినెట్ నోట్‌లో 2014-15 మరియు 2015-16 ఆర్థిక సర్వే ప్రకారం అందుబాటులో ఉన్న సంబంధిత డేటా మరియు నకిలీ కరెన్సీ వ్యాప్తి మరియు నల్లధనం ఉత్పత్తికి సంబంధించి ఇంటెలిజెన్స్ బ్యూరో యొక్క నివేదిక వివరాలు ఉన్నాయి. నల్లధనంపై 2012 శ్వేతపత్రానికి సంబంధించిన వివరాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ కోర్టుకు చెందిన ఇద్దరు మాజీ న్యాయమూర్తుల నేతృత్వంలోని సిట్ నివేదిక మరియు వారి

సిఫార్సులకు సంబంధించిన వివరాలు ఇందులో ఉన్నాయి. ఇది ఆర్‌బిఐ సిఫార్సును పరిగణనలోకి తీసుకుంటుంది.

234. రికార్డులో ఉన్న విషయాలను పరిశీలించిన తర్వాత, రూ.500/- మరియు రూ.1000/ విలువ కలిగిన ఇప్పటికే ఉన్న చెలామణిలో మరియు ఏదైనా సిరీస్ లోని బ్యాంకు నోట్ల చట్టబద్ధమైన టెండర్‌ను ఉపసంహరించుకోవాలని సిఫార్సు చేస్తున్నప్పుడు సంబంధిత అంశాలను కేంద్రీయ బోర్డ్ పరిగణనలోకి తీసుకుందని మేము భావిస్తున్నాము. అదేవిధంగా, విముద్రీకరణ నిర్ణయం తీసుకున్నప్పుడు సంబంధిత అంశాలన్నింటినీ క్యాబినెట్ ముందు పరిశీలనకు ఉంచారు. ప్రజలకు మరియు వ్యాపార సంస్థలకు వీలైనంత తక్కువ అసౌకర్యం కలిగేలాగా మరియు చిక్కులు లేని విధంగా డీమోనిటైజేషన్ ప్రతిపాదనను అమలు చేయడానికి ఒక ముసాయిదా పథకాన్ని కూడా విముద్రీకరణ సిఫార్సుతో పాటు ఆర్‌బిఐ తయారు చేసిందని గమనించాలి. ఇదే విషయాన్ని కేబినెట్ కూడా పరిగణనలోకి తీసుకుంది. అందుకని, నిర్ణయాత్మక ప్రక్రియ సంబంధిత కారకాలను పరిగణనలోకి తీసుకోకపోవడం మరియు అసంబద్ధమైన కారకాల నుండి తప్పించుకోవడం వల్ల బాధపడుతుందనే వాదనలో వాస్తవం లేదని మేము భావిస్తున్నాము.

235. 1949 నిబంధనల ప్రకారం ఆక్వాసరమైన కోరం లేదని పిటిషనర్ల వాదనకు సంబంధించి, 15 నవంబర్ 2022 మరియు 19 డిసెంబర్ 2018 నాటి ఆర్‌బిఐయొక్క రెండు అఫిడవిట్‌లలో, ఆర్బిఐ చట్టంలోని సెక్షన్ 26 సబ్ సెక్షన్ (2) మరియు 1949 నిబంధనలలోని నియమాలు 8 మరియు 10 కలిపి చదివినప్పుడు ఆవశ్యక ప్రక్రియను అనుసరించినట్లుగా ఒక క్రమ స్టేట్మెంట్ చేయబడినది.

236. కేంద్రీయ బోర్డ్ యొక్క మీటింగ్ యొక్క మినేట్స్ ను పరిశీలిస్తే సమావేశంలో ఎనిమిది మంది డైరెక్టర్లు ఉన్నారని కూడా చూపుతుంది, అయితే సమావేశానికి కోరం నలుగురు డైరెక్టర్లు, వీరిలో కనీసం ముగ్గురు ఆర్బిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(b) లేదా సెక్షన్ 8(1)(c) లేదా 12(4) ప్రకారం నామినేట్ చేయబడి ఉండాలి. 6 డిసెంబర్ 2022 న ఈ న్యాయస్థానం ముందు దాఖలు చేసిన అఫిడవిట్‌లో, ఇది ప్రత్యేకంగా కింది విధంగా గుర్తించబడింది:

> "6. సమాధానమిచ్చిన ప్రతివాది యొక్క కేంద్రీయ బోర్డ్ యొక్క 561 వ సమావేశం 08.11.2016 న న్యూఢిల్లీలో నిర్వహించబడింది మరియు అవసరమైన కోరంతో వ్యవహారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో, అప్పటి గవర్నర్ మరియు ఇద్దరు డిప్యూటీ గవర్నర్లు కాకుండా, ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(బి) కింద నామినేట్ చేయబడిన ఒక డైరెక్టర్,

ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 8(1) (సి) కింద నామినేట్ చేయబడిన ఇద్దరు డైరెక్టర్లు మరియు ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(డి) కింద నామినేట్ చేయబడిన ఇద్దరు డైరెక్టర్లు ఉన్నారు. ఆ విధంగా, సెక్షన్ 8(1)(బి) లేదా 8(1)(సి) కింద నామినేట్ చేయబడిన ముగ్గురు డైరెక్టర్లకు తక్కువ కాకుండా నలుగురు డైరెక్టర్ల అవసరమైన కోరం సమావేశానికి హాజరయ్యారు.

237. విషయానికి వస్తే, కోరం లేకపోవడం వలన 8 నవంబర్ 2016 నాటి కేంద్రీయ బోర్డ్ సమావేశం చెల్లుబాటు కాదనే వాదనలో వాస్తవం లేదు.

ఆర్బిఐ యొక్క సిఫార్సు

238. దీనికి సంబంధించి తదుపరి సమర్పణ ఏమిటంటే, ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) కింద నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం ఈ ప్రతిపాదన కేంద్రీయ బోర్డు నుండి రావాలి, కానీ ఈ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినందున సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ఉల్లంఘించబడిందనేది తదుపరి సమర్పణ. కేంద్రీయ బోర్డు సిఫార్సు మేరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది కాబట్టి కేంద్రీయ బోర్డు నుండే ఈ ప్రతిపాదన రావాలని వాదన.

239. ఇప్పటికే పైన చర్చించినట్లుగా, ద్రవ్య మరియు ఆర్థిక విధానాలకు సంబంధించి మరియు ముఖ్యంగా కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణకు సంబంధించిన అన్ని విషయాలలో ఆర్బిఐ కీలక పాత్రను కలిగి ఉంది. అంతేకాకుండా, ఆర్‌బిఐ చట్టంలోని 22, 24 మరియు 26 సెక్షన్‌లను పరిశీలిస్తే, కరెన్సీకి సంబంధించిన వివిధ విషయాలలో, కేంద్రీయ బోర్డు సిఫార్సుపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవలసి ఉంటుందని తెలుస్తుంది. దేశ ఆర్థిక, ద్రవ్య విధానాలకు సంబంధించి తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదేనని వివాదం లేని విషయం. అయితే ఇలాంటి విషయాల్లో మాత్రం ఆర్‌బీఐ నిపుణుల సలహాపైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పుడున్నటువంటి విషయంలో ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం రెండు విడి విడి బాక్సుల్లో పనిచేస్తాయని ఊహించలేం. ఆర్థిక మరియు ద్రవ్య విధానాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలలో పరస్పర చర్య/సంప్రదింపుల అంశం ఆర్బిఐ మరియు కేంద్ర ప్రభుత్వానికి నిరాకరించబడదు.

240. ఇప్పటికే పైన చర్చించినట్లుగా, RBI మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య ఆరు నెలల పాటు ఈ అంశం క్రియాశీల పరిశీలనలో ఉందని రికార్డు వెల్లడిస్తుంది. అందుకని, కేవలం డీమోనిటైజేషన్‌ను సిఫారసు చేయమని కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ బోర్డుకు సూచించినందున

మరియు కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేంద్రీయ బోర్డు డీమోనిటైజేషన్ ప్రతిపాదనను పరిశీలించి సిఫార్సు చేసినందున, ఆ తర్వాత, కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది, మా అభిప్రాయం ప్రకారం, ఆర్బిఐ చట్టంలోని సెక్షన్ 26 కింద నిర్దేశించిన విధానాన్ని ఉల్లంఘించారని నిర్ధారించడానికి ఈ నిర్ణయం కారణం కాదు. ఆర్బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) యొక్క రెండు అవసరాలు (i) కేంద్రీయ బోర్డ్ సిఫార్సు; మరియు (ii) కేంద్ర ప్రభుత్వ నిర్ణయం. ఇప్పటికే పైన చర్చించినట్లుగా, సిఫార్సు చేస్తున్నప్పుడు కేంద్రీయ బోర్డు మరియు నిర్ణయం తీసుకునేటప్పుడు కేంద్ర ప్రభుత్వం రెండూ సంబంధిత అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాయి.

241. "సిఫార్సు" అనే పదానికి నిఘంటువు అర్థం "చర్యకు సంబంధించి సలహా ఇవ్వడం" లేదా "స్తుతించడం లేదా ఆదేశించడం". పి. *రామనాథ అయ్యర్ యొక్క లా లెక్సికాన్‌లో*, "సిఫార్సు" అనే పదానికి అర్థం "ఆదేశాన్ని వ్యక్తం చేసే ప్రకటన లేదా ఈ స్వభావం యొక్క సందేశం". "సిఫార్సు" అనే పదాన్ని, అది ఉపయోగించిన సందర్భంలో అర్థం చేసుకోవాలి. ***V.M కురియన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ మరియు ఇతరులు[68] మరియు మనోహర్ s/o మాణిక్రావు అంచులే v.***

స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర మరియు మరొకరు[69] కేసులలో ఈ న్యాయస్థానం తీర్పులకు ఈ విషయంలో అనులేఖనం చేయబడుతుంది.

242. ఆర్‌బిఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్-సెక్షన్ (2) కింద కేంద్ర ప్రభుత్వం వినియోగించే అధికారం విముద్రీకరణను అమలు చేయడం కోసం. కేంద్రీయ బోర్డు సిఫారసు మేరకు అధికారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. పైన ఇప్పటికే చర్చించినట్లుగా, ద్రవ్య విధానం మరియు కరెన్సీ జారీ విషయాలలో ఆర్‌బిఐ కీలక పాత్రను కలిగి ఉంది. విముద్రీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు, కేంద్రీయ బోర్డు సిఫార్సును పరిగణనలోకి తీసుకోవాలని పథకం నిర్దేశిస్తుంది. మేము దానిని ఉపయోగించిన సందర్భంలో, "సిఫార్సు" అనే పదానికి సెంట్రల్ బోర్డ్ మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య సంప్రదింపు ప్రక్రియ అని అర్థంలో కనుగొన్నాము.

243. అందువలన, నిర్ణయానికి ముందు కేంద్ర ప్రభుత్వానికి మరియు సెంట్రల్ బోర్డుకు మధ్య ప్రభావవంతమైన సలహా ప్రక్రియ వున్నదా అనే దానికే, శోధన పరిమితం అని మా అభిప్రాయము.

స్టేట్ ఆఫ్ గుజరాత్ మరియు ఇంకొకరు వర్దేస్ జస్టిస్ ఆర్.ఏ.మహత (రిటైర్డ్) మరియు ఇతరులు

(పైన పేర్కొన్న) తీర్పులో ఈ కోర్టుయొక్క ఈ క్రింది పరిశీలనలు, ఈ సందర్భంలో సంప్రదించబడినవి.

“25. స్టేట్ ఆఫ్ గుజరాత్ వర్సెస్ గుజరాత్ రెవెన్యూ ట్రిబ్యునల్ బార్ అసోసియేషన్ (2010) 10 ఎస్ సి సి 353: (2012) 4 ఎస్ సి సి (సివిల్) 1229: (2013) 1 ఎస్ సి సి (క్రి) 35: (2013) 1 ఎస్ సి సి (ఎల్ మరియు ఎస్) 56: జె టి (2012) 10 ఎస్ సి 422) (ఎస్ సి సి పి, 372 పేరా 34) లలో దాని ప్రక్రియ అర్ధవంతంగా వుండుటే సలహా అనబడుట లక్ష్యము, అందువలన అనుకున్న ప్రయోజనం నెరవేరుతుందని,న్యాయస్థానం పేర్కొన్న సరియగు లేక కనీసం సంతృప్తికర పరిష్కారంకొరకు, సలహా ప్రక్రియలో ప్రధాన వాస్తవాలు మరియు ముఖ్య విషయముల ఆధారంగా అందులో నిమగ్నమైయున్న పక్షకారుల మధ్య ఆలోచనల కలయిక సలహా ప్రక్రియకు కావాల్సి యుంటుంది. అటువంటి సలహా ప్రక్రియ, చైతన్యవంతము, ప్రభావవంతము, అర్ధవంతము మరియు ప్రయోజనాత్మకమయివుండాలి. దీనిని నిశ్చయపర్చుకోడానికి, నిశిత పరిశీలనకొరకు, ప్రతి ఒక్క పక్షదారుడు ఇతరులకు అన్ని సంగతమైన వాస్తవాలను వెల్లడించాలి. మొత్తం సంగతమైన వాస్తవాలు మరియు తత్వం ఆధారంగా పూర్తి పరిశీలన తర్వాత మాత్రమే సలహాదారుడు తన అభిప్రాయాన్ని వ్యక్తపర్చాలి. శాసన ప్రయోజనము మరియు స్వభావం ఆధారంపై, వేరు

పరిస్థితులలో, సలహా ప్రక్రియకు వేరు అర్థం వుండవచ్చును. **(యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ సంకల్చంద్ హిమదర్ షెల్ (1977) 4 ఎస్ సి సి 193; 1977 ఎస్ సి సి (ఎల్ & ఎస్) 435;** ఏ ఐ ఆర్ **1977 ఎస్ సి 2328), స్టేట్ ఆఫ్ కేరళ వర్సెస్ ఏ.లక్ష్మీకుట్టీ(1986) & ఎస్ సి సి 632: (1986) 1 ఏ టి సి 735;** ఏ ఐ ఆర్ **1987 ఎస్ సి 331); హై కోర్టు ఆఫ్ జుడికేచర్ ఆఫ్ రాజస్తాన్ వర్సెస్ సింగ్ (2003) 4 ఎస్ సి సి 239; 2003 ఎస్ సి సి (ఎల్ & ఎస్) 424;** ఏ ఐ ఆర్ **2003 ఎస్ సి 1029), యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కాళిదాస్ బతీష్ (2006) 1 ఎస్ సి సి 779; 2006 ఎస్ సి సి (ఎల్ & ఎస్) 225;** ఏ ఐ ఆర్ **2006 ఎస్ సి 789; 2006 ఎస్ సి సి (ఎల్ & ఎస్) 225;** ఏ ఐ ఆర్ **2006 ఎస్ సి 779), ఆంధ్ర బ్యాంక్ ఆఫీసర్స్ (2008) 7 ఎస్ సి సి 203; (2008) 2 ఎస్ సి సి (ఎల్ & ఎస్) 403;** ఏ ఐ ఆర్ **2008 ఎస్ సి 2936)** మరియు **యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మద్రాస్ బార్ అసోసియేషన్ (2010) 11 ఎస్ సి సి)** లను కూడా వీక్షించండి)

26. **చంద్రమౌళీశ్వరప్రసాద్ వర్సెస్ పాట్నా హైకోర్టు (1969) 3 ఎస్ సి సి 56;** ఏ ఐ ఆర్ **1970 ఎస్ సి 370 (ఎస్ సి సి పి.63 పేరా 7)**, సలహా ప్రక్రియగానీ లేక నిశిత పరిశీలనగాని, వారి అభిప్రాయములను ఇతరునిగాని లేక ఇతరులకుగాని తెలియజేసినా లేక వారి

> అభిప్రాయాలలోని విశిష్టతలను చర్చించాము. పరీక్షిస్తే తప్ప అందులోని పార్టీలకు సంపూర్ణము లేక ప్రభావవంతంగా వుండదని ఈ కోర్టుచెప్పినది. ఒక పక్షకారుడు కనుక వేరొకరికి ఒక ప్రతిపాదన చేస్తే, అతని మనసులో వున్న ప్రతి ప్రతిపాదన, ప్రతిపాదితునకు తెలియజేయనట్లయితే, ప్రతిపాదితునితో అట్టి ప్రతి-ప్రతిపాదన ఎటువంటి అనంతర చర్చ లేకుండా, ప్రతి ప్రతిపాదనకు అమలు ఆదేశము ఇచ్చినట్లయితే, సలహా ప్రక్రియ తర్వాత జారీ చేసినట్లు చెప్పలేము.

244. కేంద్ర బోర్డు మరియు కేంద్ర ప్రభుత్వము, ఒకరికొకరు వారియొక్క అభిప్రాయములు తెలియజెప్పు మరియు వారి సాపేక్ష విశిష్టతలను చర్చించి పరీక్షించినట్లు తెల్సుకోడానికి విచారణ పరిమితం చేయబడుతుంది. అవసరమైన నిశిత పరిశీలనకొరకు ప్రతి ఒక్క పక్షకారుడు, మరొకరికి సంబంధిత వాస్తవాలు మరియు కారణాలను వెల్లడించాలనేది పరిశీలించాల్సివుంటుంది. అన్నీ సంబంధిత వాస్తవాలు మరియు తనముందున్న ప్రధానాంశములు ఆధారంగా పూర్తి పరిశీలన తర్వాత, కేంద్ర బోర్డుచే సలహా ఇవ్వబడిందా లేదా అనేది దర్యాప్తుకు పరిమితం.

245. పైన చర్చించినట్లుగా, అక్షేపిత నోటిఫికేషన్ జారీ చేసిన ఆరు మాసాలుముందు, ఆర్బిఐ మరియు కేంద్ర ప్రభుత్వం ఒకరితో ఒకరు సలహా ప్రక్రియ వున్నట్లుగా రికార్డే వెల్లడిస్తుంది. మొత్తము సంబంధిత సమాచారం, కేంద్ర బోర్డు అలాగే కేంద్ర ప్రభుత్వము ఇద్దరూ ఒకరితో

మరొకరు పంచుకున్నట్లుగా కూడా రికార్డు వెల్లడిస్తుంది. చైతన్యవంతమైన ప్రభావం చూపునట్టి, అర్ధవంతమైన మరియు ప్రయోజనాత్మకమైన సలహా ప్రక్రియ లేదని చెప్పలేము.

లక్ష్యాల సాధన యొక్క ఔచిత్యం

246. దొంగ కరెన్సీ, నల్ల ధనం, సమాంతర ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొటానికి ఆక్షేపిత నోటిఫికేషన్ జారీచేయబడిందను ఇంకొక నివేదనకు సంబంధించి అది పూర్తిగా విఫలమైంది. విముద్రీకరణ అమలు తర్వాత వెంటనే కొత్త సిరీస్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగ కరెన్సీ ఇంకా వాడుకలోనే వుందని కూడా పేర్కొన్నారు. ఉగ్రవాదులనుండి కొత్త సిరీస్ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. విముద్రీకరణ యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలు ప్రత్యక్షంగాను మరియు పరోక్షంగాను చాలా ఎక్కువ అని పేర్కొనబడింది. ఇంతకుముందటి పేరాలలో వాటియొక్క సుదీర్ఘ జాబితాను, అటార్నీ జనరల్ ప్రస్తుతించారు, వాటిని మేము ప్రస్తావించాము.

247. కానీ, నోట్లరద్దు యొక్క లక్ష్యము నెరవేరిందా లేదా లేక, దానివలన ప్రత్యక్ష లేక పరోక్షంగా భారీ ప్రయోజనం కల్గిందా అను ప్రశ్న జోలికి మేము వెళ్లదల్చుకోలేదు. ఆ ప్రశ్న జోలికి వెళ్లడానికి మాకు నైపుణ్యము లేదు అది నిపుణుల పరిధిలో వుండుటే మంచిది.

248. మెట్రోపాలిస్ థియేటర్ కంపెనీ లిమిటెడ్, ప్లేయింటిప్స్ వర్సెస్ సిటీ ఆఫ్ చికాగో మరియు ఎర్నెస్ట్ జె. మెగర్ స్టాట్ (పైన పేర్కొన్న) తీర్పులో, యునైటెడ్ స్టేట్స్ సుప్రీమ్ కోర్టు క్లుప్తంగా ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది, అది ఈ క్రిందివిధంగా చదువబడుతుంది:

> "2. ఆర్డినెన్స్ యొక్క వర్గీకరణపై ఫిర్యాదీల దాడి ఆదాయాన్ని పెంచడమే ఆర్డినెన్స్ యొక్క ప్రయోజనమని అట్టి వర్గీకరణకు అటువంటి ప్రయోజనానికిసంబంధంలేదని అందువలన అది నిరంకుశము, ఏకపక్షమైనది వివక్షపూరితము, అది యునైటెడ్ స్టేట్స్ యొక్క 14 వ సవరణపట్ల అపరాధమని వాదించబడింది. ఆర్డినెన్సుకు, సుప్రీమ్ కోర్టు ఆపాదించిన లక్షణము అనిశ్చిత లేకుండా లేదు. ఫిర్యాదిదారుడు దృఢంగా చెప్పినట్లు,న్యాయస్థానం ఆర్డినెన్సు ను ఆదాయముగానే పరిగణించినట్లు మనం ఊహించవచ్చును.
>
> న్యాయస్థానం చెప్పినది: నియంత్రణ చర్యగా, దాని సమంజసతతో సంబంధం లేకుండా, పన్ను విధింపు అధికారముగా మాత్రమే ఆర్డినెన్సు నిలువగలదు మరియు ఆదాయముగా చర్యకు సంబంధించి, ఒక ప్రత్యేక థియేటర్ లో ప్రవేశ రుసుము వర్గీకరణ అసమంజసమని ఫిర్యాది దాడి, మరియు దానిపై వచ్చిన ఆదాయంపై కాదు; ప్రదర్శించడానికి గట్టిగా చెప్పబడిన వివక్ష ఫలితంగా, ఫిర్యాది థియేటర్ల సీటింగ్ సామర్థ్యం, నిర్ధిష్ట సమయంలో ప్రదర్శనల సంఖ్య, మరియు వచ్చిన ఆదాయాల విషయంలో

ఇతరుల థియేటర్ల మధ్య సరిపోల్చుట చేయబడింది; కాని, ఇవి ఆధారపడు ఆకస్మిక పరిస్థితులు, దేశ సర్వోన్నత న్యాయస్థానం చెప్పినట్లు, ఒక ప్రత్యేక థియేటర్ యొక్క సౌలభ్యాలు, లేక యజమానియొక్క ఎంపికమీద ఆధారము, అంతేకాని ఆర్డినెన్స్ నిర్ణయించినట్లుకాదు, థియేటర్ యొక్క ప్రత్యేకత దానిని కృత్రిమంగా చేయదు, సాధారణ ఆలోచన వెంటనే జరుగుతుంది, విజయానికి మరియు దాని తిరుగులేని వ్యాపారంలో లాభానికి ఏదో సంబంధం వుండి వుండాలి. వేరుమాటల్లో, ప్రవేశరుసుముకు మరియు ఆదాయం మధ్య ఏదో స్వాభావిక సంబంధం వుండాలి, కొంత ప్రయోజనం ఖచ్చితంగా, ఎంపికను నిర్ణయిస్తుంది. దేశంలోని ప్రతీ పెద్ద నగరాలలో ప్రత్యేకత పొందుతుంది. అందుచేత దానికి కారణం గణనీయంగా వుండి వుండాలి. వ్యాపార నిర్వహణ విశ్వవ్యాప్తంగా వుంటేకనుక, ప్రభుత్వం చర్యను ఆధారంగా స్వీకరించబడినట్లయితే అది అసమంజసమైనది కాదు. ప్రభుత్వ చర్యతో అటువంటి ఆధారాలు వున్నట్లయితే, 14 వ సవరణకు ఏకపక్ష లోపములు ప్రతికూలమైనదిగా ప్రకటించలేము. కేసులను ప్రస్తుతించనవసరంలేదు. సవరణకు సంబంధించింతవరకు, మేము ప్రయత్నించమని చెప్పుట చాలు, మాటల్లో ప్రకటించడానికి, ఉదాహరణలతో కేసులు నిరూపించబడినవి, దాని ఉద్దేశ్యాలను వర్గీకరించుటలో శాసనానికి విస్తృత పరిధి వున్నది. **చట్టాన్ని తప్పు పట్టగలగడానికి దాని అసమర్థతను రుజువు చేయడానికి కాదు. అది అన్యాయంగా అణచివేతగా కనిపించవచ్చు, ఐనా, న్యాయవ్యవస్థ యొక్క జోక్యం నుండి బయట పడాలి. ప్రభుత్వంయొక్క సమస్యలు**

ఆచరణీయమైనవే మరియు వాటికి కఠిన సర్దుబాటులు అవసరం లేకపోతే, అది తార్కికమైనది మరియు అశాస్త్రీయమైనది కాకపోవచ్చును, కానీ, ఐనా అట్టి విమర్శ తొందరపడి వెళ్ళబుచ్చకూడదు మంచి అనేది ఏదో అది ఎల్లపుడూ తెలివైనది కాదు; ఏ ఎంపిక యొక్క జ్ఞానము వివాదం చేయబడవచ్చును లేదా ఖండింపబడవచ్చును. కేవలం ప్రబుత్వంయొక్క పొరపాట్లు మా న్యాయ సమీక్షకు లోబడవు. దానియొక్క ఏకపక్ష లోపములు చలాయించుట మాత్రమే 14 వ సవరణ ప్రకారం చెల్లనివిగా ప్రకటించవచ్చును; వివాదాస్పదమైన ఆర్డినెన్స్ పై అట్టి తీర్పుని ప్రకటించ వీలుకాదు. **క్యూవాంగ్ వింగ్ వర్సెస్ కిర్క్‌ండల్ 223 యు.ఎస్.59 ఎల్.ఎడ్.350, 32 సుప్**

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

249. సాధించాల్సిన లక్ష్యాలకు ప్రభుత్వ చర్యకు ఆధారం కనుక వుంటే, దానిని ఏకపక్ష లోపముగా ప్రకటించజాలమని అభిప్రాయపడింది. చట్టాన్ని తప్పు పట్టడానికి, దాని అసమర్ధతను రుజువు చేయడంకాదు. చర్యయొక్క ఫలితం అన్యాయము, అణచివేతగా కనిపించవచ్చు, అయినప్పటికీ, న్యాయపరమైన జోక్యంనుండి విముక్తి పొందాలని అభిప్రాయపడింది. ప్రభుత్వ సమస్యలు ఆచరణాత్మకమైనవి సమర్ధనీయంకావచ్చు, వాటికవసరం లేకపోతే, కఠినమైన

సర్దుబాట్లు తార్కికమైనవి, అశాస్త్రీయమైనవి కాకపోవచ్చును. అయినప్పటికీ అటువంటి విమర్శ తొందరపడి చేయరాదు. ఉత్తమమైనది ఎల్లప్పుడూ ఉండదని అబిప్రాయపడ్డారు మరియు ఏదైనా ఎంపికయొక్క విజ్ఞానం వివాదాస్పదంగా వుండవచ్చును లేక ఖండించారు. ప్రభుత్వ తప్పిదాలు న్యాయసమీక్షకు లోబడివుండవు. ఏకపక్ష తప్పిదాలు మాత్రమే చెల్లవని ప్రకటించవచ్చును.

250. ఆర్.కె.గార్గ్ (పైన పేర్కొన్న) తీర్పులో ఈ కోర్టుయొక్క ఈ క్రింది పరిశీలనలను సూచించవచ్చును,**మెట్రో పోలీస్ థియేటర్ కంపెనీ లో యు.ఎస్.సుప్రీమ్ కోర్టు** చెప్పిన దానిని, ఎప్పుడు గుర్తుంచుకోవాలని ఈ న్యాయస్థానం పరిశీలించినది:

> "19.... ***ఈ కోర్టుకు, అవసరమైన సామర్థ్యము మరియు, నైపుణ్యము అటువంటి ఆర్థిక అంశములలో వుండదు, ఈ కోర్టు, ఒక నిర్దిష్ట మినహాయింపు లేక రక్షణ యొక్క ప్రభావమును న్యాయస్థానంఅంచనా లేక మదింపు చేయజాలదు, అది దృష్టిలోని ప్రయోజనం నెరవేరునా లేదా***. అందు ఊహించలేనివి చాలా వున్నాయి, నిర్ణయంలోనికి వచ్చేవి, ఆర్థి శాస్త్రవేత్తలు కూడా విభేదించే అభిప్రాయంలోనికి న్యాయస్థానం సాహసించకపోవటం మంచిది. ఇటువంటి చట్టంయొక్క రాజ్యాంగపరంగా చెల్లుబాటును పరిశీలించునప్పుడు న్యాయస్థానం "పడినా లేచేలా కాఠిన్యం లేకుండా

ముందుచూపుతో చలించకుండా, ఉదారంగా, మౌఖికంగా ఉండాలి, మన్ వర్సెస్ ఇల్లి నోయిస్ (94 యు.ఎస్.13) లో యునైటెడ్ స్టేట్స్ సుప్రీమ్ కోర్టు "వారి సామాజిక మరియు ఆర్థిక నమ్మకాలను, చట్ట సంస్థల తీర్పుకోసం కోర్టులు ప్రత్యమ్న్యాయా లు చేయవు." ప్రకటించిన రాజ్యాంగ ప్రతిపాదనను న్యాయస్థానం ఎల్లప్పుడు దృష్టిలో వుంచుకోవాలి. సామాజిక మరియు ఆర్థిక విషయాలకు సంబంధించి శాసనపరమైన తీర్పును వాయిదా వెయ్యాలి, శాసనపరమైన తీర్పు ఏకపక్షంగా మరియు తప్పుగా కనిపిస్తే తప్ప న్యాయస్థానం కలుగచేసుకోరాదు."

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

251. అటువంటి ఆర్థిక విషయాలపై న్యాయ నిర్ణయానికి కోర్టుకు కావల్సిన సామర్థ్యము నైపుణ్యము వుండవని, రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక ప్రత్యేక రక్షణ లేక మినహాయింపుయొక్క ప్రభావాలు ఎలా వుండుననేది, ప్రయోజనం నెరవేరుతుందా లేదా కోర్టుకు సాధ్యం కాదు. ఆర్థిక శాస్త్రవేత్తలు కూడా విభేదించగల, అభిప్రాయనికి హాని కల్గించకూడదని అబిప్రాయము. అటువంటి చట్టం యొక్క రాజ్యాంగ పరంగా చెల్లుబాటును పరిశీలించునప్పుడు,న్యాయస్థానం "రెసీరియంట్" గా వుండాలి, పట్టు విడువనట్లు వుండరాదు,

పురోగమనంగా, నిశ్చలనంగా వుండరాదు, ఉదారంగా వుండాలి, మౌఖికంగా వుండరాదని" చెప్పబడింది.

252. మేము, మా పరిగణించిన అభిప్రాయంలో, సామాజిక ఆర్థిక విధానాలతో అంశాలలో, శాసనపరమైన తీర్పులను వాయిదా వెయ్యాలి, ఏకపక్షంగా పొరపాట్లతో, అధికార యంత్రాంగము అధికార వినియోగంలో కన్పిస్తే తప్ప జోక్యం చేసుకోరాదు. అట్టి ఆర్థిక విషయాలలోన్యాయనిర్ణయానికి కావల్సిన సామర్థ్యం, నైపుణ్యాలు కోర్టుకు లేదు. ఒక ప్రత్యేక చర్య యొక్క ప్రభావాన్ని అంచనాగాని, మదింపుగాని చేయడం కోర్టును సాధ్యం కాదు, నిపుణుల విజ్ఞత ను విడుచుట మంచిది అటువంటి విషయాల్లో, ఆక్షేపించబడిన విముద్రీకరణ వలన కలుగగల ప్రభావాన్ని, అంచనా లేక మదింపు కోర్టుకు సాధ్యం కాదు. అలా చేయడానికి కోర్టుకు నైపుణ్యం లేదు. ఇంతకుముందే పైన చర్చించినట్లుగా ఒక ప్రక్క ఆర్థికరంగంపై ప్రతికూల ప్రభావంవుందని పిటిషనర్లు కోరుతుండగా, మరోప్రక్క, అటార్నీ జనరల్ విముద్రీకరణవలన ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాల సుదీర్ఘ జాబితాను సమర్పించారు. ఏ సందర్భంలో అయిన, గతంలో కనిపించిన ప్రభుత్వ ఆలోచనలో పొరపాట్లు, న్యాయసమీక్షకు లోబడవు. అటువంటి విషయాలలో, శాసన మరియు పాక్షిక శాసన అధికారులు ఫ్రీప్లే కి అర్హులు, మరియు న్యాయ విరుద్ధం, స్పష్టమైన

ఏకపక్షంగా లోపాలతో, వారి చర్యలు వుంటే దానిలో కలుగచేయుటలో న్యాయస్థానం నెమ్మదిగా వుండాలి.

253. ఈ విషయంలో, కేంద్ర ప్రభుత్వముయొక్క తొందరపాటు నిర్ణయం వలన, అధిక సంఖ్యలో పౌరులు ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి ప్రజలు లైన్ లో నిలబడాల్సి వచ్చేది, చాలామంది పస్తులున్నారు మరియు చాలామంది పౌరులు వారి ఉద్యోగాలు కోల్పోయారని మరియొక వాదన.

254. ఇంతకుముందు పైన చర్చించినట్లుగానే, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర బోర్డును అంతరాయంలేని విధంగా, ప్రజలకు మరియు వ్యాపార సంస్థలకు వీలైనంత అసౌకర్యం కలుగకుండా,విముద్రీకరణను అమలుచేయడానికి ప్రణాళిక ముసాయిదాను రూపొందించాలని సలహా యిచ్చింది. ఆ ప్రకారంగా విముద్రీకరణకొరకు దాని సిఫార్సులతో పాటుగా ముసాయిదా ప్రణాళికను కేంద్ర బోర్డు సమర్పించింది. ప్రజల ఇక్కట్లు మరియు కొత్త నోట్ల అందుబాటునుబట్టి, ఆ తర్వాత ఆర్బిఐ ఎప్పటికప్పుడు సడలింపులు జారీ చేసినట్లు అఫిడవిట్లో పేర్కొనబడింది. నిస్సందేహంగా,విముద్రీకరణ కారణంగా, ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కానీ,

ఆర్.కె.గార్గ్ (పైన పేర్కొన్న) కేసులో ఈ కోర్టుయొక్క పరిశీలనలను మనం ఈ క్రింది విధంగా చూడవచ్చును:

> "**8. అటువంటి శాసనము యొక్క రాజ్యాంగ బద్ధతను నిర్ధారించడానికి నిబంధనలసార్వత్రికతపై, మరియు అపరిష్కృత తత్వము లేక నిబంధనలలోని ఏ అసమానతలు పైనకాదు, లేక నిబంధనల దుర్వినియోగ అవకాశాలమీద కాదు.** అపరిష్కృతములు, అసమానతలు లేక దుర్వినియోగ అవకాశములు వెలుగులోకి వచ్చినట్లయితే, శాసనాధికారాలు ఎప్పుడూ కలుగచేసుకోవచ్చును, సవరణతో కూడిన తగిన శాసనము చేయవచ్చును. ఆచరణాత్మక విధానం యొక్క సారాంశము క్లిష్టమైన ఆర్థిక సమస్యలను వ్యవహరించుటలో అది శాసనసభకు మార్గ నిర్దేశం చేయాలి, స్ఫూర్తినివ్వాలి"
>
> [ప్రాధాన్యత ఇవ్వబడినది]

255. అందువలన, ఆక్షేపిత నోటిఫికేషన్ యొక్క చట్టవిరుద్ధతను నిర్ధారించేటప్పుడు, అది చట్టం చేసిన లక్ష్యాలు, నిర్ణయాలలో సమన్వయంగా ఉందా, లేదా అను ఆధారంపై, మేము దానిని పరీక్షించాల్సివుంటుంది. సాధించవల్సిన లక్ష్యాలతో, ఆక్షేపిత నోటిఫికేషన్ సమన్వయం ఉన్నట్లైతే, కేవలం కొందరు పౌరులు ఇక్కట్లు పడ్డారని ఆక్షేపిత నోటిఫికేషన్ చట్టరీత్యా తప్పనుటకు కారణం కాదు.

256. ఈ విషయంలో మేము లాభదాయకంగా ఈ క్రింది,**కుమారి సోనియా భాటియా వర్సెస్ స్టాట్ ఆఫ్ యు.పి.మరియు ఇతరులు (1981) 2 ఎస్ సి సి 585** కేసులో ఈ కోర్టుయొక్క పరిశీలనలు సూచించవచ్చును:

> **"29**. చివరగా, దాన గ్రహీతయొక్క తాత, వైమానికదళంలో పనిచేస్తున్న యుక్తవయస్కులైన తన ఇద్దరు కుమారులను విమాన ప్రమాదంలో కోల్పోయి తన మనుమరాలుకు ఒక ప్రయోజనకరమైన ఏర్పాటు చేయాలనుకున్నట్టి, ఒక అతి కఠినమైన కేసు అని మిస్టర్ కాక్కర్ అర్ధించారు. ప్రశ్నలోని బహుమతి చెల్లదగినది మరియు సద్భావంతో అమలుచేయబడింది, సెక్షన్లోని మిళితమైన అంశాలను బహుమతి నెరవేర్చనందున, అది చాలినంత పరిగణనకు రాదు, ఏక్టులోని సెక్షన్ (5) లోని సబ్-సెక్షన్ (6) యొక్క జోక్యంతో, దాతయొక్క లక్ష్యము ఎంత గొప్పదైనా, దాత యొక్క నిజాయితీగా, తన మనుమరాలు లబ్ధి కోసం ప్రయత్నం భగ్నమైంది. **ఇది నిస్సందేహంగా ఒక తీవ్రమైన కష్టమేకానీ దానికి ఏ సాయం వుండదు, హెచ్చు కమతాలు గల భూస్వాములనుండి భూమిని తీసుకొనుటద్వారా భూమిలేని రైతులకు లేదా బహుళ ప్రజాప్రయోజనంకోసం సమానమైన భూమిని పంపిణీ జరుగునట్లు నిర్ధారించే లక్ష్యంలో, చట్టం ఒక అమూల్యమైన సామాజిక శాసనమని మనం గుర్తుంచుకోవాలి. భారత రాజ్యాంగములోని భాగం-IV లోని రాజ్యాంగం ఆదేశాలలోని ముఖ్యమైన వాటిలో ఒకదాని పాలన కొరకు ఈ**

చట్టం అమలు చేయబడినట్లు తెలుస్తుంది. ఈ ప్రక్రియలో కొంతమంది తీవ్రకష్టాలపాలైనా ఏమీ చేయలేము, సమాజము తన దేశంయొక్క ప్రస్తుత ప్రయోజనంలో, వ్యక్తిగత ప్రయోజనాలు లొంగవల్సిందే. ప్రతీ గొప్ప కారణం రీత్యా కొందరు త్యాగజీవులవ్వాల్సిందే.

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

257. చట్టం తీవ్రకష్టాన్ని కల్గించిందని గుర్తించినప్పటికి , ఈ చట్టం విలువైనసామాజిక శాసనమని అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం లో భాగం –IV లోని అతి ముఖ్యమైన ఆదేశాలలో ఒక దానిని అమలుచేయాలని చట్టం చేయబడింది. ఈ ప్రక్రియలో కొంత మండి వ్యక్తులు తీవ్రకష్టాన్ని అనుభవించినా, దానిని ఏమి చేయలేమని కూడా గమనించింది. సమాజము లేక దేశము యొక్క బహుళ ప్రయోజనం కోసం వ్యక్తిగత ప్రయోజనాలు వదులుకోవల్సిందేనని ప్రతి గొప్ప కార్యానికి త్యాగజీవులుంటారు.

258. ఆక్షేపిత నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ చర్య 2016 ఆర్డినెన్సు ద్వారా ధ్రీకరించబడింది అది 2017 చట్టంలో ఫలవంతమైంది . పార్లమెంటుకు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలి. తనవంతుగా పార్లమెంటు దేశ ప్రజల సంకాల్పనికి ప్రాతినిధ్యం వహిస్తుంది. అందువలన

పార్లమెంటు కార్యనిర్వహణానాధికారుల చర్యలను ధృవీకరిస్తుంది. ఆర్బిఐ చట్టం సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం నిర్ణయ ప్రక్రియ విధానంలో మాకు ఎటువంటి తప్పు కనిపించలేదు.

259. తొందరపాటుగానిర్ణయించారను కారణంపై, నిర్ణయ ప్రక్రియ పద్దతి పై దాడిచేయాలని కూడా కోరబడింది. తొందరపాటు వాదము,విముద్రీకరణ లక్ష్యాన్నే నష్టపర్చేలాగావుందని మాకనిపిస్తుంది అట్టి చర్యలు చాలా గోప్యత మరియు శీఘ్రంగా తీసుకోవాలనే వివాద రహితంగా కోరబడ్డాయి. అట్టి చర్యల గురించిన వార్త బయటికి లీక్ అయితే పరిణామాలు ఎంత ఘోరంగా వుంటాయో ఊహించటం కష్టం.

260. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చరిత్ర III వ వాల్యూమ్ నుండే ఆసక్తికరమైన మరియు గుర్తించాల్సింది ఏమంటే 14 వ జనవరి 1978 లో భారత ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆర్. బి.ఐ. లోని ఆర్. జానకిరామన్ అను సీనియర్ అధికారిని కొంత అత్యవసర పనిమీద వెంటనే డిల్లీ రావాల్సిందిగా కోరారు. అతను తనని ఏ కారణంగా పిల్చారో చెప్పాలని కోరగా మారక నిరోధం సంబ o ధించి చర్చించాల్సివుందని చెప్పారు. కానీ అతను తనతో పాటు ఎన్. సుబ్రమణ్యం అనే మారక నియంత్రణ శాఖకు చెందిన సీనియర్ అధికారిని వెంటగాతీసుకు

వెళ్లేను. డిల్లీ చేరిన తర్వాత అధిక విలువ నోట్లను రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇరువై నాలుగు గంటల్లోగా అవసరమైన ఆర్డినెన్సు ముసాయిదాను చేయవల్సియుంటుందని తెలిపారు. ఆ సమయంలో బొంబాయి కేంద్ర ఆఫీసుతో సహ ఎవరితోనూ ఆ సమాచారము అనుమతించబడదని చెప్పారు. ముసాయిదా ఏ విధంగా చేయబడిందో ఒక ఆలోచన కోసం ఆర్. జానకిరామన్ మరియు ఎన్.సుబ్రమణ్యం 1946 విముద్రీకరణ ఆర్డినెన్సు కోసం అభ్యర్ధించారు. అది ఆర్ధిక మంత్రిత్వ శాఖచే అనుమతించబడింది సమయానికి ఆర్డినెన్సు పూర్తయింది. అది ఖరారు చేయబడింది మరియు 16 వ జనవరి 1978 తొలి గంటల్లో భారత రాష్ట్రపతి సంతకం కోసం పంపబడింది ఆదేరోజు 9.00 గంటలకు ఉదయం అల్ ఇండియా రేడియోలో వార్తా బుల్లేటిన్ ప్రకటించబడింది.

261. అటువంటి చర్యలలో గోప్యత మరియు రహస్యంగా వుండుట అనేవి చాలా ముఖ్యము అనేవి చూడాలి 1978 లో విముద్రీకరణ చేసినప్పుడు ఆర్డినెన్సు ముసాయిదా చేసిన జానకిరామన్ , బొంబాయి బ్యాంక్ కేంద్ర ఆఫీసు తో పాటు ఎవరితోనూ మాట్లాడ్డానికి అనుమతించబడలేదు . ఈ విధంగా ఎంత గొప్ప గోప్యత పాటించారో తెలుస్తుంది. ఏ

సందర్భంలోను చర్యకు ముందు కనీసం ఆరు నెలల కాలం ఆర్. బి. ఐ. మరియు కేంద్ర ప్రభుత్వం మధ్య ఒకరితో మరొకరు సంప్రదించుకున్నట్లు రికార్డు చూపిస్తున్నది.

262. అందువలన 8వ డిసెంబర్ 2016 తేదీ ఆక్షేపిత నోటిఫికేషన్ నిర్ణయ ప్రక్రియ లో ఎటువంటి దోషాలు లేవని మాకు తెలుస్తున్నది .

అంశము నెం (IV);అనుపాతత పరీక్షను వర్తింపచేయుట ద్వారా 8 నవంబర్ 2016 తేదీ ఆక్షేపిత నోటిఫికేషన్ను కొట్టివేయడానికి అర్హమైనదేనా?

263. అటువంటి అనేకమంది ప్రజలకు తీవ్రమైన కష్టాన్ని కల్గించే చర్య తీసుకునేముందు ప్రజలకు తక్కువ కష్టాన్ని కల్గించే ప్రత్యామ్నాయ మార్గము ఉన్నదని కేంద్ర ప్రభుత్వం కనుగొనాల్సివుండాల్సిందని పిటిషనర్ల న్యాయవాది అభ్యర్థించారు. ఈ విషయంలో **ఇంటర్నెట్ మరియు మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పైన పేర్కొన్న) మరియు కె. ఎస్. పుట్టస్వామి (రిటైర్డ్) మరియు ఇంకొకరు(పైన పేర్కొన్న) (ఆధార్)** తీర్పుపై ఆధారపడింది.

264. ఇంటర్నెట్ మరియు మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విషయంలో ఆర్బిఐ చే నియంత్రించబడుతున్న అన్నీ సంస్థలకు ఆర్బిఐ:i) వర్చువల్ కరెన్సీ వ్యవహరిసున్న లేక

పరిష్కరిస్తున్న ఏ వ్యక్తి లేదా వ్యాపార సంస్థలతో వ్యవహరించ రాదని లేదా ఎటువంటి సేవలు అందించరాదని ఆదేశం జారీ చేసెను.ii)కరెన్సీలతో వ్యవహరిస్తున్న లేదా పరిష్కరించుకుంటున్న అటువంటి వ్యక్తులు/ వ్యాపార సంస్థలతో, ఇంతకు ముందే వున్న, అట్టి సంబంధాలనుండి బయట పడాలి.

265. భారత రాజ్యాంగము, ఆర్టికల్ 32 కింద, సదరు చర్యను రిట్ దాఖలు ద్వారా సవాలు చేయబడింది. ఈ సవాలు అనేక కారణాలపై సాపేక్షత కారణంగాకూడా, ఇతర కారణాలలో న్యాయస్థానం అనుకూలంగా లేనప్పటికీ అందులో పిటిషనర్ ల తరపున లేవనత్తిన , RBI యొక్క ఆందోళన మరియు దానిచే నియంత్రించబడే సంస్థల గురించి తప్పనిసరిగా ఉండాలి. జాతీయ బ్యాంకులు/షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు/సహకార బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు,వర్చువల్ కరెన్సీ ఎక్స్ఛేంజీలు వాటిలో దేనితోనైనా కలిగి ఉన్న ఇంటర్ఫేస్ కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి నష్టాన్ని లేదా ప్రతికూల ప్రభావాన్ని చవిచూశాయని ఆర్‌బీఐ ఈ రోజు వరకు తన నియంత్రణలో ఉన్న ఏ ఒక్క సంస్థకు సంబంధించిన వైఖరితో ముందుకు రాలేదని కనుగొంది. నియంత్రిత సంస్థలకు ఎంత హాని జరిగిందనే దాని గురించి కనీసం కొంత అనుభావిక సమాచారం ఉండాలి అని న్యాయస్థానం అభిప్రాయపడింది. అందువల్ల, ముందస్తు చర్య

తీసుకునే అధికారాన్ని ఆర్బీఐ సమర్థిస్తూ, అట్టి చర్య యొక్క నిష్పత్తిని పరీక్షించడం ద్వారా, ఆర్ బీఐ తన నియంత్రిత సంస్థల వల్ల కలిగే ఎటువంటి నష్టానైనా సూచిస్తున్నట్లయితే, ఆ చర్య అసమానంగా ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

సమస్య నం. (iv) : అనుపాతత యొక్క నాలుగు కోణాల పరీక్ష

266. మోడరన్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ (పైన పేర్కొన్న) విషయంలో ఈ న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం, ఆర్టికల్ 19(1)(జి) కింద హక్కు మరియు ఆర్టికల్ 19 లోని క్లాజ్ (6)లోని సహేతుకమైన పరిమితుల మధ్య సమతుల్యతను పరిశీలిస్తుంది.

ఈ క్రింద విధముగా గమనించబడింది:

> **60**. ఆ విధంగా, శాసనం మరియు నియమాల యొక్క అభ్యంతరకరమైన నిబంధనలు సహేతుకమైన పరిమితులకు సంబంధించినవి మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బయటకు తీసుకురావడాన్ని పరిశీలిస్తున్నప్పుడు, ఒకవైపు వృత్తిని కొనసాగించే ప్రాథమిక హక్కు మరియు మరోవైపు విధించిన ఆంక్షలను సమతుల్యం చేయడమే చేపట్టాల్సిన ప్రయాసము. దీనినే "దామాషా సిద్ధాంతం" అంటారు. న్యాయశాస్త్రపరంగా, "

దామాషా " అనేది రాజ్యాంగబద్ధంగా అనుమతించబడిన ఒక చట్టం ద్వారా రాజ్యాంగపరంగా సంరక్షించబడిన హక్కును పరిమితం చేయడానికి అవసరమైన మరియు తగిన పరిస్థితులను నిర్ణయించే నియమాల సమితిగా నిర్వచించబడుతుంది. అహరోన్ బరాక్ (మాజీ ప్రధాన న్యాయమూర్తి, ఇజ్రాయెల్ సర్వోన్నత న్యాయస్థానము) ప్రకారం, సంతృప్తి చెందాల్సిన నాలుగు ఉప-భాగాల దామాషా ఇలా ఉన్నాయి [అహరోన్ బరాక్, దామాషా: రాజ్యాంగ హక్కులు మరియు వాటి పరిమితి (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ 2012).], రాజ్యాంగ హక్కుల యొక్క పరిమితి రాజ్యాంగపరంగా అనుమతించబడుతుంది:

(i) ఇది ఒక సరైన ప్రయోజనం కోసం నియమించబడినది;

(ii) అటువంటి పరిమితులను అమలు చేసేందుకు చేపట్టిన చర్యలు ఆ లక్ష్యసాధనకు అవసరమైనటువంటి చర్యలతో ముడిపడి ఉన్నాయి;

(iii)తక్కువ పరిమితితో అదే ఉద్దేశ్యాన్ని కలిగిఉన్న ప్రత్యమ్నాయ చర్యలు లేనందున చేపట్టిన చర్యలు అవసరము; మరియు చివరకు;

(iv) ఒక సరైన సంబంధం ("దామాషా స్ట్రిక్టో “సెన్సు ” లేదా “సంతులనం”) మధ్య ప్రాముఖ్యత సాధించడం యొక్క సరైన ప్రయోజనము మరియు సామాజిక నివారణ యొక్క ప్రాముఖ్యత రాజ్యాంగ హక్కుపై పరిమితులు;

267. శాసనం మరియు నియమాల యొక్క అభ్యంతరకరమైన నిబంధనములు, సహేతుకమైన ఆంక్షలకు సమానమైనదా మరియు సాధారణ ప్రజల ప్రయోజనాల కోసం తీసుకువచ్చాయా అని పరిశీలిస్తున్నప్పుడు, ఒకవైపు ఆక్రమణను కొనసాగించే ప్రాథమిక హక్కును సమతుల్యం చేయడం, మరోవైపు ఆంక్షలు విధించడము చేపట్టాల్సిన ముఖ్య మైనదిగా రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయస్థానం సంతృప్తి చెందాల్సిన నాలుగు దామాషా పరీక్షలను సూచిస్తుంది. మొదటిది అది సరైన ప్రయోజనం కోసం నియమించబడాలి. రెండవది అటువంటి పరిమితిని అమలు చేయడానికి చేపట్టిన చర్యలు హేతుబద్ధంగా ఆ ప్రయోజనం యొక్క పరిపూర్ణతకు అనుసంధానించబడి ఉన్నాయి. మూడవది ఏమిటంటే, అదే ప్రయోజనాన్ని తక్కువ స్థాయి పరిమితితో సాధించే ప్రత్యామ్నాయ చర్యలు లేనందున చేపట్టిన చర్యలు అవసరము. చివరగా, నాలుగోది ఏమిటంటే, సరైన లక్ష్యాన్ని సాధించడానికి, రాజ్యాంగ హక్కుపై పరిమితిని నివారించడానికి సామాజిక ప్రాముఖ్యత మధ్య సరైన సంబంధము ఉండాలి. రాజ్యాంగ హక్కు, ప్రజా ప్రయోజనాల మధ్య సమతుల్యతను కలిగి ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. ప్రజా ప్రయోజనాలను లేదా ఇతరుల హక్కులను పరిరక్షించడానికి అటువంటి పరిమితి సమర్థించబడే చోట ఆ హక్కులను పరిమితము చేయడానికి రాజ్యాంగపరమైన లైసెన్స్ మంజూరు

చేయబడుతుందని పేర్కొంది. రాజ్యాంగ ధర్మాసనము యొక్క ఈ క్రింది పరిశీలనలను సూచించడము కూడా సంబంధితంగా ఉంటుందిః

“65. . అదే సమయంలో, ఒక పరిమితి యొక్క సహేతుకతను లక్ష్యం పద్ధతిలో మరియు సాధారణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, మరియు ఆంక్షలు విధించే వ్యక్తుల అభిప్రాయం నుండి లేదా సంగ్రహమైన పరిశీలనల ద్వారా నిర్ణయించాలి.(హనిఫ్ క్యురేషి బీహార్ రాష్ట్రం మహమ్మద్హనిఫ్ క్వారెషీ బీహార్ రాష్ట్రం, ఎయిర్ 1958 ఎస్సీ 731: 1959 - దక్షిణ మధ్య రైల్వే 629).ఎమ్.ఆర్.ఎఫ్. లో కేరళ రాష్ట్రం [ఎమ్.ఆర్.ఎఫ్. లిమిటెడ్ వర్సెస్స్టేట్ ఆఫ్ కేరళ, (1998) 8 ఎస్ సి సి227: 1999 ఎస్ సి సి (ఎల్ మరియు ఎస్) 1], ఈ న్యాయస్థానం చట్టబద్ధమైన ఏర్పాటు యొక్క హేతుబద్ధతను పరిశీలించడంలో ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి:

1. రాష్ట్ర విధానము యొక్క మార్గదర్శక సూత్రాలు.

2. సాధారణ ప్రజల ప్రయోజనాల అవసరానికి మించి పరిమితులు ఏకపక్షంగా లేదా అధిక స్వభావము కలిగి ఉండకూడదు.

3. పరిమితుల యొక్క సహేతుకతను నిర్ధారించడానికి, సార్వత్రిక అనువర్తనం కోసం ఎటువంటి నైరూప్య లేదా సాధారణ నమూనా

లేదా స్థిర సూత్రం నిర్దేశించబడదు మరియు మారుతున్న పరిస్థితులకు సంబంధించి కూడా ఇది సందర్భానుసారంగా మారుతుంది, మానవ విలువలు జీవితం, రాజ్యాంగం యొక్క సామాజిక తత్వశాస్త్రం, ప్రస్తుత పరిస్థితులు మరియు పరిసర పరిస్థితులు.

4. ఆర్టికల్ 19(6) ద్వారా విధించబడిన ఆంక్షలు మరియు సామాజిక నియంత్రణ మధ్య న్యాయమైన సమతుల్యతను పాటించాలి.

5. ఆంక్షల ద్వారా సంతృప్తి చెందడానికి ఉద్దేశించబడిన సామాజిక అవసరాలు మరియు విలువలు ప్రబలంగా ఉండాలి.

6. విధించబడిన ఆంక్షలు మరియు సాధించడానికి ప్రయత్నించే లక్ష్యముల మధ్య ప్రత్యక్ష మరియు సమీప సంబంధము లేదా సహేతుకమైన సంబంధము ఉండాలి. ఆంక్షలు మరియు చట్టము యొక్క లక్ష్యము మధ్య ప్రత్యక్ష సంబంధము ఉన్నట్లయితే,

చట్టము యొక్క రాజ్యాంగబద్ధతకు అనుకూలంగా ఒక బలమైన

భావన సహజముగా తలెత్తుతుంది.

268. ***మోడరన్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్*** (పైన పేర్కొన్న) విషయములో ఇది గమనించవలసిన విషయము. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సుల్లో విద్యార్థుల ప్రవేశాన్ని ప్రధానంగా నియంత్రించే చట్టము మరియు నిబంధనల యొక్క చెల్లుబాటును న్యాయస్థానం పరిగణిస్తుంది, మరియు దాని క్రింద చేసిన నిబంధనలు. దామాషా పరీక్షను వర్తింపజేస్తూ, పెద్ద ప్రజా ప్రయోజనము కోసం అటువంటి చర్యలను కోరుతుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. అటువంటి ప్రైవేట్ సంస్థలు స్వయంగా నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (సిఇటి)లో గుర్తించబడిన మాల్ ప్రాక్టీసులకు సంబంధించి, ఇది పేర్కొంది, నిస్సందేహంగా, ప్రతిభ మరియు శ్రేష్ఠతను ప్రోత్సహించడము మరియు అక్రమాలను అరికట్టడము విద్యార్థి సంఘము యొక్క పెద్ద ఆసక్తి మరియు సంక్షేమము. అప్పీలుదారులు తమ "వృత్తిని" కొనసాగించడానికి హక్కుపై "పరిమితులు"గా ఉండవచ్చని, అవి స్పష్టంగా "సహేతుకమైనవి" మరియు దామాషా పరీక్షను సంతృప్తిపరుస్తాయని న్యాయస్థానం పేర్కొంది.

269. ***జయంతిలాల్ రతన్‌చంద్ షా*** (పైన పేర్కొన్న) కేసులో బ్యాంకు నోట్లను ఆస్తిగా న్యాయస్థానం పరిగణించింది, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 - ఎ ప్రకారం ఉల్లంఘించేలా అసమంజసమైన ఆంక్షలు విధించిన కారణగా, దామాషా సిద్ధాంతాన్ని సేవలో ఉంచాలని కోరింది.

270. ***మోడరన్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్*** (పైన పేర్కొన్న) విషయంలో పునరుత్పత్తి చేయబడిన ఇజ్రాయెల్ సర్వోన్నత న్యాయస్థానము యొక్క మాజీ చీఫ్ జస్టిస్ అహరోన్ బరాక్ చేత నాలుగు-కోణాల పరీక్షను నిర్వర్తించబడినది.

271. క్రింద మూడు ఆందోళనలను తీర్చే లక్ష్యంతో ఆక్షేపిత నోటిఫికేషన్ జారీ చేయబడింది:

(i) ఎసబిఎన్ ల యొక్క నకిలీ కరెన్సీ నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉన్నందున మరియు నకిలీ నోట్ల నుండి నిజమైన బ్యాంకు నోట్లను సులభముగా గుర్తించడము కష్టంగా గుర్తించబడింది;

(ii) అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను లెక్కలోకి తీసుకోని సంపదను నిల్వ చేయడానికి ఉపయోగించినట్లు కనుగొనబడింది, ఇది చట్టాన్ని అమలు చేయు సంస్థల ద్వారా చేసిన పెద్ద నగదు రికవరీల నుండి స్పష్టంగా కనిపించింది; మరియు

(iii) మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు ఉగ్రవాదము వంటి విధ్వంసక కార్యకలాపాలకు ఆర్థిక సహాయము చేయడానికి నకిలీ కరెన్సీని ఉపయోగిస్తున్నారని కూడా కనుగొనబడింది, ఇది దేశ ఆర్థిక వ్యవస్థ మరియు భద్రతకు నష్టము కలిగిస్తుందని పేర్కొనబడింది.

272.ఈ లక్ష్యాలను సాధించే ఉద్దేశ్యంతో, కేంద్ర బోర్డు సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.500/- మరియు రూ.1000/- విలువ కలిగిన బ్యాంకు నోట్లను రద్దు చేస్తూ నిర్ణయము తీసుకుంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300-A ప్రకారం బ్యాంకు నోట్లను కలిగి ఉండటము అనేది హక్కు అని భావించి, విధించిన పరిమితి సరైన ప్రయోజనము కోసమేనని నియమించబడినది. ఊహకు అందని విషయమేమిటంటే, పైన పేర్కొన్న మూడు లక్ష్యాలు అంటే నకిలీ కరెన్సీ నిర్మూలన, నల్లధనము మరియు ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడము (టెర్రర్ ఫైనాన్సింగ్) సరైన ప్రయోజనము లేదని చెప్పవచ్చు. అందువల్ల, మొదటి పరీక్ష సంతృప్తి చెందిందని తెలియజేస్తుంది.

273. రెండవ పరీక్ష ఏమిటంటే, అటువంటి పరిమితిని అమలు చేయడానికి చేపట్టిన చర్యలు ఆ ప్రయోజనమును హేతుబద్ధంగా నెరవేర్చడానికి అనుసంధానించబడిందా-అనేదే నెక్సస్ పరీక్షగా పిలువబడుతుంది. అందువల్ల, ప్రస్తుత కేసులో తీసుకున్న చర్యలకు సాధించాల్సిన ఉద్దేశ్యంతో సహేతుకమైన సంబంధము ఉందా అనేది ఇక్కడ ప్రశ్న. పైన చర్చించినట్లుగా, నకిలీ కరెన్సీ నోట్లు, నల్లధనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని నిర్మూలించడమే విముద్రీకరణ యొక్క లక్ష్యము. రూ.500/- మరియు రూ.1000/-ల కన్న అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను రద్దు చేయడము వల్ల సాధించాలనుకున్న మూడు ప్రయోజనాలు సహేతుకమైన సంబంధము లేదని చెప్పగలరా? నకిలీ కరెన్సీ బ్యాంకు నోట్లు, నల్లధనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు టెర్రర్ ఫైనాన్సింగ్ సమస్యలను పరిష్కరించడానికి పైన పేర్కొన్న ప్రయోజనాలతో పెద్ద విముద్రీకరణ చర్యలకు మధ్య సహేతుకమైన సంబంధము ఉందని మేము గుర్తించాము. అందువల్ల, రెండవ పరీక్ష సంతృప్తికరముగా ఉంది.

274. మూడవ పరీక్షకు సంబంధించినంతవరకు, తక్కువ పరిమితితో అదే ఉద్దేశ్యాన్ని సాధించే ప్రత్యామ్నాయము చర్యలు లేనందున చేపట్టిన చర్య అవసరమా అని పరిశీలించాల్సిన అవసరం ఉంది. ***ఎమ్. ఆర్. ఎఫ్ లిమిటెడ్ వర్సెస్. ఇన్స్పెక్టర్ కేరళ ప్రభుత్వం మరియు ఇతరులు***((1998)

8 ఎస్ సి సి 227 31), పరిమితుల యొక్క సహేతుకతను నిర్ధారించడానికి, సార్వత్రిక అనువర్తనముగా ఉండటానికి ఏ నైరూప్యము లేదా సాధారణ నమూనా లేదా స్థిర సూత్రాన్ని నిర్దేశించలేమని మరియు ఇది కేసును బట్టి మారుతుంది. పైన పేర్కొన్న లక్ష్యాలను చేరుకోవడానికి ఏ కొలత అవసరము అనేది ప్రత్యేకంగా నిపుణుల పరిధిలోకి వుంటుంది. RBI, ఇప్పటికే నిర్వహించినట్లుగా, ఆర్థిక మరియు ద్రవ్య విధానము మరియు కరెన్సీ నిర్వహణ మరియు నియంత్రణకు సంబంధించిన సమస్యలలో భౌతిక పాత్రను పోషిస్తుంది. నకిలీ కరెన్సీ, నల్లధనం, టెర్రర్ ఫైనాన్సింగ్ మరియుమాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి అన్ని వివరాలను కలిగి ఉన్నందున కేంద్ర ప్రభుత్వంఈ విషయములో ప్రధాన పాత్రను పోషిస్తుంది. అందువల్ల, నకిలీ కరెన్సీ, నల్లధనము, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనేది ఆర్బీఐతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వ యొక్క నిర్ణయానికి వదిలేయడము మంచిది. అట్టి నిర్ణయనుసారము స్పష్టమైన అహేతుక మరియు అసమంజసమైన పద్ధతిలో అమలు చేయకపోతే, న్యాయస్థానము దినిలో జోక్యము చేసుకోవడము ఆసాధ్యము.

275. ఏదేమైనా, తక్కువ పరిమితితో ఏ ప్రత్యామ్నాయ చర్యను చేపట్టపట్టాలా లేదా అని నిర్వచించడము చాలా కష్టము. కేవలం రూ. 500/- విలువ కలిగిన నోట్లను మాత్రమే రద్దు

చేయాలా లేదా రూ. 1000/- విలువ కలిగిన నోట్లను మాత్రమే రద్దు చేయాలా లేదా నిర్దిష్ట శ్రేణి బ్యాంకు నోట్లను రద్దు చేయాలా అనే దానిపై నిర్ణయించే నైపుణ్యము కోర్టులకు ఉందా అని పేర్కొంది. ఇవన్నీ పూర్తిగా నిపుణుల పరిధిలోకి వచ్చే రంగాలు మరియు న్యాయ సమీక్ష పరిధికి మించినవి.

276. నాల్గవ పరీక్షలో, సరైన ప్రయోజనము సాధించడము యొక్క ప్రాముఖ్యత మరియు రాజ్యాంగ హక్కుపై పరిమితిని నిరోధించే సామాజిక ప్రాముఖ్యత మధ్య సరైన సంబంధము లేదని నిజంగా చెప్పగలరా? ఒకవైపు నకిలీ కరెన్సీ, నల్లధనం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియుఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని అరికట్టడంతోపాటు రూ.500/- మరియు రూ.1000/- నోట్లను రద్దు చేసి, తద్వారా రద్దు చేయబడిన కరెన్సీ వినియోగంపై పరిమితి విధించాలా?

277. ఏ సందర్భంలోనైనా, డీమోనిటైజేషన్ ద్వారా, నోట్లపై ఉన్న హక్కు తీసివేయబడలేదు. పాత నోట్లను కొత్త నోట్లతో మార్చుకోవడముపై మాత్రమే ఆంక్షలు ఉండేవి, అవి కూడా క్రమంగా సడలించబడ్డాయి. రద్దు చేయబడిన నోట్లను బ్యాంకులో జమ చేయడానికి సంబంధించి,

ఎటువంటి పరిమితి లేదు. ఒక పౌరుడుకి 'నో యువర్ కస్టమర్ (KYC) కంప్లైంట్ బ్యాంక్ ఖాతాని కలిగి ఉంటే, అతను ఏదైనా మొత్తాన్ని డిపాజిట్ చేయవచ్చు మరియు చట్టబద్ధమైన కరెన్సీ యొక్క పూర్తి విలువను అతని ఖాతాలో పొందవచ్చు. అందువల్ల, బ్యాంకు నోట్లలోని ఆస్తి హక్కు తొలగించబడలేదు. ఒక నిర్దిష్ట తేదీ వరకు చట్టబద్ధమైన కరెన్సీ యొక్క పూర్తి విలువను బ్యాంక్ ఖాతాలో జమ చేయడానికి అర్హత ఉంటుంది. ఏదేమైనా, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, ఆన్లైన్ లావాదేవీలు మొదలైన నగదు రహిత లావాదేవీలపై ఎటువంటి పరిమితి లేదు.

278. ఆస్తిపై హక్కును తొలగించాలని కోరిన వాదనలో వాస్తవం లేదని మేము కనుగొన్నాము. ఏదేమైనా, ఈ హక్కుపై సహేతుకమైన ఆంక్షలు ఉన్నప్పటికీ, నకిలీ కరెన్సీ, నల్లధనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు ఉగ్రవాద ఫైనాన్సింగ్ వంటి చెడులను అరికట్టడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ఆంక్షలు విధించారు. అందువల్ల, నాలుగు అంచల పరీక్షను వర్తింపజేస్తే, దామాషా సిద్ధాంతం పూర్తిగా సంతృప్తి చెందిందని మేము కనుగొన్నాము.

279. ***కె. ఎస్. పుట్టస్వామి (రిట్రైర్డ్) మరియు మరొకరు*** (పైన పేర్కొన్న) కేసులో ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ ధర్మాసనము ఇచ్చిన తీర్పుపై ఆధారపడినంత వరకు, ఈ కేసు

వాస్తవాలలో, డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడానికి ప్రభుత్వము తీసుకున్న వివిధ చర్యల కారణంగా, లక్షలాది మంది పేదలు తమ బ్యాంకు ఖాతాలను తెరిచారని రాజ్యాంగ ధర్మాసనం కనుగొంది.వారు తమ బ్యాంకుల ద్వారా లావాదేవీలలోకి ప్రవేశించడం మరియు వారి బ్యాంకు ఖాతాల నిర్వహణ కోసం డిజిటల్ పద్దతి ఉపయోగించడము ద్వారా కూడా మంచి అభ్యాసానికి అలవాటు పడ్డారు. ఈ నేపథ్యంలో, మనీలాండరింగ్ లేదా నల్లధనాన్ని తనిఖీ చేసే పేరుతో అటువంటి వ్యక్తులందరికీ ఆధార్‌ను తప్పనిసరి చేయడం చాలా అసమానమని న్యాయస్థానం గుర్తించింది. అందులో చేసిన పరిశీలనలు ఈ కేసులో పరిశీలనలో పడిన వాస్తవ నేపథ్యం నేపథ్యంలో ఉన్నాయి. మా దృష్టిలో, పైన పేర్కొన్న పరిశీలనలు ప్రస్తుత కేసు వాస్తవాలకు వర్తించవు. దామాషా యొక్క నాలుగు అంచల పరీక్షను వర్తింపజేసినప్పుడు, ఆక్షేపిత నోటిఫికేషన్‌ను కొట్టివేయలేము అనే విషయాన్ని మేము ఇప్పటికే వివరంగా పరిశీలించాము.

280. ఏ సందర్భంలోనైనా, మా దృష్టిలో, విధించబడిన పరిమితులు మరియు సాధించాలనుకున్న లక్ష్యాల మధ్య ప్రత్యక్ష మరియు సన్నిహిత సంబంధము ఉన్నది.***ఎమ్. ఆర్. ఎఫ్. లిమిటెడ్.***(పైన పేర్కొన్న), కేసులో ఈ న్యాయస్థానం నిర్వహించిన, ఆంక్షలు మరియు చర్యల

మధ్య ప్రత్యక్ష సంబంధము ఉన్నట్లయితే, చర్యల యొక్క రాజ్యాంగబద్ధతకు అనుకూలంగా ఒక బలమైనదిగా భావించడం సహజంగా తలెత్తుతుంది.

281. మేము, ఆక్షేపిత 8 నవంబర్ 2016 తేదీనోటిఫికేషన్దామాషా సూత్రాన్ని ఉల్లంఘించదు అని వెల్లడిస్తున్నాము మరియు దాని ప్రకారం, కొట్టివేయబడదు.

సమస్య సంఖ్య. (v): 8 నవంబర్, 2016 నాటి ఆక్షేపిత నోటిఫికేషన్ అందించిన గడువు అసమంజసమైనదా?

282. ఆక్షేపిత నోటిఫికేషన్ లో పాత నోట్లని కొత్త నోట్లతో మార్చుకోవడానికి ఇచ్చిన గడువు అసమంజసమైనదనే వాదన ముందుకు తేబడినది.

283. 1978 చట్టం ప్రకారం, ఆర్డినెన్స్ 16 న నోటిఫై చేయబడింది జనవరి 1978, ఇది మార్చి 30 న చట్టంగా రూపాంతరం చెందింది 1978 చట్టంలోనిసెక్షన్ 3 ప్రకారం, అన్నీ పెద్ద బ్యాంకు నోట్లు, సెక్షన్ 26 లో ఏదైనా ఉన్నప్పటికీ RBI చట్టం, చెల్లింపు లేదా చెల్లింపులో చట్టపరమైన టెండర్గా నిలిపివేయబడింది ఏ ప్రదేశంలోనైనా ఖాతా. 1978 చట్టంలోనిసెక్షన్ 7

ప్రకారం, ప్రతి నోట్లరద్దు చేసిన నోట్ల మార్పిడికి టెండర్ వేయాలనుకునే వ్యక్తి తర్వాత కాకుండా వివరాలను తెలియజేస్తూ డిక్లరేషన్‌ను జనవరి 19, 1978 కంటే ముందే సమర్పించాలి.

284. 1978 చట్టంలోనిసెక్షన్ 8 ప్రకారం, విఫలమైన వ్యక్తి గడువులోపు ఏదైనా విముద్రీకరణ చేయబడిన నోట్ల మార్పిడి కోసం దరఖాస్తు చేసుకోవలేను దానిలోని సెక్షన్ 7 కిందటెండర్ చేయడానికి అర్హులు సెక్షన్ 7 ప్రకారం డిక్లరేషన్‌తో పాటు నోట్స్ అవసరం. దానికి గల కారణాలను వివరిస్తూ ప్రకటనతో పాటు లేదా నిర్దిష్ట కాలపరిమితిలోపు దరఖాస్తు చేయడంలో వైఫల్యం చెందితే సెక్షన్ 8(2). కింద నోట్లను సమర్పించడంలో విఫలమైన కారణాలపై RBI సంతృప్తి చెందవలేను. 19 జనవరి 1978 కి ముందు నిజమైనది, అది విలువను చెల్లించగలదు సెక్షన్‌లోనిసబ్-సెక్షన్ (4)లో పేర్కొన్న పద్ధతిలో నోట్స్7 వాటిలో.సెక్షన్ 8 లోని సబ్-సెక్షన్ (3) కింద, నోట్ల విలువను ఆర్‌బీఐ చెల్లించాలని తిరస్కరిస్తు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అప్పీలు దాఖలు చేయడమైనది.

285. ఈ విధంగా 1978 చట్టం ప్రకారం, రద్దు చేసిన నోట్లను మార్చుకునేందుకు మూడు రోజులు' గడువు ఇచ్చారు.ఒకవేళ ఎ వ్యక్తి పేర్కొన్న వ్యవధిని, సద్వినియోగం చేసుకోకపోతే ఐదు రోజుల గ్రేస్ పీరియడ్‌ని అందుబాటులో ఉంచబడింది ఈ వ్యవధిలో మూడు రోజులలోపు

సమర్పించుకోవడానికి గల కారణాలను నిజాయితీతో RBI సంతృప్తి చెందితేనే డబ్బును మార్పిడి చేసుకోవచ్చు. అందుకని, అందరికీ అందుబాటులో ఉండే కాలం మూడు రోజుల నుండి ఐదు రోజులకు పొడిగించబదిండి.ఒక కాలము అసమంజసమైనది మరియు ప్రాథమిక హక్కుల ఉల్లంఘన గురించి సవాలు లేవనతబడినది.***జయంతిలాల్***(పైన పేర్కొనబడిన) కేసులో రాజ్యాంగ ధర్మాసనం లోని న్యాయమూర్తి రతన్‌చంద్ షా ఈ విధంగా గమనించారు:

> "10. అయితే, ఆర్టికల్ 31 ఉల్లంఘించలేదని భావించినప్పటికీ, విముద్రీకరణ చట్టము 7, 8 సెక్షన్ల కింద అధిక విలువ కలిగిన నోట్ల మార్పిడికి నిర్దేశించిన సమయం అసమంజసమైనదని, వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్ల తరపున వాదించారు. ***విముద్రీకరణ చట్టం సాధించాలనుకున్న ఉద్దేశ్యంతో చట్టంలోని పై నిబంధనలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు, అంటే, వీలైనంత త్వరగా అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్ల చెలామణిని నిలిపివేయడం, పిటిషనర్ల యొక్క పై వాదనను అంగీకరించలేము.16-1-1978 గడువు ముగిసేనాటికి అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లు చట్టబద్ధంగా మారడం ఆగిపోయినందున మరియు సెక్షన్ 4 కింద ఊహించిన విధంగా ఒక వ్యక్తి నుండి మరొకరికి ఆ నోట్లను స్వాధీనం చేసుకోవడంపై నిషేధం దృష్ట్యా, ఇది ఖచ్చితంగా అవసరం అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను కలిగి ఉన్నవారికి ఇతరుల వద్దకు బదిలీ చేయడానికి ఎటువంటి అవకాశం***

అందుబాటులో లేదని నిర్ధారించడానికి. అదే సమయంలో అటువంటి నోట్లను కలిగి ఉన్నవారు అదే మార్పిడిని పొందడానికి సహేతుకమైన అవకాశాన్ని కల్పించడం అవసరం. అయితే, అటువంటి మార్పిడికి సమయం పరిమితం కానట్లయితే, అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను సంబంధిత అధికారులకు తెలియకుండానే ఒక వ్యక్తి నుండి మరొకరికి బదిలీ చేయవచ్చు మరియు అటువంటి బదిలీ చేయబడిన ఎవరైనా ఆ తర్వాత ఏ రోజున అయినా బ్యాంక్‌లోకి వెళ్లి తన మార్పిడిని కోరవచ్చు. అలాంటప్పుడు, అటువంటి వ్యక్తి 16-1-1978 న నోట్లకు యజమాని లేదా హోల్డర్ కాదని నిరూపించడం బ్యాంకుకు దాదాపు అసాధ్యం. *అటువంటి పరిస్థితిలో విముద్రీకరణ చట్టం సాధించాలనుకున్న వస్తువు ఓడిపోయి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సహజంగానే, ఈ పోటీ మరియు భిన్నమైన పరిశీలనల మధ్య సమతుల్యతను సాధించడానికి విముద్రీకరణ చట్టంలోని సెక్షన్ **7(2) 19-1-1978** వరకు నోట్లను మార్చుకునే సమయాన్ని పరిమితం చేసింది. అయితే, ఆ తర్వాత కూడా, సెక్షన్ **8** ప్రకారం, అధిక విలువ కలిగిన నోట్లను **24-1-1978** వరకు బ్యాంక్ నుండి మార్చుకోవచ్చు, సెక్షన్ కింద నిర్దేశించిన సమయంలోగా అటువంటి మార్పిడికి దరఖాస్తు చేయడంలో విఫలమవడానికి గల కారణాలను టెండరుదారు వివరించగలిగితే. **7(2)** విముద్రీకరణ చట్టం. అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను అందులో నిర్దేశించిన సమయానికి మార్పిడికి సంబంధించి పైన పేర్కొన్న నిబంధనలే కాకుండా, సెక్షన్ **7** లోని సబ్-సెక్షన్ **(7)** లో వ్రాతపూర్వకంగా నమోదు*

చేయడానికి కారణాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతిస్తూ ఏర్పాటు చేయబడింది.ఏదైనా సందర్భంలో లేదా కేసుల తరగతిలో అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్లను మార్పిడికి టెండర్ చేసే వ్యవధిని పొడిగించండి. 19-1-1978 నాటికి సెక్షన్ 7 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం అన్ని వివరాలతో పూర్తి చేసిన డిక్లరేషన్‌ను అందించిన తర్వాత, 19-1-1978 నాటికి హోల్డర్‌కు మారకం విలువను పొందే అర్హత ఉందని సెక్షన్ 7 మరియు 8 యొక్క సంయుక్త పఠనం నుండి స్పష్టంగా తెలుస్తుంది. ఎలాంటి అనుమతి లేదా అడ్డంకులు లేకుండా బ్యాంకు నుండి అతని నోట్లు; ఆ తర్వాత, 24-1-1978 వరకు, అతను 19-1-1978 లోగా దరఖాస్తు చేసుకోలేకపోవడానికి గల కారణాలను సంతృప్తికరంగా వివరించగలిగితే, ఆ తేదీ తర్వాత కాల వ్యవధిని పొడిగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వగలిగితే, అతను బ్యాంక్ నుండి అటువంటి మార్పిడికి కూడా అర్హులు. ***అటువంటి మార్పిడి. అధిక విలువ కలిగిన నోట్ల మార్పిడికి సంబంధించిన చట్టం యొక్క పథకం కాబట్టి, అధిక విలువ కలిగిన నోట్లను మార్చుకునే సమయం మరియు విధానం అసమంజసమైన, అన్యాయమైన మరియు పిటిషనర్ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేవి అని చెప్పలేము.***

[ప్రాధాన్యత ఇవ్వబడినది]

286. ఈ మార్పిడి సమయాన్ని పరిమితం చేయనట్లైతే సంబంధిత అధికారులకు తెలియకుండానే ఒక వ్యక్తి నుంచి ఇంకొకరికి అధిక విలువ కలిగిన బ్యాంకు నోట్ల చెలామణి మరియు బదలాయింపు జరగవచ్చని మరియు ఆ తరువాత ఏ రోజైన ఆ విధంగా బదలాయింపు పొందిన వ్యక్తి బ్యాంకునకు వెళ్ళి తన నోట్ల యొక్క మార్పిడిని గురించి డిమాండ్ చేయవచ్చునని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ విధంగా జరిగినప్పుడు విముద్రీకరణ చట్టము సాధించదలచిన లక్ష్యమే విఫలమవుతుందని న్యాయస్థానం భావించినది. తేదీ 01.16.1978 మరియు 19.01.1978 మధ్య తన నోట్లను బ్యాంకు నుండి మార్పిడి చేసుకోవడానికి ఆ నోట్లను కలిగిన వ్యక్తి అర్హుడని న్యాయస్థానం కనుగొన్నది. మూడు రోజుల పరిమితి ఆహేతుకము అన్యాయము మరియు దరఖాస్తుదారుని యొక్క ప్రాధమిక హక్కుల ఉల్లంఘన అనే వాదనను స్పష్టముగా నిరాకరించడము జరిగినది.

287. ప్రస్తుత కేసులో ప్రత్యేకముగ నిర్దేశించిన బ్యాంకు నోట్ల(SBNs) మొత్తము ఎంతైనా దానిని, మీ ఖాతాదారును గురించి తెలుసుకోండి (కేవైసి) ఫిర్యాదు బ్యాంకు ఖాతాలో ఏ విధమైన పరిమితి/అడ్డంకి లేకుండా జమ చేయడానికి 52 రోజుల సమయం ఉన్నది, కానీ ***జయంత్ లాల్***

రతన్ చంద్ షా(పైన పేర్కొన్న) కేసులో ఆ సమయము మూడు రోజులు మాత్రమే. అది ప్రస్తుత వివాదాస్పద ప్రకటనలో ఇచ్చిన దానితో పోల్చి చూసినప్పుడు చాలా తక్కువ అయి ఉన్నది. పైన చెప్పబడిన ***జయంత్ లాల్ రతన్ చంద్ షా*** కేసులో రాజ్యాంగ ధర్మాసనం యొక్క తీర్పునుపరిశీలించినప్పుడు, ఏ విధంగా 52 రోజుల సమయము అహేతుకము అన్యాయముమరియు దరఖాస్తుదారుని యొక్క ప్రాధమిక హక్కుల ఉల్లంఘన అవుతుంది, అనేది మాకు అర్ధం కావడం లేదు.

288. అందువలన ప్రస్తుత వివాస్పదమైన తేదీ 08.11.2016 నాటి ప్రకటనలో నోట్ల మార్పిడి కోసం నిర్దేశితమైన సమయము అహేతుకము కాదని నిర్ధారించడమైనది.

వివాదాంశము-IV : 2017 చట్టములోని 4 వ సెక్షన్ యొక్క ఒకటవ ఉప సెక్షన్ క్రింద జారీ చేయబడిన ప్రకటనలో నిర్దేశించబడిన సమయం తరువాత రద్దు చేయబడిన నోట్లను అంగీకరించడానికి, 2017 చట్టములోని 3 వ సెక్షన్ మరియు 4(i)వ సెక్షన్ లోని నిర్దేశాల నుండి విడిగా, 4 వ సెక్షన్ యొక్క రెండవ ఉప సెక్షన్ క్రింద భారత రిజర్వు బ్యాంకునకు అధికారం ఉందా?

289. 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 2 వ ఉప సెక్షన్ క్రింద భారత రిజర్వు బ్యాంకునకు స్వయం నిర్ణయాధికారం ఉన్నదని చెప్పడానికి శ్రీ దివాన్ ప్రయత్నించినారు.

2017 చట్టములోని నిర్దేశితముల యొక్క సందర్భోచితమైన మరియు సామరస్యపూర్వకమైన అమరిక:

290. పై వాదన యొక్క పరిశీలనకు 2017 వ చట్టములోని 3 మరియు 4 వ సెక్షను లను ఉటంకించడము సమంజసము. అవి ఈ క్రింద చెప్పబడినవి:

> "**3. భారత రిజర్వు బ్యాంకు మరియు కేంద్ర ప్రభుత్వము యొక్క బాధ్యత నుండి బ్యాంకు నోట్లు తొలగించబడుట:-** నిర్ణీతమైన తేదీ న/నుండి భారత రిజర్వు బ్యాంకు చట్టము 1934 (2/1934)లోనూ లేక అమలులో ఉన్న ఏ ఇతర చట్టాలలోనూ ఏమి చెప్పబడి ఉన్నప్పటికి, భారత రిజర్వు బ్యాంకు చట్టము 1934 లోని 26 సెక్షన్ యొక్క రెండవ ఉప సెక్షన్ క్రింద తేదీ 08.11.2016 న భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఎస్.ఓ. 3407(ఇ) అనే సంఖ్య కలిగిన ప్రకటన ప్రకారం, చట్ట బద్దంగా అమలు నుంచి తొలగించబడిన నిర్ధారిత బ్యాంకు నోట్లను, ఈ చట్టములోని 34 వ సెక్షన్ క్రింది భారత రిజర్వు బ్యాంకు యొక్క బాధ్యత నుండియు మరియు ఈ చట్టములోని 26 వ సెక్షన్ యొక్క

(1)వ ఉప సెక్షన్ క్రింది భారత ప్రభుత్వము యొక్క హామీ నుండియు తొలగించడమైనది.

4. నిర్ధారిత బ్యాంకు నోట్ల యొక్క మార్పిడి:

1) 3 వ సెక్షన్లో ఏమి చెప్పబడియున్నప్పటికి, తేదీ 08.11.2016 నాడు లేక అంతకు ముందు నిర్ధారిత బ్యాంకు నోట్లను కలిగియున్న వ్యక్తులు ఉదార కాల వ్యవధిలోగా తగిన ప్రకటనలు లేక వాజ్మూలము, వానిని ఆయా రిజర్వు బ్యాంకు కార్యాలయములో కానీ లేక నిర్ధారించబడిన విధానములో కానీ సమర్పించడానికి అర్హులైయున్నారు. వారు ఎవరంటే :-

i) కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన ప్రకటనలోని షరతులకు లోబడి, తేదీ 09.11.2016 మరియు తేదీ 30.12.2016 మధ్య గల సమయంలో తాను దేశాంతరములో ఉన్నానని వాజ్మూలము ఇచ్చిన ఏ భారత పౌరుడు అయిన; లేదా

ii) కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రకటనలలో నిర్దేశించబడిన ఆయా తరగతుల వ్యక్తులు మరియు ఆయా కారణాల వలన.

2) తగిన విధంగా సరి నిరూపణల తరువాత, 3 వ సెక్షన్లో చెప్పబడిన విధంగా, ప్రకటనలో నిర్ణీతమైన సమయం లోపల, నోట్లను జమ చేయలేకపోవడానికి చెప్పబడిన కారణాల వాస్తవికతను గురించి సంతృప్తి చెందినట్లైతే, ఆ నోట్ల విలువను, మీ ఖాతాదారుని గురించి తెలుసుకోండి

(కేవైసి) ఫిర్యాదు ఖాతాలో, అందులో నిర్దేశించిన విధంగా రిజర్వు బ్యాంకు జమ చేయవచ్చు.

3) (2) వ ఉప సెక్షన్ క్రింద నోట్ల విలవను జమ చేయడానికి రిజర్వు బ్యాంకు యొక్క నిరాకరణ వలన వ్యధితుడైన ఏ వ్యక్తి అయిన రిజర్వు బ్యాంకు యొక్క కేంద్ర మండలి ముందు ఆ నిరాకరణ తనకు తెలియచేయబడిన 14 రోజులలోగా తన విన్నపాన్ని సమర్పించుకొనవచ్చును.

వివరణ: - ఈ సెక్షన్ కోసం "మీ ఖాతాదారుని గురించి తెలుసుకోండి (కేవైసి) ఫిర్యాదు ఖాతా" అనే వ్యక్తీకరణ తెలిపేది ఏమంటే బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (10/1949) లో నిర్దేషించబడిన నిబంధనలలోని షరతులను పాటించిన ఖాతా అని .

291. 2017 వ చట్టములోని 3 వ సెక్షన్ యొక్క ప్రభావము ప్రకారం ప్రస్తుత వివాదాస్పద ప్రకటన వలన చట్టబద్ద చలామణి నుండి తొలగించబడిన నిర్దేశిత బ్యాంకు నోట్ల(SBNs) గురించి, భారత రిజర్వు బ్యాంకు చట్టములోని 34 వ సెక్షన్ క్రింద ఇవ్వబడిన బాధ్యత నుండి భారత రిజర్వు బ్యాంకు విముక్తమైనది మరియు భారత రిజర్వు బ్యాంకు చట్టములోని 26 వ సెక్షన్ యొక్క (1)వ ఉప సెక్షన్ క్రింద ఇవ్వబడిన హామీ నుండి కేంద్ర ప్రభుత్వము విముక్తమైనది. తేదీ 09.11.2016 నుండి చట్టబద్ద చలామణి నుండి తొలగించబడిన ఆయా

బ్యాంకు నోట్ల గురించి భారత రిజర్వు బ్యాంకునకు మరియు కేంద్ర ప్రభుత్వమునకు గల బాధ్యతల గురించి స్పష్టత మరియు పరిసమాప్తిలను నిర్దేశించడమే 2017 చట్టములోని 3 వ సెక్షన్ యొక్క చట్ట ఉద్దేశము.

292. 2017 వ చట్టములోని 3 వ సెక్షన్ లో ఏమి చెప్పబడి ఉన్నప్పటికీ, ఒక తరగతికి చెందిన వ్యక్తులు తగు వాజ్మూలములు మరియు ప్రకటనలతో ఆయా భారత రిజర్వు బ్యాంకు కార్యాలయములలో కానీ లేక అందులో చెప్పబడిన విధానములో కానీ సమర్పణ చేయడానికి అర్హులని 2017 చట్టములోని 4 వ సెక్షన్ యొక్క (1)వ ఉప సెక్షన్ నిర్ధారిస్తున్నది. కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన ప్రకటనలో నిర్దేశించబడిన షరతులకు లోబడి తేదీ 09.11.2016 మరియు తేదీ 30.12.2016 మధ్య తాను దేశాంతరములో ఉన్నానని వాజ్మూలము ఇచ్చిన భారత పౌరుని గురించి, ఆ ప్రకటనలో చెప్పబడిన షరతులకు లోబడి, నిర్దేశిత బ్యాంకు నోట్లను (SBNs) కలిగి యున్న వ్యక్తి, ఉదార కాల వ్యవధిలోగా (ఆ నోట్లను) సమర్పించడానికి అర్హతను కల్పిస్తూ ప్రకటనను జారీ చేయడానికి, 2017 చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 1 వ ఉప సెక్షన్ లోని అంశం (ii) కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది.

293. ప్రస్తుత వివాదాస్పద ప్రకటన మరియు 2017 చట్టములోని 3 వ సెక్షన్ ల వలన రద్దు చేయబడిన నోట్లు, చట్టబద్దమైన చలామణిని కోల్పోవడము మరియు ఆర్బిఐ చట్టము లోని సెక్షన్ 34 క్రింద భారత రిజర్వు బ్యాంకు యొక్క బాధ్యతల నుండి మరియు భారత రిజర్వు బ్యాంకు చట్టములోని 26 వ సెక్షన్ యొక్క (1)వ ఉప సెక్షన్ క్రింద భారత ప్రభుత్వము యొక్క హామీ నుండి విముక్తము అవ్వడము జరిగినప్పటికీ, 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ క్రింద ఒక వెసులుబాటును కల్పించడమైంది. కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన ప్రకటనలో నిర్దేశించబడిన షరతులకు లోబడి తేదీ 09.11.2016 మరియు తేదీ 30.12.2016 మధ్య తాను దేశాంతరములో ఉన్నానని వాంగ్మూలము ఇచ్చిన భారత పౌరుని గురించి 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క (1)వ ఉప సెక్షన్ లోని అంశం (i) వ్యవహరిస్తున్నది. అదేవిధంగా తేదీ 30.12.2016 న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనను జారీ చేయడమైనది. 2017 చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 1 వ ఉప సెక్షన్ లోని అంశం (ii) ప్రకారం, మరోవిధంగా అయితే చట్టబద్ద చలామణి నుండి తొలగింపబడిన నిర్దేశిత బ్యాంకు నోట్లను (SBNs), ఆయా తరగతి వ్యక్తులకు, ఆ ప్రకటనలో చెప్పబడిన కారణాల వలన సమర్పించడానికి ఒక వెసులుబాటును కల్గించడానికి కేంద్ర ప్రభుత్వానికి ఆధికారం ఇవ్వబడింది. ప్రస్తుత వివాదాస్పద ప్రకటనలో

నిర్దేశించిన సమయంలోగా అంటే తేదీ 30.12.2016 కు ముందు, నోట్లను జమ చేయలేకపోవడానికి గల కారణాల వాస్తవికతను గురించి తృప్తి చెందినట్లైతే, 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 2 వ ఉప సెక్షన్ క్రింద, "మీ ఖాతాదారుని గురించి తెలుసుకోండి (కేవైసి) ఫిర్యాదు ఖాతా"లో నిర్దేశించిన విధంగా, భారత రిజర్వు బ్యాంకు జమ చేయవచ్చు. కానీ ఆ విధంగా చేసే ముందు, తేదీ 30.12.2016 కు ముందు నోట్లను జమ చేయలేకపోవడానికి గల కారణాల వాస్తవికతను కనుగొనడానికి అవసరమైన సరి నిరూపణలను భారత రిజర్వు బ్యాంకు చేయవలసి ఉంటుంది. 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 2 వ సెక్షన్ లోని నిర్దేశితాలు కొంత వరకు 1973 వ చట్టములోని 8 వ సెక్షన్ యొక్క 1 మరియు 2 వ ఉప సెక్షన్లలోని నిర్దేశితాలకు సరిపోలిన విధంగా ఉన్నాయి. 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క (2)వ ఉప సెక్షన్ క్రింద నోట్ల విలువను జమ చేయడానికి రిజర్వు బ్యాంకు యొక్క నిరాకరణ వలన వ్యథితుడైన ఏ వ్యక్తి అయినా, రిజర్వు బ్యాంకు యొక్క కేంద్ర మండలి ముందు, ఆ నిరాకరణ తనకు తెలియచేయబడిన 14 రోజులలోగా తనవిన్నపాన్ని సమర్పించుకోవడానికి, ఇందులోని 3 వ ఉప సెక్షన్ వీలు కల్పిస్తున్నది. ఈ నిర్దేశనము కొంత వరకు 1973 చట్టములోని 8 వ సెక్షన్ యొక్క 3 వ ఉప సెక్షన్ ను సరిపోలియున్నది.

294. అందువలన 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ ఒక సమీకృత విధానాన్ని నిర్దేశిస్తున్నదని స్పష్టం అవుతున్నది. నిర్దేశిత బ్యాంకు నోట్లు కలిగి ఉన్న వ్యక్తులు తేదీ 08.11.2016 న లేదా అంతకుముందు, (వానిని) తగు ప్రకటనలు లేదా వాఙ్మూలముతో కూడా సమర్పించేందుకు ఒక వెసులుబాటు కల్పించడానికి 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 1 వ ఉప సెక్షన్ కేంద్ర ప్రభుత్వానికి ఆధికారం కల్పిస్తున్నది. తేదీ 09.11.2016 మరియు తేదీ 30.12.2016 మధ్య దేశాంతరములో ఉన్న భారత పౌరులకు (1)వ ఉప సెక్షన్ వర్తిస్తుంది. ఆ ప్రకటనలో చెప్పబడిన ఆయా తరగతి వ్యక్తులకు మరియు ఆయా కారణాలకు సంబందించి వెసులుబాటు కల్పించే వీలును కేంద్ర ప్రభుత్వానికి ఇందులోని 2 వ (Clause-2) అంశం కల్గిస్తున్నది. 1 వ ఉప సెక్షన్ పరిధిలోని కేసుల పరిశీలనను గురించి 2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 2 వ ఉప సెక్షన్ నిర్దేశిస్తున్నది. అవసరమైన సరినిరూపణల తరువాత తేదీ 30.12.2016 కు ముందు నోట్లను జమ చేయలేకపోవడానికి గల కారణాల వాస్తవికతను గురించి తృప్తి చెందినట్లైతే, ఆ నోట్ల విలువను ఆ వ్యక్తి యొక్క “మీ ఖాతాదారుని గురించి తెలుసుకోండి (కేవైసి) ఫిర్యాదు ఖాతా”లో జమ చేయడానికి భారత రిజర్వు బ్యాంకును ఇది(2017 వ చట్టములోని 4 వ సెక్షన్ యొక్క 1 మరియు 2 ఉప సెక్షన్ లు) నిర్దేశిస్తున్నది.

ఏ వ్యక్తి అయిన 2 వ ఉప సెక్షన్ క్రింది భారత రిజర్వు బ్యాంకు యొక్క నిరాకరణ వలన వ్యధితుడు అయినట్లైతే అతనికి అప్పీలు చేసుకునే అవకాశాన్ని 3 వ ఉప సెక్షన్ నిర్దేశిస్తున్నది.

295. ***పోపట్లాల్ షా వర్సెస్ మద్రాసు రాష్ట్రం*{[1953] 4 SCR 677}** కేసులో ఈ న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం ఈ విధంగా గమనించింది:

> "శాసన ఉద్దేశ్యాన్ని నిర్ధారించడానికి, ఒక శాసనంలోని అన్ని భాగాలను కలిపి, ప్రతి పదం, పదబంధం లేదా వాక్యాన్ని చట్టం యొక్క సాధారణ ఉద్దేశ్యం మరియు లక్ష్యం వెలుగులో, పరిగణనలోకి తీసుకోవాలి."

296. ***పీర్ లెస్ జనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కంపెనీ లిమిటెడ్***(పైన పేర్కొనబడిన) విషయంలో ఈ న్యాయస్థానం యొక్క ఈ క్రింది పరిశీలనలను లాభదాయకంగా సూచించవచ్చు:

> “33. వ్యాఖ్యానం అనేది వచనం, సందర్భం మీద తప్పనిసరిగా ఆధారపడి ఉండాలి. అవి వ్యాఖ్యానానికి పునాదులు.వచనం ఆకృతి అయితే, సందర్భం రంగును ఇస్తుందని బాగా చెప్పవచ్చు. రెండింటినీ విస్మరించలేం. రెండూ ముఖ్యమైనవే. ఆ వ్యాఖ్యానం ఉత్తమమైనది, ఇది పాఠ్య వివరణను సందర్భోచితంగా సరిపోయేలా చేస్తుంది.ఒక శాసనం ఎందుకు అమలు చేయబడిందో మనకు తెలిసినప్పుడు ఉత్తమంగా అర్థం చేసుకోబడుతుంది. ఈ పరిజ్ఞానంతో, శాసనాన్ని మొదట మొత్తంగా,

> తరువాత విభాగం ద్వారా విభాగం, ఖండం ద్వారా ఖండం, పదబంధం నుండి పదబంధం మరియు పదం ద్వారా పదం చదవాలి. ఒక శాసనాన్ని, దాని అమలు సందర్భంలో, శాసనకర్త కళ్లజోడుతో చూస్తే, అటువంటి సందర్భం, దాని ప్రణాళిక, విభాగాలు, ఖండనములు, పదబంధాలు మరియు పదాలను, అందించిన సందర్భం, అద్దాలు లేకుండా చూసినప్పుడు కంటే భిన్నంగా కనిపిస్తాయి.ఈ అద్దాలతో మనం చట్టాన్ని మొత్తంగా పరిశీలించి, ప్రతి విభాగం, ప్రతి ఖండం, ప్రతి పదబంధం మరియు ప్రతి పదం మొత్తం చట్టం యొక్క పథకానికి సరిపోయే విధంగా ఏమి అర్థం మరియు రూపొందించబడిందో తెలుసుకోవాలి. ఒక శాసనంలోని ఏ భాగాన్ని, శాసనంలోని ఏ పదాన్నీ ప్రత్యేకంగా అర్థం చేసుకోలేం.ప్రతి పదానికి ఒక స్థానం ఉండేలా, ప్రతిదీ దాని స్థానంలో ఉండేలా చట్టాలను రూపొందించాలి. .....”

297. వచన వివరణను సందర్భోచితంగా సరిపోల్చే వ్యాఖ్యానానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఒక శాసనాన్ని అమలు చేయడానికి గల కారణాలు మరియు ఉద్దేశ్యాన్ని నిర్ధారించినప్పుడు ఉత్తమంగా అర్థం చేసుకోబడుతుంది. శాసనాన్ని మొదట మొత్తంగా చదవాలి, తరువాత విభాగాల వారీగా, క్లాజును క్లాజుగా, పదబంధాన్ని పదబంధం ద్వారా, పదాన్ని పదం ద్వారా చదవాలి. శాసనాన్ని శాసనకర్త కళ్లద్దాలతో, ఆ సందర్భాన్ని బట్టి, దాని ప్రణాళికను బట్టి చూస్తే, విభాగాలు, క్లాజులు, పదబంధాలు, పదాలు రంగు పులుముకుని, సందర్భం ఇచ్చిన అద్దాలు లేకుండా శాసనాన్ని

చూసినప్పుడు కంటే భిన్నంగా కనిపిస్తాయని అభిప్రాయపడింది.ఈ అద్దాలతో మనం చట్టాన్ని మొత్తంగా పరిశీలించి, ప్రతి విభాగం, ప్రతి క్లాజ్, ప్రతి పదబంధం మరియు ప్రతి పదం అర్థం ఏమిటో మరియు మొత్తం చట్టం యొక్క పథకానికి సరిపోయే విధంగా ఏమి చెప్పడానికి రూపొందించబడిందో తెలుసుకోవాలి. ఒక శాసనంలోని ఏ భాగాన్ని, శాసనంలోని ఏ పదాన్నీ ప్రత్యేకంగా పరిగణించడానికి వీల్లేదు.

298. 2017 చట్టం యొక్క ఉద్దేశ్యాన్ని పరిశీలిస్తే, 2016 నవంబర్ 9 నుండి చట్టబద్ధమైన టెండర్ ను నిలిపివేసిన ఎస్ బిఎన్ ల అప్పులను తొలగించడం, తద్వారా చట్టబద్ధమైన టెండర్ గా నిలిచిపోయిన అటువంటి బ్యాంకు నోట్ల నుండి ఉత్పన్నమయ్యే ఆర్ బిఐ మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క అప్పులకు స్పష్టత మరియు తుదిత ఇవ్వడం. అయితే, నిజమైన కేసులకు దయతో కాలవ్యవధి ఇచ్చేందుకు 2017 చట్టంలోని సెక్షన్ 4 ను చేర్చారు. 2017 చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఎస్బీఎన్లను కలిగి ఉండటం, బదిలీ చేయడం లేదా స్వీకరించడంపై నిషేధం ఉంది. 2017 చట్టంలోని సెక్షన్లు 6, 7 వరుసగా 4, 5 లను ఉల్లంఘిస్తే జరిమానా విధించే శిక్షా సెక్షన్లు.

299. 2017 చట్టంలోని సెక్షన్ 4 సమీకృత పథకానికి అవకాశం కల్పిస్తోందని స్పష్టమవుతోంది. ఇది ఒక సంపూర్ణ కోడ్. 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి నిర్ణీత కాలవ్యవది ఇవ్వడానికి అర్హత ఉంది. అందులోని సబ్ సెక్షన్ (2) ప్రకారం 2016 డిసెంబర్ 30 కి ముందు ఎస్బీఎన్లను జమ చేయకపోవడానికి గల కారణాలు నిజమైనవేనని సంతృప్తి చెందిన తర్వాత సబ్ సెక్షన్ (1) కింద నిర్ణీత కాలవ్యవది ప్రయోజనాన్ని పొందాలనుకునే వ్యక్తి ఆ నోట్ల విలువను తన 'కేవైసీ కంప్లైంట్ బ్యాంక్ అకౌంట్'లో జమ చేయాలా వద్దా అని ఆర్బీఐ సంతృప్తిపరచాల్సి ఉంటుంది.అందులోని సబ్ సెక్షన్ (3) అప్పీలుకు అవకాశం కల్పిస్తుంది.అందువల్ల 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (2)ను స్వతంత్రంగా చదివి అందులోని సబ్ సెక్షన్లు (3), (4)లను వేరుచేసి ఆర్బీఐకి అధికారాన్ని ఇవ్వలేమని భావిస్తున్నాం. దీన్ని 2017 చట్టంలోని సెక్షన్ 4 పథకంలో భాగంగా చదవాలి.

300. రద్దయిన నోట్లను నిర్ణీత గడువులోగా జమ చేయలేని అనేక నిజమైన కేసులు ఉన్నాయని శ్రీ దివాన్ తో పాటు పలువురు న్యాయవాదులు వాదించారు.ఈ నోటిఫికేషన్ వల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారనే కారణంతో దాన్ని సవాలు చేయాలని కోరారు.అందువల్ల, ఈ న్యాయస్థానం ఈ నోటిఫికేషన్ ను ఏకపక్షంగా పరిగణించాలని లేదా 2017 చట్టంలోని సెక్షన్ 4

(1) (2) కింద అధికారాలను ఉపయోగించాలని లేదా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అధికారాలను ఉపయోగించి నిజమైన వ్యక్తులు తమ రద్దయిన నోట్లను మార్చుకోవడానికి వీలుగా ఒక విండోను కల్పించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.***కుమారి సోనియా భాటియా*** (పైన పేర్కొనబడిన) కేసులో ఈ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఇంతకుముందే ఇక్కడ ప్రస్తావించాం.

301. అందువల్ల, వ్యక్తిగత/ పౌరులకు ఇబ్బంది కలిగించిందనే కారణంతో నోటిఫికేషన్ను పక్కన పెట్టాల్సి వస్తుందనే వాదనకు నీరు అందదు. నోటిఫికేషన్ ద్వారా సాధించాలనుకునే విస్తృత ప్రజాప్రయోజనాలకు వ్యక్తిగత ప్రయోజనాలు లొంగిపోవాలి.

302. నిజమైన కారణాలున్న పౌరులు నోట్లను మార్చుకోవడానికి వీలుగా ఒక పథకాన్ని రూపొందించి, పరిమిత కాలానికి ఒక విండోను అందించాలనే సూచనకు సంబంధించినంతవరకు, ఆర్థిక, ద్రవ్య, ప్రభుత్వ సంబంధించిన విషయాల్లో ఎటువంటి నైపుణ్యం లేనప్పుడు అటువంటి పథకాన్ని రూపొందించడం మాకు సముచితంగా అనిపించడం లేదు.మా దృష్టిలో, ఇది నిపుణులకు కేటాయించిన ప్రాంతాలను ఆక్రమించడమే అవుతుంది.2017 చట్టంలోని సెక్షన్ 4

కింద ప్రయోజనాన్ని పొడిగించడానికి ఏదైనా కారణాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం కనుగొంటే, అలా చేయడం తన విచక్షణాధికారం.మా దృష్టిలో అది న్యాయపరమైన ఆదేశంతో సాధ్యం కాదు.

303. అందువల్ల, 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (1) కింద జారీ చేసిన నోటిఫికేషన్లలో పేర్కొన్న కాలపరిమితికి మించి రద్దయిన నోట్లను ఆమోదించడానికి 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (2) కింద ఆర్బీఐకి స్వతంత్ర అధికారం లేదని మేము అభిప్రాయపడుతున్నాము.

IX ప్రశ్నలకు సమాధానాలు

304. సూచనలకు మేము ఈ క్రింది విధంగా సమాధానం ఇస్తాము:

(i) ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) కింద కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని కేవలం 'ఒకటి' లేదా 'కొన్ని' శ్రేణి బ్యాంకు నోట్లకు మాత్రమే ఉపయోగించవచ్చని, 'అన్ని' సిరీస్ బ్యాంకు నోట్లకు కాదని అర్థం.అన్ని శ్రేణి బ్యాంకు నోట్లకు ఈ అధికారాన్ని ఉపయోగించవచ్చు.అంతకు ముందు రెండు సందర్భాల్లో విముద్రీకరణ ప్రక్రియ ప్లీనరీ చట్టం ద్వారా జరిగినంత మాత్రాన ఆర్బీఐ

చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి అలాంటి అధికారం ఉండదని భావించలేం;

(ii) ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం కేంద్ర బోర్డు సిఫారసు మేరకు ఆ అధికారాన్ని వినియోగించాలన్న అంతర్గత రక్షణ ఉంది. ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2)ను ఈ ప్రాతిపదికన కొట్టివేయాల్సిన అవసరం లేదు;

(iii) 2016 నవంబర్ 8 వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ లో నిర్ణయ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేవన్నారు;

(iv) నవంబర్ 8, 2016 నాటి నోటిఫికేషన్ దామాషా పరీక్షను సంతృప్తి పరుస్తుంది కాబట్టి, ఆ ప్రాతిపదికన కొట్టివేయలేం;

(v) 2016 నవంబర్ 8 వ తేదీ నాటి నోటిఫికేషన్ ప్రకారం నోట్ల మార్పిడికి ఇచ్చిన కాలపరిమితి అసమంజసమని చెప్పలేం; మరియు

(vi) 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (1) కింద జారీ చేసిన నోటిఫికేషన్లలో పేర్కొన్న కాలపరిమితికి మించి రద్దయిన నోట్లను స్వీకరించడానికి 2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (2) కింద ఆర్బీఐకి స్వతంత్ర అధికారం లేదు.

305. సూచనలకు సమాధానం ఇచ్చిన తరువాత, ఈ విషయాన్ని గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచాలని ఈ న్యాయస్థానం రిజిస్ట్రీని మేము ఆదేశిస్తున్నాము.ఇతర వాదనలన్నింటినీ ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటుందని, అంతకు ముందు కేసులను ఉంచుతామని వేరే చెప్పనవసరం లేదు.

306. తీర్పు వెలువరించడానికి ముందు, ప్రముఖ అటార్నీ జనరల్ శ్రీ ఆర్.వెంకటరమణి, శ్రీ పి.చిదంబరం, శ్రీ శ్యామ్ దివాన్ మరియు శ్రీ జైదీప్ గుప్తా, విజ్ఞులైన సీనియర్ కౌన్సెల్ మరియు పక్షాల తరపున హాజరైన ఇతర న్యాయవాదులందరూ అందించిన విలువైన సహాయానికి మా ప్రగాఢ అభినందనలు తెలియజేస్తున్నాము.

[ఎస్ .అబ్దుల్ నజీర్, న్యాయమూర్తి]

[బి. ఆర్. గవై, న్యాయమూర్తి]

[ఏ. ఎస్. బోపన్న, న్యాయమూర్తి]

[వి.రామసుబ్రమణ్యన్, న్యాయమూర్తి]

న్యూ డిల్లీ

జనవరి 02, 2023

ప్రచురణార్హమైనది

భారత అత్యునత న్యాయస్థానం

సివిల్/క్రిమినల్ అప్పీలేట్/ఒరిజినల్ జ్యూరిస్డిక్షన్

రిట్ పిటిషన్ (సి) నం. 906/2016

వివేక్ నారాయణ్ శర్మ ...అప్పీలుదారు

వర్సెస్

యూనియన్ ఆఫ్ ఇండియా ...ప్రతివాది

తో

సంబంధిత విషయాలు

నాగరత్న, న్యాయమూర్తి.

సూచిక

క్రమ సంఖ్య	విషయాలు	పేజీ సంఖ్య. (లు)
1.	పరిచయం	2 – 9
2.	ఈ సందర్భాలలో వివాదం:	9 – 11
3.	భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం , 1934: ఒక అవలోకనం	11–18
4.	సమర్పణలు	18-31
5.	విముద్రీకరణ చరిత్ర మరియు ఉదాహరణలు:	32-34
6.	భారతదేశంలో విముద్రీకరణ చరిత్ర:	34-43
7.	అసలు వివాదం:	43-43
8.	ది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: బుల్వార్క్ ఆఫ్ ది ఇండియన్ ఆర్థిక వ్యవస్థ	43-50
9.	ఆర్థిక/ప్రభుత్వ సంబండమైన విధానాలు: కోర్టుల జోక్యం	50-58
10.	చట్టంలోని సెక్షన్ 26 : వివరణ: (i) చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) యొక్క సాదా అర్థాన్ని అర్థం చేసుకోవడం: (ii) అఫిడవిట్‌లు మరియు కేసు నమోదు: (iii)తక్షణ కేసుకు వర్తించే చట్టపరమైన సూత్రాలు:	58-113 84-94 94-104 104-113
11.	ప్రస్తుత సందర్భంలో ఎలాంటి ఉపశమనం పొందవచ్చు?	113-118

12.	**ముగింపులు:**	**118-124**

తీర్పు

గౌరవ న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్, ప్రతిపాదించిన తీర్పును చదవడం వల్ల నాకు ప్రయోజనం కలిగింది.

2. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 లోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) కింద (ఇకపై సంక్షిప్తత కోసం "చట్టం" అని నిర్దేశింపబడింది) 2016, నవంబర్ 8 వ తేదీ నాటి నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అధికార వినియోగానికి సంబంధించి, తన తీర్పులో వచ్చిన తార్కికత మరియు తీర్మానాలపై నేను విభేదించాలనుకుంటున్నాను.

అందుకే, నా ప్రత్యేక తీర్పు.

పీఠిక:

3. న్యాయమూర్తి గవాయ్ప్రతిపాదించిన తీర్పులో, కేంద్ర ప్రభుత్వం బ్యాంక్ విముద్రీకరణను చేపట్టే ఉద్దేశం ఈ చట్టంలో లేదనే వాస్తవాన్ని గుర్తించడం లేదని, ముందుమాట ద్వారా తెలియజేస్తున్నాను.ఈ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్

ఇండియా (ఇకపై దీనిని "బ్యాంక్" అని పిలుస్తారు) సెంట్రల్ బోర్డ్ సూచన మేరకు బ్యాంకు నోట్లను రద్దు చేయడం జరుగుతుంది.కాబట్టి, కేంద్ర ప్రభుత్వం పెద్దవిముద్రీకరణను ప్రారంభించాలనుకుంటే, అటువంటి అధికారం రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ లోని జాబితా 1 లోని 36 వ స్థానం నుండి పొందబడింది, ఇది కరెన్సీ, నాణేలు మరియు చట్టబద్ధమైన టెండర్; విదేశీ మారకద్రవ్యం గురించి మాట్లాడుతుంది.

విముద్రీకరణకు సంబంధించి బ్యాంకు సెంట్రల్ బోర్డు, కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాల నేపథ్యంలో చట్టంలోని సెక్షన్ 26లోని సబ్ సెక్షన్ (2)కు నేను ఇచ్చిన వివరణ దృష్ట్యా, ఉత్తర్వు సూచనలోని నం.1 ప్రశ్నకు సంబంధించి మాత్రమే నా సమాధానం ఉంది. యాదృచ్ఛికంగా, దీనిని పరిగణనలోకి తీసుకునేటప్పుడు, నేను ఉత్తర్వు సూచనలోని 7 వ ప్రశ్నను స్పృశిస్తాను.

4. 2016, డిసెంబర్ 16వ తేదీనపూర్వబెంచ్రూపొందించిన ఈ రాజ్యాంగధర్మాసనంపరిశీలనకుసంబంధించినప్రశ్నలు ఈ క్రింది విధంగా సంగ్రహించబడ్డాయి:

(i) “2016 నవంబర్ 8న జారీచేసిననోటిఫికేషన్రిజర్వ్బ్యాంక్ఆఫ్ఇండియాచట్టం, 1934లోని

సెక్షన్ 26(2), సెక్షన్ 7,17,23,24,29,42లకు విరుద్ధంగాఉందా?

(ii) రాజ్యాంగంలోనిఆర్టికల్ 300(ఏ) నిబంధనలను ఈ నోటిఫికేషన్ఉల్లంఘిస్తుందా?

(iii) రిజర్వ్బ్యాంక్ఆఫ్ఇండియాచట్టం, 1934 ప్రకారం ఈ నోటిఫికేషన్జారీచేయబడిందనిభావించినను అదిరాజ్యాంగంలోనిఆర్టికల్ 14, 19లకు విరుద్ధంగాఉందా?

(iv) బ్యాంకుఖాతాల్లోజమచేసిననిధులనుంచినగదుఉపసంహరణపరిమితికి చట్టంలోఆధారంలేదా మరియుఆర్టికల్ 14, 19, 21లనుఉల్లంఘిస్తోందా?

(v) ఆక్షేపించబడిననోటిఫికేషన్(లు) అమలువిధానపరమైనమరియు/లేదాగణనీయమైనఅసమంజసతతోబాధపడుతున్నదామరియుతద్వారాఆర్టికల్ 14 మరియు 19 లనుఉల్లంఘిస్తుందామరియుఅలాఅయితే, ఏమిటి ప్రభావం?

(vi) ఒకవేళసెక్షన్ 26(2) విముద్రీకరణను అనుమతించడానికి అనుమతించబడిన సందర్భంలో, అది అధికమైన శాసన అధికారాల బదలాయింపు తో బాధపడుతుందా, తద్వారా అది రాజ్యాంగానికి విరుద్ధంగామారుతుందా;

(vii) ప్రభుత్వద్రవ్య మరియు ఆర్థికవిధానాలకుసంబంధించినవిషయాలలోన్యాయసమీక్షపరిధిఎంత?

(viii) లేవనెత్తినఅంశాలపైఒకరాజకీయపార్టీదాఖలుచేసినపిటిషన్ఆర్టికల్32 ప్రకారంచెల్లుబాటుఅవుతుందా? మరియు

(ix) జిల్లా సహకార బ్యాంకులను డిపాజిట్లను స్వీకరించకుండా మరియు రద్దయిన నోట్లను మార్పిడి చేయకుండా మినహాయించడం ద్వారా వివక్ష చూపబడిందా.

సాధారణప్రజాప్రాముఖ్యతనుమరియుప్రశ్నలకుసమాధానాలుకలిగించేదీర్ఘకాలి కప్రభావాలనుదృష్టిలోఉంచుకుని, ఈ విషయాలనుప్రామాణికమైన నిర్ణయంకోసంఐదుగురున్యాయమూర్తులతోకూడినవిస్తృతధర్మాసనంముందు ఉంచాలనిఆదేశించడంసముచితమనిమేముభావిస్తున్నాము.

తదనుగుణంగారిజిస్ట్రీతగినధర్మాసనాన్నిఏర్పాటుచేయడానికిగౌరవప్రధానన్యా యమూర్తిముందుపత్రాలనుఉంచుతుంది."

5. గౌరవ న్యాయమూర్తి, గవాయ్, జె. ఈ రాజ్యాంగధర్మాసనానికిసూచించినప్రశ్నలనుపునర్నిర్మించారు మరియు ఆరు ప్రశ్నలను రూపొందించారు, అతను ప్రతిపాదించిన వివేకవంతమైన తీర్పులో వాటికి సమాధానాలు ఇవ్వబడినాయి. అటువంటి ప్రతి ప్రశ్నపై నా అభిప్రాయాలు, గౌరవ న్యాయమూర్తి యొక్క వాటికి భిన్నంగా, సులభమైన సూచన కోసం ఇక్కడ పట్టిక రూపంలో వ్యక్తీకరించబడ్డాయి.

ప్రశ్న, గౌరవ	**గౌరవ**	**నాఅభిప్రాయాలు**

న్యాయమూర్తిబి.ఆర్. గవాయ్, జె. ద్వారాపునర్నిర్మించినట్లుగా	**న్యాయమూర్తిఅభిప్రాయాలు**	
1. "ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26లోని సబ్ సెక్షన్ (2) కింద కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని పరిమితం చేయవచ్చా, సబ్ సెక్షన్లో 'సిరీస్' అనే పదానికి ముందు కనిపించే 'ఏదైనా' అనే పదం దృష్ట్యా దీనిని "ఒకటి" లేదా "కొన్ని" శ్రేణి బ్యాంకు నోట్లకు మాత్రమే ఉపయోగించవచ్చా లేక "అన్ని" సిరీస్ లకు ఉపయోగించవచ్చా? ముఖ్యంగా, ఇంతకు	i) ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26లోని సబ్ సెక్షన్ (2) కింద కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని కేవలం ఒకటి లేదా కొన్ని శ్రేణి బ్యాంకు నోట్లకు మాత్రమే ఉపయోగించవచ్చు తప్ప అన్ని శ్రేణి బ్యాంకు నోట్లకు ఉపయోగించకూడదు అని పరిమితం చేయలేం. ii) **అన్ని శ్రేణి బ్యాంకు నోట్లకు** ఈ అధికారాన్ని ఉపయోగించవచ్చు.	**i) అన్ని శ్రేణి, అన్ని విలువల బ్యాంకు నోట్లను రద్దు చ ప్రక్రియను ప్రారంభించి, అమలు చేసే అధికారంకే ప్రభుత్వానికి ఉంది.** అయితే **చట్టంలోని సెక్షన్ 26(2 ప్రకారం అన్ని శ్రేణి , అన్ని విలువల బ్యాంకు నోట్లను రద్ చేయాలని బ్యాంకు సెంట్రల్ బోర్డు సిఫారసు చేయలేదు** ii) **చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2)**విముద్రీక ప్రతిపాదనను **బ్యాంకు సెంట్రల్ బోర్డుద్వారా ప్రారంభించ** కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినప్పుడు **మాత్రమే వర్తిస్తుం** iii) చట్టంలోని సెక్షన్ 26(2) ప్రకారం విముద్రీకరణకు **బ్యా సెంట్రల్ బోర్డు నుంచి సిఫారసు అందిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం ఆ సిఫార్సును ఆమోదించవచ్చు లేదా చేయకపోవచ్చు. ఈ సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోది దీనికి సంబంధించి** గెజిట్ లో **నోటిఫికేషన్ జారీ చేసే అవకాశ ఉంది.** iv) **బ్యాంకు సెంట్రల్ బోర్డ్ సిఫారసు లేకపోయినా కేంద్ర ప్రభుత్వం విముద్రీకరణను ప్రారంభించి అమలు చేయవచ్చు** అయితే, ఈ విషయంలో **ప్లీనరీ చట్టం లేదా చట్టాన్ని**

ముందు రెండు సందర్భాల్లో విముద్రీకరణ ప్రక్రియ ప్లీనరీ చట్టాల ద్వారా జరిగినప్పుడు?"	iii) ఇంతకుముందు రెండు సందర్భాల్లో విముద్రీకరణ ప్రక్రియ ప్లీనరీ చట్టం ద్వారా జరిగినంత మాత్రాన,**ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం అలాంటి అధికారం ఉండదని భావించలేము.**	**రూపొందించడం ద్వారా మాత్రమే** ఇది జరగాలి, **చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) కింద నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా కాదు**, ఎందుకంటే **కేంద్ర ప్రభుత్వం విముద్రీకరణ ప్రతిపాదనను ప్రారంభించిన సందర్భాల్లో** ఈ నిబంధన **వర్తించదు.**
2."ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26లోని సబ్ సెక్షన్ (2) కింద ఉన్న అధికారాన్ని 'అన్ని' శ్రేణిగా భావిస్తే, ఆ సబ్ సెక్షన్ కింద కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు మితిమీరిన అధికారాల బదలాయింపు ఇవ్వడమేనా,	"ఆర్బీఐ చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని అధికమైన శాసన అధికారాల బదలాయింపు ఇచ్చారనే కారణంతో కొట్టివేయలేము."	i) చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్సెక్షన్ (2) కింద ఉన్న అధికారాన్ని "అన్ని" శ్రేణి లేదా "అన్ని" విలువలుగా భావించలేమని పేర్కొన్నందున ఈ ప్రశ్న పరిశీలనకు తలెత్తదు ii) నా అభిప్రాయం ప్రకారం, బ్యాంక్ యొక్క సెంట్రల్ బోర్డ్"అన్ని శ్రేణి లేదా "అన్ని" విలువలుగా బ్యాంకు విముద్రీకరణను సిఫారసు చేసే అధికారాన్ని కలిగి ఉంటే, ఆ బ్యాంకుకు మితిమీరిన అధికారాలను అప్పగించిన కేసు అవుతుంది.

అందువల్ల వాటిని రద్దు చేయాల్సి ఉంటుందా?”		
3.“2016 నవంబర్ 8వ తేదీ నాటి ఆక్షేపించబడిన నోటిఫికేషన్ నిర్ణయం తీసుకునే ప్రక్రియ చట్టంలో లోపభూయిష్టంగా ఉందనే కారణంతో రద్దు చేయాలా?”	“2016 నవంబర్ 8 వ తేదీన జారీ చేసిన ఆక్షేపించబడిన నోటిఫికేషన్ లో నిర్ణయ ప్రక్రియలో ఎలాంటి లోపాల తో గురికాదు.”	i) విముద్రీకరణ చర్యను కేంద్ర ప్రభుత్వం **ఒక చట్టం లేదా ప్లీనరీ చట్టంరూపొందించడంద్వారా**చేపట్టాల్సింది. ii) **విముద్రీకరణ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్పన్నమైనది, అందువల్ల చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా అమల్లోకి రాదు**, ఎందుకంటే **తక్షణ కేసు వంటి కేంద్ర ప్రభుత్వం నుంచి విముద్రీకరణ ప్రతిపాదన వచ్చిన సందర్భా ఈ నిబంధన వర్తించదు.** iii) నిర్ణయ ప్రక్రియలో బ్యాంకు సెంట్రల్ బోర్డ్ ఆక్షేపించబడి చర్యపై తనసలహాను అందించడంలోవిచక్షణాధికారాన్నిఉపయోగించకపోవడంవ అంశాలు కూడా లోపభూయిష్టంగా ఉన్నాయి.బ్యాంకు కేం ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వ స్వతంత్ర అభిప్రాయాన్ని చెప్పలేదు. iv) **అందువల్ల చట్టంలోని సెక్షన్ 26 లోని సబ్ సెక్షన్ (2) కింద 2016 నవంబర్ 8 న జారీ చేసిన ఆక్షేపించబడిన నోటిఫికేషన్ చట్టవిరుద్ధం.**ఆక్షేపించబడిన నోటిఫికేషన్ లోని

		నిబంధనలను పొందుపరిచినఆ తర్వాత వచ్చిన **2016 ఆర్డినెన్స్, 2017 నాటి చట్టం** కూడా చట్టవిరుద్ధం.
4. “2016 నవంబర్ 8న జారీ చేసిన ఆక్షేపించబడిన నోటిఫికేషన్ను దామాషా పరీక్షను వర్తింపజేస్తూ రద్దు చేయవచ్చా?”	“2016 నవంబర్ 8 వ తేదీ నాటి ఆక్షేపించబడిన నోటిఫికేషన్ దామాషా పరీక్షను సంతృప్తి పరిచిందని, అందువల్ల ఆ ప్రాతిపదికన రద్దు చేయలేము.”	పై సమాధానాల దృష్ట్యా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పనవస లేదు.
5.“2016 నవంబర్ 8వ తేదీ నాటిఆక్షేపించబడిన నోటిఫికేషన్ ప్రకారం నోట్ల మార్పిడికి ఇచ్చిన కాలపరిమితి అసమంజసమని చెప్పవచ్చా?”	“2016 నవంబర్ 8 వ తేదీ నాటి ఆక్షేపించబడిన నోటిఫికేషన్ ప్రకారం నోట్ల మార్పిడికి ఇచ్చిన కాలపరిమితి అసమంజసమని చెప్పలేమ.”	పై సమాధానాల దృష్ట్యా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పనవస లేదు.
6.“2017 చట్టంలోని సెక్షన్ 24లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం	“2017 చట్టంలోని సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (1) కింద జారీ చేసిన	పై సమాధానాల దృష్ట్యా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పనవస లేదు.

సెక్షన్ 3, సెక్షన్ 4(1)లోని నిబంధనలకు భిన్నంగా రద్దు చేసిన నోట్లను 2017 చట్టంలోని సెక్షన్ 4 సబ్ సెక్షన్ (1) కింద జారీ చేసిన నోటిఫికేషన్లలో పేర్కొన్న కాలపరిమితికి మించి స్వీకరించే స్వతంత్ర అధికారం ఆర్బీఐకి ఉందా?"	నోటిఫికేషన్లలో పేర్కొన్న కాలపరిమితికి మించి రద్దయిన నోట్లను స్వీకరించేందుకు సెక్షన్ 3, 4(1)లోని నిబంధనలకు భిన్నంగా ఆర్బీఐకి స్వతంత్ర అధికారం లేదు."	

పైన పేర్కొన్న నిర్ధారణలకు గల కారణాలను ఇప్పుడు చర్చిద్దాం.

ఈ కేసుల్లోవివాదం:

6. "నల్లధనం" నిల్వచేయడం, నకిలీలుమొదలైనవిఅవినీతితోకలిపినప్పుడు, మనసమాజంమరియుఆర్థికవ్యవస్థయొక్కప్రాణాధారాలనుతింటున్నాయి.

